**"తమ భాగ్యాన్ని మరియు ప్రాప్తులను స్మృతిలో పెట్టుకుని సదా హర్షితంగా మరియు సంతుష్టంగా ఉండండి, దృష్టి, వృత్తి మరియు ప్రవృత్తి ద్వారా సంతుష్టతను అనుభవం చేయించండి."**

ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ పరమాత్మ ప్రేమ ద్వారా చేరుకున్నారు. ఈ రోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో భాగ్య రేఖలను చూస్తున్నారు. ఇటువంటి భాగ్యము మరియు ఇంత పెద్ద భాగ్యము పూర్తి కల్పములో మరెవ్వరికీ లభించదు ఎందుకంటే మీకు భాగ్యమును ఇచ్చేది స్వయంగా భాగ్య దాత. ముందుగా ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న భాగ్య సితార మెరుస్తుంది. నోటిలో మధుర వాణి యొక్క రేఖ మెరుస్తుంది. పెదవులపై మధురమైన చిరునవ్వు రేఖ మెరుస్తుంది. హృదయంలో దిలారామ్ బాబా యొక్క లవ్‌లీన్ రేఖ మెరుస్తుంది. చేతులలో సర్వ ఖజానాల శ్రేష్ఠత రేఖ మెరుస్తుంది. పాదాలలో ప్రతి అడుగులో పదమాల రేఖ మెరుస్తుంది. ఇప్పుడు ఆలోచించండి, ఇటువంటి భాగ్యము ఇంకెవరికైనా లభించిందా! అందుకే మీ స్మృతిచిహ్న చిత్రాలలో కూడా భాగ్యాన్ని వర్ణించడం జరుగుతుంది. ఈ భాగ్యాన్ని స్వయంగా భాగ్యవిధాత తన పిల్లలందరికీ తయారు చేసాడు.

బాప్‌దాదా పిల్లలందరి భాగ్యాన్ని చూసి అభినందనలు తెలుపుతున్నారు – వాహ్ పిల్లలు వాహ్! ఈ భాగ్యము ఈ సంగమయుగంలోనే లభిస్తుంది, నడుస్తుంది. సంగమయుగపు సుఖము అన్ని యుగాలలోకి శ్రేష్ఠమైనది. సత్యయుగ భాగ్యము కూడా సంగమంలోని పురుషార్థానికి ప్రాలబ్ధమే. కావున సంగమయుగ ప్రాప్తి సత్యయుగ ప్రాలబ్ధానికన్నా ఎక్కువ. మీకు లభించిన భాగ్యంలో మునిగిపోండి. ఏమి జరుగుతున్నా కానీ మీ భాగ్యాన్ని స్మృతిలోకి తెచ్చుకున్నట్లయితే ఏమని వస్తుంది? వాహ్ నా భాగ్యము! ఎందుకంటే స్వయంగా భాగ్య దాత మీ తండ్రి. మరి భాగ్య దాత ద్వారా ప్రతి ఒక్కరికీ తమ భాగ్యము లభించింది. మేము ఇంతటి భాగ్యవంతులము అని తెలుసా లేక అప్పుడప్పుడూ తెలుస్తుందా, సదా నషా ఉంటుందా? మీకు ఏమి లభించింది అని ప్రపంచంవారు మిమ్మల్ని చూసి అడుగుతారు. అప్పుడు మీరు ఏమని జవాబు చెప్తారు? పొందాల్సినదంతా పొందేసాము, పొందేసారు కదా, చేతులెత్తండి. పొందేసారు, మంచిది. పొందారా? గర్వంగా చెప్తారు కదా, ఎటువంటి అప్రాప్తి వస్తువు లేదు, గర్వంగా ఉంది కదా? అది ఎలా లభించింది? కేవలం బాబాను తెలుసుకున్నారు, ఒప్పుకున్నారు, తమవారిగా చేసుకున్నంతనే భాగ్యము లభించింది. ఈ భాగ్యాన్ని ఎంతగా స్మృతిలోకి తెచ్చుకుంటూ ఉంటారో అంతగా హర్షితంగా ఉంటారు. భాగ్యశాలి ఆత్మ ముఖము సదా హర్షితంగా ఉంటుంది. ఉండాలి కాదు, ఉంటుంది. వారి దృష్టి, వృత్తి మరియు వారి ప్రవృత్తి సదా సంతుష్ట ఆత్మగా అయ్యి స్వయం సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టంగా చేస్తారు. మరి మీ అందరికీ సంతుష్టత యొక్క నషా ఉందా? ఎందుకంటే సంతుష్టతకు ఆధారము సర్వ ప్రాప్తి. అప్రాప్తి అసంతుష్టతకు ఆధారము. మరి మీరు ఏమి అనుభవం చేస్తున్నారు? అప్రాప్త వస్తువు ఏదైనా ఉందా లేక సర్వ ప్రాప్తి ఉందా? ప్రాప్తి యొక్క నషా ఉందా? ఉందా, సదా ఉందా లేక అప్పుడప్పుడూ ఉందా? పొందాల్సింది పొందేసాము అనే అంటారు కదా. మరి ఎక్కడ సర్వ ప్రాప్తి ఉంటుందో అక్కడ అసంతుష్టత నామమాత్రానికి కూడా ఉండదు.

బాప్‌దాదా కొరకు ఈ రోజు దేశ విదేశాలు, ఎన్ని దేశాల నుండి పిల్లలందరూ వచ్చి కలిసారు! కానీ అందరికన్నా దూరం నుండి వచ్చేది ఎవరు? అమెరికా వారు దూరం నుండి వస్తారా? అమెరికా వారు దూరం నుండి వచ్చారు కదా! మరి బాబా ఎక్కడి నుండి వచ్చారు? అమెరికా అయితే ఈ లోకంలోనే ఉంది కానీ బాప్‌దాదా ఎక్కడినుండి వచ్చారు? పరంధామం నుండి, బ్రహ్మా బాబా కూడా సూక్ష్మవతనం నుండి వచ్చారు. మరి ఎవరు దూరంనుండి వచ్చినట్లు? ఇది తండ్రి మరియు పిల్లల ప్రేమ దృశ్యము. మీరంటారు నా బాబా అని మరియు బాబా అంటారు నా పిల్లలు అని. కేవలం ఒక్కరిని తెలుసుకోవడం వలన ఎంత వారసత్వం లభించింది. ప్రపంచంవారు సుఖం కోసం, శాంతి కోసం వెతుకుతున్నారు – ఎక్కడ శాంతి లభిస్తుంది, ఎక్కడ సుఖము లభిస్తుంది అని. మీ జీవితము మాత్రం సుఖశాంతుల సంపన్నంగా అయిపోయింది. ఇప్పుడు బాప్‌దాదా అంటున్నారు, అడుగుతున్నారు, బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? పిల్లలు ప్రతి ఒక్కరూ స్వరాజ్య అధికారులుగా అయి ఉండాలన్నది బాప్‌దాదా ఆశిస్తున్నారు. అప్పుడప్పుడూ కాదు ఎందుకంటే ఇప్పటి స్వరాజ్య అధికారపు వరదానము బాబా సంగమయుగంలో పూర్తిగా ఇచ్చారు, కొద్దిగా కాదు, అప్పుడప్పుడూ కాదు, సదా. మరి ఆలోచించండి, సదా కొరకు స్వరాజ్య అధికారి అయ్యి ఉంటున్నానా? ఎందుకంటే మీరు ఈ కర్మేంద్రియాలకు,

మనసు- బుద్ధి- సంస్కారాలకు కూడా యజమాని అని బాప్‌దాదా చెప్పి ఉన్నారు. అన్నిటికీ నాది అన్న పదాన్ని ఉపయోగిస్తారు, నేను అని అనరు, నాది అని అంటారు. మనసు- బుద్ధి- సంస్కారాలు నావి, నా వాటిపై సదా అధికారము ఉంటుంది. ఇలా మనసు, బుద్ధి, సంస్కారాలపై పూర్తిగా అధికారులుగా ఉండటాన్నే స్వరాజ్యాధికారి అని అనబడుతుంది. మీరు ఏది ఆర్డరు చేస్తే ఆ అనుసారంగానే ఇవి కార్యము చెయ్యడానికి నిమిత్తంగా ఉన్నాయి. కానీ ఇందు కోసం నడుస్తూ తిరుగుతూ యజమాని అన్న నషా ఉండాలి. నిశ్చయము మరియు నషా.

ఇప్పుడైతే ఆత్మలకు మనసు ద్వారా సేవను ఇచ్చే సమయము. హే పూర్వజులారా! మాకు కొద్దిగా సుఖశాంతుల కిరణాలను అందించండి అని మొరపెట్టుకుంటూ ఉన్నారు. మరి హే పూర్వజులారా! దుఃఖంలో ఉన్నవారి మొర వినిపిస్తుంది కదా! ఎటువంటి ఆపద అయినా అకస్మాత్తుగా వచ్చేదుంది అని బాప్‌దాదా ముందుగానే సూచన ఇచ్చి ఉన్నారు, ఇందుకోసం సెకండులో ఫుల్‌స్టాప్. ఆ అభ్యాసాన్ని కూడా చేస్తున్నారు ఎందుకంటే ఆ సమయంలో పురుషార్థానికి సమయముండదు. అభ్యాసం చేసి ఫుల్‌స్టాప్ పెట్టాలనుకుంటే ఆశ్చర్యార్థకం వస్తుంది, కావున పురుషార్థానికి ఇప్పుడే సమయం లభించంది. ఆ సమయంలో ప్రాక్టికల్‌గా చేయవలసి ఉంటుంది. ఇప్పటి నుండే ఈ అభ్యాసాన్ని చేస్తూ ఉన్నారు, బాప్‌దాదా రిజల్ట్ కూడా చూస్తున్నారు, అటెన్షన్‌లో ఉన్నారు, చేస్తున్నారు కూడా కానీ అటెన్షన్‌ను మరింత అండర్‌లైన్ చేయండి. చూడండి, పురుషార్థం ఎంత సహజమైనదో! నేను కూడా బిందువునే, పెట్టవలసింది కూడా బిందువే కేవలం అటెన్షన్ ఇవ్వాలి.

పిల్లలూ, నేను సదా మీకు తోడుగా ఉన్నాను అని బాప్‌దాదా పిల్లలకు విశేషమైన బహుమతిని ఇస్తున్నారు.బాబా అని అనగానే తండ్రి సదా పిల్లల కోసం హాజరవుతారు. హజూర్ హాజరు అని ఏదైతే అంటారో అది సర్వవ్యాపి కాదు, కానీ పిల్లల ఎదుట హజూర్ హాజరు. మరి సదా విజయులుగా అవ్వండి, ఎక్కడ భగవంతుడు సదా తోడుగా ఉంటారో అక్కడ విజయులుగా అవ్వడం ఏమంత కష్టము! విజయము మీ జన్మ సిద్ధ అధికారము. కేవలం నా బాబా అనగా విజయులుగా అయ్యే ఉన్నారు. కావున, ఎవరైతే స్మృతిలో ఉంటారో వారికి సదా విజయులుగా అవ్వడము అతి సహజము. కష్టము కాదు. ఎక్కడ భగవంతుడు ఉంటారో అక్కడ విజయము ఉండనే ఉంది. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూసి చాలా సంతోషిస్తున్నారు, ఎంతో స్నేహముతో, ఏ సాధనముతో చేరుకున్నారు? రైలు లేక విమానము, అది శరీరము ద్వారా చేరుకోవడము కానీ హృదయపూర్వక ప్రేమ మిమ్మల్ని ఇక్కడకు తీసుకువచ్చింది. ధైర్యం మీది, తండ్రి సహాయం ఉండనే ఉంది. ఇప్పుడు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రతి కర్మలో స్వరాజ్యము అను సీట్‌పై స్థితులవ్వాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు.

ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు చేతులెత్తండి. లేచి నిల్చోండి. చాలామంది ఉన్నారు. అచ్ఛా, మొదటిసారి వచ్చినట్లుగా మొదటి నంబరులోకి కూడా వెళ్ళాలి. వెళ్ళాలా? బాబా వరదానము ఏమిటంటే ఎవరైతే ధైర్యమును ఉంచుతారో వారికి తండ్రి సహాయము కూడా లభిస్తుంది మరియు ధైర్యముతో ఎంతగా ముందుకు వెళ్ళాలనుకుంటే అందుకు అవకాశము ఉంది ఎందుకంటే టూ లేట్ బోర్డు ఇంకా పెట్టలేదు. స్మృతిలో ఉండండి మరియు ఏదైతే ప్రాప్తించిందో దానితో ఇతరుల సేవను చెయ్యండి. ఎంతగా సేవను చేస్తారో అంతగా ఆశీర్వాదాలు లభిస్తాయి, ఆ ఆశీర్వాదాలు మిమ్మల్ని ముందుకు తీసుకువెళ్తాయి. సందేశాన్ని ఇస్తూ వెళ్ళండి, ఆ తర్వాత వారి వారి అదృష్టము. కానీ మీరు సందేశాన్ని ఇవ్వండి. మీ పుణ్యాన్ని జమ చేసుకోండి. ఆ పుణ్యము మిమ్మల్ని ముందుకు తీసుకువెళ్తూ ఉంటుంది. బాగుంది.

వీరు కరాచీ నుండి వచ్చారా! చూడండి, ఆది స్థానము నుండి వచ్చారు. ఎక్కడ స్థాపన జరిగిందో అక్కడనుండి వచ్చారు. బాప్‌దాదా ఇచ్చే వరదానమేమిటంటే సదా ఆది రత్నముగా అయ్యి సదా సంతోషంగా ఉండటాన్ని, సదా డబుల్ లైట్ గా ఉండటాన్ని ఏదైతే అనుభవం చేసారో దానిని ఇతరులకు కూడా అనుభవం చేయిస్తూ ఉండండి. ఇకపోతే బాప్‌దాదా ఏమి చూసారంటే నిశ్చయము మాత్రం అచలంగా ఉంది. ముందుకు వెళ్ళగలరు. వెళ్తున్నారు కూడా మరియు వెళ్ళగలరు కూడా. ఎంత కావాలంటే అంత ముందుకు వెళ్ళే వరదానాన్ని తీసుకోవచ్చు. అచ్ఛా. వీరు తోడుగా వచ్చారు. సంతోషంగా ఉన్నారు కదా! ఇక్కడినుండి సంతోషాన్ని తీసుకువెళ్ళండి. ఎంత సంతోషాన్ని తీసుకువెళ్ళాలి అంటే ఎప్పుడూ సంతోషము తగ్గకూడదు. మీరు సంతోషంగా ఉండటాన్ని చూసి ఇతరులు కూడా సంతోషిస్తారు. మరి వెళ్ళి ఏమి పంచుతారు! ఎక్కడికి వెళ్ళినాకానీ పంచుతారు కదా. మరి మీరు ఏమి పంచుతారు? సంతోషాన్ని పంచండి, అవినాశి

సంతోషము. ఎవరికైతే సంతోషము లభిస్తుందో వారు కూడా సదా సంతోషంగా ఉంటారు. బాప్‌దాదా అయితే సంతోషంగా ఉన్నారు, కానీ ఎవరైతే ఇక్కడకు వచ్చారో మీరు కూడా సంతోషాన్ని తీసుకువెళ్తున్నారు. సంతోషాన్ని తీసుకువెళ్ళేంతగా సంతోషమును జమ చేసుకున్నారా? చేసుకున్నారు కదా. మరి బాగా పంచండి. మీ అనుభవాన్ని వినిపిస్తారు కదా, ఎక్కడినుండి వచ్చారో వినిపించండి. సంతోష స్థానం నుండి వచ్చారు, మీ కోసం కూడా సంతోషాన్ని తీసుకువచ్చాము. బాగుంది. ఈరోజుల్లో చాలామంది వస్తున్నారు. సగం క్లాసు మొదటిసారి వచ్చినవారితో నిండిపోతుంది. మీరందరూ మొదటిసారి వచ్చారు, మంచిది. చాలా బాగుంది. బాప్‌దాదా పూర్తి పరివారం తరఫున మీ అందరికీ మీ ఇంటికి వచ్చినందుకు అభినందనలు తెలుపుతున్నారు. నా బాబా అని మాత్రం గుర్తుంచుకోండి, నా బాబా అన్నది మర్చిపోకండి ఎందుకంటే బాబా నుండి వారసత్వము లభిస్తుంది. అప్రాప్త వస్తువు ఏదైనా ఉంటే అది ప్రాప్తిస్తుంది. అచ్చా. మా సోదరులు తమ ఇంటికి చేరుకున్నారని అందరూ సంతోషిస్తున్నారు. (చప్పట్లు కొట్టండి). అచ్చా.

**సేవ టర్న్ :- ఈస్టర్న్ జోన్ (అస్సాం, ఒరిస్సా, బెంగాల్, బీహార్) నేపాల్, తమిళనాడు, బంగ్లాదేశ్ వారిది (మొత్తం 17 వేలమంది వచ్చారు)** సెంటరులో ఉండే వారందరూ నిల్చుని మిగతా అందరూ కూర్చోండి. చాలా బాగుంది. ఈ జోన్ అన్నిటికన్నా పెద్ద జోన్. తోడుగా ఉన్న జోన్లు కూడా తక్కువేమీ కాదు ఎందుకంటే ఎవరైతే టీచర్లు వచ్చారో లేక ఎవరైతే సెంటర్లలో ఉంటున్నారో వారికి బాప్‌దాదా విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. సేవాధారులు తమ సేవ యొక్క చైతన్య చిత్రాన్ని తమతో తీసుకువచ్చారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ప్రతి ఒక్కరూ తమ తమ స్థానంలో వృద్ధి యొక్క లక్ష్యాన్ని మంచిగా ఉంచారు. శ్రమ అయితే చేసారు, కానీ శ్రమకు ఫలితం కూడా లభిస్తుంది, ఇందుకు అభినందనలు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? బాప్‌దాదా ముందు కూడా వినిపించి ఉన్నారు, ఎవరైతే వారసత్వ క్వాలిటీవారు ఉన్నారో, ప్రపంచంపైనే తమ ప్రభావాన్ని చూపే మైకులను, ఇటువంటి మైకులను మరియు వారసులను ఎంత పెద్ద జోన్ ఉన్నదో అంతగా రెండు ప్రకారాల పెద్ద వారిని తయారు చెయ్యండి. ఏ వర్గం వారైనా కావచ్చు, కానీ మీది పెద్ద జెన్. పెద్ద జోన్‌తో కలిసి ఇంత సంఖ్య మధువన ఇంటిలోకి రావాలి. ఇప్పుడు ఎలా తయారు చెయ్యాలంటే మీ జోన్ నంబరు ముందుకు రావాలి. చేస్తూ ఉండవచ్చు, ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారు సేవ లేనిదే ఉండలేరు అని బాబాకు తెలుసు కానీ ఇక్కడి వరకు చేరుకునే రిజల్టును బాప్‌దాదా చూడాలని ఆశిస్తున్నారు. ఇకపోతే మీరైతే చాలా మంచివారు ఎందుకంటే బాబా సింహాసనానికి అధికారులుగా అయిపోయారు. బాబా టీచర్లను గురుభాయి అని అంటారు. హే గురుభాయి! ఇప్పుడు ప్రతి స్థానము నుండి రావాలి. సరేనా! మంచిది, పురుషార్థం చేస్తున్నారు మరియు సఫలత లభించవలసిందే. అదేమంత పెద్ద విషయము కాదు. కనెక్షన్లు పెరిగే విధంగా ఏదైనా పెద్ద ప్రోగ్రాము చేయండి. ఈరోజుల్లో ఏ జోన్ సేవ చేస్తున్నా వారి రిజల్టు వింటే సహజంగా కూడా వృద్ధి జరుగుతుంది మరియు మైకులు కూడా తయారవుతున్నారు కావున ఈ జోన్‌లో కూడా సఫలత జరిగే ఉంది. అచ్చా.

**డబుల్ విదేశీయులు :-** మధువనానికి వస్తారు, పరస్పరంలో కలుసుకుంటారు, బాబాను కూడా కలుస్తారు మరియు సేవ గురించి కూడా చర్చించుకుంటారు, ఇది బాప్‌దాదాకు బాగా నచ్చింది. ఈ సాధనము బాబాకు నచ్చుతుంది అని బాబా ముందు కూడా వినిపించి ఉన్నారు. ఎన్ని దేశాల నుండి వచ్చారు? (76 దేశాల నుండి వచ్చారు) ఇక్కడ మధువనానికి వచ్చి మీరు ఎన్ని దేశాలవారితో కలుస్తారు! ఇండియా దేశం నుండి ఎంతమందైతే వచ్చారో వారి పేర్లు తీసుకుంటే చాలామందే ఉంటారు. మిమ్మల్ని చూసి ఇండియావారు సంతోషిస్తారు మరియు మీరు ఇండియావారిని చూసి సంతోషిస్తారు. ఇద్దరి మిలనము మంచిగా ఉంది. పరస్పరంలో కలుసుకోవడము అంటే ఉమంగాన్ని నింపుకోవడము. మరెక్కడా ఇంత పెద్ద పరివారము కలుసుకోవడాన్ని చూడలేరు, మధువనంలోనే ఇంత పెద్ద పరివారాన్ని చూడగలరు. మరి మనసులో ఏమని అనిపిస్తుంది? వాహ్ బాబా మరియు వాహ్ నా ఈశ్వరీయ పరివారము! తమ పిల్లలను చూసి బాప్‌దాదాకు ఎంత సంతోషంగా ఉంటుంది! బాప్‌దాదా అమృతవేళ అన్ని వైపులకు వెళ్తారు, వారికి అన్ని వైపులకు వెళ్ళడము ఏమంత పెద్ద విషయము. నాలుగు గంటల సమయంలో చేసుకునే మిలనములో విశేషత ఏమిటంటే 4 గంటలకు బాప్‌దాదా పిల్లలందరికీ సహజంగా వరదానాలను ఇస్తారు. వరదాన దాత యొక్క పాత్ర విశేషంగా అమృతవేళ ఉంటుంది. ఏ వరదానము కావాలన్నా అది బాప్‌దాదా ఇచ్చేస్తారు. ట్రయల్ వేసి చూడండి. కానీ మీరందరూ కూడా వరదానాలు తీసుకోవడానికి అలర్టుగా ఉండాలి. ఒకవేళ అలర్టుగా లేకపోతే బాప్‌దాదా వచ్చి వెళ్ళిపోతారు, మీరు ఆలోచిస్తూ ఉంటారు. కావున అమృతవేళకు మహత్వాన్ని ఇస్తున్నారు కానీ మరింత అటెన్షన్ ఇవ్వండి. బాప్‌దాదా ఏమి చూసారంటే సమయానుసారంగా సేవ కూడా పెరుగుతుంది, సేవ కారణంగా బాబా నుండి వరదానాలను తీసుకోవడంలో

దూరం కావడానికి వీల్లేదు. డబుల్ విదేశీయులు మెజారిటీ పురుషార్థం చేస్తున్నారు కానీ అటెన్షన్‌ను అండర్‌లైన్ చేయండి. మధువనానికి ఎలా అయినా చేరుకుంటారు, ఇందుకు బాప్‌దాదా విశేషంగా పిల్లలందరికీ అభినందనలు తెలుపుతున్నారు. సంస్కారాల విషయంలో బాప్‌దాదా ఏదైతే సూచన ఇచ్చారో దాని గురించి మేము చెయ్యవలసిందే అని భావిస్తారు మరియు అది చెయ్యడానికి రోజూ అమృతవేళ స్వమానంలో ఉండటంతో పాటు ఏదైనా ఒక సంస్కారంపై భిన్న భిన్న విధాలుగా అటెన్షన్‌ను ఉంచండి. ఈరోజు ఫలానా సంస్కారంపై విశేషమైన అటెన్షన్ ఉంచండి, మళ్ళీ రాత్రి పడుకునే ముందు బాప్‌దాదాకు తమ రోజంతటి చార్టును ఇచ్చేటప్పుడు ఆ సంస్కారం యొక్క రిజల్టును విశేషంగా వినిపించండి అప్పుడు విశేషమైన అటెన్షన్ ఉంటుంది. ఏదో ఒక సంస్కారంపై అటెన్షన్ ఉంచాలి, ఎలా అయితే స్మృతి పై అటెన్షన్ ఉంచుతారో దానితో పాటు అదే సమయంలో ఈ రిజల్టును కూడా బాప్‌దాదాకు ఇవ్వండి. ఒకవేళ ఆ రోజు మీ ఎదురుగా ఫలానా సంస్కారాన్ని తొలగించుకోవడానికి ఏ సందర్భము రాకపోతే బాబా తరఫున మీకు మీరే అభినందనలు తెలుపుకోండి. ఇలా రోజూ ఆ సంస్కారం గురించి బాబా నుండి విశేషమైన అభినందనలను తీసుకోండి అప్పుడు సంస్కారము కార్యంలోకే రావడంలో బలహీనమవుతుంది. ఎలా అయితే యోగము విషయంలో చెక్ చేసుకుంటారో అలాగే సంస్కారాలు గురించి, అవి రోజూ రాకపోయినా, అప్పుడప్పుడూ వస్తాయి. ఎవరైతే పురుషార్థీలు ఉంటారో వారికి బైఛాన్స్ పేపరు వస్తుంది, రోజూ రాదు. కానీ చెకింగ్ జరుగుతూ ఉంటే ఈ అటెన్షన్ కూడా టెన్షన్‌ను సమాప్తం చేస్తూ ఉంటుంది. ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే విదేశీయులలో కొంతమంది పిల్లలు ఏదైనా కార్యం ప్రారంభించే ముందు అటెన్షన్ ఉంచుతారు. అటెన్షన్ ఉంచేవారే ముక్తిని పొందగలరు. బాబా వరదానము కూడా ఉంది. అర్థమయిందా! ఇప్పుడు దీని వెనుక పడండి, రోజూ చెకింగ్ చేసుకుంటే రిజల్టులో సంస్కారము స్వయంగానే ఢీలా పడిపోతుంది. సంస్కారాల సబ్జెక్టులో నంబరువన్‌లోకి వెళ్ళాలన్నది బాప్‌దాదా ఆశ, ఏ సంస్కారము కావాలంటే అదే కార్యంలో రావాలి. అయిపోతుంది. అటెన్షన్‌లోకి వచ్చారు కదా, అయిపోతుంది. కానీ అటెన్షన్ ఇవ్వాలి. అటెన్షన్ లేకుండా జరుగదు. సంగఠనలోనే ఈ సంస్కారాలు ఎందుకు వస్తాయి? మీ చిత్రాలను పూజించేవారు మీ సంస్కారాల గురించి ఎంత మంచిగా పాడుతారు. అంటే మీరు అలా అయ్యారు కనుకనే పాడుతున్నారు కదా. తమ దైవీ చిత్రాన్ని ఇమర్జ్ చేసుకోండి , ఏమని పాడుతున్నారు? ఇటువంటి దేవతగా అవ్వవలసిందే కదా. అచ్ఛా. ఇకపోతే డబుల్ విదేశీయులందరూ పురుషార్థంలో సఫలతను అనుభవం చేస్తున్నారు కదా! చేస్తున్నారా? సఫలతను అనుభవం చేస్తున్నాము అని భావించేవారు చేతులెత్తండి. వాహ్! చేతులైతే మంచిగా ఎత్తుతారు. ఇప్పుడు దీనిపై అటెన్షన్ పెట్టవలసిందే అన్న లక్ష్యాన్ని ఉంచండి. ఇందులో కూడా నంబరు తీసుకోవలసిందే. మిమ్మల్ని చూసి ఇతరులకు కూడా ఉమంగం వస్తుంది ఎందుకంటే మీరు నిమిత్తులు కదా. నిమిత్తంగా ఉన్నవారికి బాప్‌దాదా సహాయము విశేషంగా లభిస్తుంది. సెంటర్లు వృద్ధి చెందుతున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పురుషార్థం వైపు అటెన్షన్ ఉంది కానీ ఇప్పుడు పరివర్తనకు నిమిత్తులుగా అయ్యేవారిగా అవ్వండి అప్పుడు మిమ్మల్ని చూసి ఇతరులకు కూడా పరివర్తన శక్తి యొక్క ఉమంగము లభిస్తుంది. పురుషార్థంలో నంబరువారీగా అయితే ఉంటారు, అది అండర్‌స్టుడ్ విషయమే, కానీ పురుషార్థం వైపు అటెన్షన్ ఉంది, అందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అటెన్షన్‌ను మరింత పెంచండి. ఇకపోతే బాప్‌దాదా నుండి ప్రియస్మృతులైతే రోజూ లభిస్తూనే ఉంటాయి. చూడండి, ఇంట్లో కూర్చుని కూడా బాప్‌దాదా ప్రియస్మృతులను ఒక్కరోజు కూడా మిస్ అవ్వరు, ఒకవేళ విధిపూర్వకంగా మురళిని చదివినట్లయితే. ఒక్కరోజు కూడా ప్రియస్మృతులు మిస్ అవ్వరు. లభిస్తుంది కదా! లభిస్తుందా? రోజూ ప్రియస్మృతులు లభిస్తున్నాయి. అందరికీ లభిస్తాయి కదా? ఇదే బాప్‌దాదా ప్రేమకు గుర్తు. మురళి మిస్ అయితే ప్రియస్మృతులను మిస్ అయినట్లే. కేవలం మురళిని మిస్ చేసుకోలేదు, బాప్‌దాదా ప్రియస్మృతులను, వరదానాలను మిస్ చేసుకున్నారు. మురళి అయితే చదువుకుంటారు కానీ బాప్‌దాదా ప్రియస్మృతులను తీసుకోవడానికి ఏ సమయమైతే ఫిక్స్ అయి ఉందో అదైతే మిస్ అయినట్లే. కావున ఉమంగము ఉన్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా, మురళిని మిస్ చేస్తూ ఉంటారా? డబుల్ విదేశీయులలో ఉన్నారా? మురళి మిస్ చేసేవారు ఎవరైనా ఉన్నారా? కావాలంటే ఫోన్ ద్వారా అయినా వినండి. చదవలేకపోతే ఎలాగైనా వినండి. హాజరు తప్పక వేసుకోండి. అచ్ఛా. సభలో ఎవరైతే వచ్చారో, క్రొత్తవారు కూడా ఉన్నారు, పాతవారు కూడా ఉన్నారు, ఈ విషయాన్ని పక్కా పక్కా పక్కా నోట్ చేసుకోండి – మురళి మిస్ అవ్వకూడదు. ఎందుకంటే బాబా రోజూ పరంధామం నుండి వస్తారు, ఎంత దూరం నుండి వస్తారు, పిల్లల కోసం వస్తారు కదా! ఎలా అయితే బాబా మురళి మిస్ చెయ్యరో అలాగే పిల్లలు కూడా మురళిని మిస్ చెయ్యకూడదు. అచ్ఛా.

ఇప్పుడు మధువనానికి వచ్చేటప్పుడు ఫారమ్ నింపుతారు కదా, అందులో మురళి రోజూ చదివారా లేక ఎన్ని రోజులు మిస్ అయ్యారు అన్నది కూడా వ్రాయండి. ఒప్పుకుంటారా? ఎవరైతే ఒప్పుకుంటారో వారు చేతులెత్తండి. మధువనంవారు కూడా చేతులెత్తండి. ఏ కారణం చేతకూడా మురళి మిస్ అవ్వకూడదు. ఎలా అయితే భోజనం మిస్ చెయ్యరో అలాగే ఇది కూడా భోజనమే కదా. అది శరీరానికి భోజనమైతే ఇది ఆత్మకు భోజనము. మంచిగా అనిపించిందా. క్రొత్తగా వచ్చినవారు కూడా, రావడానికైతే లభించింది కదా. వారు కూడా ఈ నియమాన్ని పాటించాలి. ఎలా అయితే ఇతర నియమాలు ఉన్నాయో అలాగే ఇది కూడా నియమమే. బ్రాహ్మణులు అంటేనే మురళి వినేవారు, సేవ చేసేవారు. అచ్ఛా. ఏ ఏ జోన్ల నుండి వచ్చారో, వారిని వేరువేరుగా లేపండి.

**తమిళనాడు :–** వీరు సేవ కోసం వచ్చారు. చాలా మంచిది. సేవ అంటే మేవ తినడము.

**నేపాల్ :–** చాలా బాగుంది. సేవ కోసం ఇంతమంది రావడము బాప్‌దాదాకు చాలా బాగా నచ్చింది. సేవలో రావడము అంటే యజ్ఞంపై ప్రేమ ఉన్నట్లు. ఎవరైతే వచ్చారో అందరికీ బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు, అందరూ యజ్ఞ స్నేహీలు, యజ్ఞ సహయోగి ఆత్మలు.

**బెంగాల్ :–** బాగుంది, ఎవరైతే వచ్చారో వారు మంచి సంఖ్యలో రావడాన్ని, మంచి ఉమంగ ఉత్సాహాలతో రావడాన్ని బాప్‌దాదా చూసారు. సదా యజ్ఞ స్నేహులుగా, యజ్ఞ సేవకులుగా అయి ఉండండి. తనువు ద్వారా, మనసు ద్వారా లేక ధనము ద్వారా కావచ్చు, యజ్ఞాన్ని ఎవరు రచించారు? బాబా రచించారు. ఎవరికోసం రచించారు? పిల్లలకోసం రచించారు. బ్రాహ్మణులైన మీరు లేకపోతే యజ్ఞాన్ని రచించడం జరుగదు. మరి అందరూ సేవ మంచిగా చేసారు కదా. నిమిత్తంగా ఉన్నవారి ద్వారా అందరికీ సర్టిఫికేట్ కూడా లభిస్తుంది. చాలా బాగా సేవ చేసారు, ఇక ముందు కూడా చేస్తూ ఉంటారు. అమరంగా ఉంటారు.

**బీహార్ :–** పేరు ఉన్నదే బీహార్, చూడండి పేరు ఎంత మంచిగా ఉందో. బీహార్ అంటే సదా బహార్.

**ఒరిస్సా :–** ప్రతి ఒక్కరూ మంచి సంఖ్యను తీసుకువచ్చారు. ఏ జోన్ అయితే వచ్చిందో అందరి సంఖ్యను చూసి, సేవపై ప్రేమ ఉన్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సదా ముందుకు వెళ్తూ ఉండండి, ముందుకు వెళ్తున్నారు, వెళ్తూ ఉండండి.

**అస్సాం :–** ఒకరిని మించి మరొకరు ముందుండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎవరైతే వచ్చారో వారిలో ఒకరిని మించి మరొకరికి ఉమంగ ఉత్సాహాలున్నాయి. సేవకు పుణ్యము ఉంటుంది, మరి పుణ్యాన్ని సంపాదించుకునే ఆత్మలు మీరు, ఎందుకంటే సేవతో ఆశీర్వాదాలు లభిస్తాయి. కావున మీరు సేవ చెయ్యలేదు కానీ పుణ్యాన్ని జమ చేసుకుని వెళ్తున్నారు. అచ్ఛా.

**బంగ్లాదేశ్ :–** కొద్దిమంది ఉన్నారు. ఎవరైతే సేవ చేసారో, వారందరూ యజ్ఞ స్నేహము మరియు యజ్ఞ సేవ యొక్క స్టాంపును తమపై వేసుకున్నారు. టైటిలే ఉంది యజ్ఞ స్నేహి అని. అచ్ఛా. చాలా బాగా చేసారు.

**ఝార్ఖండ్ :–** కొద్దిమంది ఉన్నా కూడా సేవ అయితే ప్రేమగా చేసారు. ఎవరైతే ఉన్నారో వారు తమ భవిష్యత్తును తయారు చేసుకున్నారు. తయారు చేసుకుంటూ ఉండండి. ఎంతగా యజ్ఞ సేవను చేస్తారో అంతగా జమ చేసుకుంటారు. ఎక్కువ సేవ, ఎక్కువ జమ. అచ్ఛా.

ఇప్పుడు మీరైతే సమ్ముఖంలో కూర్చుని ఉన్నారు కానీ మీకన్నా కూడా ఎక్కువ సంఖ్యను భిన్న భిన్న స్థానాల వారిని బాప్‌దాదా చూస్తున్నారు. మీరు సమ్ముఖంలో ఉన్నారు, వారు దూరంగా కూర్చున్నా కూడా హృదయంలో ఇమిడి ఉన్నారు. మీరైతే ఉండనే ఉన్నారు అందుకే ఇక్కడకు చేరుకున్నారు కదా. కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే దూరంగా కూర్చున్నా కూడా ప్రేమగా వింటున్నారు. చూస్తూ కూడా అందరూ మంచిగా ఉన్నారు. ఈ సైన్సు మీకు పనికివస్తుంది అని బాబా ప్రారంభంలోనే చెప్పారు. మరి చూడండి, దూరంగా కూర్చుని కూడా సమీపతను అనుభవం చేయించేది ఈ సైన్సు సాధనము. వినాశనంలో కూడా సహాయపడుతుంది. అది కూడా అవసరమే. మీ బ్రాహ్మణ జీవితంలో కూడా బంగారు అవకాశాన్ని ఇచ్చింది. మరి సైన్సువారు కూడా మీకు సహయోగులుగా ఉన్నారు. సైన్సువారు ఏమి చేస్తున్నారు అని వారిని చెడుగా భావించవద్దు. ఎవరి పని ఏది ఉంటుందో అది చెయ్యవలసి వీంటుంది. సైన్సు కూడా మీకు సహయోగిగా ఉంది, ఇకముందు కూడా అవుతుంది. అచ్ఛా.

మీటింగ్ వగైరా చేసేవారు ఎవరైతే ముందు కూర్చున్నారో, విదేశీ టీచర్లు, నిమిత్తులు. బాప్‌దాదా అన్నీ వింటారు. తప్పకుండా అన్ని చోట్లకు తిరుగుతూ ఉంటారు, తిరుగుతూ అన్నీ అర్థం చేసేసుకుంటారు. ఏ సమయంలో అయితే అవసరమైన విషయాన్ని మీరు ఫైనల్ చేస్తుంటారో అప్పుడు బాప్‌దాదా తిరుగుతూ వినేస్తారు మరియు అభినందనలు కూడా తెలుపుతారు కానీ మీరు చాలా బిజీగా ఉంటారు. కానీ బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది ఎందుకంటే చిన్న పెద్ద సెంటర్లు విస్తారంగా వ్యాపించి ఉన్నాయి. భాషలు కూడా భిన్న భిన్నమైనవి ఉన్నాయి. ఇండియాలో కూడా భిన్న భిన్న భాషలు ఉన్నాయి కానీ విదేశాలలో కూడా భిన్న భిన్న భాషలున్నప్పటికీ అందరినీ కలుపుకుంటూ ఒకటిగా చేస్తున్నారు, అవుతున్నారు, అందరికీ ఇది మంచిగా అనిపిస్తుంది కావున బాప్‌దాదా సంతోషిస్తున్నారు. రండి, మీటింగ్ చేయండి, అందరినీ ఒక్క నియమంలో, ఒక్క పద్ధతిలో, ఒక్క విధంగా చెయ్యండి. బాప్‌దాదాకు ఒక విషయంలో చాలా సంతోషంగా ఉంది, మొదట్లో కల్చర్ ఉంది, ఇండియన్ కల్చర్ అన్న మాట వినిపించేది కానీ ఇప్పుడు ఆ మాట లేదు. అందరూ బ్రాహ్మణ కల్చర్‌వారిగా అయిపోయారు, ఇందుకు అభినందనలు. కృషి చేసారు. ఇండియావారు కూడా చాలా కాన్ఫరెన్సులు చేస్తారు, మీటింగ్‌లు కూడా చేస్తారు.

బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు కానీ రోజూ రాత్రి స్వయానికి బాప్‌దాదా ప్రియస్మృతులను మరియు అభినందనలను తీసుకోండి, బాప్‌దాదా అభినందనలను రోజూ తీసుకోండి. బాప్‌దాదా ఇస్తారు మరియు మీరు కూడా స్వయం నుండి తీసుకోండి. బాప్‌దాదా వదిలిపెట్టరు, ఇండియావారైనా, విదేశీయులైనా సరే, ఎలా అయితే అమృతవేళ తిరుగుతారో అలాగే రాత్రి కూడా అందరికీ గుడ్‌నైట్ చెప్తారు. అందుకే స్వయానికి అభినందనలు ఇచ్చుకుని తర్వాత పడుకోండి. అచ్ఛా.

ఇప్పుడు అన్ని వైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులతో పాటు అభినందనలను తెలుపుతున్నారు. సదా ఉమంగ ఉత్సాహాలలో ముందుకు వెళ్తున్నారు మరియు వెళ్తూ ఉంటారు. ఎప్పుడూ, ఏ కారణం చేత కూడా మీ ఉమంగ ఉత్సాహాన్ని తగ్గించుకోవద్దు. విషయము, విషయమే కానీ పురుషార్థము మరియు బాబా ప్రేమ మనవి కావున ఎప్పుడు కూడా మీ బుద్ధిని బాబాపై కాకుండా ఇతర విషయాలలో బిజీగా ఉంచకండి. బాబా, బాబా మురళి మరియు బాబా ద్వారా లభించిన సేవ చేస్తూ ఉండండి. అచ్ఛా. ఇప్పుడు ఏమని చెప్పమంటారు, తోడుగా ఉండవలసిందే. సెలవు తీసుకుంటాము అని అయితే చెప్పలేము కదా. కలిసి ఉంటాము, కలిసి నడుస్తాము మరియు కలిసి వస్తాము. అచ్ఛా. ఇప్పుడు సమాప్తి.

**మోహిని అక్కయ్యతో :-** అకస్మాత్తుగా జరిగేవాటిలో ఏదో ఒక విధమైన అలసట ఉంటుంది, అది బుద్ధి యొక్క అలసట కావచ్చు లేక శారీరక అలసట కావచ్చు. విశ్రాంతిగా ఉండండి. ఎక్కువ పరిగెత్తడము, అభిరుచి ఉంటే చెయ్యండి, లేకపోతే వద్దు. ఒక్కోసారి ఒంటరిగా అయినప్పుడు తిరగాలనిపిస్తుంది కానీ ముందు మీ ఆరోగ్యాన్ని చక్కగా చేసుకోండి. ఎక్కువ అటెన్షన్‌ను పెట్టండి. ఇప్పుడు త్వరత్వరగా అవుతుంది. విశ్రాంతి తీసుకోండి. బుద్ధికి విశ్రాంతిని ఇవ్వండి. ఆ విశ్రాంతి పెద్ద విషయము కాదు, బుద్ధికి విశ్రాంతిని ఇవ్వండి.

**దాదీ రతన్‌మోహిని దుబాయ్‌వారి స్మృతిని అందించారు :-** అందరికీ స్మృతిని ఇవ్వండి.

**పర్‌దాదీతో :-** చూసారా, మీ జోన్ ఎంత పెద్దగా ఉన్నదో. (బాబా కూర్చున్నారు) కానీ నిమిత్తమైతే మీరే కదా. స్థాపన చేసారు కదా. చెప్పడమైతే పర్‌దాదీ జోన్ అనే అంటారు కదా. అందరూ ఒప్పుకుంటారు.

**ఆంటీ అంకుల్ స్మృతిని అందించారు :-** బాప్‌దాదా ముగ్గురు, నలుగురు ఎవరైతే సేవలో ఉన్నారో, ప్రత్యేకంగా అంకుల్‌కు హృదయపూర్వక చాలా చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. (ఆంటీ ఆరోగ్యం కూడా మంచిగా ఉండటం లేదు) చూడండి, మీరు కూడా మీది సంభాళించుకోండి, సేవ చెయ్యండి కానీ స్వయాన్ని కూడా సంభాళించుకోండి ఎందుకంటే మీరు యజ్ఞానికి స్పెషల్ నిమిత్త ఆత్మ. ఇప్పటివరకు ఎవ్వరూ పొజిషన్‌లో ఉంటూనే జ్ఞానంలోకి రాలేదు. సేవలో ఉంటూ, ఉన్నత హోదాలో ఉంటూ కూడా పరివారాన్ని కూడా తీసుకువచ్చిన మొట్టమొదటి యుగళ్ మీరే. కేవలం ఇద్దరే రాలేదు, పూర్తి పరివారం సహితంగా వచ్చారు, కావున మీరిద్దరూ స్పెషల్. మరి బాప్‌దాదా ఎంతని చెప్పాలి,వేయి సార్లు, లక్ష సార్లు చాలా-చాలా ప్రేమతో స్మృతి కూడా చేస్తారు మరియు ఇప్పుడు కూడా చాలా చాలా చాలా చాలా ప్రియస్మృతులను అందిస్తున్నారు.

**ప్రీతమ్ బెహన్ ఆరోగ్యం మంచిగా లేదు, కుల్‌దీప్ బెహన్ స్మృతిని అందించారు :-** ఇప్పుడు నడవనివ్వండి, ఈ సూచనయే సరైనది. బాబా కూడా సహయోగిగా ఉన్నారు.

**దాదీ జానకితో :-** సమయానికి మంచిగా అయిపోయారు కదా. ఇదే బాబా సహాయము. (హంసా అక్కయ్యతో) సేవ మంచిగా చేస్తారు, ఇందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ఇంకొకరు ఎక్కడ? (ప్రవీణ అక్కయ్య) ఇద్దరికీ బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. శ్రమించి సమయానికి మంచిగా చేసేసారు, అందరికీ లాభం కలిగింది. ఎవ్వరూ వంచితమవ్వలేదు. క్లాస్ లభించింది. కావున సంభాళించేవారికి అభినందనలు.

**నీలు అక్కయ్యతో :-** ఇంత సమయాన్ని రథాన్ని నడిపించడము, సమయానికి సేవా అవకాశాన్ని ఇప్పించడము, ఇందుకు అభినందనలు. రథం యొక్క అద్భుతం కూడా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. 42 సంవత్సరాలు రథం నుండి సేవను తీసుకున్నారు, తీసుకునేది బాబాయే కానీ సేవ సమయంలో నిమిత్తమైన రథము హాజరు అవ్వడము, ఒక్కసారి కూడా మిస్ అవ్వలేదు. సరళ స్వభావము ఉన్న కారణంగా రథాన్ని నడిపించడము వీలవుతుంది. (దాదీ జానకితో) వీరు కూడా సేవలో ఎంతో ఉమంగ ఉత్సాహాలు కలిగినవారు. అందుకే సేవ సమయానికి మంచిగా అయిపోతారు. (బాబా మంచిగా చేసేస్తారు, ఇది కూడా బాబా...) ఇది చతురత.

బ్రహ్మా బాబా అంత పెద్ద వయస్సులో కూడా నడిపించారు, ఇప్పటికీ నడిపిస్తున్నారు. ఎప్పటివరకు నడిపిస్తారో అది డ్రామాలో చూస్తూ ఉందాము. బాప్‌దాదా అద్భుతాలను చూస్తూ ఉండండి, ప్రపంచంలోని ధమాల్‌ను వింటూ ఉండండి. మీకైతే ఏ చింత లేదు, నిశ్చింత చక్రవర్తులు. బ్రాహ్మణులైన మీకు ఏది జరుగుతుందో అంతా మంచే జరుగుతుంది. మీకైతే ఇదే సంగమము, అమృతవేళ అవుతుంది. అమృతవేళ తర్వాత ఏమి వస్తుంది? పగలు వస్తుంది కదా! మరి పగలు రావలసిందే. ఏమవుతుంది అన్న సంకల్పము కూడా రానివ్వద్దు. పగలు రావలసిందే. మన రాజ్యము రావలసిందే. నిశ్చితమైనది. నిశ్చితమైన విషయము ఎప్పుడూ మారదు.

**కుంజ్ దాదీతో :-** అందరూ లెక్కాచారాలను సమాప్తం చేసుకుంటున్నారు. మంచిగా ఉన్నారు కదా. అచ్ఛా. మంచిగా అయిపోతారు. విశ్రాంతిగా కూర్చోండి. బుద్ధికి విశ్రాంతి మరియు శరీరానికి కూడా విశ్రాంతి. ఈరోజుల్లో రెండింటికీ విశ్రాంతి కావాలి. ఎందుకంటే బుద్ధిలోని అలజడి శరీరంపై ప్రభావం చూపుతుంది. మంచిగా అయిపోతారు. అవ్వవలసిందే.

**డా. అశోక్ మెహతా స్మృతిని అందించారు, వారికి హార్ట్ సర్జరీ అవ్వనుంది :-** మంచిది, ధైర్యము కలవారు. ధైర్యము సహాయాన్ని అందిస్తుంది, ఇప్పిస్తుంది కూడా. ధైర్యాన్ని కోల్పోయేవారు కాదు. కొద్దిగా ఏదైతే ఉందో అది కూడా మంచిగా అయిపోతుంది కానీ కొద్దిగా విశ్రాంతి తప్పకుండా తీసుకోవాలి. ఇలాంటి విషయాలలో కొంత సమయము విశ్రాంతి తప్పనిసరి. హాస్పిటల్‌కు వెళ్ళవలసిందే అని కాదు. కొద్దిగా విశ్రాంతి తీసుకుంటే ముందుకోసం సహాయం లభిస్తుంది. లేకపోతే అలసట అన్నది ఏదో ఒక విధంగా తన ప్రభావాన్ని చూపిస్తుంది. కొద్ది రోజులు తప్పకుండా విశ్రాంతి తీసుకోవాలి.

**ఈ రోజు ఉష జన్మదినము అని రమేష్ అన్నయ్య అన్నారు :-** వారిని అప్పుడప్పుడూ వతనంలోకి పిలుస్తాము, సంతోషంగా ఉన్నారు. ఎటువంటి కష్టము లేదు.

వెనుక కూర్చుని ఉన్న పిల్లలను బాప్‌దాదా తమ హృదయంలో చూస్తున్నారు. హాల్‌లో వెనుక కూర్చునిఉన్నా కూడా ప్రేమలో సమీపంగా మరియు హృదయంలో కూడా సమీపంగా ఉన్నారు.

**కొంతమంది వి.ఐ.పీలు బాప్‌దాదాను కలుస్తున్నారు :-** ఎక్కడ ఏ కార్యం చేస్తున్నాకానీ మీ జీవితంలో సంతోషాన్ని మాత్రం పోగొట్టుకోవద్దు. సదా సంతోషంగా ఉండండి ఎందుకంటే సంతోషం వంటి ఔషధం లేదు అని అంటారు. జీవితాన్ని జీవించే, చాలా మంది జీవిస్తున్నారు కానీ సంతోషంగా జీవించినప్పుడు జీవితంలోని ఆనందాన్ని పొందగలరు. సంతోషం లేకపోతే ఒకసారి ఒక విధంగా, మరోసారి మరో విధంగా ఉంటారు. (మీ ఆశీర్వాదం కావాలి) అది కావాలంటే కళ్ళు తెరుచుకున్నప్పుడల్లా, పరుపుపై ఉన్నాకానీ కళ్ళు తెరుచుకోగానే పరమాత్మతో గుడ్‌మార్నింగ్ చెప్పండి. ఇదైతే చెయ్యగలరు కదా. కేవలం ఉదయాన్నే ఒకవేళ పరమాత్మను స్మృతి చేసినట్లయితే రోజంతా మీకు మంచిగా అవుతుంది. ఇందులో కష్టం కూడా లేదు. లేవవలసిందే కదా. కేవలం గుడ్‌మార్నింగ్ శివబాబా. మీరు నిమిత్తులు కదా. మరి మిమ్మల్ని చూసినప్పుడు ఇతరులలో కూడా సంతోషం కలుగుతుంది. ఎందుకంటే జీవితంలో ఏదో ఒక ప్రాప్తి

కావాలి కదా. కావున అన్నిటికన్నా పెద్దది సంతోషము. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు. డబ్బులు పోయినా కానీ సంతోషాన్ని పోగొట్టుకోవద్దు. డబ్బులు వచ్చేస్తాయి, సంతోషంతో డబ్బులు డబుల్ అవుతాయి. వస్తూ ఉండండి. ఎక్కడ ఉన్నాకానీ ఫోన్ ద్వారా సంపర్కంలో ఉండండి. ఎప్పుడైనా ప్రాబ్లమ్ వస్తే ఏదైతే విన్నారో, వరదానాలను విన్నారో దానిని గురించి ఆలోచించండి.

2) సదా ఉదయాన్నే శివబాబాకు గుడ్ మార్నింగ్ చెయ్యండి. ఉదయాన్నే ఎవరి ముఖమైతే చూస్తామో రోజంతా అలాగే ఉంటుంది అని అంటారు కదా. కావున సదా సంతోషంగా ఉండండి. ఏ విషయము వచ్చినాకానీ దానిని సంతోషంగా తొలగించండి.

**డబుల్ విదేశీ ఆర్.సి.ఓ మీటింగ్ సోదరసోదరీలతో :-** (ఈరోజుకి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి) అభినందనలు. 25 సంవత్సరాలు మీటింగ్ చేస్తూ వచ్చారు. ఏ మీటింగ్ అయితే చేస్తారో ఆ మీటింగ్‌ను ప్రాక్టికల్‌లోకి తీసుకురావడంలో సఫలత లభిస్తూ ఉంది కదా! సఫలత ఉంది కదా. ఎందుకంటే ఏమి చేసినా కానీ దాని రిజల్టు మంచిగానే అవ్వనున్నది. మరి మీరు ఏదైతే చేస్తారో, టైమ్ కేటాయిస్తున్నారో, సంగమ సమయము చాలా విలువైనది. మరి రిజల్టు ఎంత వచ్చింది అని రిజల్టును పరిశీలించుకోండి. రిజల్టుతో సంతోషం కలుగుతుంది. మీరు అన్నారు మరియు అది జరిగింది. ఎందుకంటే జ్ఞానము అంటే చెయ్యడము మరియు జరగడము రెండూ కలిసి ఉండటము. మరి ఇంత సమయంలో ఏదైతే చేసారో, మంచిగానే చేసారు, ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారి ద్వారా ఏ కార్యమైతే జరుగుతుందో అది మంచిగానే జరుగుతుంది అని బాబాకు కూడా తెలుసు. అందుకే మిమ్మల్ని నిమిత్తంగా చెయ్యడం జరుగుతుంది. లేకపోతే నిమిత్తంగా చేసేవారు కాదు. ప్రతి సంవత్సరం చెయ్యాలి అన్న మీ భావన కూడా మంచిగా ఉంది. కావున ఏదైతే చేస్తారో దాని రిజల్టును చూడండి. ప్రాబ్లమ్ అయితే వస్తుంది కానీ ప్రాబ్లమ్ తొలగిపోతుంది. ప్రాబ్లమ్, ప్రాబ్లమ్‌గా ఉండకూడదు. పరిష్కరింపబడటమే సఫలత. ఇప్పటి వరకు ఏదైతే జరిగిందో మంచిగా జరిగింది, అందుకే ఇన్ని సంవత్సరాలు జరిగింది, లేకపోతే ఆగిపోయేది కదా. జరుగుతూ వచ్చింది. ఏ విషయము ఎలా ఉన్నాకానీ దాని చింత లేదు, నడుస్తూ ఉంది. కావున తప్పకుండా ఏదో ఒక సఫలత లభించి ఉంటుంది. మరి నడిపిస్తూ ఉండండి కానీ ఎంత సమయమైతే మహారథులందరూ ఇచ్చారో, మీ సమయము కూడా విలువైనది కదా. అంతగా ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. ఒక్కసారిగా అవ్వదు, కొద్దిగా సమయము పడుతుంది, అయినా ఫర్వాలేదు కానీ సమయానుసారంగా, ఎంతమంది మహారథులున్నారు? అందరి సమయము ఎంత విలువైనది, దాని అనుసారంగా రిజల్టు ఉన్నదా? రిజల్టును పదే పదే వారి ముందు రిపీట్ చెయ్యండి. ఇది మిగిలి ఉంది, దీనిని మేము పూర్తి చెయ్యాలి. అప్పుడు వచ్చే సంవత్సరంలో మీటింగ్ చేసి దానికోసం ప్లాన్ తయారుచేసి చేయవలసిందే. ఈ అటెన్షన్ తప్పనిసరి. పరస్పరంలో కలుసుకుంటూ ఉండటం బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఎందుకంటే చాలా సమయం దూరంగా ఉంటారు కదా, మధువనంలో వచ్చి కలుసుకుంటారు. ఇది కూడా మంచిది. నష్టమేమీ లేదు, లాభమే ఉంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేస్తూ ఉండండి.

**విదేశీ సేవలకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి :-** వృద్ధి కూడా మంచిగా అయింది. దానినుండి ఫలితం వచ్చింది. కావున ముందుకు వెళ్తూ ఉండండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. (ఢిల్లీలో పెద్ద ప్రోగ్రాము అవ్వనున్నది) వీలైనంతవరకు ఇందులో విదేశము మరియు ఇండియాను కలుపుకుంటూ చేస్తే మంచిది. (వన్ వన్ ఫామిలీ ప్రోగ్రామ్ పెట్టడం జరిగింది) ప్రారంభంలో లండన్‌లో ఈ విషయము యొక్క ప్రభావము చాలా ఉంది. వీరి స్టేజిపైన తెల్లవారు-నల్లవారు అన్ని ధర్మాలవారు కలిసి కూర్చునేవారు. వీరిలో ఆ భేదభావాలు లేవు, అందరూ కలిసి ఒక్కరినే నమ్ముతారు. ఈ ప్రభావము చాలా మంచిగా ఉంటుంది. ఇప్పుడు ఎలా అయితే సేవలు నలువైపుల జరుగుతున్నాయో, వీరు అందరినీ ఒప్పుకుంటారు అన్న మంచి అభిప్రాయం ఉంది. గాడ్ ఈజ్ వన్ అని ఏదైతే అంటారో, వారు ఈ వన్‌ను తీసుకువస్తారు. ప్రోగ్రామ్ ఢిల్లీలో కదా, మరి స్టేజిపైన అందరూ ఉండాలి. ఎలా అయితే (బాహ్‌రేన్‌లో) అన్ని రకాల డ్రస్ వేసుకునేవారు వచ్చారో, ఆ డ్రస్‌లోనే రావాలి. ఎక్కడ ఏ డ్రస్ వారున్నాకానీ స్టేజీపై కలిసి కనిపించాలి. (గాయత్రి అక్కయ్యతో) మీరు కూడా కృషి చేస్తున్నారు కదా, నిమిత్తంగా అవుతున్నారు. బాబా అయితే తోడుగా ఉండనే ఉన్నారు.

## "మనసా సేవ ద్వారా ఆత్మలకు అంచలిని ఇచ్చే సేవను చేస్తూ, బహుకాలము నుండి తీవ్ర పురుషార్థము చేసి ఎవరెడీగా ఉండండి అప్పుడు మాలలో పూసగా అయిపోతారు"

ఈ రోజు స్నేహ సాగరుడు తమ స్నేహి పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. నా బాబా, రండి అని పిల్లలు గుర్తు చేసుకున్నారు. బాబా కూడా నా స్నేహి పిల్లలు అని అంటారు. స్నేహములో ఎంతటి ఆకర్షణ ఉందంటే పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాను తమవారిగా చేసుకున్నారు, అలాగే బాబా కూడా పిల్లలు ప్రతి ఒక్కరినీ నా పిల్లలూ అంటూ తమలో ఇముడ్చుకున్నారు. అద్భుతంగా ఉంది, పిల్లలు నా బాబా అన్నప్పుడు నా అన్న పదంలో ఎంత స్నేహము నిండి ఉందంటే బాబా కూడా నా పిల్లలు అని అంటున్నారు, స్నేహము ఏమేమి చేస్తుంది కదా! పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో ఈ రోజు స్నేహపు అలలు కనిపిస్తున్నాయి, ఇది చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. స్నేహమే హృదయమును సొంతం చేసుకునేందుకు సాధనము. పిల్లలందరిలో ఈ రోజు స్నేహపు అలలను చూసి బాప్‌దాదా ఎంతగానో సంతోషిస్తున్నారు.

ఇప్పుడిప్పుడే 5 నిమిషాల కొరకు బాప్‌దాదా అందరితో డ్రిల్ చేయిస్తున్నారు. తమ మనసా శక్తితో, సృష్టిలో ఉన్న మీ భక్తులు లేక అనేక దుఃఖి, అశాంత ఆత్మలు మిమ్మల్ని గుర్తు చేసుకుంటున్నాయి. హే మా పూర్వజులారా! కొద్ది సమయం కోసమైనా మాకు శాంతిని ఇవ్వండి, కొద్దిగా సుఖము యొక్క అంచలిని ఇవ్వండి, కాపాడండి - ఇటువంటి ఆత్మలను ఇక్కడ కూర్చునే ఇమర్జ్ చేసుకోండి, వారి మొర వినిపిస్తుందా! కాపాడండి, కాపాడండి. మరి అటువంటి ఆత్మలకు మీ మనసా శక్తి ద్వారా సుఖశాంతుల కిరణాలను అందించండి. ఈ మనసా సేవ రోజంతటిలో పదే పదే చేస్తూ ఉండండి ఎందుకంటే బాబాతో పాటు పిల్లలైన మీరు కూడా విశ్వ సేవకులు. ఎలా అయితే వాణి ద్వారా రోజంతటి సేవలకు నిమిత్తమవుతారో అలాగే మధ్య-మధ్యలో మనసా సేవను కూడా అభ్యాసం చేస్తూ ఉండండి. ఇందులో మీకు కూడా లాభము ఉంది ఎందుకంటే ఒకవేళ మీ మనసు సదా సేవలో బిజీగా ఉన్నట్లయితే మధ్య మధ్యలో మీ వద్దకు మాయ అనవసరమైన లేక వ్యర్థ సంకల్పాలను తీసుకురావడము నుండి రక్షింపబడతారు. శ్రమ చేయవలసిన అవసరం లేదు. ఇప్పుడు బాప్‌దాదా ఎలా ఉన్నారు అని అడుగుతున్నారు! మరి ఏమని జవాబు ఇస్తారు? పురుషార్థం జరుగుతుంది కానీ అప్పుడప్పుడూ....సదా పురుషార్థం జరగడం లేదు. అప్పుడప్పుడూ అన్న పదము సమాప్తమైపోవాలి - బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరి దగ్గర ఈ రికార్డ్‌ను చూడాలనుకుంటున్నారు. అప్పుడప్పుడూ అన్న పదము సమాప్తమైపోవాలి, ఇది వీలవుతుందా? సమయానికి తయారైపోతారా? అవుతున్నాము, అయిపోతాము... వీటికి బదులుగా ఇప్పుడు ఎవరెడీగా అవ్వగలరా? ఎందుకని? ఎవరెడీగా ఉండే అభ్యాసము మాయాజీత్, మన్‌జీత్ జగత్‌జీత్ - ఈ సంస్కారము కూడా చాలా సమయము నుండి తయారు చేసుకుంటేనే అంతిమ సమయంలో కూడా ఈ బహుకాలపు అభ్యాసము విజయిగా తయారుచేసి మిమ్మల్ని విశేషంగా మాలలో పూసగా చేస్తుంది. పాస్ విత్ ఆనర్‌గా అవుతారు. పాస్ కాదు, పాస్ విత్ ఆనర్. మరి చెప్పండి, ఈ ధైర్యము ఉంది కదా! పాస్ విత్ ఆనర్‌గా అవ్వాలి కదా? ఎవరైతే ద్వాపరం నుండి ఇప్పటి వరకు పూజ్యులుగా అయ్యారో అనగా మాలలో పూసగా అవుతారో, మరి వారు మాలలో పూసగా అయ్యే శుద్ధ సంకల్పాన్ని తీసుకున్నారు కదా!

బాప్‌దాదా కూడా రోజూ అమృతవేళ తమ మాలలోని పూసలను చూసి వారితో విశేష మిలనము జరుపుతారు. మరి మీరందరూ స్వయాన్ని మాలలోని పూసలుగా భావిస్తున్నారు కదా! 16 వేల మాల కూడా ఉంది, కానీ అది రెండవ నంబరు మాల అవుతుంది కదా! విశేషంగా ఏ మాల అయితే గాయనము మరియు పూజ్యనీయ యోగ్యంగా అవుతుందో అది మొదటి మాల. ఈ రోజు బాప్‌దాదా ఆ పూసలను చూస్తున్నారు ఎందుకంటే బ్రహ్మా బాబాతో పాటు విశేషంగా రాజ్యాధికారికి తోడుగా వారే ఉంటారు. కావున ఈ రోజు బ్రహ్మా బాబా తమ ఇప్పటి తీవ్ర పురుషార్థి మరియు భవిష్య రాజ్యాధికారి పిల్లలను చూస్తున్నారు. సింహాసనంపై అయితే ఇద్దరే కూర్చుంటారు కానీ రాజుకు తోడుగా ఉండేవారిది మొదటి మాల అవుతుంది. మరి స్వయాన్ని పరిశీలించుకోండి. బాప్‌దాదాతో పాటు అయితే వెళ్తారు ఎందుకంటే ఇప్పుడు మీ అందరిదీ రిటర్న్ జర్నీ. వెళ్ళవలసే ఉన్నప్పుడు, బాబాతో పాటు వెళ్ళాలి, ఒంటరిగా వెళ్ళేది లేదు. మరి తోడుగా వచ్చే సమీప పూసలు ఎవరవుతారు? ఎవరైతే బహుకాలము నుండి తీవ్ర పురుషార్థం చేస్తున్నారో వారే అవుతారు. పురుషార్థం కాదు, అప్పుడప్పుడూ కాదు. బహుకాలపు తండ్రి సమానులే రాజ్యాధికారులుగా అవుతారు. మరి మీరు ఏమని భావిస్తున్నారు? తీవ్ర పురుషార్థం ఉన్నదా? నేను పురుషార్థి లైనులో ఉన్నాను అని స్వయం గురించి భావించేవారు చేతులెత్తండి. తీవ్ర పురుషార్థి, పెద్దగా చేతులెత్తండి, చిన్నగా కాదు. అచ్ఛా. చాలామంది ఎత్తుతున్నారు. మళ్ళీ పెద్దగా చేతులను ఎత్తండి. అచ్ఛా.

బాప్‌దాదా అయితే రోజూ పిల్లల చార్టును చూస్తారు. మెజారిటీ తీవ్ర పురుషార్థిగా కూడా ఉన్నారు కానీ అప్పుడప్పుడూ అన్న పదాన్ని కూడా ఉపయోగిస్తూ ఉంటారు. కానీ అని బాబా ఎందుకు అంటున్నారు? అటెన్షన్ ప్లీజ్, సూక్ష్మ సంకల్పాలలో కూడా అలజడి రాకూడదు. అచల్ అడోల్ - శుద్ధ సంకల్పధారులుగా బహుకాలము నుండి అవ్వవలసిందే. కొంతమంది పిల్లలు చాలా మధురంగా రూహ్‌రిహాన్ చేస్తూ ఉంటారు. ఏమంటారంటే, బాబా, మేము తయారైపోతాము. సమయం ఎంత సమీపిస్తూ ఉంటుందో అంతగా పరిస్థితులు అలజడిలోకి వస్తూ ఉంటాయి అప్పుడు వైరాగ్యమైతే ఆటోమేటిక్‌గా వస్తుంది. కానీ అప్పుడు మీకు టీచర్ ఎవరు అయినట్లు? సమయమా లేక బాబానా? సమయమైతే మీ రచన. బహుకాలపు తీవ్ర పురుషార్థము

అంతిమంలో పాస్ విత్ ఆనర్‌గా చేస్తుంది అని ఇప్పుడు బాప్‌దాదా సూచనను ఇస్తున్నారు. పాస్ అయితే అందరూ అవుతారు కానీ పాస్ విత్ ఆనర్‌గా అవ్వడానికి బహుకాలము నుండి నిరంతర తీవ్ర పురుషార్థము అవసరము. కావున ఈ రోజు తారీఖును నోట్ చేసుకోండి, ఒకవేళ ఇప్పుడు కూడా అప్పుడప్పుడూ, సమ్‌థింగ్ అనగా ఏదో ఒకటి అవుతాము, చేద్దాములే అన్న పదాలు ఇంకా వస్తూ ఉంటే... బాబా ప్రేమ అయితే సదా ఉంటుంది. చివరి గింజపై కూడా బాబాకు ప్రేమ ఉంది. ఎందుకని? మనస్ఫూర్తిగా నా బాబా అని అయితే అన్నారు కదా. ఈనాటి పెద్ద పెద్ద ఆత్మలు కూడా నా బాబా అని అనడం లేదు, కానీ చివరి పూసగా ఉన్నవారు నా బాబా అని నమ్ముతున్నారు కావున బాబా ప్రేమ వారిపై కూడా ఉంటుంది. పిల్లలపై ప్రేమ అయితే సదా ఉంటుంది, చివరి వరకు ఉంటుంది, చివరి పూసపై కూడా ఉంటుంది. స్నేహమే మిమ్మల్ని బాబావారిగా చేసింది. మెజారిటీ పిల్లలకు స్నేహము ఉంది, ఉంటుంది అని బాప్‌దాదా చెప్తున్నారు కానీ కేవలం స్నేహము కాదు, శక్తి కూడా కావాలి. తీవ్ర పురుషార్థం కూడా కావాలి. ఇప్పుడు శివరాత్రి కూడా సమీపిస్తుంది. బాబా అవతరణతో పాటు పిల్లల అవతరణ కూడా. కావున బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారంటే ఈ శివరాత్రి నాడు పిల్లలు ప్రతి ఒక్కరూ స్వయాన్ని సాధారణ పురుషార్థిగా కాక తీవ్ర పురుషార్థిగా తయారు చేసుకునేందుకు, అయ్యేందుకు సంకల్పం చేయండి. వీలవుతుందా? శివరాత్రినాడు స్వయంతో స్వయమే దృఢ సంకల్పాన్ని చేయండి. వ్రాయాల్సిన అవసరం లేదు, క్లాసులో చెప్పనవసరం లేదు కానీ బాబాతో, మీ హృదయంలో సంకల్పం చేయండి – శివరాత్రి నాడు మేము అప్పుడప్పుడూ అన్న పదాన్ని మా పురుషార్థం యొక్క డిక్షనరీ నుండి తొలగిస్తాము. వీలవుతుందా? ఇది ఏమంత పెద్ద విషయము కాదు, సంకల్పం చేయగానే అది జరిగిపోతుంది, ధైర్యము ఉంచగలము అని భావించేవారు చేతులెత్తండి. అచ్ఛా. సంతోషపెట్టారు.

బాప్‌దాదాకు పిల్లలపై నమ్మకం ఉంది. ఇప్పటి నుండే అటువంటి పిల్లలకు పదమా పదమారెట్లు అభినందనలను ఇస్తున్నాము. వాహ్ పిల్లలు వాహ్! ధైర్యశాలి పిల్లలు! మీ ధైర్యము మరియు తండ్రి సహాయము ఉండనే ఉన్నాయి. ఇప్పుడు ఒక్క విషయము చేయండి. మీ మనసును బిజీగా పెట్టుకోవడానికి, ఎలా అయితే బాబా ముందు కూడా చెప్పి ఉన్నారు కదా, నేను బిందువును, బిందువును పెట్టాలి మరియు అందరినీ బిందువు రూపంలో చూడాలి. బిందువునే చూసినప్పుడు ఇతర ఏ సంకల్పాలు రావు. మనసా సేవ యొక్క అటెన్షన్‌ను ఉంచండి. దుఃఖి ఆత్మలు మొర పెట్టుకుంటున్నాయి, వారికి కిరణాలను ఇచ్చే సేవలో కూడా మనసును అదనంగా ఉపయోగించవలసి ఉంటుంది. మనసా సేవ చాలా శ్రేష్ఠమైనది. దీనివలన దుఃఖంలో ఉన్నవారికి కూడా లాభము, స్వయానికి కూడా లాభము జరుగుతుంది. డబుల్ లాభము. ఎలా అయితే వాచతో సేవ చేస్తారో, సేవ కూడా పెరుగుతూ ఉంది, మనసుతో చేస్తున్నారు, సంఖ్య కూడా పెరుగుతుంది, సెంటర్లు కూడా పెరుగుతూ ఉన్నాయి, మెజారిటీ పిల్లల వాచ సేవ మంచిగా ఉంది. అందరిదీ కాదు, మెజారిటీ. అలాగే ఇప్పుడు మనసుతో విశేషంగా ఆత్మలకు అంచలిని ఇచ్చే సేవను కూడా చేస్తూ ఉండండి. మనసును ఫ్రీగా వదలకండి. ఏదో ఒక సేవలో, మనసుతో శక్తులను ఇవ్వడము, నోటితో వాచ సేవ, కర్మలతో గుణాల సేవ, సంబంధ సంపర్కములో సంతోషాన్ని ఇచ్చే సేవ, ఇలా భిన్న భిన్న సేవలలో మనసును బిజీగా ఉంచండి ఎందుకంటే పూర్తి విశ్వంలో రిచెస్ట్ (ధనవంతులు) ఆత్మలు ఎవరు? మీరే కదా! ఎన్ని ఖజానాలు లభించాయి? మరి ప్రతి ఖజానాతో సేవను చేయండి. ఖజానాలను ఎంతగా సేవలో వినియోగిస్తారో అంతగా ఆ ఖజానాలు పెరుగుతూ ఉంటాయి కావున ఇప్పుడు ఎలా అయితే స్వ సేవపై అటెన్షన్ ఉంచుతున్నారో, అలాగే దుఃఖి ఆత్మలకు, తమ భక్తులకు మనసు ద్వారా కిరణాలను ఇచ్చే సేవను కూడా అటెన్షన్‌తో రోజంతా చేయండి. చాలా మొర పెట్టుకుంటున్నారు, మీకు వినిపించడం లేదు. మెజారిటీ ప్రతి ఇంట్లో ఏదో ఒక దుఃఖ కారణము ఉంటుంది. ఇలా దుఃఖంతో ఉన్నవారికి సుఖాన్ని ఇచ్చేది ఎవరు? చెప్పండి, ఎవరు? మరి ఈ మనసా సేవను రోజంతటిలో పరిశీలించుకోండి – స్వయం కోసం సమయాన్ని ఇచ్చినట్లుగా మనసా సేవ కోసం ఎంత సమయాన్ని ఇచ్చాను? దయా హృదయులు కదా. కావున దుఃఖంతో ఉన్నవారిపై దయ చూపండి. మీ పాట కూడా ఉంది కదా, హే తల్లిదండ్రుల్లారా, దుఃఖంతో ఉన్నవారిపై దయ చూపండి. బాప్‌దాదా ఎంతగానో వారి మొరను వింటూ ఉంటారు. మీకు తక్కువగా వినిపిస్తుంది కానీ ఇప్పుడు వినండి. వారు ఎక్కడికి వెళ్తారు? మీ సోదరసోదరీలే కదా. కావున స్వయానికి కూడా లాభాన్ని పొందండి, మనసును బిజీగా ఉంచండి మరియు దుఃఖంతో ఉన్నవారి దుఃఖాన్ని హరించండి. మొర పెట్టుకుంటున్నారు, మనసు విలవిలలాడుతుంది. బాప్‌దాదా అయితే వింటున్నారు. అప్పుడు పిల్లలను గుర్తు చేసుకుంటారు, హే నా గారాల పిల్లలూ! ప్రియమైన పిల్లలూ! ఇప్పుడు దయా హృదయాన్ని ధారణ చేయండి. బ్రాహ్మణులలో కూడా పరస్పరం సహయోగులుగా అవ్వండి. ఎవరు ఎటువంటి సంస్కారంతో ఉన్నాకానీ మీ పని ఏమిటి? సంస్కారాలతో ఘర్షణ జరపడమా లేక వారిని కూడా సంస్కారాల ఘర్షణ నుండి రక్షించడమా? దుఃఖహర్త సుఖకర్త అన్నది మీ టైటిల్ కూడా కదా! బాబాతో పాటు ఉన్నారు కదా. బాబాతో పాటుగా ఉండేవారు ఏ సంకల్పాన్ని తీసుకున్నారు? ఈ విశ్వాన్ని దుఃఖము, అశాంతి నుండి మార్చి సుఖశాంతులను స్థాపన చేయవలసిందే. చేయవలసిందే కదా! చేతులెత్తండి. చేయాలా? లేక కేవలం చూడటమేనా? జరుగుతుంది కానీ ఇప్పుడు మారాలి. బ్రాహ్మణ ఆత్మ అయినాకానీ చూస్తూ ఉండకండి, ఇది చేస్తున్నారు కానీ వారికి కూడా వాణి మరియు మనసా సంకల్పం ద్వారా పరివర్తన చేయండి, చేయాలి అని అనద్దు. బాప్‌దాదా వింటూ ఉంటారు. బాప్‌దాదాకు విషయాన్ని ఇచ్చేసారు, బాప్‌దాదాకు ఇచ్చేసినప్పుడు స్వయం ఇక బాబా ఆజ్ఞలపై నడవండి. బాధ్యులు బాప్‌దాదా, వారితో ఉన్న ప్రియమైన పిల్లలు, నిమిత్తమైన పిల్లలు. మరి సదా మీ మనసును వ్యర్థ సంకల్పాలకు బదులుగా ఇప్పుడు దుఃఖి ఆత్మలకు, వారు బ్రాహ్మణులే కావచ్చు

మరెవరైనా కావచ్చు, డిస్టర్బ్ అయి ఉన్న వారికి సహయోగాన్ని ఇవ్వండి. సహయోగిగా అవ్వండి. అచ్చా.

ఇప్పుడు ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు లేవండి. అందరూ చూసారు. బాప్‌దాదా మొదటిసారి వచ్చినవారికి సభ మధ్యలో పుట్టినరోజు జరుపుతున్నారు. కనెక్షన్‌లో ఉన్నప్పటికీ బాబాను కలుసుకోవడానికి వచ్చారు కావున ఇక్కడ బ్రాహ్మణ పరివారంలో పుట్టినరోజు జరుపుకుంటున్నారు. బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, ఎవరైతే ముందునుండి కనెక్షన్‌లో ఉన్నారో వారి గురించి చెప్పడం లేదు, మధువనానికి మొదటిసారిగా వచ్చినవారికి బ్రాహ్మణుల మధ్య సెరిమనీ జరుపుతున్నాము. ఇంతమంది బ్రాహ్మణుల అభినందనలు లభిస్తున్నాయి. కానీ ముందుకోసం ఇది ఆలోచించండి, స్థాపన కార్యం తర్వాత ఆలస్యంగా ఇక్కడకు చేరుకున్నారు, ఇందుకోసం మిగిలిన సమయంలో తీవ్ర పురుషార్థం చేయండి, సమయాన్ని వ్యర్థం చేసుకోవద్దు. ఒక్క సెకండులో 10 నిమిషాల పనిని చేయండి. అటెన్షన్ ఉంచండి. తమ పురుషార్థాన్ని తీవ్రం చేసి ఎంత ముందుకు వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళవచ్చు. ఇది మీ అందరికీ బ్రాహ్మణులందరి తరపున, బాబా తరపున శుభ భావన, శుభ కామన. అచ్చా.

**సేవ టర్న్ యు.పి, బెనారస్, పశ్చిమ నేపాల్ వారిది :–** అచ్చా, మొదటిసారి వచ్చినవారు కూర్చోండి. అచ్చా. యు.పి. టీచర్లు ముందు నిల్చుని ఉన్నారు. బాగుంది. యు.పి.లో నలువైపుల నుండి భక్తులు చాలామంది చేరుకుంటారు. యు.పి. వారు వీలైనంతగా భక్తుల సేవను చేయాలి. సందేశమును ఇవ్వడము మీ పని. భాగ్యము తయారు చేసకోవడము, ఎంత భాగ్యము చేసుకుంటారు అన్నది వారి చేతుల్లో ఉంది. కానీ, మా తండ్రి వచ్చారు, మా తండ్రి వారసత్వాన్ని ఇవ్వడానికి వచ్చారు, వీరు సందేశాన్ని ఇవ్వలేదు, మేము కొంతైనా వారసత్వాన్ని తీసుకునే వారము అని మీకు ఫిర్యాదు ఇవ్వకూడదు. యు.పి వారు అలా చేస్తూనే ఉన్నారు. బాబా వద్దకు సమాచారము వస్తూ ఉంటుంది అయినప్పటికీ, ఎంత వీలైతే అంత సందేశమునిచ్చే పాఠము మీకు సహజమైనది. యు.పి పట్ల బ్రహ్మా బాబాకు, జగదాంబకు చాలా ప్రేమ ఉంది. ఎంతగా బ్రహ్మా బాబా యు.పి కి వచ్చారో అంతగా ముంబయికి కూడా వచ్చారు, కానీ యు.పి కి వచ్చారు. మరి ఎక్కడైతే బ్రహ్మా బాబా అడుగు పడిందో ఆ స్థానము ఎంత భాగ్యము కలిగింది. లక్నో మరియు కాన్‌పూర్ రెండూ ఈ భాగ్యానికి అధికారిగా ఉన్నాయి. ముంబయి కూడా అధికారిగా అయ్యింది కానీ ఇప్పుడు యు.పి టర్న్ కదా. డైరెక్టుగా తల్లి మరియు తండ్రి యొక్క శిక్షణల బిందువులు అక్కడ పడ్డాయి. ఇప్పుడు యు.పి. ఇక ఏమి చేస్తుంది? వాణి ద్వారా మేళాలలో సేవ అయితే చేస్తున్నారు కానీ ఇప్పుడు సమయానుసారంగా బాప్‌దాదా ఏదైతే ముందు నుండి చెప్తూ వస్తున్నారో, పేరుగాంచిన మైక్ మరియు వారసులు, ప్రఖ్యాతి పొంది ఉండటము అంటే వారి మాటల ప్రభావం వినేవారిపై పడాలి, అటువంటి మైక్‌లను తయారు చేయండి. ఇటువంటి వారసుల గ్రూపును ప్రతి సెంటరులో తయారు చేయండి. యు.పిలో ఎన్ని సెంటర్లు ఉన్నాయి, చాలా ఉన్నాయి కదా. మరి అంతమంది వారసులను తయారు చేయాలి. ఎన్ని సెంటర్లున్నాయి, వారసులు ఎంతమంది తయారయ్యారు అని లెక్క వేయండి. ఎంతమంది అవ్వాలో అంతమంది అయ్యారా లేక అవ్వాలా? ఒకవేళ తయారు చేయాలి అని అంటే సమయంపై ఎటువంటి నమ్మకము లేదు, త్వరత్వరగా వారసులను, మైక్‌లను తయారు చేయండి, వారి మాటలతో అనేక ఆత్మల భాగ్య రేఖ తెరుచుకోవాలి ఎందుకంటే మీరైతే చాలా సేవను చేసారు, పాతవారు చాలా చేసారు. ఇప్పుడు సేవ చేయించండి. చేసేవారిని తయారు చేయండి. చేయగలరు కదా! టీచర్లు చేతులెత్తండి. అచ్చా. టీచర్లు కూడా చాలామంది ఉన్నారు. మరి అంతమందిని తయారు చేయండి. చిన్న సెంటరైనా, పెద్ద సెంటరైనా కానీ ప్రతి సెంటరు, సెంటరు లిస్టులో ఉండేవారు ఋజువును చూపించండి. ఎందుకంటే సమయంపై ఎటువంటి నమ్మకం లేదు. ఎప్పుడైనా, ఏమైనా జరుగవచ్చు. కావున బాప్‌దాదా ఏ జోన్ వారైతే వచ్చారో, ఇక్కడ రానివారైనాకానీ, అన్ని జోన్లవారికి ఏమని చెప్తున్నారంటే ఇప్పుడు ముందుకు సాగండి. క్లాసులైతే జరుగుతూనే ఉంటాయి, సంఖ్య కూడా పెరుగుతూ ఉంది ఇప్పుడు నిమిత్తంగా అయ్యేవారిని తయారు చేయండి. అలా తయారు చేయడానికి బాప్‌దాదా ఏమి చూసారంటే ప్రతి జోన్‌లో అలా నిమిత్తంగా అవ్వగలిగిన వారు ఉన్నారు. మరి యు.పి, ఒకటి భక్తుల సేవను చేయండి. భక్తులు అని అనిపించుకునే వారు తక్కువగా ఉండవచ్చు, కానీ భక్తులు. వారికి భక్తి యొక్క ఫలితాన్ని ఇవ్వండి. చాలా శ్రమ చేస్తున్నారు. ఇకపోతే అంతా మంచిగా ఉంది. ప్రతి జోను తమ పురుషార్థంలో ముందుకు వెళ్ళడాన్ని బాప్‌దాదా చూసారు కానీ ఇప్పటికీ ముందుకు సాగేందుకు మార్జిన్ ఉంది. బాబాకు అతి ప్రియమైన మంచి మంచి పిల్లలు ఉన్నారు, డైరెక్టుగా బ్రహ్మా బాబా పాలన తీసుకోగలిగేవారున్నారు. చేస్తున్నారు, చేయడం లేదని కాదు. చేస్తున్నారు కానీ ఇంకొంచం వేగాన్ని పెంచండి. సేవ టర్న్ మంచిగా లభించింది, యజ్ఞ సేవ అంటే తమ భాగ్యాన్ని తయారు చేసుకునే సేవ. ఎందుకంటే మీ వద్దకు ఎంతమంది విద్యార్థులు వచ్చినాకానీ యజ్ఞంలో ఎంతమంది వస్తారు! ఇంతమంది బ్రాహ్మణులకు యజ్ఞ సేవ చేయడము ఎంత పుణ్యము! సేవ చేయడానికి వస్తారు కానీ వాస్తవానికి పుణ్యము జమ చేసుకోవడానికి వచ్చారు అని చెప్పవచ్చు. పుణ్యము తయారు చేసుకునేందుకు ఇది మంచి సాధనము కావున బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మరి సేవ మంచిగా చేస్తున్నారు కదా. అన్ని జోన్లు మంచిగా సేవను చేస్తాయి. బాప్‌దాదా వద్దకు ఎటువంటి రిపోర్టు రాలేదు. మంచివారు, మంచిగా సేవను చేస్తారు. సహజమైపోతుంది. సేవ మంచిగా చేస్తున్నారు కదా. దాదీలందరూ కూడా మీకు అభినందనలు తెలుపుతున్నారు.

పాండవులు కూడా ఎంతమంది వస్తున్నారు. పాండవులు కూడా తక్కువేమీ కాదు. కొన్ని సేవలు పాండవులే చేసేవి ఉంటాయి. కావున పాండవులకు కూడా బాప్‌దాదా మరియు సర్వ మధువన నివాసీలు అభినందనలు తెలుపుతున్నారు. అచ్చా.

**10 వింగ్స్ వచ్చాయి:–** అచ్చా, లేచి నిల్చోండి. మీ బోర్డు మరియు జెండా బాప్‌దాదా చూసారు. కావున క్రింద పెట్టండి. ఏ వర్గంవారైతే వచ్చారో ఎప్పటి నుండైతే వర్గాలు తయారయ్యాయో, అప్పటినుండి సేవ యొక్క ఉత్సాహం ప్రతి వర్గంలోనూ మంచిగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించారు, మేము చేయాలి అని అనుకుంటున్నారు. అందుకే ప్రతి వర్గంవారు సేవ చేసి తమ సంఖ్యను సెంటర్లలో పెంచుతున్నారు. రిపోర్టు అయితే బాబా వద్దకు వస్తుంది. ఇప్పుడు ఒక్క విషయము ఏమిటంటే ఏ వర్గమైతే ఉన్నదో అందుకు నిమిత్తమైన విశేష ఆత్మలు, ఎవరినైతే విశేషంగా నిమిత్త ఆత్మలు అని అంటారో వారి సేవను చేసి ప్రతి జోన్‌లో ఒక రోజు స్థానమును ఫిక్స్ చేసి అన్ని వైపుల ఉన్న నిమిత్త ఆత్మల సంఘటన చేయండి. ముందుగా జోన్‌లో సంఘటన పెట్టండి, తర్వాత మధువనంలో చూద్దాము. కానీ ముందుగా ఏ జోన్‌లో అయితే ఎక్కువ సేవాధారులను తయారు చేస్తున్నారో, ఆ జోన్‌లో అన్ని జోన్లవారు ఒక రోజును ఖాయం చేసుకుని విశేష ఆత్మల మిలనము చేయండి. ఒకరినొకరు చూసి కూడా ఉత్సాహం వస్తుంది, వీరు కూడా చేస్తున్నారు, నేను కూడా చేస్తాను, సేవను ఇంకా పెంచాలి అని అనుకుంటారు. కావున ఉమంగ ఉత్సాహాలను ఇవ్వడానికి ముందుగా ఏ జోన్‌లో అయితే విశేష వర్గపు సేవ జరుగుతుందో అక్కడ ప్రతి ఒక్కరి సలహా అనుసారంగా ఒక చోటును ఫిక్స్ చేసి అక్కడ ముందుగా పిలవండి, తర్వాత మధువనంలో పిలుస్తాము. ఇది చేయలేదు. ఎంతమంది మైక్‌లు తయారయ్యారు, ఎంతమంది సహయోగులు అయ్యారు అని అప్పుడు తెలుస్తుంది. ఎంతమంది పరస్పరంలో సహాయం చెయ్యగలరు అని కూడా అర్థమవుతుంది. ఒక జోను వర్గము మరో వర్గంలో కూడా సహయోగాన్ని ఇవ్వవచ్చు. అప్పుడు ఒకరినొకరు చూసుకుని, సమాచారము వింటూ ఎంతో ఉమంగము కలుగుతుంది. మధువనానికి ముందు అక్కడే కలవండి తర్వాత చూద్దాము. సరేనా. ఇది నచ్చితే చేతులెత్తండి. మీ అందరినీ కలిపి లేవమని చెప్పడం జరిగింది. బాప్‌దాదా ప్రతి వర్గంవారికి విడివిడిగా అభినందనలు తెలుపుతున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, మీ ఉమంగ ఉత్సాహాలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్చా.

(ప్రతి వర్గంవారిని బాప్‌దాదా చేతులెత్తించారు).

**బిజినెస్ వింగ్:–** బాప్‌దాదా మిమ్మల్ని చూసారు కూడా మరియు అభినందనలు కూడా తెలుపుతున్నారు. సేవ ప్లాన్‌ను ఇచ్చారు. మీ అందరికీ స్పెషల్ అభినందనలు.

**ఎడ్యుకేషన్ వింగ్:–** మీకు కూడా బాప్‌దాదా విశేషంగా ఉమంగ ఉత్సాహాల మిఠాయిని తినిపిస్తున్నారు.

**యూత్ వింగ్:–** యూత్ గ్రూప్ ఎటువంటిది తయారు చేయాలంటే, అక్కయ్యలు కూడా ఉన్నారు. ఎటువంటి గ్రూపు తయారు చేయాలంటే కొంత సమయం నుండి లేక ఎప్పటి నుండి వచ్చారో అప్పటి నుండి మర్యాదలలో నియమానుసారంగా నడుచుకున్నారు. ఎన్ని మర్యాదలపై నడుచుకున్నారు అన్నది ఒక్కొక్కటి రికార్డు చేయండి. ఇటువంటి ఒక చిన్న గ్రూపును తయారు చేసి ప్రభుత్వం ఎదుటకు తీసుకువెళ్ళండి. వీరు మర్యాదాపూర్వక యూత్ అని చూపించండి. అప్పుడు సేవ జరుగుతుంది.

**ధార్మిక వింగ్, పొలిటీషియన్ వింగ్:–** అచ్చా, వీరు కూడా వచ్చారు.

**స్పోర్ట్స్ వింగ్:–** ఇప్పుడు ఏమి చేయాలో మీరు విన్నారా? ఇప్పుడది చేయండి. అప్పుడు బాప్‌దాదా దాని రిజల్టును చూసి తర్వాత మధువనానికి పిలుస్తారు. అన్ని వర్గాల వారు సేవను మంచిగా చేస్తూ ముందుకు సాగుతూ ఉన్నారు మరియు మంచి మంచి ప్లాన్లను కూడా తయారు చేస్తున్నారు. ఇందుకు అభినందనలు.

**మహిళ వింగ్:–** మహిళ వింగ్‌లో ఎన్ని కమల పుష్పాలు, ఇంటిలో గృహస్థంలో ఉంటూ కమల పుష్ప సమానంగా ఉండేవారు ఎంతమంది ఉన్నారు, ఆరంభం నుండి? సెంటరులో ఎంతమంది మహిళలు సేవ కారణంగా వచ్చారన్నది లిస్టు తయారు చేయండి. దీనికి హెడ్ ఎవరు? (చక్రధారి అక్కయ్య) అచ్చా. ఎన్ని పరివారాలు వచ్చాయి అని ప్రతి జోన్ నుండి లిస్టు తీసుకుని తప్పకుండా చెప్పండి, ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రపంచంవారు ఇంటిని వదిలిపెట్టాలేమో అని అనుకుంటున్నారు. మొదటికన్నా తగ్గింది, కానీ అక్కడక్కడా ఇప్పటికీ ఉంది. మరి సేవతో ఎంతమంది తయారయ్యారు అన్న రిజల్టును తయారు చెయ్యండి ఎందుకంటే ప్రభుత్వంలో ప్రతి వర్గానికి వేర్వేరు డిపార్టుమెంటులు ఉంటాయి. మీ వర్గం ఏ రిజల్టు తీసుకువచ్చింది అని వారడుగుతారు. కావున ఈ రిజల్టు ఉండాలి, తయారు చేయండి. ప్రతి జోన్‌వారు తమ తమ సెంటర్లలో ఎవరైతే తయారయ్యారో వారి లిస్టును వీరికి ఇవ్వండి, అప్పుడు వీరికి సహాయంగా ఉంటుంది. సరేనా.

**గ్రామ వికాస వింగ్:–** గ్రామ వికాస సేవ అన్నిటికన్నా మంచి సేవ. ఎందుకంటే గ్రామంలోని వారు ఎక్కువ సుఖ జీవితంలో ఉండరు. తమ పనిలో ఎక్కువ బిజీగా ఉంటారు. మీరు వారికి విశేషంగా సంతోషాన్ని అనుభూతి చేయించండి. భాషణ అయితే చేస్తూనే ఉన్నారు, కానీ, గ్రామ సేవలో ఉన్నవారు మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చారు అని గ్రామంవారు అనుభవం చేయాలి. మేము సుఖంగానూ ఉన్నాము, సంతోషంగా కూడా ఉన్నాము అన్న రికార్డు రావాలి. ఎన్ని గ్రామాలలో సేవను చేసారు, అందులో ఎంతమంది అనుభవం చేసుకున్నారు. ఎందుకంటే జరిగిన అనుభవాన్ని మర్చిపోలేరు. అనుభవం చేయండి, చేయించండి. ఎన్ని గ్రామాలలో ఎంతమంది సంతోషాన్ని పొందారు మరియు కనెక్షన్‌లోకి వచ్చారు అన్నది రిజల్టు తయారు చేయండి. బాగుంది.

**కల్చరల్ వింగ్:-** కల్చరల్‌వారు తమ కల్చరల్‌వారి సేవను మంచిగా చేస్తున్నారు. కొంతమంది కల్చరల్‌కు సంబంధించిన వారు యజ్ఞంలో సహయోగిగా రావడాన్ని బాప్‌దాదా చూసారు. వారు తమ సేవ పార్టును నిర్వహిస్తున్నారు. ఇతరులను కూడా తమ అనుభవాలతో తీసుకు వస్తున్నారు. సేవలో ముందుకు వెళ్తున్నారు. చాలా మంచిది. కల్చరల్‌వారు కూడా మీ వద్దకు వచ్చి అనుభవిగా అయ్యి తమ అనుభవాలను వినిపిస్తారు అని బాబా స్థాపన సమయంలో చెప్పిన విషయాన్ని చేస్తున్నారు. ఇక ముందు కూడా చేస్తూ ఉండండి. బ్రహ్మాకుమార్ కుమారీలు సేవను చేసి కల్చరల్‌వారిలో కూడా క్యారెక్టర్ బిల్డింగ్ కొరకు అనుభవిగా చేస్తున్నారు అన్న మాట అంతటా వ్యాపించాలి. మంచి మంచివారు వస్తున్నారు, ముందుకు సాగుతున్నారు. ఇతరులకు కూడా అనుభవాన్ని వినిపించి ముందుకు తీసుకు వెళ్తున్నారు, కావున ముందుకు సాగుతూ ఉండండి, ముందుకు తీసుకు వెళ్తూ ఉండండి.

**స్పార్క్ వింగ్:-** స్పార్క్ వింగ్ తమ కార్యాన్ని చేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ వర్గపు సేవలో ఆత్మలను అనుభవిగా చేయడాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. మంచి మంచి ఆలోచనలతో వారి బుద్ధిని ఎంతో మంచిగా తయారు చేస్తున్నారు, ధారణ కూడా చేయిస్తున్నారు కావున ప్రతి ఒక్క వింగ్‌వారు బాప్‌దాదా చెప్పారు కనుక సేవను చేస్తున్నారు, తోటివారిని తయారు చేసుకుంటున్నారు. ఇంకా ఇంకా తోటివారిని తయారు చేసి ఎటువంటి గ్రూపును తయారుచేయాలంటే, సంగఠనను తయారు చేయండి. ఆ గ్రూపు ప్రభుత్వం ఎదుటకు వెళ్ళి వారికి తమ కార్యాన్ని మరియు రిజల్టును వినిపించాలి. ప్రతి వర్గంవారికి ప్రభుత్వంలో తమ తమ శాఖ ఉంది, కావున వారి సేవను కూడా చేయండి మరియు లోకుల సేవను కూడా చేయండి.

అచ్ఛా -

**డబుల్ విదేశీ సోదరసోదరీలు - 80 దేశాల నుండి 750 మంది వచ్చారు:-** విదేశీయులు ఇప్పుడు చేస్తున్న ప్రోగ్రాములను బాప్‌దాదా చూసారు, ఒక్కొక్క గ్రూపుతో ఎంతో ప్రేమతో కృషి చేస్తున్నారు. మధువన వాయుమండలంలో కొందరి అనుభవం కూడా మంచిగా, తీవ్ర పురుషార్థపు ఉమంగ ఉత్సాహాలతో కూడినది ఉంది, కావున ఇప్పుడు ఈ సమయంలో ట్రైనింగ్ తీసుకునేవారు, ట్రైనింగ్ ఇచ్చేవారు ఇద్దరిలో ఉమంగ ఉత్సాహాలు కనిపించాయి మరియు ఒకే సమయంలో ఎంత లాభాన్ని పొందారు! ఒకటి, పరివారాన్ని కలుసుకోవడము, మధువనంలో తప్ప మరెక్కడా ఇంత పరివారము కలవడము జరుగదు. వీరు మంచి చతురతను చూపించారు, మధువనంలోనే ప్రోగ్రామును పెట్టారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కొందరి పరివర్తన అనుభవాన్ని కూడా బాప్‌దాదా విన్నారు. ఇక్కడి ధరణిలో ఏ శిక్షణ లభించినా దాని అవగాహన త్వరగా జరుగుతుంది. వాయుమండలం కదా. మరి వాయుమండలం కూడా లభించింది, సంఘటన కూడా లభించింది. ఎంత సమయం తర్వాత ఒక్కొక్క గ్రూపువారు కలుసుకుంటారు! ఉండటము, సాంగత్యము, బాప్‌దాదా మరియు రిఫ్రెష్‌మెంట్, బాప్‌దాదాకు ఇది చాలా నచ్చింది. కానీ ఇక్కడ ఎంత లాభము పొందారో అంతగా ప్రాక్టికల్‌లో చేసి ఇతరులకు ఉమంగ ఉత్సాహాలను పెంచడానికి నిమిత్తులవ్వండి. అవ్వగలరు ఎందుకంటే ఏదైతే ప్లాన్ తయారు చేసారో, బాప్‌దాదా సారంలో విన్నారు, మంచిగా అనిపించింది. చేసే తారీఖు కూడా బాగుంది. డబుల్ విదేశీయులు చక్కగా స్వయంపై కూడా అటెన్షన్‌ను ఉంచుతున్నారు, ఇందుకు బాప్‌దాదాకు చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడైతే ఇది ఒక చందన వృక్షంలా అయ్యింది. భిన్న భిన్న దేశపు కొమ్మలు మధువనానికి వచ్చాయి కానీ ఇక్కడకు రాగానే ఒకే చందన వృక్షంలా అయ్యారు. ఎవరైతే వచ్చారో వారికి బ్రాహ్మణ కల్చర్ చాలా మంచిగా వచ్చింది. నడుస్తుంది, ఇంకా అవుతూ ఉంటుంది, ఇది కూడా నిశ్చయముంది, ఇది నిశ్చితము కూడా. డ్రామాలో కూడా నిశ్చితమై ఉంది. ఓం శాంతి. ముఖ్యమైన టీచర్లు ఎవరైతే ఉన్నారో వారికి బాప్‌దాదా స్పెషల్ అబినందనలు తెలుపుతున్నారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**ఈరోజు మధువనం వారందరూ, పైన ఉండేవారు, క్రింద ఉండేవారు, బయట ఉంటున్నారు కానీ మధువనంలో చదువుకుంటున్నారు, అందరూ లేవండి, ఎంతమంది వచ్చారు:-** (రాజు అన్నయ్య మురళి టైప్ చేసుకుంటూ ఉండటాన్ని చూసి) మీరు కూడా లేవండి. ఎంత పని చేస్తారో చూడండి, అన్నిటికన్నా పెద్ద సేవ వీరు చేస్తారు. బ్రాహ్మణులందరికీ వెంటనే చేరుకుంటుంది. మీకు అభినందనలు, విశేషమైన అభినందనలు.

మధువనంవారు లేకపోతే మీకు ఆతిథ్యం ఎవరు చేస్తారు! విశ్రామంగా వస్తారు, తింటారు, రిఫ్రెష్ అవుతారు, మరి మధువనం వారి కోసం చప్పట్లు కొట్టండి. స్థలం తక్కువగా ఉన్న కారణంగా మధువనంవారు కొంచెం దూరంగా కూర్చుని వింటున్నారని బాబాకు తెలుసు. ఇది కూడా సేవయే, మధువనంవారు చేసే సేవ. ఇతరులకు సుఖమును ఇవ్వడము, సుఖదాతలుగా అయ్యారు కదా. మరి మధువనంవారి పని సుఖమును ఇవ్వడము, సుఖమును తీసుకోవడము. ఎందుకంటే ఎవరు వచ్చినా కానీ వారు అనుభవాలతో మీరు అనుభవాలను వినిపిస్తారు. ఆ అనుభవాలతో ఇతరులకు లాభము చేకూరుతుంది. ఎన్నో లాభాలు ఉంటాయి కానీ సమయము తక్కువగా ఉన్న కారణంగా తక్కువగా వినిపిస్తారు. కానీ మధువనం వారి టైటిల్ ఏమిటి? సుఖము ఇవ్వడము మరియు సుఖమును తీసుకోవడము. సుఖదాత పిల్లలు ఫాలో ఫాదర్ చేసేవారు. అచ్ఛా.

అందరితో మిలనమైతే అయ్యింది. ఎంతో తయారీ చేసుకుని వస్తారు. ప్రతి వర్గంవారు చాలా తయారీలు చేసుకుని వస్తారు, బాప్‌దాదాకు తెలుసు. కానీ సమయాన్ని కూడా చూడవలసి ఉంటుంది. మరి అందరూ ఇప్పుడు తీవ్ర పురుషార్థిగా అవుతున్నందుకు అడ్వాన్స్‌గా చాలా చాలా పదమారెట్లు అభినందనలు ముందుగానే తెలుపుతున్నాము. ఇప్పుడు శివరాత్రి నాడు,

ఇక్కడకు వచ్చేవారు కావచ్చు, ఇంట్లో కూర్చుని, సెంటరులో కూర్చుని వినేవారు లేక మురళి ద్వారా వినేవారికి, అందరూ మురళి అయితే వింటారు కదా. ఇప్పుడు వచ్చినవారిలో మురళిని రెగ్యులర్‌గా వినేవారున్నారు. కొందరు మురళిని వినని వారున్నారు. వారు చేతులెత్తండి. ఎవ్వరూ లేరు. అచ్ఛా. మురళిని చదవనివారు లేక విననివారు లేవండి. కొద్దిమంది ఉన్నారు. ఫర్వాలేదు కానీ ఇప్పుడు లభించిన సమయములో బాబా మహావాక్యాలను రోజూ వినండి. బాబా పరంధామం నుండి వస్తారు, సూక్ష్మ వతనం నుండి బ్రహ్మా బాబా వస్తారు. వచ్చి మహావాక్యాలను ఉచ్ఛరిస్తారు కావున మురళి ఎప్పుడూ, ఒక్క రోజు కూడా మిస్ అవ్వకూడదు. మిస్ అయితే మీ బాప్‌దాదా హృదయ సింహాసనం దూరమవుతుంది. కావున ఎవరైతే మురళి మిస్ చేస్తారో వారు మేము మూడు సింహాసనాలకు అధికారులము కాదు అని భావించండి. రెండు సింహాసనాలకు అధికారిగా కూడా యథాశక్తి అవుతారు. కావున మురళి, మురళి, మురళి. ఎందుకంటే మురళిలో రోజంతటి కోసం డైరెక్షన్లు ఉంటాయి. నాలుగు సబ్జెక్టుల గురించి డైరెక్షన్లు ఉంటాయి. కావున రోజూ డైరెక్షన్లను పొందాలి. ఒకవేళ కొన్ని కారణాల వల్ల మిస్ అయితే ఎలా ఆ మురళిని వినాలి అని ప్రోగ్రామ్ తయారు చేసుకోండి. ఏదో ఒక పరిష్కారాన్ని ఆలోచించండి. ఈరోజుల్లో సైన్సు సాధనాలు మీకోసమే వెలువడ్డాయి. బ్రహ్మా బాబాలో ప్రవేశించక ముందు 100 సంవత్సరాల మునుపు ఈ సైన్సు వెలువడింది, మీకు కూడా ఉపయోగపడనున్నాయి కావున వాటిని ఉపయోగించండి. లాభాన్ని పొందండి.

***అచ్ఛా, ఎదురుగా కూర్చుని ఉన్న వారికి, దూరంగా ఉండి వింటున్న పిల్లలకు అందరికీ బాప్‌దాదా యొక్క హృదయము మరియు ప్రాణము, ప్రేమతో ప్రియస్మృతులు మరియు నమస్తే.***

**దాదీలతో:-** (దాదీ జానకితో) సేవ మనస్ఫూర్తిగా చేస్తారు, విశేషమైన సేవలను చేస్తారు. ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ అనుభవం ఉంటుంది. పై పైన వాణి ఉన్నట్లయితే అనుభవంతో మనసుకు హత్తుకోవడమన్నది తగ్గుతుంది. మీ సేవ ఫలితం వెలువడనుంది. ఇది వరదానము. (గుల్జార్ చాలా మంచివారు) అందరూ మంచివారు. వీరందరూ మంచివారు.

**మోహిని అక్కయ్య మరియు వారి డాక్టరుతో:-** బాప్‌దాదా విన్నారు. తక్కువ ఆలోచించండి. నవ్వుతారు, కానీ ఎక్కువ ఆలోచిస్తారు. ముఖము ఎర్రగా ఉంది కానీ ఎక్కువ ఆలోచించడము ద్వారా అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బాబా మంచిగా చేస్తారు అని మాత్రం ఆలోచించండి.

ఇప్పుడు డబుల్ డాక్టర్‌గా అవ్వండి. సింగల్ అయితే చాలామంది ఉన్నారు. డబుల్ డాక్టర్. డబుల్ డాక్టర్ అవ్వాలన్న ప్రేమ అయితే ఉంది. మీరు కార్డు ముద్రించినప్పుడు దాని వెనుక వైపు ఖాళీగా ఉంటుంది కదా. మీరు మనసు యొక్క అనారోగ్యాన్ని వ్రాసి దగ్గరిలోని సెంటరు అడ్రస్సు వ్రాసి అక్కడ మెడిటేషన్ చేసి మనసును ఆరోగ్యంగా చేసుకోమని వ్రాయండి. ఎందుకంటే డాక్టర్ అని వినగానే డాక్టర్ చెప్పింది చేస్తారు. మీరు ఇంట్లో కూర్చునే సేవ చేయవచ్చు, డబుల్ డాక్టర్ అయిపోండి. మీరు చేయరు, ఇతరులతో చేయిస్తారు. మరి చాలా సహజమైనది కదా. ఎవరు వచ్చినా అడ్రసు అడిగితే ఇవ్వండి. కార్డు ముద్రించి ఉంచండి, ఇటువంటి డబుల్ డాక్టర్. దవా (మందు) మరియు దువా (ఆశీర్వాదము), రెండింటితోనూ ఇప్పుడు తేడా కనిపిస్తుంది. ఇప్పుడు రెండూ బాబా తరఫున లభిస్తాయి. డబుల్ డాక్టర్‌గా అవుతున్నందుకు ఇది బహుమతి.

**పర్‌దాదీతో:-** మీ ముఖము సదా హర్షితంగా ఉండటము మీ విశేషత. (బాబా కూతుర్ని కదా). డబుల్ కూతురు మీరు. లౌకికం కూడా, అలౌకికం కూడా, పారలౌకికం కూడా. ముగ్గురూ ఉన్నారు.

**ముగ్గురు అన్నయ్యలతో:-** పరస్పరంలో ముగ్గురూ కలుస్తూ ఉంటారా? (కొంచెం కొంచెం) కొంచెం కొంచెం కాదు. ఫోన్ ద్వారా కూడా కలవచ్చు. ఫారెన్‌లో ఇది మంచిగా ఉంది. ఏ కార్యమైనా ఫోన్ ద్వారానే చాలా మంచి మీటింగ్ అయిపోతుంది. మరి వారి విధిని చూడండి, పరస్పరంలో కలుస్తూ ఉండండి. ఫోన్ ద్వారా కూడా కలవవచ్చు.

**భూపాల్ అన్నయ్య:-** నలువైపుల యజ్ఞం బాగుంది. చూసుకుంటూ ఉండండి, తిరుగుతూ ఉండండి.

**ఇండోర్ వి.ఐ.పీ.లతో:-** మీ ఇంటికి రావడంలో మజా వచ్చింది కదా. మీ ఇంటికి వచ్చారు, మరో చోటకి రాలేదు. ఇది పరమాత్ముని ఇల్లు అలాగే పిల్లల ఇల్లు కూడా. మరి మీ ఇంటికి వచ్చారు. సదా స్వయాన్ని నిశ్చింత చక్రవర్తిగా తయారు చేసుకుని ఉండండి. చింతించకండి, నిశ్చింత చక్రవర్తి. పనులైతే ఉంటూనే ఉంటాయి కానీ స్వయాన్ని నిశ్చింత చక్రవర్తిగా చేసుకోండి.

ఉదయాన్నే లేచి బాబాను గుర్తు చేసినట్లయితే రోజంతా మంచిగా జరుగుతుంది. లేవగానే, కళ్ళు తెరవగానే నా బాబా అని గుర్తు చేయండి.

**ధార్మిక నేతలతో:-** మిమ్మల్ని చూసి ఇతరులలో కూడా ఉమంగం వస్తుంది. ఎందుకు, వీరికేమి లభించింది! మీ అనుభవం అనేకులకు అనుభవం చేయిస్తుంది. నిమిత్తంగా అవుతారు. (ట్రినిడాడ్‌కు చెందిన బ్రహ్మాదేవ్ స్వామీజీ గీతా భగవంతుడిని నిరూపిస్తారు) ఇప్పుడు మురళి చదవండి.

**సోలార్ ప్రాజెక్టు యొక్క మ్యాపును బాప్‌దాదాకు చూపించారు:-** నిశ్చయబుద్ధిగా అయ్యి చేయండి. అందరూ కలిసి అవ్వవలసిందే అన్న ఒక్క సంకల్పాన్నే చేయండి. (రమేష్ అన్నయ్యతో) ఇది బ్రహ్మణులందరికీ తెలియాలి అని చెప్పాము కదా. అందరూ ఆర్టికల్ చదవరు.

## "ఈ పుట్టినరోజు నాడు అందరూ ఒకరికొకరు ఉమంగ ఉత్సాహాలను ఇచ్చుకుంటూ, సహయోగిగా అయ్యి వ్యర్థ సంకల్పాలు అనే జిల్లేడు పూలను అర్పించి, మాస్టర్ సర్వశక్తిమంతుని సీట్‌పై సెట్ అయ్యి ఇందులో నంబర్‌వన్ బహుమతిని పొందండి."

ఈ రోజు మీరందరూ మరియు నలువైపుల ఉన్న పిల్లలందరూ అమృతవేళ నుండే ఎంతో స్నేహము నిండిన అభినందనలను ప్రేమతో, సంతోషంతో ఇస్తున్నారు. అలాగే బాబా కూడా గారాల పిల్లలైన మీ అందరికీ ఈ జయంతినాడు అభినందనలను ఇవ్వడానికి వచ్చారు. పిల్లలు ఒక్కొక్కరు బాబాకు అతి ప్రియమైనవారు, మనసుకు ఇష్టమైనవారు. బాప్‌దాదా తమ బాహువుల మాలతో మీ అందరికీ అభినందనలను ఇస్తున్నారు.

బాప్‌దాదా ఏమి చూస్తున్నారంటే మీరైతే ఎదురుగా ఉండి అభినందనలు ఇస్తున్నారు కూడా మరియు తీసుకుంటున్నారు కూడా. కానీ నలువైపుల ఉన్న అనేక స్థానాలలోని పిల్లలు కూడా అభినందనలు తెలుపుతున్నారు. బాబా కూడా దేశవిదేశాలలో, అన్ని వైపుల ఉన్న పిల్లలకు అతి స్నేహపూర్వక అభినందనలు తెలుపుతున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తమ సంతోషకర ముఖముతో ప్రేమ సాగరంలో మునిగి ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. బాబా ఒంటరిగా రారు, పిల్లలతోటే వస్తారు, ఇందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. ఎందుకంటే బాబా వచ్చేది యజ్ఞాన్ని రచించడానికి. మరి యజ్ఞంలో ఎవరు ఉంటారు? బ్రాహ్మణులు. అందుకే బాబా ఒంటరిగా రారు, పిల్లలతో కలిసి వస్తారు. ఈ జయంతి అన్ని జయంతులలోకల్లా అద్భుతమైన జయంతి. పూర్తి కల్పంలో ఈ ఒక్క జయంతిలోనే తండ్రి మరియు పిల్లల జయంతి కలిసి ఉంటుంది. అందుకే ఈ జయంతిని వజ్రతుల్య జయంతి అని అనడం జరుగుతుంది. బాబా కూడా విశేషంగా ఆదిరత్న పిల్లలకు విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. మరి మీరందరూ ఈరోజు అభినందనలు తెలపడానికి వచ్చారా లేక అభినందనలు తీసుకోవడానికి కూడా వచ్చారా! బాబా అంటారు కలిసి ఉంటాము, కలిసి ఎగురుతాము, కలిసి వస్తాము మరియు బ్రహ్మాబాబాతో పాటు రాజ్యం చేస్తాము. కలిసి ఉంటాము అన్న ప్రతిజ్ఞ ఉంది కదా. మీరు కూడా ఏమంటారు? మేము కూడా ఎక్కడ బాబా ఉంటే అక్కడ కలిసి ఉంటాము అని అంటారు కదా. ఇదే బాబా పిల్లలకు, పిల్లలు బాబాకు చేసే ప్రతిజ్ఞ. శరీరం ద్వారా ఎక్కడ ఉన్నాకానీ హృదయంలో సదా బాబా తోడుగా ఉన్నారు అందుకే బాబాను దిలారామ్ అని అంటారు. ఇక్కడ స్మృతిచిహ్నంగా కూడా దిల్‌వాలా మందిరం ఉంది. మరి అందరి హృదయాలలో, అందరి తోడుగా దిలారామ్ ఉన్నారు కదా! బాబా సదా పిల్లలకు ఏమని చెప్తారంటే ఎప్పుడూ ఒంటరిగా అవ్వకండి. సదా కలిసి ఉంటాము, కలిసి ఉండవలసిందే. ఒంటరిగా ఉంటే మాయ తన అవకాశాన్ని తీసుకుంటుంది. కలిసి ఉంటే స్వయంగా లైట్‌హౌస్ తోడుగా ఉంటారు. వారి ఎదురుగా మాయ దూరం నుండే పారిపోతుంది, దగ్గరకు కూడా రాలేదు కావున పిల్లలు తండ్రితో, తండ్రి పిల్లలతో కలిసి ఉంటాము అన్నది ప్రతిజ్ఞ. మీ అందరి ప్రతిజ్ఞ కూడా ఉంది కదా! కలిసి ఉన్నాము, కలిసి ఉంటాము. కలిసి ఉండటంలో మంచిగా అనిపిస్తుంది కదా. చేతులెత్తండి.

బాప్‌దాదా ఏమి చూసారంటే పిల్లలు ప్రతి ఒక్కరూ అమృతవేళ బాబాతో ఎంతో మనస్ఫూర్తిగా మాట్లాడుతారు. మామూలుగా సమయం లభించదు కానీ అమృతవేళ ప్రతి ఒక్కరూ మధురాతి మధురంగా మనసులోని విషయాలను మాట్లాడుతారు. బాబా కూడా పిల్లల మనసులోని విషయాలను విని వాటికి జవాబు కూడా ఇస్తారు. మేము మనస్ఫూర్తిగా నా బాబా అని అంటాము అని అందరికీ ఈ ఒక్క విషయంలో అయితే చాలా సంతోషంగా ఉంది. అప్పుడు బాబా హాజరైపోతారు. హజూర్ హాజరైపోతారు. ఇందులో కేవలం మనసుతో అనడం కావాలి. మరింకేదీ చేయనవసరం లేదు. మనస్ఫూర్తిగా నా బాబా అన్న వెంటనే హజూర్ హాజరు.

ఈ రోజు నలువైపుల నుండి బాప్‌దాదా చెవులలో ఒక మధురమైన పాట వినిపిస్తుంది. ఏ పాట? నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా. బాప్‌దాదా కూడా పిల్లల స్నేహంలో మునిగి ఉన్నారు, మునిగి ఉంటారు. ఇప్పుడు బాప్‌దాదా మీ స్నేహము యొక్క దివ్య కర్తవ్యాన్ని చూసి, మీ భక్తులు కూడా తక్కువ బుద్ధి కలిగినవారు కాదు. వారు కూడా మీ స్మృతిచిహ్నమును బాగా కాపీ చేసారు. ద్వాపరంలో వచ్చారు, మొట్టమొదటి జన్మ ఎలాగూ సతోప్రధానంగా ఉంటుంది ఎందుకంటే పరంధామం నుండి ఆత్మ వస్తుంది. ఈరోజు భక్తులవైపు కూడా దృష్టి వెళ్ళింది. కానీ మీది ప్రాక్టికల్, వారిది స్మృతిచిహ్నము. ఎలాగైతే మీరు వ్రతం తీసుకున్నారు కదా, ఏ వ్రతాన్ని తీసుకున్నారు? పవిత్రత యొక్క వ్రతము. అలాగే వారు కూడా వ్రతాన్ని తీసుకుంటారు. వ్రతాన్ని కాపీ చేసారు కానీ మీ వ్రతము ఒక్క జన్మ తీసుకుంటే అనేక జన్మలు ఆ వ్రతము కొనసాగుతుంది. వారు ఒక్క రోజు కోసం పవిత్రంగా కూడా ఉంటారు మరియు ఆహార పానీయాలు కూడా శుద్ధంగా ఉంటాయి. మీది 21 జన్మల వ్రతము, వారిది అల్పకాలికమైనది. అలాగే జాగరణ, మీరు వెలుతురులోకి వచ్చినప్పుడు

పూర్తి విశ్వంలో ఉన్న అంధకారం తొలగిపోయింది. అర్ధకల్పం అంధకారం రాజాలదు. మనసులోని అంధకారాన్ని తొలగించారు మరియు బయట ప్రకృతిలోని దుఃఖపు అంధకారాన్ని కూడా తొలగించారు. ఇది కూడా కాపీ చేసారు, జాగరణ చేస్తున్నారు. మరో విషయము, మీరు బాబాపై బలిహారమయ్యారు, బలి అయ్యారు. పూర్తిగా సమర్పణ అయ్యారు. వారు కూడా దీనిని కాపీ చేసారు కానీ తమను తాము బలిహారం చేసుకోవడం లేదు, తమను తాము బలి ఇవ్వడం లేదు, దేనిని బలి ఇస్తారు? తెలుసు కదా! మేకను బలి ఇస్తారు. మేకనే ఎందుకు బలి ఇస్తారు, మరో దానిని ఎందుకు తీసుకోలేదు? అందరూ నవ్వుతున్నారు, తెలుసు కదా. బాబా ఏదైతే పిల్లలకు సూచన ఇస్తూ ఉన్నారో, నేను అన్నదానిని వదిలి నిమిత్త భావాన్ని ధారణ చేయండి అని, దానికి వారు మేకను వెతికి పట్టుకున్నారు. ఎందుకంటే అది కూడా మే, మే అని అంటుంది కదా. మరి భక్తుల బుద్ధి అద్భుతంగా ఉంది కదా! మీ భక్తులు కదా! బాబా మరియు మీ భక్తులు. అందుకే బాబా మీ భక్తులకు కూడా, ఎవరైతే సత్యమైన మనసుతో చేస్తారో వారికి ఏదో ఒక ఫలితాన్ని ఇస్తారు. భక్తి యొక్క ఫలితాన్ని ఇస్తారు, వారు కూడా సదా సత్యంగా, సాత్వికంగా మరియు సంతోషంగా ఉంటారు. దుఃఖంలో దుఃఖితులవ్వరు ఎందుకంటే భక్తిని సత్యమైన హృదయంతో చేస్తారు. బాబా కూడా ఈ మధ్య కాలంలో పిల్లలైన మీకు ఇదే సూచనను ఇస్తున్నారు – నేను అన్నదానిని తీసుకురాకండి. నేను ఏమి చెప్తానో అదే జరగాలి. నేనే సరిగ్గా చెప్తాను, అదే జరగాలి. ఈ నేను, నేను అన్నది – ఒకటి సాధారణ నేను – నేను శరీరధారిని, దేహధారిని. రెండవది సూక్ష్మమైన నేను. అందులో బాబా ఇచ్చినవాటిని కూడా నేను చేసాను, నేను మాట్లాడాను, నేను చేస్తున్నాను, బాబా విశేషతలలో కూడా నేను అన్నది వచ్చేస్తుంది. కావున బాబా సూచన ఇస్తూ ఉంటారు – నేను, నాది. సదా నా బాబా, ఈ వైపుకే సదా మనసు యొక్క ఆకర్షణ ఉండాలి. హద్దు యొక్క నేను, నాది, నా పేరు, నా ప్రతిష్ఠ, దీనిని సమాప్తం చేసి నేను బాబాకు చెందినవాడను, బాబా నావారు అని అనుకుంటే ఎంత సంతోషం కలుగుతుంది. భగవంతుడు నావారయ్యారు, ఇంకేమి కావాలి! కావున ఒకటి సాధారణ నాది, ఇంకొకటి సూక్ష్మమైన నాది. ఈ సూక్ష్మమైన నాది అన్నది మైలా(మురికిగా) చేసేస్తుంది, నా బాబా అంటే మాలామాల్ చేసేస్తుంది.

మరి ఈరోజు బర్త్‌డే జరుపుకోవడానికి వచ్చారు. మీ బర్త్‌డేను కూడా జరుపుకోవడానికి వచ్చారు కదా! పిల్లలు లేనిదే బాబా ఏమీ చెయ్యరు. అందుకే ఈరోజు బాబా పిల్లల జన్మ ఉత్సవానికి అభినందనలు తెలియజేస్తున్నారు, వాహ్ నా పిల్లలు వాహ్! ఇప్పుడు ఒక విషయము చెప్పమంటారా, తయారుగా ఉన్నారా? చెప్పమంటారా? మరి చెయ్యవలసి ఉంటుంది. చేస్తాము అనేవారు చేతులెత్తండి. డబుల్ విదేశీయులు చేస్తారా? టీచర్లు చేస్తారా? అచ్ఛా. మరి ఈరోజు బాప్‌దాదా ఎలా అయితే స్మృతిచిహ్నంలో, శివ పరమాత్ముని స్మృతిచిహ్నంలో జిల్లేడు పూలను వేస్తారో, గులాబీ పూలను వేయరు, మరే ఇతర పూలను వేయరు. జిల్లేడు పూలను వేస్తారు. ఈరోజు బాప్‌దాదా మీరు ఏ విషయాన్ని అర్పించాలో ఆ హోమ్‌వర్కును ఇవ్వాలనుకుంటున్నారు. తయారుగా ఉన్నారు కదా! అచ్ఛా.

పిల్లలు హా జీ అనడం బాబాకు చాలా మంచిగా అనిపిస్తుంది. మరి ఈరోజు బర్త్‌డే సందర్భంగా బాబా సంకల్పమేమిటంటే అందరూ ఒకరికొకరు ఉమంగ ఉత్సాహాలను ఇచ్చుకుంటూ, ఒకరికొకరు సహయోగిగా అవుతూ వ్యర్థ సంకల్పాలు అనే జిల్లేడు పూలను అర్పించండి. వ్యర్థ సంకల్పాలు చెయ్యకూడదు, వినకూడదు మరియు సాంగత్యంలోకి వచ్చి వ్యర్థ సంకల్పాల సాంగత్యపు రంగును అంటించుకోకూడదు. ఎందుకంటే ఎక్కడ వ్యర్థ సంకల్పాలు ఉంటాయో అక్కడ స్మృతి యొక్క సంకల్పాలు, జ్ఞానము యొక్క మధురమైన మాటలు, దేనినైతే మురళి అని అంటామో, ఆ శుద్ధ సంకల్పాలు స్మృతిలో ఉండవు. మురళి విన్నప్పటికీ, చదువుకున్నప్పటికీ, అది ఆవశ్యకము. అది బ్రాహ్మణుల నియమము. కానీ వినడం వరకే అవుతుంది. మనసులో మననము జరగడం లేదు. ఆలోచిస్తారు, ఈరోజు మురళి చాలా బాగుంది అని అంటారు, ఏముందో ఆలోచిస్తున్నాను అని అంటారు. వరదానము కూడా చాలా బాగుంది, కానీ గుర్తుకు తెచ్చుకుంటున్నాను... వ్యర్థ సంకల్పాలు మనసు, బుద్ధిని తమ వైపుకు ఆకర్షిస్తాయి. బాబాతో ఏమంటారో మీకు తెలుసా? బాబా, ఇంటరెస్టెడ్ సమాచారము వినాలి కదా, నాలెడ్జ్‌ఫుల్‌గా అవ్వాలి కదా అంటారు. కానీ వ్యర్థ విషయాలు పదవీ ప్రాప్తిలో నష్టాన్ని తీసుకువస్తాయి. మరి మీరందరూ వ్యర్థ సంకల్పాల గురించి బాబాకు ప్రతిజ్ఞ చేస్తారా? మేము కోరుకోము కానీ అవే వచ్చేస్తూ ఉంటాయి అని మీరంటారు. అనుకోవడంలేదు కానీ వచ్చేస్తున్నాయి. బాబాకు దృఢ సంకల్పంతో ఇవ్వడం ద్వారా, ముందు అసలు ఇవ్వడం వచ్చా? బాబాకు ఇచ్చేసారు. ఇచ్చిన వస్తువు ఒకవేళ మీవద్దకు తిరిగి వచ్చినా కానీ ఇచ్చిన వస్తువును మీ వద్ద పెట్టుకుంటారా లేక తిరిగి ఇచ్చేస్తారా? తిరిగి ఇచ్చిన వస్తువును మీ వద్ద మళ్ళీ పెట్టుకుంటే మీ టైటిల్ ఏమవుతుంది? కావున బాబాకు ఒకసారి మీరు ఇంటరెస్టుతో, దృఢత్వంతో ఇవ్వండి. అలాగే ఇచ్చిన వస్తువు మళ్ళీ నా వద్దకు రాలేదు కదా అని పదే పదే పరిశీలించుకుంటూ ఉండండి. ఇతరుల వస్తువును తమదిగా చేసుకోవడము మంచిది కాదు. మరి రోజూ విశ్రాంతి తీసుకునే ముందు, విశ్రాంతి తర్వాత తీసుకోవచ్చు, ముందు పరిశీలించుకోండి – ఈరోజు రోజంతటిలో ఎటువంటి వ్యర్థ సంకల్పాలు రాలేదు కదా? చేయలేదు కదా? ఇచ్చిన వస్తువును తిరిగి తీసుకోలేదు కదా?

మరి ఈరోజు పుట్టినరోజు బహుమతిగా దీనిని ఇచ్చే ధైర్యముందా? ధైర్యముందా? చేతులెత్తండి, ధైర్యముందా? ఎక్కడ ధైర్యము ఉంటుందో బాప్‌దాదా కూడా మీకు బహుమతిని ఇస్తారు. మీరు మనస్ఫూర్తిగా నా బాబా, దయాళు కృపాళు బాబా, ఇది మీరు తీసేసుకోండి అని అనండి. ఒకవేళ హృదయంతో అన్నట్లయితే బాబా ఎక్స్‌ట్రా బహుమతిని అందిస్తారు. ఎందుకంటే ధైర్యము మీది, ఎక్స్‌ట్రా సహాయము బాబా ఇస్తారు. ఎక్కడ ధైర్యము ఉంటుందో అక్కడ బాబా సహాయము తప్పక ఉంటుంది, ఇదైతే అనుభవం చేసారు కదా. ఎందుకంటే బాబా ఎంతో కాలం నుండి ఈ సూచన ఇస్తున్నారు – ఇప్పుడు తీవ్ర పురుషార్థానికి మార్గము మూడు బిందువులను పెట్టడము. నేను బిందువును, బాబా బిందువు మరియు గడిచినదానికి బిందువును పెట్టాలి. ఫుల్‌స్టాప్, బిందువు. బాప్‌దాదా మననము చేయడము అని దేనినైతే అంటారో, బిందువుగా అవ్వాలి, బిందువును చూడాలి మరియు బిందువును పెట్టాలి. అందుకే బిందువుకు అంత మహత్వము ఉంది. ఈ కాలంలో కూడా బిందువుకు మహత్వము ఉంది. చూడండి, డబ్బులు లెక్కపెడ్తారు కదా. ఈరోజుల్లో అందరి ప్రేమ దేనిపై ఉంది? డబ్బులు. మరి డబ్బులు ఎలా పెరుగుతాయి? బిందువు పెట్టుకుంటూ వెళ్లండి. 10 తర్వాత బిందువు పెడితే 100 అవుతుంది. 100 తర్వాత బిందువు పెడితే 1000 అవుతుంది. కావున బిందువుకు మహత్వము ఉంది. కానీ అసలైన బిందువు గురించి మర్చిపోయారు. మరి ఈరోజు బాబాకు జన్మ దిన బహుమతిని ఇచ్చారా? ఇచ్చారా? మనస్ఫూర్తిగా ఇచ్చారా? ఎందుకు, ఏమిటి అని అనరు కదా? ఎలా చెయ్యాలి, ఎందుకు చెయ్యాలి, ఈ కై, కై భాష మంచిది కాదు. మరి బహుమతి ఇవ్వడానికి సంతోషంగా చేతులెత్తారా లేక సంఘటనలో తప్పదని ఎత్తారా? ఎందుకంటే తప్పదని ఎత్తేవారిది సదా ఉండదు. అప్పుడప్పుడూ ఉంటుంది. మనస్ఫూర్తిగా చేసేవారు చేయవలసిందే, అవ్వవలసిందే అని అంటారు. బహుమతి ఇచ్చేసారు కదా, లేక ఇంకా ఇవ్వాలా? ఇలా సంతోషంగా సంకల్పం చేసినట్లయితే సర్వశక్తిమంతుడైన బాబా పిల్లలుగా, మాస్టర్ సర్వశక్తిమంతులకు పెద్ద విషయము ఏమైనా ఉన్నదా? సీట్‌పై ఉండండి, మాస్టర్ సర్వశక్తిమంతుని సీట్‌పై సదా సెట్ అయ్యి ఉండండి. మర్చిపోవద్దు. ఇది స్వమానం కదా. తమ స్వమానాన్ని వదలడం జరుగదు. స్వమానం కోసం ఒకరికొకరు గొడవ పడ్తూ ఉంటారు. చిన్న విషయాలలో తమ స్వమానాన్ని, పరమాత్మ ద్వారా లభించిన స్వమానాన్ని పోగొట్టుకోవద్దు. మనుష్యుల ద్వారా లభించే స్వమానంలోనే ఎంత నషాతో ఉంటారు, ఇది పరమాత్మ ద్వారా లభించిన స్వమానము – మాస్టర్ సర్వశక్తిమాన్. ఏది కావాలంటే అది చెయ్యగలరు. ధైర్యముంది కదా? తల ఊపండి. చేయి ఊపకండి, తల ఊపండి. ధైర్యముందా? టీచర్లు. మీరు చేయించవలసి ఉంటుంది, అటెన్షన్ ఇప్పించవలసి ఉంటుంది. నిమిత్తంగా ఉన్నారు కదా. తర్వాత ఏ క్లాసు, ఎవరి క్లాసు నంబరు తీసుకుంటుందో చూస్తాము! అప్పుడు మంచి బహుమతిని ఇస్తాము. ఏ బహుమతిని ఇస్తామన్నది చెప్పము. మంచి బహుమతిని ఇస్తాము. పూర్తి క్లాసు ప్రయత్నించాలి. ఒక్కరు చేస్తే సరిపోదు, మెజారిటీ చేయాలి.

ఈరోజు బాప్‌దాదాకు పిల్లలు ప్రతి ఒక్కరిపై ప్రేమ కలుగుతుంది, పిల్లలు నంబర్‌వన్‌గా రావాలి. టూ లో కూడా కాదు. మొదటి రాజ్య సింహాసనంపై కూర్చోరు, సింహాసనంపై అయితే ఇద్దరే కూర్చుంటారు కదా. కానీ మొదటి రాజధానిలో, మొదటి రాజ్య వంశం యొక్క సంబంధంలోకి వస్తారు. రెండవ నంబరుగా అయితే అయ్యారు కానీ మొదటి రాజధాని, రాజ్యాధికారులుగా అవ్వడము. పిల్లలు ప్రతి ఒక్కరూ ఏదో ఒక విశేషతలో నంబర్‌వన్‌లోకి రావాలి అని బాబా పిల్లలపైన ప్రేమ చూపుతున్నారు. నంబరువారీగా కాదు, నంబర్‌వన్‌లోకి రావాలి. ఉమంగం ఉన్నదా? నంబర్‌వన్‌లోకి రావాలా లేక ఏది లభించినా మంచిదే అని అనుకుంటున్నారా? మంచిది, మంచిది అని అనకండి. పిల్లలు ఒక్కొక్కరు ఏదో ఒక అద్భుతంలో నంబర్‌వన్‌లో రావాలని బాబా ఆశిస్తున్నారు. నాలుగు సబ్జెక్టులు ఉన్నాయి, ఏదో ఒక సబ్జెక్టులో నంబర్‌వన్‌గా అవ్వవలసిందే. అవ్వవలసిందే, దీనిని అండర్‌లైన్ చేయండి. ఎక్కువ కష్టాన్ని మీకు ఇవ్వడం లేదు. ఏదో ఒక సబ్జెక్టులో నంబర్‌వన్. ఇదైతే సహజమే కదా. ఇకపోతే ఈ రోజు అమృతవేళ నుండి మిలనము జరుపుకుంటున్నారు. చాలా సంతోషంగా, సంతోషంతో నవ్వుతూ, సంతోషంగా కనిపించారు. బాబా కూడా పిల్లలందరికీ సదా ఎగిరే కళను వరదానంగా ఇచ్చారు. నడిచే కళ కాదు, ఎగిరే కళ. మరి బాప్‌దాదా ఈ రోజు ఇస్తున్న ఈ వరదానాన్ని గుర్తుంచుకోండి. బాప్‌దాదా తమ మరియు పిల్లల జయంతి సందర్భంగా ఏ వరదానమును ఇచ్చారు? ఎగిరే కళ భవ. మీరు కూడా రోజంతా ఉత్సవము, శివరాత్రి ఉత్సవాన్ని మనసులో జరుపుకున్నారు కదా! మరి అందరూ మంచిగా ఉన్నారు, మంచిగా ఉంటారు, ఎంతో మంచి రాజ్య పదవిని పొందుతారు. అందరూ మంచిగా ఉన్నారు కదా! బాబా అయితే అంతా మంచినే చూస్తారు. అచ్ఛా.

నలువైపుల సమ్ముఖంలో కూర్చుని ఉన్నవారైనా, తమ తమ స్థానాలలో కూర్చుని జరుపుకుంటున్నవారికైనా, అందరినీ చూసి బాప్‌దాదా హర్షితమవుతున్నారు. పిల్లలు కూడా బాబా మిలనాన్ని చూసి సంతోషిస్తున్నారు. కానీ ఈనాటి సంకల్పాన్ని గుర్తుంచుకోండి – సదా సంతోషము. అప్పుడప్పుడూ కాదు, సదా సంతోషము. ఎవరు మీ ముఖాన్ని చూసినాకానీ వీరు చాలా భాగ్యశాలి ఆత్మ అని అనుకోవాలి. మీ భాగ్యము ముఖము మరియు నడవడికతో కనిపిస్తుంది. కేవలం మనసులోనే

చాలా ఉంది అంటే కాదు. మీ భాగ్యశాలి ముఖము, సంతోషకర ముఖము ఇతరులకు పరిచయాన్ని ఇస్తుంది. ఏదో ఉంది అని ముఖము చెప్తుంది. బాబా వరకు తీసుకురావాలి. సంతోషంగా ఉండాలి, ఇది కూడా సేవా సాధనమే. మరి నలువైపుల ఉన్న పిల్లలకు, మీకు కూడా బర్త్ డే యొక్క పదమారెట్ల అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

**సేవ టర్న్ ఇండోర్ జోన్‌వారిది :-** అచ్ఛా. వీరందరూ ఇండోర్ జోన్‌వారు. ఇండోర్‌వారు ఊపుతున్నారు. (5 స్వరూపాల గుర్తు చేతిలో ఉంది). ఇది మంచిగా చేసారు. ప్రతి ఒక్కరినీ విడిగా చూడటం జరుగుతుంది. తమ టర్న్‌లో యజ్ఞంపై ప్రేమ ఉంది ఎందుకంటే బాబా వచ్చిన వెంటనే యజ్ఞాన్ని రచించారు. యజ్ఞాన్ని సదా ముందుకు తీసుకువెళ్ళడము, నిండుగా ఉంచడము ఇదే యజ్ఞంలోని ప్రియమైన పిల్లల పని. ఎలా అయితే సెంటరు గురించి నలువైపుల అటెన్షన్ ఉంచుతారో అలాగే యజ్ఞాన్ని కూడా చూడటం పిల్లలు ప్రతి ఒక్కరి కర్తవ్యము. బాప్‌దాదా ఇప్పటి వరకు ఏమి చూసారంటే ఈ టర్న్ తీసుకోవడంలో అందరూ పాస్ అయ్యారు. ఇందులో ఎవ్వరిలోనూ లోటు లేదు. మరి ఎలా అయితే టర్న్ సమయంలో యజ్ఞాన్ని చూసుకున్నారో, అనుభవం చేసారో, అలాగే ఇప్పుడు సెంటరులో ఉంటూ కూడా ప్రతి ఒక్కరూ యజ్ఞ రక్షకులు. యజ్ఞ నివాసులు అంటే కేవలం ఇక్కడ ఉండేవారే కాదు, ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డ యజ్ఞ ప్రియులు, యజ్ఞ రక్షకులు. ఇలా స్వయాన్ని బాధ్యులుగా భావిస్తూ సదా నడవండి. ఈ టర్న్ పూర్తయింది కానీ అక్కడ ఉంటూ శ్రద్ధ వహించాలి, అడుగుతూ ఉండండి. ఎలా అయితే ఇప్పటి టర్న్‌లో కొన్ని కొనవలసి కూడా వచ్చింది కదా. ఇటువంటి యజ్ఞానికి, బ్రాహ్మణులు అనగా యజ్ఞ రక్షకులు. మరి ఇంతగా ప్రతి ఒక్కరూ అటెన్షన్ ఉంచవలసి ఉంటుంది. ముందు యజ్ఞము తర్వాత సెంటరు. అటెన్షన్ అయితే ఇస్తున్నారు. ఎవరెవరు ఏ విధంగా అటెన్షన్ ఇస్తున్నారు, ఎంత పెంచుతున్నారు అన్నది బాప్‌దాదాకు తెలుసు. బాప్‌దాదా కేవలం సూచన ఇస్తున్నారు, చేస్తున్నారు కూడా, ఇకముందు చేస్తూ కూడా ఉంటారు. మీ ఈ యజ్ఞ స్థాపన ఆత్మలందరికీ యజ్ఞ ప్రసాదాన్ని ఇప్పిస్తుంది. మరి మీరందరూ ఎవరు? యజ్ఞ రక్షకులా లేక సెంటరు రక్షకులా? యజ్ఞ రక్షకులు. బాప్‌దాదాకు తోడుగా ఉన్నారు కదా. బాప్‌దాదా యజ్ఞ రక్షకులు కదా. మీ టైటిల్ ఏమిటి? యజ్ఞ రక్షకులు కదా. మంచిగా చేస్తున్నారు, మరింత మంచిగా చేస్తూ ఉంటారు. తనువు, మనసు, ధనము, సేవ – ఇవి నాలుగు విషయాలు. ఎలా అయితే నాలుగు సబ్జెక్టులు ఉన్నాయో, జ్ఞానము, యోగము, ధారణ, సేవ – అలాగే ఇవి కూడా నాలుగు సబ్జెక్టులు. ఇకపోతే బాబా వద్దకు రిజల్టు వస్తూ ఉంటుంది. బాప్‌దాదా అన్ని రిజల్టులను చూస్తారు, ఇంటరెస్టుతో చూస్తారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఏమేమి చేస్తున్నారు! మంచిది. బాప్‌దాదా వద్ద రిపోర్టు లేదు కానీ ఇకముందు కూడా అటెన్షన్ ఇస్తున్నరు. అచ్ఛా.

వీరు ఏమి అద్భుతాన్ని చేసి చూపిస్తున్నారు? ఏదో ఒక అద్భుతాన్ని అయితే చేస్తారు కదా! సేవలో భిన్న భిన్న ప్రోగ్రాములు, భిన్న భిన్న విధులు తయారు చేయడాన్ని బాప్‌దాదా విన్నారు. వాటిని ప్రాక్టికల్‌లోకి కూడా తీసుకువస్తున్నారు. ఈ రిజల్టు అయితే విన్నాము. ఇందులో పాస్ కదా, పాస్ అయ్యారా? చేతులెత్తండి. క్రొత్త క్రొత్త ప్లాన్లు తయారు చేస్తూ ఉంటారు, వాటిని ప్రాక్టికల్‌లోకి తెస్తూ ఉంటారు. మంచిది. ఇటువంటి ప్రాక్టీస్ చేస్తూ అందరూ ఆ పద్ధతిని అనుభవం చేసే విధంగా ఏదైనా సాధనమును తయారు చేయండి. అచ్ఛా. బాప్‌దాదా అభినందనలు ఇస్తున్నారు, అభినందనలు, అభినందనలు.

**డబుల్ విదేశీ సోదరీసోదరులు 60 దేశాల నుండి 1100మంది వచ్చారు:-** విదేశీ పిల్లలను చూసి భారతవాసులు చాలా సంతోషిస్తారు ఎందుకంటే బాబా టైటిల్ విశ్వ కళ్యాణకారి అని ఉంది. కేవలం భారత కళ్యాణకారి కాదు. విదేశీయులు కూడా ఇప్పుడు ఇండియన్ కల్చర్ వారిగా అయిపోవడాన్ని చూస్తారు ఎందుకంటే సత్యయుగంలో రాజ్యం చేసేవారు కదా. అధికారులుగా అయ్యేవారు. మరి ఏదైతే బాబా యొక్క పరమాత్మ కల్చర్ ఉన్నదో అది మీదిగా అయిపోయింది. మా సోదరులే ఎక్కడెక్కడికో వెళ్ళిపోయారు, సేవ కోసం భారతము నుండి వెళ్ళిపోయారు, కానీ ఉన్నది భారతవాసీ బీజమే. మీ బీజము ఫారెన్‌ది కాదు. మొదటిది, అసలైన బీజము భారతముది. అందుకే ఎక్కడెక్కడి నుండో వచ్చి భారతము యొక్క ఒకే కల్చర్‌గా అయ్యారు. ఇండియన్ కల్చర్ కాదు, పరమాత్మ కల్చర్. అది కూడా సంతోషంగా. బాప్‌దాదా ఏమి చూసారంటే ఇక్కడ ఇండియాకు వచ్చి ఇండియన్ వంటలు కూడా నేర్చుకున్నారు. సామాన్లు తీసుకువెళ్తారు. మరి మీ బీజము ఇదే, కేవలం సేవ కోసం ఇన్ని భాషలు ఎవరు నేర్చుకుంటారు! ఒక్కసారికి ఎన్ని దేశాల నుండి వస్తున్నారు. ఇప్పుడు ఇన్ని భాషలు ఎలా నేర్చుకోవాలి? అందుకే మిమ్మల్ని సేవ కోసం పంపడం జరిగింది. నిజానికి భారతానికి చెందినవారు, భారత కల్చర్‌కు అలవాటు పడ్డారు ఎందుకంటే భారతములో ఇక్కడ పరమాత్మ కల్చర్ జరుగుతుంది. ఇండియన్ కల్చర్ కాదు, పరమాత్మ కల్చర్. కానీ ఎంతో సంతోషంగా నేర్చుకుంటారు కూడా మరియు నడిపిస్తారు కూడా. పరివర్తన చేసుకోవడంలో స్వయాన్ని మంచిగా నిమిత్తంగా చేసుకున్నారు. ఇందుకు అభినందనలు. మావారిగా ఉండేవారు, మావారిగా అయ్యారు. గుర్తుంది కదా! భానము కలుగుతుంది కదా. మేము ఇండియన్ కాదు, పరమాత్మ కల్చర్‌లో ఉండేవాళ్ళము, ఇప్పుడు మళ్ళీ లాస్టులో వచ్చి అయ్యాము. నాలుగు-ఐదు జన్మలు సేవ కోసం అక్కడ జన్మ తీసుకున్నారు. ఎవరైతే ఇక్కడకు వస్తారో, వారు బాబాకు

చెంది ఉన్నారు, బాబాకు చెందినవారిగా అయ్యారు. యజ్ఞానికి చెందిన వారిగా ఉండేవారు, అయిపోయారు. మేము ఉన్నామా లేమా అని కొందరు అడుగుతారు. బాబా అంటారు అందరూ ఉన్నారు అని. మంచి మంచి సేవాధారీ పిల్లలు తయారయ్యారు. మధువనంలో సంఘటన చేసుకునే పద్ధతి బాప్‌దాదాకు చాలా బాగా నచ్చింది. పరివారం చూడండి ఎంత ఉన్నదో! పెద్ద పరివారము సుఖీ పరివారము. నిజానికి పెద్ద పరివారమైతే దుఃఖము ఉంటుంది అని అంటారు కానీ సుఖి పరివారము పెద్ద పరివారము మంచిగా అనిపిస్తుంది. పరివారము మంచిగా అనిపిస్తుంది కదా. పరివారాన్ని చూసి సంతోషమేస్తుంది కదా? ఇక్కడి వారే కదా. ఈరోజు పుట్టినరోజును కూడా జరుపుకుంటారు కదా ఎందుకంటే అవతరణ దినం కదా.

**దాదీలతో:-** (దాదీ జానకి 4 రోజుల కోసం గుజరాత్ టూర్‌కు వెళ్తున్నారు) ధైర్యముంది కదా. సంకల్పం చేసారు, జరిగే ఉంది. (బాబా వేళ్ళపై నడిపిస్తున్నారు) అందుకే నడుస్తున్నారు కదా. అచ్ఛా.

**మోహినీ అక్కయ్యతో:-** వీరైతే నడవవలసిందే. తోడును నిభాయించవలసిందే. నిశ్చింత. ఆలోచించవద్దు. మంచిగా ఉన్నారు, మంచిగా జరుగనుంది. అంతా మంచిగా అవుతుంది. అంతే.

**ఈషూ దాదీ:-** వీరు కూడా తోడుగా ఉన్నారు.

(బాప్‌దాదా అందరికీ తమ వేలితో మస్తకంపై తిలకాన్ని పెట్టారు) అభినందనల తిలకము అందరికీ లభించింది కదా. (టి.విలో చూస్తున్నారు) వారు కూడా సంతోషిస్తున్నారు.

(అంకుల్ - ఆంటీ చాలా చాలా అభినందనలు తెలిపారు) మీరు బాబా తరఫున తిలకాన్ని ఇవ్వండి. బాబా ఇస్తున్నారు, వారు తిలకాన్ని అనుభవం చేయాలి.

(ప్రీతమ్ బెహన్ భోగ్ నిమిత్తంగా కుల్‌దీప్ బెహన్ మరియు వారి పరివారం వచ్చింది) వారు కూడా మంచి పాత్రను వహించారు మరియు అందరికీ మనస్ఫూర్తిగా సేవ చేసారు. పరివారము లక్కీ పరివారము. నిమిత్తమైన తండ్రి మొదటినుండి పరివారానికి హితకారిగా ఉన్నారు. ఒక్క సైకిలుపై నలుగురిని కూర్చోబెట్టుకుని మురళి వినేందుకు వచ్చేవారు. ఇంతగా లౌకిక పరివారాన్ని మరెవ్వరూ ప్రేమించరు, వారి మంచి వరదానము పరివారానికి కూడా ఉంది.)

**కుంజ్ దాదీ స్మృతిని పంపారు, అహ్మదాబాద్ హాస్పిటల్‌లో ఉన్నారు:-** వారికి ఏమీ అనిపించదు, పదే పదే వస్తుంది అంటే అందుకు కారణం ఏమిటి? పెద్ద వయస్సు అయితే చాలామందికి ఉంది. వారికి వైద్యం జరుగుతుందా? ఎందుకంటే సేవాధారి కదా. కొద్దిగా వారిని చూసుకుంటా వారిని ఉత్సాహపరచండి. ఇప్పుడు చాలా సమయం బెడ్ పైన ఉన్నారు. అచ్ఛా.

బాప్‌దాదాకు గారాల పిల్లలందరికీ, సర్వీసబుల్ విశ్వంలో మెరుస్తూ ఉన్న సితారలు ఈరోజు మీకు కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బాబాతో కలిసి ఉన్నారు, కలిసి ఉంటారు, కలిసి రాజ్యం చేస్తారు. బ్రహ్మాబాబాకు ఎంతో ప్రేమ ఉంది కదా. ఒంటరిగా చెయ్యరు. మరి అందరికీ పర్సనల్‌గా అభినందనలు. అచ్ఛా.

**బాప్‌దాదా తమ హస్తాలతో జెండాను ఎగురవేసారు మరియు అందరికీ శివజయంతి అభినందనలు తెలిపారు**

మీ అందరి హృదయాలలో అయితే బాప్‌దాదా ఉన్నారు. కానీ ఇతరులకు తెలియదానికి, మీ తండ్రి వచ్చారు, ముక్తి లేక జీవన్ముక్తి యొక్క వారసత్వము ఏది కావాలంటే అది తీసుకోండి అన్న సమాచారము ఇవ్వడానికి ఈ జెండాను ఎగురవేయడం జరుగుతుంది. ఈ జెండాను ఎగురవేయడం కూడా విశ్వ సేవయే. ఆకర్షణ ఉండాలి కదా, అందరూ పాట పాడాలి. కేవలం మీరు పాడటమే కాదు. మా బాబా వచ్చేసారు అన్న పాట అందరూ పాడాలి. ఇప్పుడు సేవ త్వరత్వరగా చేయండి. సమయం తక్కువగా ఉంది, సేవ ఇంకా మిగిలిపోయి ఉంది. మీ ప్రక్కవారికి కూడా తెలీదు, వారు భాగ్యము తయారు చేసుకోలేదు. కావున మీ ప్రక్కవారికి అందరికీ మీ తండ్రి వచ్చారు అన్న సందేశాన్ని అందించండి. మీరు ఎక్కడైతే ఉంటున్నారో అక్కడ చూడండి, చుట్టుప్రక్కల ఎంతమంది ఉంటున్నారు, ఎంతమందికి బాబా గురించి తెలీదు. ఏదో ఒక పద్ధతి ఆలోచించండి. మీవద్దకు రాకపోతే, చేతిలోకి పర్చా తీసుకోకపోతే పోస్టుబాక్సులో వేయండి, సందేశాన్ని ఇవ్వండి. మాకు ఎందుకు చెప్పలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. ఎలా అయినా ఎవరి ద్వారా అయినా సందేశాన్ని తప్పకుండా చేర్చండి. అందరూ చేయాల్సిన సేవ ఇంకా మిగిలిపోయింది. మీ వీధిలో అందరికీ సందేశాన్ని ఇవ్వండి. సందేశం లభించకపోతే ఇవ్వండి. అకస్మాత్తుగా అంతా జరిగిపోతుంది అపుడు గుర్తుకువస్తుంది మేము చెయ్యలేదు అని. చేయండి. అర్థమయిందా. తప్పకుండా చేయండి. అచ్ఛా.

## "మనసు ద్వారా ప్రకృతిని సతోగుణిగా చేసే సేవ చేయండి. శుభ భావన, శుభ కామనలను ఉంచి సంస్కార మిలనము అనే రాస్‌ను చేయండి మరియు తమలోని పాత సంస్కారాలను కాల్చివేసి, ప్రభువు యొక్క సాంగత్యపు రంగును వేసుకుంటూ నిజమైన హోలీని జరుపుకోండి"

ఈ రోజు హోలియెస్ట్ బాబా తమ పిల్లలతో హోలీ జరుపుకోవడానికి వచ్చారు. మీరందరూ కూడా హోలీ జరుపుకోవడానికి వచ్చారు. నలువైపుల దూరంగా కూర్చుని ఉన్న పిల్లలు కూడా హోలీ జరుపుకోవడానికి కూర్చున్నారు. మీరందరూ ఏ రంగు యొక్క హోలీను జరుపుకోవడానికి వచ్చారు! అన్నిటికన్నా శ్రేష్ఠమైన రంగు పరమాత్ముని సాంగత్యపు రంగు అని మీకు తెలుసు. ఈ రంగు సదా శ్రేష్ఠాతిశ్రేష్ఠంగా చేసేది. ఎలా అయితే బాబా ఉన్నతోన్నతమైనవారో అలాగే ఈ పరమాత్ముని సాంగత్యము ఉన్నతోన్నతంగా తయారుచేసేది. పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న భాగ్య సితార కనిపిస్తుంది. ఈ భాగ్య సితార పూర్తి కల్పంలో భాగ్యశాలి ఆత్మలైన మీరు తప్ప మరెవ్వరూ పొందలేరు. ఆ శ్రేష్ఠ భాగ్యమేమిటంటే పిల్లలైన మీరే డబుల్ పవిత్రులుగా అనగా హోలీగా అవుతారు. ధర్మాత్మలు కూడా ఉన్నారు కానీ వారు శరీరం ద్వారా పవిత్రంగా అవ్వరు. భవిష్యత్తులో బ్రాహ్మణ ఆత్మలైన మీ ఆత్మ కూడా పవిత్రమవుతుంది మరియు శరీరం కూడా పవిత్రమవుతుంది. ఇటువంటి డబుల్ పవిత్రతకు గుర్తుగా డబుల్ కిరీటం ప్రాప్తిస్తుంది. సంగమయుగంలో బాబా యొక్క సాంగత్యపు రంగుతో డబుల్ పవిత్రులుగా అయిన మీరే పూర్తి కల్పంలో డబుల్ కిరీటధారులుగా అవుతారు. సదా హృదయంలో బాబా సాంగత్యము ఉంటుంది. ఈ రంగు ఎంతో శ్రేష్ఠమైనది కనుకనే ఇంత శ్రేష్ఠంగా తయారుచేస్తుంది. మనుష్యులు స్థూల రంగులతో హోలీని జరుపుకుంటారు కానీ మీరు బాబా సాంగత్యపు రంగుతో హోలీగా అవుతున్నారు. అది కూడా డబుల్ హోలీ. కావున మీ హోలీ ప్రపంచానికి భిన్నంగా ఉంది, పరమాత్మునికి ప్రియంగా ఉంది. మరి నషా ఉంటుంది కదా, ఈ హోలీ ప్రభువు యొక్క సాంగత్యపు రంగు కారణంగా అర్ధకల్పము ఎంతటి పవిత్రులుగా చేస్తుందంటే ఇప్పటివరకు మీ చిత్రాలు పద్ధతిపూర్వకంగా పూజింపబడుతున్నాయి. మరెవ్వరి చిత్రాలు ఇలా ప్రేమపూర్వకంగా పూజింపబడవు. మీరే స్వయంగా మీ చిత్రాలను చూస్తున్నారు. ఇతరమైనవి కూడా పూజింపబడతాయి కానీ ఇంత సమయము, ఇంత విధిపూర్వకంగా పూజ జరగవు. మీరు సదా ఉమంగ ఉత్సాహాలలో ఉంటారు. ఉంటారు కదా! ఉమంగ ఉత్సాహాలలో ఉంటారా? చేతులెత్తండి. ఉంటారా, అప్పుడప్పుడూ ఉంటారా లేక సదా ఉంటారా? సదా అన్న మాటను అండర్‌లైన్ చేస్తున్నారు కదా! మేము సదా ఉమంగ ఉత్సాహాలలో ఉంటున్నాము మరియు ఇతరులకు కూడా ఉమంగ ఉత్సాహాలను ఇప్పిస్తున్నాము అనేవారు చేతులెత్తండి. అప్పుడప్పుడూ కాదు, సదా. కానీ మీ స్మృతిచిహ్నము, మీ స్థితి ఎలా ఉన్నదో దానికి స్మృతిచిహ్నముగా మీ భక్తులు ఉత్సవం రూపంలో జరుపుకుంటున్నారు. మీరు ప్రభువు యొక్క సాంగత్యపు రంగును వేసుకున్నారు కనుక వారు కూడా రంగును వేసుకుంటున్నారు కానీ దేహాభిమానము ఉంది కదా కావున స్థూల రంగును వేసుకుంటున్నారు. ఆ రంగులో ఖర్చు కూడా ఉంది మరియు రిజల్టు కూడా కొంత మంచి కొంత మంచి కాదు, ఇలా జరుపుకుంటున్నారు. కానీ మీ ఉత్సాహానికి స్మృతిచిహ్నంగా ఉత్సవాన్ని తప్పకుండా జరుపుకుంటున్నారు. మీరు పరమాత్మునికి చెందినవారిగా అవ్వడానికి ముందుగా తమలోని పాత సంస్కారాలను కాల్చివేస్తున్నారు, ఆ తర్వాత ప్రభువు యొక్క సాంగత్యపు రంగు అంటుకోవడం వలన సదా జరుపుకుంటూనే ఉన్నారు. వారు కూడా ముందు కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. మీరు జరుపుకోవడంలో, వారు జరుపుకోవడంలో రాత్రి పగలుకున్న తేడా ఉంది. వారు బాడీ కాన్సస్ (దేహాభిమానము), మీరు ఆత్మ అభిమాని. వారు దేహ భానములో, మీరు ఆత్మిక భానములో ఉన్నారు.

మీకు బాప్‌దాదా డైరెక్షన్ ఏమిటంటే హోలీ అనగా గతం గతః. హో లీ అని కూడా అంటారు కానీ అర్థాన్ని ప్రాక్టికల్‌లోకి తీసుకురాలేరు. మీరందరూ హో లీ అనగా గతం గతః చేస్తున్నారు కదా. చేస్తున్నారు కదా! లేక అప్పుడప్పుడూ చేస్తున్నారా! ఎందుకంటే గతాన్ని గుర్తు చేసుకుంటే వ్యర్థ సంకల్పాలు చాలా వస్తాయి. సమయం కూడా వ్యర్థంగా పోతుంది. చాలా సమయం నుండి ఉన్న సంస్కారాలు వద్దన్నా కూడా వస్తూ ఉంటాయి, మరి ఈ సంగమయుగములోని ఒక్కొక్క నిమిషము 21 జన్మల ప్రాలబ్ధాన్ని కలిగింపజేసేది, అటువంటి ఒక్కొక్క సంకల్పము, ఒక్కొక్క నిమిషము ఎంతటి విలువైనది! వ్యర్థంగా పోయింది ఒక్క సెకండు కాదు అనేక జన్మల ప్రాలబ్ధములో తేడా వచ్చేస్తుంది. బాప్‌దాదా ముందు కూడా చెప్పి ఉన్నారు, సంగమ సమయాన్ని మరియు సంకల్పాన్ని ఎప్పుడూ వ్యర్థంగా పోనివ్వద్దు. ఒకవేళ సదా ప్రభువు యొక్క సాంగత్యపు రంగులో రంగింపబడి ఉన్నట్లయితే అనగా సదా బాబాను తోడుగా పెట్టుకున్నట్లయితే సంగమయుగపు ఒక్కొక్క సంకల్పము మరియు సమయము అనగా ఒక్కొక్క నిమిషాన్ని సఫలం చేసుకోవచ్చు. మరి స్వయాన్ని పరిశీలించుకోండి, ఒక్కొక్క నిమిషము, ఒక్కొక్క సంకల్పము సఫలమవుతున్నాయా? లేక వ్యర్థంగా పోతున్నాయా? ఎందుకంటే ఒక్క నిమిషం కాదు 21 జన్మల

కనెక్షన్ ప్రతి నిమిషము మరియు ప్రతి సంకల్పంతో ఉంది. ఇంత విలువైనది. మరి మీ మనసులో ఆలోచించండి, ఇంత విలువ సదా ఉంటుందా! ఈ సంగమ సమయంలో అంటారు – “ఇప్పుడు కాకున్న మరెప్పుడూ లేదు”. ఇంతటి విలువ సదా స్మృతిలో ఉండాలి. మరి ఈ రోజు మీరందరూ హోలీ జరుపుకున్నారు అనగా సదా బాబా యొక్క సాంగత్యపు రంగును వేసుకున్నారు. మరి ఈ బాబా రంగు రోజంతా అంటుకుని ఉందా అని చూసుకోండి. పరమాత్ముని సాంగత్యములో ఉన్నారా లేక ఇంకెక్కడైనా సమయము, సంకల్పము వెళ్ళాయా? పరిశీలించుకున్నారా? తల ఊపండి, చేతులు కాదు, ఇలా అనండి.

బాప్‌దాదా సదా సూచన ఇస్తారు, తమ మనసు యొక్క సతోగుణి సంకల్పాల ద్వారా ప్రకృతిని కూడా సతోగుణిగా చేస్తూ ఉండండి. మరి ఆ మనసా సేవ గుర్తుంటుందా? ఎందుకంటే ఇప్పుడు ప్రకృతి పెద్ద రూపంలో తన కార్యం చెయ్యనున్నది. ఇదైతే చిన్నదే కానీ ప్రకృతిని మనుష్యాత్మలు విసిగించారు అందుకే అది కూడా విసిగించడము మొదలుపెట్టింది కావున బాబా అంటారు ఎలా అయితే మాయాజీతులుగా అవ్వడానికి అటెన్షన్ ఉంచుతారో, ఉంచుతారు కదా! మాయాతో మీ ప్రతిజ్ఞ ఏమిటంటే నీ పని రావడము, మా పని విజయాన్ని పొందడము అని. అందరూ ఈ విధంగా ప్రతిజ్ఞ చేసారు కదా? చేసారా? మాయాజీతులుగా అవ్వాలి కదా! అలాగే ప్రకృతిజీతులుగా కూడా అవ్వాలి ఎందుకంటే మీరు రాజ్యం చేయాలి కదా. మీ రాజ్యం రానున్నది. నషా ఉంది కదా. మనుష్యులైతే పాపం ఏమవుతుందా అని ఆలోచిస్తారు, భయపడతారు. కానీ మీకైతే తెలుసు, ఇప్పుడు  సంగమయుగము అనే అమృతవేళ జరుగుతుంది. మరి అమృతవేళ తర్వాత ఏమి రానున్నది? ఉదయము. ఈ ఉదయములోనే మన రాజ్యము రానున్నది. నషా ఉంది కదా! మన రాజ్యమా లేక కేవలం మహారథుల రాజ్యమా? మీ అందరి రాజ్యము. ఏమి జరుగుతుందో అని మీకు చింత లేదు. ఎంతో మంచిగా జరుగనుంది. మీ రాజ్యంలో ప్రకృతి కూడా సతోప్రధానంగా ఉండనుంది. మరి ప్రకృతిని తమోగుణి నుండి సతోగుణిగా ఎవరు చేయాలి? లేక ప్రకృతి ఎలా ఉంటే అలా నడిపించడమేనా? మీరే కదా చేసేది! కావున ఇప్పుడు అకస్మాత్తు యొక్క మొదటి దృశ్యము, ఇది చిన్నది, ప్రారంభమయింది. ఇప్పుడింకా పెద్దపెద్దవి రానున్నాయి, అకస్మాత్తుగా రానున్నాయి. ఊహకందనివి జరుగుతాయి.

బాప్‌దాదా అయితే ఎంతో సమయము నుండి అకస్మాత్తు యొక్క పాఠాన్ని చదివిస్తున్నారు. ఇప్పుడు ప్రత్యక్షంగా చూసిన తర్వాత అయినా మీ పనిని ప్రారంభించండి. గాబరా పడకండి. నలువైపుల నిప్పంటుకుంది కానీ పరమాత్ముని పిల్లలు సురక్షితంగా ఉన్నారు అని కథ ఉంది కదా. ఇప్పుడు కూడా పిల్లలు సేఫ్‌గా ఉన్నారు కదా! పరీక్ష అయితే రానుంది మీది డబుల్ పని. ఒకటి, నిర్భయంగా అయ్యి ఎదుర్కోవాలి. రెండు, తమ భక్తులు మరియు దుఃఖంతో ఉన్న తమ సోదరసోదరీల సేవను ఎవరు చేస్తారు? ప్రభువు యొక్క సాంగత్యపు రంగును అంటించుకున్న మీరే. మరి ఎవరైతే పరమాత్ముని రంగులో ప్రాప్తిని పొంది ఉన్నారో వారు తమ సోదరసోదరీలకు, భక్తులకు ఎంతో ప్రేమతో, మనస్ఫూర్తిగా పంచండి. బాధగా ఉన్న సమయంలో ఎవరు గుర్తుకు వస్తారు? పరమాత్ముని గురించి తెలిసినా, తెలియకపోయినా నిస్సహాయతతో హే తండ్రీ, హే పరమాత్మా అని తప్పకుండా అనైతే అంటారు కదా. మరి పరమాత్ముని పిల్లలైన మీరు ఇప్పుడు దుఃఖితులకు ఆధారంగా నిలవాలి. వారికి శుభ భావన, శుభ కామనల ద్వారా, బాబా ద్వారా ప్రాప్తించిన కిరణాల ద్వారా ఆధారాన్ని ఇవ్వండి. ఎంతైనా మీ పరివారమే కదా! మరి పరివారంలో ఒకరకొకరు సహకారాన్ని అందించుకుంటారు కదా! పేరే ఉంది సహ యోగము, శ్రేష్ఠ యోగము. ఆధారాన్ని ఇవ్వడానికి అదే సాధనము. సందేశములో కూడా సమయాన్ని ఫిక్స్ చేయమని చెప్పాము. అయిపోతుందిలే అని అనకండి. ఎలా అయితే ట్రాఫిక్ కంట్రోల్, అమృతవేళ సమయము నిశ్చితమైనవి కనుక చేస్తున్నారు కదా అలాగే తమ కార్యానుసారంగా ఈ మనసా సేవ కూడా ఇప్పటి సమయం అనుసారంగా అత్యావశ్యకము. కావున సమయాన్ని కేటాయించండి, దయాహృదయులుగా అవ్వండి. కళ్యాణకారులుగా అవ్వండి. మీ స్వమానము ఏమిటి? విశ్వ కళ్యాణకారి. మరి దయ కలుగుతుందా? లేక అయిపోతుందా? ఇందులో నిర్లక్ష్యులుగా అవ్వద్దు ఎందుకంటే ఎవరికైతే మీరు సకాశ్‌ను ఇస్తారో వారే మీ భక్తులుగా అవుతారు అందుకని ఏమి చేస్తారు? అటెన్షన్ ఉందా? మాకు అటెన్షన్ ఉంది, మరింత పెంచుకుంటాము అనేవారు చేతులెత్తండి. కిందకు మీదకు చేస్తున్నారు. ఇక్కడ కనిపిస్తుంది. (టి.వి.లో) ఒకవేళ ఇంతమంది తమ స్వమానాన్ని ప్రాక్టికల్‌లోకి తీసుకువచ్చినట్లయితే ఆత్మలన్నీ ఇప్పుడు సంగమంలోనే తమ హృదయంతో వాహ్ పరమాత్ముని పిల్లలు వాహ్! మాకు ఆధారాన్ని ఇచ్చారు అని పాట పాడుతాయి. మీరు ఇప్పుడు ఇచ్చిన ఆధారము కారణంగా మీకు అర్ధకల్పము మహిమ జరుగుతుంది. మీరు వారి పూర్వజులు కదా! పూర్వజులు మీరు. వృక్షంలో బ్రాహ్మణులు ఎక్కడ కూర్చున్నారు! క్రింద కూర్చున్నారు కదా. అంటే పూర్వజులే కదా. మరి భక్తుల మొర వినిపిస్తుందా? కొద్దిగా స్వయాన్ని సావధానపర్చుకోండి, దుఃఖితులకు ఆధారంగా నిలువవలసిందే అని అనుకుంటే వారి మొర వినిపిస్తుంది.

మరి అందరూ హోలీ అయితే జరుపుకున్నారు, మీకైతే పూర్తి సంగమమే హోలీ. పరమాత్ముని సాంగత్యపు రంగులోనే ఉంటారు. ఇందుకు స్మృతిచిహ్నంగా ఒకట్రెండు రోజులు జరుపుకుంటారు కానీ మీరైతే పూర్తి సంగమము ప్రభువు యొక్క సాంగత్యములో ఉండేవారు. నషా ఉంది కదా. మనుష్యులు పాపం అడుగుతూ ఉంటారు, హే ప్రభూ, ఇది చెయ్యండి, అది

చెయ్యండి అని, కానీ మీకైతే 21 జన్మల గ్యారంటీ లభించింది. ఎప్పుడూ దుఃఖపు దృశ్యాలు స్వప్నంలో కూడా రావు. సంకల్పంలో కూడా దుఃఖపు అలలు రాజాలవు. మరి సదా ప్రతి ఒక్కరూ ఒకవేళ రాజ్యం తీసుకోవాలనుకుంటే మీ సత్యయుగీ పరివారాన్ని, సహచరులను, రాయల్ ప్రజలను, సాధారణ ప్రజలను అందరినీ ఇప్పుడే తయారు చేసుకోవచ్చు. 21 జన్మల గ్యారంటీ ఉంది. కొద్దిగా సేవను చేయండి, సమయాన్ని కేటాయించండి ఎందుకంటే మీ వద్ద సంకల్ప శక్తి అయితే ఉంది కదా! బాబా నుండి లభించిన దానిని మీ సోదరసోదరీలకు ఇవ్వండి, అంతే.

బాప్‌దాదా ముందుగానే చెప్పి ఉన్నారు, నేను సదా బ్రాహ్మణ పరివారంలో సంస్కార మిలనము అనే రాస్‌ను చేయాలి అని సదా స్వయాన్ని పరిశీలించుకోండి. ఆ రాస్ ఎప్పుడు చేస్తారో దాని డేట్‌ను ఫిక్స్ చేయండి అని కూడా బాప్‌దాదా చెప్పి ఉన్నారు. ఫిక్స్ అవ్వగలదా? అవ్వగలదా? మొదటి లైన్‌లోనివారు చెప్పండి. చేతులెత్తండి. వీలవుతుందా? పాండవులు కూడా ఎత్తండి. పాండవులు లేనిదే గతి లేదు. అచ్చా. ఇది లాస్ట్ టర్న్, ఒక్క టర్ను మిగిలి ఉంది. ఈలోపు అందరికీ స్వయం గురించి ఎటువంటి దృఢ సంకల్పం ఉంది అన్నది ఫిక్స్ చేసి వ్రాయండి. బ్రాహ్మణ పరివారంలో ఎక్కడ కూడా ఎప్పుడూ సంస్కారాలు తమ పని చెయ్యకూడదు, ఇందుకు ఎంత సమయం పడుతుంది? అది నా సంస్కారాలు కావచ్చు, ఇతరుల సంస్కారాలు కావచ్చు, నాపై ప్రభావం చూపకూడదు. ఈ డేట్ ఫిక్స్ అవ్వగలదా? వీలవుతుందా? చేతులెత్తండి. అచ్చా. అందరి ఫోటో తీయండి! ఎందుకంటే ఎలా అయితే ఈ అకస్మాత్తు యొక్క ఆటను చూసారో అలాగే అన్నీ అకస్మాత్తుగానే జరగనున్నాయి. కావున బాప్‌దాదా తయారీలైతే చూస్తారు కదా! ఇతరులకు శుభ భావన, శుభ కామనలను ఇచ్చినప్పుడు, ఇతరులకు ఇచ్చే ఇటువంటి ప్రోగ్రాము కూడా గతంలో చేసారు. ఒకవేళ ప్రతి ఆత్మ పట్ల సదా శుభ భావన, శుభ కామన ఉంచినట్లయితే నంబర్‌వారీగా అయితే అవ్వనున్నది. మీకు స్మృతిచిహ్నమైన మాలలో అందరూ మొదటి నంబరులో ఉన్నారా? నంబరువారీగా ఉన్నారు కానీ మాలలోకైతే వచ్చారు కదా! నంబరు ఎందుకు లభించింది? భిన్న భిన్న సంస్కారాలు ఉన్నాయి కానీ మనం సంస్కారాలను చూడటానికి బదులుగా శుభ భావన, శుభ కామనలను ఉంచాలి. ఎంతైనా బ్రాహ్మణ పరివారము కదా! ఎలా ఉన్నాకానీ, పరివారమైతే నాది కదా. ఎలా అయితే నా బాబా అని అంటారో అలాగే నా పరివారము కూడా కదా. మంచిది, మెజారిటీ చేతులెత్తారు. అందరికీ ఉమంగ ఉత్సాహాలు ఉన్నాయి, అందుకే చేతులెత్తారు కదా! మరి ఒకరికొకరు సహయోగులుగా అయ్యి శుభ భావన, శుభ కామనల దృష్టి – వృత్తి గుర్తున్నట్లయితే ఈ రాస్ జరగడం పెద్ద విషయమేమీ కాదు. ఇందులో ఎవరైతే మంచి నంబర్ తీసుకుంటారో, ఇచ్చిన డేట్‌కి ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తారో వారికి అతీతమైన, ప్రియమైన బహుమతి లభిస్తుంది. బహుమతి ఏమిటో ఇప్పుడే చెప్పము. కానీ బాప్‌దాదా బహుమితిని ఇస్తారు. ఎందుకు? సేవ చేసేందుకు సమయాన్ని కేటాయించాలి కదా. ఈ సంస్కారాల ఘర్షణ సమయాన్ని లాగేస్తాయి కావున ఇప్పుడు సమయము చాలా అవసరము. సరేనా! వీరందరూ మధువనం వారు కదా! ఇష్టమేనా? ఎందుకంటే మధువన నివాసులు విశేషమైనవారు. ఇది కూడా బాబా చెప్తున్నారు, బాబాపై ప్రేమ ఉంది, ఉంటుంది. అది తొలగదు. ఇందులో అమరులుగా ఉన్నారు. అందుకే మధువనవాసులుగా అయ్యారు కదా. మధువన నివాసులు ఎక్కడికి వెళ్లినా ఏ గౌరవంతో చూస్తారు? మధువనం వారు, మధువనం వారు. కావున ఈ అటెన్షన్ ఉంచండి, లాస్ట్ టర్న్‌కు ముందుగానే, మధువనంలో మీ చిట్టీని వేయడానికి ఒక స్థానాన్ని నిర్ణయించండి. కానీ లాస్ట్ టర్న్‌కు ముందే జరగాలి.

అందరూ హోలీ జరుపుకున్నారా? మీకైతే రోజూ హోలీయే. ఇప్పుడు కూడా ఇది బాహ్యంగా కొద్దిగా జరుపుకోవలసి వస్తుంది. జరుపుకోవడానికి ఇంకెక్కడికి వెళ్తారు! ఇక్కడే జరుపుకోవాలి కదా. కానీ అదైతే ఆచార వ్యవహారము. నలువైపుల ఉన్న బాప్‌దాదాకు అతి స్నేహి, అతి ప్రియమైన గారాల, ముద్దుల పిల్లలకు, స్వమానధారి పిల్లలకు, పిల్లలందరికీ బాప్‌దాదా పదమారెట్లు ప్రియస్మృతులను కూడా ఇస్తున్నారు మరియు హృదయపు ప్రేమను కూడా ఇస్తున్నారు.

నలువైపుల ఉన్నవారు ఇది చూసి హర్షిస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. అచ్చా. ఈరోజు మొదటిసారిగా ఎవరు వచ్చారు? లేవండి. వీరందరూ మొదటిసారి వచ్చారు. అచ్చా. మొదటిసారి మధువన నివాసులుగా అయ్యే భాగ్యం లభించింది. మీ సోదరసోదరీలందరూ మరియు బాప్‌దాదా కూడా మీ అందరికీ మొదటిసారిగా వచ్చినందుకు అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు బాప్‌దాదా చూస్తారు, ఎందుకంటే అవకాశమైతే ఉంది, కొద్దిగా ఆలస్యంగా వచ్చినా కానీ ఏది కావాలనుకుంటే అది ఇప్పుడు కూడా లాస్ట్ సో ఫాస్ట్‌గా వెళ్ళి ఫస్ట్ నంబరు తీసుకుని ఫస్ట్ డివిజన్‌లోకి రావచ్చు. ఈ రోజు ఎవరైతే వచ్చారో ఆ పిల్లలందరికీ బాప్‌దాదా ఇస్తున్న వరదానము ఇది. కేవలం బాబా చెప్పిన మహావాక్యాలు, ఆ శ్రీమతంపై నడుస్తూ ఉన్నట్లయితే శ్రీమతము మిమ్మల్ని శ్రేష్ఠ డివిజన్‌లోకి తీసుకురాగలదు, తీసుకువస్తుంది. బాబానుండి వరదానమైతే ఉంది. పరివారము యొక్క శుభ భావన, శుభ కామన మీకు ఉన్నాయి కనుక మీరు ఎంత ముందుకు వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళవచ్చు. అందరూ మీకు ఆశీర్వాదాలను ఇస్తారు. మీరు ఎక్కడకు వస్తే అక్కడ ఆశీర్వాదాలు లభిస్తూ ఉంటాయి. ఆ ఆశీర్వాదాలు మిమ్మల్ని తీవ్ర పురుషార్థిగా చేసి ముందుకు తీసుకువెళ్తాయి, ఈ నిశ్చయము ఉంచండి. అచ్చా.

**సేవ టర్న్ పంజాబ్ జోన్ వారిది :–** (పంజాబ్, హిమాచల్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాంచల్) : పంజాబ్ ఉన్నదే షేర్ పంజాబ్. మరి పంజాబ్ అంటే షేర్ అనగా వారసులను తయారు చేసేది. ప్రతి సెంటరువారు తమ వారస క్వాలిటీ లిస్టును పంపండి. ఆరంభం నుండి ఇప్పటివరకు ప్రతి సెంటరు నుండి ఎంతమంది వారస క్వాలిటీ వారు తయారయ్యారు? వారస క్వాలిటీ వారు ఎక్కడున్నా దాగలేరు. ప్రసిద్ధమైన మైక్‌లుగా ఎంతమంది అయ్యారన్నది కూడా బాప్‌దాదా ఈరోజు చూడాలనుకుంటున్నారు. వారి హృదయపు పిలుపు విని ఇతరుల హృదయము కూడా దిలారామ్ వైపుకు ఆకర్షితమవుతుంది. కానీ బాప్‌దాదా ఏమి విన్నారంటే వర్గాలు చాలా ఉన్నాయి, ఈ విషయాన్ని వర్గాలవారిని అడుగుతాము. కానీ పంజాబ్‌వారు అన్ని సెంటర్లు, చిన్నవైనా, పెద్దవైనా, వారస క్వాలిటీ వారు ఎంతమంది తయారయ్యారు? ఎప్పటినుండి తయారయ్యారు? ఎందుకంటే పంజాబ్ కూడా ఆరంభంలోనే మొదలైంది. పంజాబ్‌లో కూడా ఎంతోమంది మహావీర్ మహారథులు సేవకు అధికారులుగా తయారయ్యారు, పాలన లభించింది. కొంతమంది పూర్వజులు కూడా సేవ చేసి వెళ్ళారు. బాప్‌దాదాకు కూడా పంజాబ్ పట్ల ప్రేమ ఉంది, ఎందుకని? ఎందుకని ప్రేమ? ఎందుకంటే పంజాబ్‌లో నదులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎలా అయితే పంబాజ్ నదులకు ప్రసిద్ధమో అలాగే బాప్‌దాదా తరఫున పంజాబ్ సేవాదారులు కూడా ప్రసిద్ధమే. త్యాగము చెయ్యడంలో మరియు చేయించడంలో ప్రసిద్ధులు. కావున వారస క్వాలిటీని తయారు చెయ్యడం కూడా సహజమే. బాప్‌దాదా ప్రతిజోన్‌కు నంబరువన్ ఇవ్వాలని ఆశిస్తారు. ఇప్పటివరకు ఏ జోన్ తక్కువగా లేదు. ఒకరిని మించి మరొకరు ముందుగా ఉన్నారు. అందుకే ఎవరైతే సేవ కారణంగా తయారయ్యారో వారి సేవను మరింతగా చేసి వారస క్వాలిటీలోకి తీసుకురావాలి. తీసుకురాగలరు. శ్రద్ధ పెడితే తయారుచెయ్యగలరు. కేవలం క్వాలిటీని అర్థం చేసుకుని కొద్దిగా శుభ భావన, శుభ కామనలతో విశేష కృషి చేయండి. కొద్దిగా విశేషమైన కృషి చేయవలసి ఉంటుంది కానీ క్వాలిటీ. ఇప్పుడు సమయం కూడా కొద్దిగా వైరాగ్యంగా ఉంది, నలువైపుల అల్పకాలికమైన వైరాగ్యము వచ్చి ఉంది. ఇటువంటి సమయంలో ప్రతి జోన్‌వారు క్వాలిటీవారిని తెలుసుకుని మరింత ముందుకు తీసుకువెళ్ళగలరు. యజ్ఞ స్నేహిగా, యజ్ఞ రక్షకులుగా చెయ్యగలరు. ఇప్పుడు వైరాగ్యము తాజాగా ఉంది. ఇప్పుడు పంజాబ్ టర్న్ కావున పంజాబ్ మొదటి నంబరులో ప్రారంభించండి. మంచిది. బాప్‌దాదా అందరి ముఖాలను చూస్తున్నారు. దూరంగా ఉన్నాకానీ టి.వి.లో దగ్గరగా ఉన్నారు. చూస్తున్నారు. అచ్చా.

**8 వింగ్స్ వారు వచ్చారు :–** సమాజ సేవ వింగ్, రెండు ట్రాన్స్‌పోర్టు వింగ్‌లు, మీడియా, అడ్మినిస్ట్రేషన్, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, మెడికల్, సెక్యూరిటీ, ఐ.టీ (అన్ని వింగ్స్‌లో వచ్చిన సోదరసోదరీలను నిల్చోమన్నారు) మెజారిటీ వింగ్‌వారే కనిపిస్తున్నారు. ఏ వింగ్స్ వారైతే వచ్చారో మరియు సేవ చేస్తున్నారో, వింగ్స్ యొక్క సేవా రిజల్టు ఎంతో మంచిగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎందుకంటే అన్నివైపుల నుండి సేవ చేయడం వలన వేరువేరుగా అయిపోయారు కదా, మరి ప్రతి ఒక్కరూ తమ తమ వింగ్‌లో రోజురోజుకూ ఉన్నతిని పొంది ఆత్మలకు సమీపంగా తీసుకువస్తున్నారు కావున బాప్‌దాదా ప్రతి ఒక్క వింగ్‌పై, సేవపై సంతోషంగా ఉన్నారు. చప్పట్లు కొట్టండి.

ఇప్పుడు ముందుకెళ్ళి ఏమి చెయ్యాలి? సేవ అయితే విస్తారమవుతుంది కానీ ఇప్పుడు ఎవరైతే సేవతో సమీపమయ్యారో వారిని ప్రతి ఒక్క వింగ్‌వారు ప్రోగు చేసి వారిని యజ్ఞ స్నేహీలుగా చేయండి. యజ్ఞ స్నేహితులుగా అవ్వడం వలన, ఒక్కసారి యజ్ఞంలోకి రావడం వేరు, కానీ యజ్ఞమంటే ఏమిటి? యజ్ఞంపై ప్రేమ ఉండటం వలన ఏమవుతుంది అని వివరించి మరింత సమీపంగా తీసుకురండి. కొద్దిగా ఇంటివారిగా చేయండి. భాషణ వింటారు, భాషణ చేస్తారు ఇందులో పాస్ అయ్యారు కానీ పరివారానికి తోడుగా అవ్వడము, ఈ లిస్టును కూడా తయారు చెయ్యండి. ప్రతి ఒక్క వింగ్ నుండి ఎంతమంది యజ్ఞ సంపర్కంలోకి వచ్చారు? కొన్ని ఆత్మలు మురళి వరకు రావడాన్ని బాప్‌దాదా విన్నారు. ఇది కూడా మంచిది. మురళి వరకు చేరుకున్నట్లుగా యజ్ఞ స్నేహిగా అవ్వడమంటే ఏమిటి, యజ్ఞ స్నేహి నిమిత్త ఆత్మ ఏమేమి చేసి స్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళగలదు, ఇప్పుడు ఇటువంటి నిమిత్త ఆత్మలను తయారు చెయ్యండి. భాషణలో అయితే సహయోగులుగా అయ్యారు , ఇతరులకు కూడా పరిచయాన్ని ఇవ్వడంలో నిమిత్తంగా అయ్యారు, ఇందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు, మురళి వరకు కూడా చేరుకున్నారు, ఇప్పుడు వారిని మరింత ముందుకు తీసుకురండి. వారు స్వయాన్ని కేవలం సహయోగిగా కాక స్నేహిగా కూడా అనుభవం చేయాలి. యజ్ఞ స్నేహి, యజ్ఞ సహయోగి, పరివారానికి చెందినవాడను. వి.ఐ.పి. అయినా కానీ పరివారానికి చెందినవాడను. పరివారానికి సమీపంగా ఉన్నాను. ఇలా నెమ్మది నెమ్మదిగా, మీరెలా అయితే నిమిత్తమయ్యారో సేవకు అలా వారు కూడా స్వయాన్ని బాధ్యునిగా భావించాలి. వర్గాలు తయారయ్యాక సేవలో వృద్ధి వచ్చింది, కొంతమంది ఆత్మలకు తెలీనే తెలీదు, వారికి తెలిసింది. బ్రహ్మాకుమారీలు ఏమి చేస్తారు అన్న కర్తవ్య పరిచయం కూడా జరిగింది. ఇప్పుడు మరింతగా ముందుకు తీసుకువెళ్లండి. ఒకటి, రెగ్యులర్ ప్రెజెంట్ మార్కు, ఎదురుగా వచ్చి వినలేకపోయినాకానీ ఫోన్ ద్వారా లేక మరే విధి ద్వారా అయినా కానీ తమ ప్రెజంట్ మార్కు

వేసుకోవాలి. ఎందుకంటే ఇంటికి చెందినవారు, కనుక ప్రెజంట్ మార్కు వేసుకుంటారు కదా. ఇటువంటి లిస్టును తయారు చెయ్యండని బాప్‌దాదా ముందుగానే ప్రతి జోన్‌వారికి చెప్పడం జరిగింది. వారి సంగఠనను ఏర్పాటు చేసి వారిని ఉమంగ ఉత్సాహాలలోకి తీసుకురండి. ప్రతి జోన్‌వారు కేవలం తాముంటున్న సెంటరే కాక వర్గానికి హెడ్ ఎవరైతే ఉన్నారో వారు అన్ని జోన్లలో ఇలాగే ఏర్పాటు చేసి వారి సంగఠనను తయారుచెయ్యాలి. ఒకరినొకరు చూసుకుని కూడా ఉమంగం వస్తుంది. మేము మా వర్గంవారిని అందరినీ కలిపాము మరియు ఇంతమంది క్వాలిటీవారు వచ్చారు అన్న సమాచారము ఇంకా రాలేదు. కామన్‌గా అటెన్షన్ పెరిగింది, అటెన్షన్‌తో చేస్తున్నారు కూడా, ఇప్పుడు సంగఠనను తయారు చెయ్యండి. కనెక్షన్‌లోకి వచ్చిన వారందరూ వి.ఐ.పి, లేక ఐ.పీ అయినా కానీ వారు ఎంత సేవ చేసారు, ఎంతమందికి సందేశాన్ని ఇచ్చారు, ఈ సమాచారాన్ని తీసుకోవలసి ఉంటుంది. మా రిజల్టు మధువనానికి వెళ్తుంది అని వారికి కూడా శ్రద్ధ పెరుగుతుంది. ఇకపోతే బాప్‌దాదా ముందుకూడా చెప్పి ఉన్నారు, మీ అందరికీ సేవా ఉమంగము ఉంది, సేవ కూడా చేస్తున్నారు ఇందుకు అభినందనలు బాప్‌దాదా ముందుగానే ఇచ్చి ఉన్నారు. అచ్ఛా.

ప్రతి వర్గంవారు లేచారు కదా. బాప్‌దాదా ఎదుట ప్రతి వర్గంవారు ఉన్నట్లుగా భావించండి, వెనుక ఉన్నాకానీ ఎదురుగా ఉన్నట్లే. బాప్‌దాదా మీ ఒక్కొక్క వర్గం వారిని తమ సమీపంగానే చూస్తున్నారు కావున పదమా పదమరెట్ల అభినందనలు, అభినందనలు.

**600 మంది డబుల్ విదేశీ సోదర సోదరీలు 50 దేశాల నుండి వచ్చారు :-** బాప్‌దాదాకు విదేశీయులు విశేషంగా గుర్తుకు వస్తారు. పిల్లలందరూ గుర్తుకు వస్తారు కానీ విదేశీయుల పేరు విని భారతవాసులకు ఉమంగం వస్తుంది. విదేశీయులు పరమాత్మని తెలుసుకుని వారసత్వానికి అధికారులుగా అవుతున్నప్పుడు మనం వంచితులమవ్వకూడదు అన్న ఉమంగం వస్తుంది. అందుకే ఇప్పుడు సేవలు విదేశీయులు మరియు భారతవాసులు కలిసి చెయ్యడం ప్రారంభించారు. విదేశీయులు తెలుసుకున్నప్పుడు మనం ఉండిపోకూడదు అన్న ఉమంగం వస్తుంది. మరి భారతవాసులను ముందుకు నడిపించి ఉమంగాన్ని ఇచ్చేందుకు నిమిత్తమైన ఆత్మలు మీరు. అందుకే ప్రతి వర్గంవారు ప్రయత్నం చేస్తున్నారు. ఎలా అయితే ఇప్పుడు ఢిల్లీలో కూడా కలిసి ప్రోగ్రాము తయారుచేసారు కదా, చిన్న రూపంలో అయినాకానీ, పెద్ద రూపంలో అయినా కానీ ఒకరిద్దరు విదేశీయులైనా మనస్ఫూర్తిగా, ఉమంగంతో తమ అనుభవాన్ని వినిపించినప్పుడు లేక టాపిక్‌పై మాట్లాడినప్పుడు అది విని సంతోషిస్తారు ఎందుకంటే విదేశీయులు భారతవాసులను మెల్కొల్పేందుకు నిమిత్తమవుతారు అని బాప్‌దాదా ముందుగానే చెప్పి ఉన్నారు. చూస్తూ ఉంటే ఈ సేవను రోజురోజుకూ విదేశీయులు కూడా చేస్తున్నారు మరియు భారతవాసులు కూడా కలుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ ఏ పెద్ద ప్రోగ్రాము అయినాకానీ ఎలా అయితే ఆరంభంలో విదేశాల తరపు నుండి ఎవరో ఒకరు విశేష వి.ఐ.పి. వచ్చేవారో అలాగే ఇప్పుడు కూడా ఆ ప్రయత్నమే చేయండి. ఎక్కడ అటువంటి ప్రోగ్రాము జరిగినా కానీ ఎవరో ఒక వి.ఐ.పి. మీ ఆహ్వానంపై రావాలి. ఆరంభంలో ఇటువంటి పాత్ర చాలా బాగా నడిచింది. ఇప్పుడు కూడా ఒకటి, బ్రాహ్మణ ఆత్మల అనుభవము, రెండు, వి.ఐ.పి. ఏదో ఒక పాత్రధారిగా అవ్వాలి అప్పుడు భారతదేశము మరియు విదేశము, భారతదేశము విదేశాన్ని మేల్కొల్పుతుంది. ఈ సేవ జరుగుతూ-జరుగుతూ ఆఖరకు విదేశంలో మన రాజ్యానికి ఎవరెవరు వచ్చేదుంది అని ప్రసిద్ధమవుతూ ఉంటుంది ఎందుకంటే ప్రభుత్వం తరపున ఎవరైతే విశేష ఆత్మలు వస్తాయో వారి సమాచారము ప్రభుత్వము వరకు చేరుకుంటుంది. వారు వారిని చూసుకోవలసి ఉంటుంది. వార్తాపత్రికలో పేరు వస్తుంది. కావున ఇది సేవ పెరిగేందుకు సహజ సాధనము. మరి విదేశము సేవ చేస్తుంది, దీని గురించి బాప్‌దాదా వద్ద రికార్డు ఉంది. ప్రతి వర్గంవారు కూడా ఏమని ఆశిస్తున్నారంటే ఏ ప్రోగ్రాము జరిగినా కానీ ప్రోగ్రాము అనుసారంగా ప్రోగ్రాము ఎటువంటిదో ఆ అనుసారంగా విదేశము భారతదేశాన్ని మేల్కొల్పాలి మరియు భారతవాసుల ఇంత పెద్ద రూపాన్ని చూసి విదేశీయులు కూడా మేల్కొంటారు. విదేశీయులు ప్రతి విషయంలోనూ ఎవరెడీగా ఉండటాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఎవరెడీ పాత్రను మంచిగా నిర్వహిస్తున్నారు, వీలుకాదు అని అనరు. భారత వర్గంవారు కూడా ఎటువంటి ప్రోగ్రాము చేయండంటే, జోన్‌వారు కూడా ఎటువంటి ప్రోగ్రాము చేయండంటే అందులో ఇద్దరి మేళవింపు జరగాలి. విదేశీయులు కూడా ఎవరెడీగా ఉన్నారు, భారతవాసులు కూడా ఎవరెడీగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. కానీ ప్రోగ్రామును ఇలా తయారు చెయ్యండి. విదేశీ పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తారు, నా పిల్లలు తప్పిపోయి ఎక్కడెక్కడికో వెళ్ళిపోయారు. బాప్‌దాదా మిమ్మల్ని వెతికారు. ఎన్ని దేశాలనుండి వస్తారు! మరి ప్రతి దేశం నుండి బాబా తన పిల్లలను వెతికి పట్టుకున్నారు. సంతోషంగా ఉంటుంది కదా. మీరైతే బాబాను వెతకలేకపోయారు కానీ బాబా అయితే మిమ్మల్ని మూల మూలల నుండి వెతికి పట్టుకున్నారు. ఎందుకంటే కల్ప కల్పపు అధికారులు కదా. ప్రతి కల్పము బాప్‌దాదా మిమ్మల్ని ఇలా వెతికి పట్టుకుంటూనే ఉంటారు. మిస్ అవ్వలేరు. తండ్రి పిల్లలు తండ్రి వద్దకు రావలసిందే. తప్పిపోయి తిరిగి వచ్చిన పిల్లలను చూసి తండ్రి సంతోషిస్తాడు కదా. వాహ్ నా పిల్లలు, వాహ్ నా పిల్లలు! మధువనాన్ని కూడా అలంకరిస్తూ

ఉంటారు. విదేశాల వైపు నుండి బాప్‌దాదాకు చాలా సహయోగము ఉంది, తనువు ద్వారా, మనసు ద్వారా లేక ధనము ద్వారా అయినా అన్ని విధాలుగా యజ్ఞ స్నేహిగా, బాప్‌దాదాకు స్నేహిగా ఇంకా మున్ముందుకు వెళ్తూ ఉన్నారు, ముందుకు వెళ్తారు. అచ్చా. ఒక్కొక్కరికి బాప్‌దాదా హృదయపూర్వక ప్రేమ మరియు స్నేహాన్ని అందిస్తున్నారు. అచ్చా.

**దాదీ జానకితో :-** అచ్చా, అందరూ సంతోషిస్తున్నారు. సంతోషపరిచేందుకు మీ వద్ద రెండు పద్ధతులు ఉన్నాయి, ఒకటి క్లాసు, రెండు టోలీ. అచ్చా. మంచి పాత్రను నిర్వహిస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

**మోహిని అక్కయ్యతో :-** యజ్ఞంలో ప్రతి ఒక్కరి పాత్ర వారి వారిది తప్పకుండా ఉంటుంది. ఏ యాక్టర్ అయినా నిమిత్త సేవాధారి ఒకవేళ మిస్ అయితే తెలియదని కాదు, ప్రతి ఒక్క పాత్రకు తమ తమ మహత్వము ఉంది. ఎవరి పాత్ర అయినా మిస్ అయితే తేడా తప్పకుండా కనిపిస్తుంది. బాబా యొక్క వరదానము ప్రతి ఒక్క కామన్ పాత్రధారులకు కూడా వర్తిస్తుంది. ఎలా అయితే భండారా వాళ్ళు ఉన్నారు, సాధారణమైనవారే కానీ భండారావారు లేకపోతే పని జరుగదు. శుభ్రంచేసేవారు లేకపోతే పని జరుగదు, క్లాసు చేయించేవారు లేకపోతే కూడా పని జరుగదు. ప్రతి యాక్టర్‌కు డ్రామానుసారంగా ఏ పాత్ర అయితే లభించిందో వారు నేను విశేష నిమిత్తుడను అని భావించాలి. డ్రామా అయితే ప్రతి ఒక్కరికీ చిన్న కార్యమే అయ్యుండచ్చు కానీ అది కూడా తప్పనిసరి. ఐదు వేళ్లు ఉన్నాయి, ఒక్క వేలు మిస్ అయినాకానీ తేడా ఉంటుంది కదా. యజ్ఞంలోని విశేషత ఇదే. ఎవరికి ఏ పాత్ర లభించిందో అది చాలా చాలా చాలా అవసరము. అచ్చా.

అచ్చా, డాక్టరు లేకపోతే మీరు నడవగలరా, ఇది కూడా అవసరమే కదా. ప్రతి ఒక్క పాత్రధారి యజ్ఞానికి నిమిత్తులు. యజ్ఞానికి అవసరమైన ఆత్మలు. ఈరోజు శుభ్రం చేసేవారు రాకపోతే మీకు కూర్చోవడానికి మంచిగా అనిపిస్తుందా! అవసరం కదా.

**పర్‌దాదీతో :-** మీ పాత్ర కూడా అవసరమే. మీ ముఖం చూస్తే మీరు ఏమి చేసినా చేయకపోయినా కానీ అందరూ సంతోషిస్తారు. (హోలీ పర్‌దాదీ జన్మదినము) వాహ్! పర్‌దాదీ యొక్క జన్మదినము. అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**(ముగ్గురు సోదరులు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇస్తూ హోలీ అభినందనలు తెలిపారు)** హోలీ ఆత్మలందరికీ హోలీ అభినందనలు, అభినందనలు.

**ముఖ్యమైన నలుగురు విదేశీ సోదరీలతో :-** (మోహినీ అక్కయ్య, జయంతి అక్కయ్య, సుదేశ్ అక్కయ్య, నిర్మల అక్కయ్య) బాబాను ప్రత్యక్షం చేసినందుకు బాబా పిల్లలకు చాలా చాలా థేంక్స్ చెబుతున్నారు. (చేసేవారు చేయించేవారు చేయించారు) కానీ పిల్లలు చేసారు కదా. కావున పిల్లలకు థేంక్స్, పిల్లలు లేనిదే బాబా ఏమి చెయ్యగలరు! (బాబా చేయించారు) ఇద్దరూ ఒకరకొకరు తోడుగా ఉన్నారు. మంచిది. (బాప్‌దాదా సోదరీలకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు) నలుగురూ తీసుకోండి, చేయి పెట్టండి. (దాదీ జానకి గారికి కూడా పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు) వీరి పాత్ర కూడా జరుగుతుంది కదా. విశేష పాత్ర జరుగుతుంది. ఇప్పుడు మీ అందరి అటెన్షన్ భారతదేశము వైపు ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎవరో ఒకరు సహయోగాన్ని ఇవ్వడానికి ఎవరెడీగా ఉన్నారు. భారతదేశము విదేశానికి, విదేశము భారతదేశానికి సహయోగమును ఇచ్చుకుంటూ, ఇద్దరూ కలిసి నడవండి మరియు చేయండి, ఈ లక్ష్యము మంచిది.

(జయంతి అక్కయ్య కరాచీ వెళ్తున్నారు) ఇప్పుడు రిజల్టు మంచిగా ఉంది, పెరుగుతూ ఉంది. క్వాలిటీవారు తయారుకావాలి.

(జపాన్‌లో వెలువడుతున్న గ్యాస్ ఇప్పుడు ఫిలిప్పిన్స్, అమెరికా వైపుకు కూడా వ్యాపిస్తుంది) వెలువడిన గ్యాస్ ఎక్కడికన్నా వెళ్ళాలికదా. స్వయాన్ని సంభాళించుకోండి. ప్రభుత్వమిచ్చే డైరెక్షన్లను పాటిస్తూ ఉండండి. ఏమీ లేదులే, ఏమీ లేదులే అని అనుకోకండి. లభించిన డైరెక్షన్లపై కొద్దిగా శ్రద్ధ వహించండి.

**<u>బాప్‌దాదా పిల్లలతో హోలీ ఆడారు మరియు అందరికీ హోలీ అభినందనలు తెలిపారు</u>**

అందరూ హోలీ జరుపుకున్నారు. మీకైతే సదా హోలీయే అనగా తండ్రి తోడు, తండ్రి పాలనలో ఉంటారు. బాబాతో కలిసి లేస్తారు, బాబాతో మాట్లాడుతారు, బాబా నుండి వరదానాలను తీసుకుంటారు మరియు వరదానాలను ఇస్తారు. మరి ఈ రోజు హోలీ సందర్భంగా ఏ వరదానాలనైతే పొందారో, వారు ఎప్పుడూ బాబా నుండి వేరుగా, ఒంటరిగా అవ్వద్దు. కలిసి ఉన్నారు, కలిసి వెళ్తారు, మరియు బ్రహ్మా బాబాతో కలిసి రాజ్యం చేస్తారు. కలిసి అన్న పదాన్ని గుర్తుంచుకోండి. అచ్చా – ఇప్పుడు బాప్‌దాదా అందరికీ ఎంతో మంచి సుందరమైన గుడ్‌నైట్ చెప్తున్నారు. అచ్చా.

## "జ్వాలాముఖి అగ్ని స్వరూప యోగ శక్తితో సంస్కారాల సంస్కారం చేయండి. మీ నడవడిక, ముఖము, దృష్టి, వృత్తి మరియు సంకల్పాలతో బాబాను ప్రత్యక్షం చేయండి."

ఈ రోజు పిల్లలు తమ ప్రేమతో ప్రేమ సాగరుడినే తమ వద్దకు పిలుచుకున్నారు. పిల్లలకు తండ్రిపై హృదయపూర్వక ప్రేమ ఉండటం చూసి బాబాకు చాలా సంతోషంగా ఉంది. మంచిది. సదా ఈ ప్రేమ యొక్క ఆధారంతోటే బాబా సమానంగా అయిపోతారు. నిజానికి కూడా ప్రేమ సబ్జెక్టులో బాప్‌దాదా పిల్లలను ముందుంచారు. మరి ఈరోజు పిల్లలు తమ ప్రేమ అను తీగతో ప్రేమ సాగరుడ్ని బంధించి మధువనానికి విశేషంగా పిలిచారు. ఇటువంటి ప్రేమ సదా ఇమర్జ్ అయి ఉండాలి. హృదయాభిరాముడైన బాబా వద్దకు పిల్లల ప్రేమ సదా చేరుకుంటూనే ఉంటుంది. కానీ నంబర్‌వారీగా తప్పక ఉంటుంది. బాబా ఏమని ఆశిస్తున్నారంటే ప్రేమకు గుర్తుగా సదా ప్రతి ఒక్కరి హృదయంలో హృదయాభిరాముడు తోడుగా ఉండాలి, పిల్లలెవ్వరూ ఒంటరిగా అవ్వకూడదు, కంబైన్డుగా ఉండాలి. నేను సదా కంబైన్డుగా ఉంటున్నానా లేక అప్పుడప్పుడూ ఒంటరిగా కూడా అవుతూ ఉంటానా అని స్వయాన్ని పరిశీలించుకోండి. ఒంటరిగా అయితే మాయ తన అవకాశాన్ని తీసుకుంటుంది. అందుకే బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు, హృదయాభిరాముడ్ని సదా మీ హృదయంలో దాచుకోండి అని. దీనినే సత్యమైన మరియు నిత్యమైన ప్రేమ అని అంటారు. మరి అప్పుడప్పుడూ ఒంటరిగా అవుతూ ఉంటారా లేక సదా తోడుగా ఉంటున్నారా? మీరు చేసిన ప్రతిజ్ఞ ఏమిటి? విశేషంగా మధువన నివాసుల నషా ఏమని ఉంటుంది, కలిసి ఉన్నాము, కలిసి వెళ్తాము, కలిసి రాజ్యం చేస్తాము. అలాగే విశేషంగా చాలా చాలా మధురమైన నిమిత్త పిల్లలు కూర్చుని ఉన్నారు, వారు బాబాతో మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞను చేసారు, మెజారిటీ పిల్లలు ప్రాక్టికల్‌గా కంబైన్డుగా ఉంటున్నారు కానీ నంబర్‌వారీగా ఉన్నారు. మహారథి, నిమిత్త పిల్లలైతే ఇతరులకు కూడా తమ ముఖము ద్వారా బాబా యొక్క సాక్షాత్కారాన్ని చేయించేవారు. వారి ముఖము మరియు నడవడిక ద్వారా బాబా యొక్క ప్రకాశమయ ముఖము మరియు బాబా యొక్క అతీతమైన మరియు ప్రియమైన నడవడిక సాక్షాత్కారమవుతూ ఉంటుంది.

బ్రహ్మా బాబాను చూసారు కదా, బ్రహ్మా బాబా అంతిమం వరకు శ్రీమతం అనుసారంగా ప్రతి మురళిలో ఎన్నిసార్లు బాబా-బాబా అనేవారు, లెక్కించండి. ప్రతి మురళిలో బాబా-బాబా అని ఎన్ని సార్లు అనేవారు! బాబావంటి గుణముతో, మూర్తితో, వచనముతో, విశేషంగా నయనాలు మరియు మస్తకంతోబాబాను ప్రత్యక్షం చేసారు. బ్రహ్మాబాబాను చూస్తే ఎలా అనిపించేదో మీకైతే అనుభవం ఉంది కదా! బాప్‌దాదా కనిపించేవారు. కేవలం బాబా అన్న మాటను అనేవారు కాదు, సదా ప్రతి ఒక్కరి నోటి నుండి బాప్‌దాదా, బాప్‌దాదా అని ఇద్దరినీ కలిపి పిలిచేవారు మరియు అనుభవం కూడా జరిగేది. ఇలా సదా ఫాలో ఫాదర్. మీ ముఖముతో, మాటతో, నడవడికతో, దృష్టితో చూసేవారికి బాబా స్మృతి స్వతహాగా కలగాలి. మేము మా ముఖము, మాట మరియు కర్మ ద్వారా బాబాను ప్రత్యక్షం చేయాలన్నది మెజారిటీ పిల్లల సంకల్పంగా ఉండటాన్ని బాబా చూసారు. అయితే ఫాలో ఫాదర్. బ్రహ్మాబాబా తమ నడవడికతో, ముఖముతో, దృష్టితో, వృత్తితో, సంకల్పంతో సదా బాబాను ప్రత్యక్షం చేసారో, మీ అందరికీ అనుభవమే కదా! బ్రహ్మాబాబాను మాత్రమే చూసేవారు కాదు, బాప్‌దాదాను చూసేవారు. కారణము? బ్రహ్మాబాబా సదా తమ నయనాలలో, మస్తకంలో బాబాను ఇముడ్చుకున్నారు. కావున, విశేషంగా బాప్‌దాదాను ఇముడ్చుకున్న మీ నయనాలు, ముఖము, నడవడిక బాప్‌దాదాను ప్రత్యక్షం చేయాలి. ప్రతి మాటలో నేర్పించేవారు అనుభవం కావాలి. వీరేదైతే మాట్లాడుతున్నారో, వీరికి నేర్పించేది, వీరిలో శక్తిని నింపేది సర్వశక్తిమంతుడైన తండ్రి, భగవంతుడు, వీరు భగవంతుని సంతానము, భగవంతుని విద్యార్థులు, భగవంతుడ్ని అనుసరించే అనుచరులు కాదు, వీరు ప్రతి అడుగులో పదమాలను పొందేవారు అని అనిపించాలి. ఇప్పుడు సమయం కూడా మీకు సహయోగిగా అవ్వడానికి తయారుగా ఉంది. పరిస్థితులు మారుతున్నాయి. వద్దనుకున్నా కూడా పరిస్థితులు భగవంతుడి స్మృతిని కలిగిస్తాయి. కావున, ఒకటి సమయము, రెండు నిమిత్తమైన మీరు, రెండు గ్రూపుల విశేషత ఉంది. విశేషంగా నిమిత్తమై తయారైన ఉన్న గ్రూప్ మీటింగ్‌కు వచ్చారు.

బాప్‌దాదా ఏమి చూసారంటే, మేము బాబాను ప్రత్యక్షం చేయవలసిందే అన్న ఉమంగ ఉత్సాహాలు ఇక్కడకు వచ్చిన మెజారిటీ పిల్లల్లో కనిపించాయి. అది ముఖముద్వారా కావచ్చు, గుణాల ద్వారా కావచ్చు, వాణి ద్వారా కావచ్చు, సంబంధ సంపర్కంలో ఉన్నవారి ద్వారా అయినా కావచ్చు. ఈ రోజుల్లో మీ మనసులో ఆత్మలపట్ల కళ్యాణ భావన ఉన్న కారణంగా ఆత్మలు మీ కనెక్షన్‌లోకి వస్తున్నాయి. ఇంకా కూడా రావాలనుకుంటున్నాయి. బాప్‌దాదా ఏదైతే మనసా సేవ కార్యాన్ని ఇచ్చారో, పిల్లలు యోగయుక్తంగా అయ్యి మనసా సేవను అభ్యాసం చేసినప్పుడు ఆ వైబ్రేషన్లు నలువైపుల ఎవరో ఒకరికి చేరుకుంటున్నాయి. మాకు ఎక్కడి నుండో ప్రకాశ కిరణాలు, సుఖశాంతుల కిరణాలు వస్తున్నాయి కానీ ఎక్కడి నుండి వస్తున్నాయో వారికి ఇంకా స్పష్టమవ్వలేదు. వస్తున్నాయి కానీ భారతదేశపు బాప్‌దాదా సంతానము నుండి వస్తున్నాయి అన్న స్పష్టత లేదు. తెలిస్తే మీ వద్దకు పరిగెడ్తారు. ఇప్పుడు మరింత శక్తిశాలి కిరణాలను ఆత్మలకు ఇవ్వండి, అప్పుడు వారికి స్పష్టమవుతుంది. చేరుకుంటున్నాయి, మొదలయ్యాయి, కానీ కొద్ది కొద్దిగా కొంతమంది ఇచ్చే కిరణాలే చేరుకుంటున్నాయి, ఇప్పుడు వీటిని మరింత శక్తిశాలిగా చేయండి. దీనిలో విఘ్నంగా అయ్యేది, వారి వరకు చేరుకోవడంలో కారణంగా నిలిచేది ఏమిటి? మీరు యోగం చేస్తారు, అమృతవేళ కూర్చుంటున్నారు కానీ జ్వాలాముఖి యోగములో లోటు ఉంది. దీని కారణంగా ఏ భక్తులకైతే, ఎవరికైతే మీరు కిరణాలను పంపుతున్నారో అవి స్పష్టంగా ఉండటం లేదు. రెండు, జ్వాలాముఖి అగ్ని స్వరూప యోగ శక్తి లేని కారణంగా లేక లోటు ఉన్న కారణంగా మధ్యలో విఘ్నంగా మారే సంస్కారాలు సమాప్తమవ్వడం లేదు. సంస్కార పరివర్తనకు పురుషార్థం చేస్తున్నారు, అవి మరణిస్తున్నాయి కానీ కాలడంలేదు. రావణుడ్ని కేవలం చంపడం జరగదు, చంపిన తర్వాత కాలుస్తారు

కూడా ఎందుకంటే చంపిన తర్వాత శరీరమైతే ఉంటుంది కదా! అదే విధంగా మీరు అమృతవేళ యోగములో అయితే కూర్చుంటున్నారు కానీ యోగాగ్ని రూపంలో, జ్వాలా రూపంలో లోటు ఉంది. మిలనం చేసుకుంటారు, రూహ్‌రుహాన్ చేస్తారు, మీ జీవితంలోని విషయాలు కూడా చర్చిస్తారు. కానీ నిరంతరం యోగాగ్ని రూపం ఉండాలి. సంస్కారాలను తప్పకుండా చంపుతారు కానీ అవి మధ్యలో లేచి కూర్చుంటాయి. కాలిపోతే నామరూపాలు సమాప్తమైపోతాయి.

పిల్లలందరూ రూహ్‌రుహాన్‌లో ఏమంటారంటే ఎంత అనుకుంటామో అంతగా ఉండలేకపోతున్నాము అని అంటారు. మరి బాప్‌దాదా ఈరోజు సూచన ఇస్తున్నారు ఎందుకంటే స్పెషల్ మహావీర్ పిల్లలు మీటింగ్ కోసం వచ్చారు. మధువన నివాసులు అనగా ఏమిటి? మధువనంలో ఏముంది, మధువనం అనగా బాబా. మధువనం అనగానే అందరికీ ఏమి గుర్తుకు వస్తుంది? మధువన బాబా. మరి మధువనంవారు విశేషంగా ఈ విషయంలో అటెన్షన్ ఉంచవలసి ఉంటుంది. మధువనం అనగానే మధువన బాబా గుర్తుకు వస్తారు కదా! మధువనంలో ఉండేవారిని ఏ దృష్టితో చూస్తారు? మధువనంవారు చేతులెత్తండి. చాలామంది ఉన్నారు. క్రిందివారు, పైనవారు అందరూ, ఈరోజు సభలో అందరికన్నా ఎక్కువ మధువన నివాసులు ఉన్నారు. ప్రతి మధువన నివాసి ముఖములో, నడవడికలో బాబా, బాబా కనిపించాలి. ఈ అద్భుతాన్ని మధువన నివాసులు తప్పకుండా చేస్తారు కనుక బాప్‌దాదాకు చాలా సంతోషంగా ఉంది. మాటలలో బాబా కనిపించాలి ఎందుకంటే మధువనంలో చేసిన యజ్ఞ సేవకు ఫలము, బలము చాలా లభిస్తాయి. తీసుకునేవారు తీసుకుంటారు, కానీ లభిస్తుంది. సంస్కారాలను చూడటంలో మరియు సంస్కారాలను కలుపుకుపోవడంలో సదా అటెన్షన్‌ను తప్పక ఇవ్వాలి. బాప్‌దాదాకు ప్రతి మధువన నివాసిపై విశేషమైన ప్రేమ ఉంది, ఎందుకని? బాబా స్థాపించిన యజ్ఞ సేవలో స్వయాన్ని సమర్పించుకున్నారు. మధువన నివాసులకు, ఒకటి, తమ పురుషార్థ ఫలితము లభిస్తుంది, రెండు, మధువనానికి వచ్చే బ్రాహ్మణులు కావచ్చు, క్రొత్త ఆత్మలు కావచ్చు, వారి సేవ, యజ్ఞ సేవ, సాధారణ సేవ కాదు, యజ్ఞ సేవకు ఎక్స్‌ట్రా పుణ్యము కూడా లభిస్తుంది. ఒకవేళ ఏ మధువన నివాసి అయినా అమృతవేళ నుండి రాత్రి వరకు బాప్‌దాదా ఇచ్చిన శ్రీమతమనుసారంగా నడుచుకుంటారో వారికి ఎక్స్‌ట్రా పుణ్యము లభిస్తుంది. మధువనంవారికి తెలిసినా తెలియకపోయినా, నిర్లక్ష్యంగా ఉన్నాకానీ మధువన సేవా పుణ్యము లభిస్తుంది. మధువన నివాసిగా అవ్వడము సాధారణ విషయము కాదు. ఎవరు ఎటువంటి పని చేస్తున్నాకానీ, శుభ్రపరిచే కార్యాన్ని చేయిస్తున్నారనుకోండి. ఇటువంటి సాధారణ కర్మకు కూడా పుణ్యము చాలానే ఉంటుంది. ఎందుకంటే బాబా రచించిన యజ్ఞము ఇది. ఈ యజ్ఞమునుండే, మధువనంనుండే అందరికీ పరమాత్మ ప్రేమ ప్రాపిస్తుంది. కావుననే మధువనంలో తప్ప బాబా మరెక్కడా రారు. బాబా రావడము, కలవడము, కలిపించడము వంటి పాత్ర ఈ మధువనానికి ఫిక్స్ అయిపోయింది. కావున మధువన నివాసులు ప్రతి ఒక్కరూ తమ పుణ్య ఖాతాను తెలుసుకోండి, గుర్తించండి, మరియు ఆ మహాన్ ప్రాప్తి స్వరూపులుగా అవ్వండి. ఏది ఏమైనా, పెద్దవారి వరకు చేర్చడము మీ కర్తవ్యము. చేర్చారు అంటే మనసు నుండి తీసివేసినట్లు, మీ బాధ్యత పూర్తయింది. అప్పటికీ ఏమీ సక్రమంగా జరగట్లేదు అని మీకనిపిస్తే అందులో మీకు పాపము ఏమీ ఉండదు. ఎవరు బాధ్యులో వారికి పాపము అంటుకుంటుంది. మీరు నిశ్చింతగా ఉండండి. ఇవ్వడము మీ పని కానీ ఏమి జరిగింది, ఏమి జరగలేదు, ఇది ఎందుకు జరగలేదు, అది ఎందుకు జరగలేదు, ఇది మీకు అవసరం లేదు. ఇలా ఆలోచిస్తే మరింత వ్యర్థం వస్తుంది. మీ బాధ్యత మీరు చేయండి, చేర్చండి. కానీ చేర్చిన తర్వాత, చేర్చడం కూడా పద్ధతి ప్రమాణంగా చేయాలి. మధువన నివాసులు బ్రాహ్మణులు, ఉన్నతులు, మీ హోదాను ఎరిగి కర్తవ్యాలను చేయండి. మీరు చేసే కర్తవ్యాలను విని అందరూ నేర్చుకునే విధంగా మీ కర్తవ్యాలు ఉండాలి. మధువన నివాసులపై అందరి భావన ఉంటుంది. ఇటువంటి భావన కలిగినవారికి భావన యొక్క ఫలితాన్ని చూపించండి. మధువన నివాసులలో కూడా కొంతమంది చాలా మర్యాదాపూర్వకముగా, స్వపురుషార్థి, బాబాకు స్నేహిగా అయ్యి సహయోగాన్ని ఇచ్చే పిల్లలు కూడా ఉన్నారని బాప్‌దాదాకు తెలుసు. కానీ బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారంటే, మధువన నివాసుల నుండి బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారు? బాబా సంతానమైన ప్రతి మధువన నివాసి యజ్ఞ స్నేహి, సహయోగిగా అయ్యి తమ నడవడిక ద్వారా అందరికీ బాబా పరిచయాన్ని ఇచ్చి మధువన నివాసుల భాగ్యము ఎంత గొప్పది అని తమ భాగ్యాన్ని ప్రసిద్ధి చేయండి ఎందుకంటే యజ్ఞ నివాసులు కదా, పరమాత్మ ముందుగా ఏమి రచించారు? యజ్ఞాన్ని రచించారు. యజ్ఞ భూమికి నిమిత్తము ఈ మధువనము. మధువన మహిమ తెలుసు కదా. మధువన మహిమ గురించి తెలిసినవారు చేతులెత్తండి. బాప్‌దాదా ఇక్కడ చూస్తారు. అచ్చా, చాలా మంచిది.

బాప్‌దాదా చాలా చాలా శక్తిశాలి హృదయ ప్రేమను, హృదయం నుండి ఆశీర్వాదాలను ప్రతి మధువన నివాసికు ఇస్తున్నారు. మహారథులను, మీటింగ్‌వారిని చూసి వాహ్ పిల్లలు వాహ్! అన్న పాటను మనసులో పాడుకుంటున్నారు. కానీ ఎవరైతే మీటింగ్‌లో వచ్చారో వారు ఒక్క విషయంలో ముందుకు వెళ్ళవలసి ఉంది. ఎవరైతే, ఎంతమందైతే మీ సేవా సహచరులు ఉన్నారో, వారిని సదా తమ సంతోషము మరియు ప్రాప్తితో సంతుష్టపరచండి. ఒకవేళ శిక్షణ ఇచ్చినాకానీ శిక్షణతో పాటు స్నేహాన్ని కూడా ఇవ్వండి. మీరిచ్చే స్నేహము యొక్క ఆధారంతో వారు ముందుకు వెళ్ళగలగాలి. మీ స్నేహాన్ని ఉపయోగించుకునే విధంగా ఉండకండి. మేము ఏమి చేసినా ఫర్వాలేదు అని మీ స్నేహం కారణంగా ఎదుటివారు భావించకూడదు. ఇటువంటి స్నేహాన్ని ఇవ్వకండి. నిమిత్తమైనవారిని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అటెన్షన్ కూడా ఇస్తూ ఉంటారు కానీ మరింత అటెన్షన్‌ను ఇస్తూ సంతుష్టపరచండి కూడా. విశ్వానికి సంతుష్టత యొక్క కిరణాలను అందేలా చేయడము కూడా నిమిత్తమైనవారు చేయాలి. ఎందుకంటే నిమిత్తమైనవారు తమ తమ హ్యాండ్స్‌ను, సంస్కార పరివర్తన చేసుకోవడంలో కొద్దిగా కష్టపడవలసి ఉంటుంది. సేవ చేయిస్తారు, ఉండటానికి, తినడానికి మెజారిటీ సెంటర్లు ఏర్పాట్లు కూడా చేస్తాయి కానీ వారిలో శక్తిని ఎంతగా నింపాలంటే బాబానుండి శక్తిని తీసుకుని మీ సేవాస్థానంలో వాయుమండలాన్ని ఎలా తయారు చెయ్యాలంటే ఎవరు మొదట వచ్చినా వారిని వాయుమండలం ఆకర్షించాలి. ఎందుకంటే రాగానే ఏదో ఒక అనుభవం అవ్వాలని ఈ రోజుల్లో అందరూ

ఆశిస్తున్నారు. చూడగానే అనుభవం కావాలనుకుంటున్నారు. వినడం ద్వారా అనుభవం అవుతుంది, యోగము యొక్క అనుభవం కూడా ఉంటుంది కానీ వాయుమండలం యొక్క అనుభవం కూడా జరగాలి. ఇందులో విశేష అటెన్షన్ పెట్టడము నిమిత్త ఆత్మల విశేష సేవ. స్వయం ఒకవేళ యోగయుక్తంగా అయ్యి వాయుమండలంలో చక్కగా స్థితి అయితే దాని ప్రభావం సేవాస్థానంపై ఆటోమేటిక్‌గా పడుతుంది. ఎలా అయితే బాప్‌దాదా, నిమిత్తమైన పెద్దవారి వాయుమండలం, వైబ్రేషన్ల ప్రభావం పడుతుంది కదా. బాప్‌దాదా యొక్క వాయుమండలం మారుతుంది కదా. కావున పిల్లలు ప్రతి ఒక్కరూ వాయుమండలాన్ని తయారు చేయడంలో అటెన్షన్ ఇవ్వాలి ఎందుకంటే ఇప్పుడు సెంటర్ల వాయుమండలం మారితేనే ప్రపంచ వాయుమండలం మారుతుంది. మీ సేవాస్థానమే నిమిత్తమవుతుంది. పురుషార్థము ఉంది, లక్ష్యము ఉంది కానీ ఈ లక్ష్యాన్ని మరింత పావర్‌ఫుల్‌గా చేయండి. ఎవరిని చూసినా, లోకులు ముఖాన్ని చూసి వైబ్రేషన్లను అర్థం చేసుకుంటున్నారు ఎందుకంటే వారి బుద్ధిలో అసురీ శక్తి యొక్క ప్రభావం కూడా ఉంది, నాలెడ్జ్ యొక్క ప్రభావం కూడా ఉంది. కావున మీటింగ్‌కు వచ్చినవారు ప్రతి ఒక్కరూ బాధ్యులే. లేకపోతే మీటింగ్‌లో పేరు ఎందుకు ఉంటుంది! ధైర్యముంది కదా అందుకే మీ పేరు ఇందులో ఉంది. కావున మీ కర్తవ్యాన్ని ప్రత్యక్షం చెయ్యండి. చేయాలనుకుంటారు కూడా, బాప్‌దాదాకు తెలుసు. చేయడానికి ప్రయత్నం కూడా చేస్తారు కానీ ప్రయత్నాన్ని కొద్దిగా పెంచండి. అర్థమయిందా.

ఈరోజు ప్రత్యేకంగా పిలిచారు, ప్రేమ పాఠంలో అయితే గెలిచారు. మధువనంవారి సంకల్పం ఉండచ్చు, మీరు పిలిచే ప్రాక్టికల్ శక్తి కావచ్చు. ప్రేమతో, నషాతో చెప్పారు. మధువనంవారు కూడా చెప్తూ వచ్చారు కానీ మిమ్మల్ని కలవడం ద్వారా డబుల్ అయిపోయింది. అచ్ఛా. ఇప్పుడు ఇంకేమైనా చెప్పేది ఉందా, ఇప్పుడు బాప్‌దాదా అందరి రిజల్టును చూడాలనుకుంటున్నారు. మధువనంవారు కావచ్చు, మీటింగ్‌వారు కావచ్చు, ఇద్దరి రిజల్టును చూడాలనుకుంటున్నారు. జగదంబ యొక్క విశేష పురుషార్థమేదైతే ఉందో, బాబా చెప్పడము మరియు జగదంబ చెయ్యడము. ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి, ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి అని మీ దీదీ అంటూ ఉండేవారు కదా. ఇప్పుడు కర్మాతీతంగా అవ్వాలన్నది మీ దాదీ సంకల్పము. కర్మాతీతంగా అయ్యేందుకు క్లాసులు చేయించడము, కర్మాతీతంగా అయ్యేందుకు ఉత్సాహాన్ని ఇచ్చేవారు. పాండవులను విజయులు అని అంటారు. విజయి పాండవులు అన్న గాయనము ఏదైతే ఉందో, పాండవులు అనగానే ఏమి గుర్తుకు వస్తుంది? విజయము. అక్షౌణి సైన్యము ఉన్నప్పటికీ పాండవులు అనగానే విజయము గుర్తుకు వస్తుంది. పంచ పాండవులే కానీ విజయులు. ఎటువంటి వాయుమండలం ఉన్నప్పటికీ, అక్షౌణి సైన్య వాతావరణము ఉన్నాకానీ పాండవులు, పాండవపతి యొక్క శ్రీమతంతో విజయులుగా అయ్యారు. విజయము యొక్క పేరును ప్రసిద్ధి చేసారు. ఇప్పుడు ఆ పాండవులే విజయులుగా అయ్యి ఇతరులకు కూడా విజయాన్ని ఇచ్చేవారు. పాండవులను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఏ విషయంలో సంతోషిస్తున్నారు? శక్తులకు తోడుగా నిలిచినందుకు. శక్తులకు సహయోగాన్ని ఇచ్చి ముందుకు నడిపించడంలో తోడుగా ఉన్నారు. ఎలా అయితే బాబా శక్తులకు శివశక్తులు అన్న మంత్రాన్ని ఇచ్చి కంబైన్డుగా చేసారో, అలాగే పాండవులు కూడా తమలోని విశేషతలతో శక్తులకు సహయోగాన్ని ఇస్తూ శక్తులను ముందుంచే మంచివారు, సదా మరింత మంచిగా అయ్యి ముందుకు వెళ్ళేవారు. అచ్ఛా.

బాప్‌దాదా ఈరోజు మీ స్నేహాన్ని చూసి మీ అందరికీ స్నేహ హారాన్ని వేస్తున్నారు. మీరు కూడా ప్రతి ఒక్కరికీ స్నేహ సహయోగముల హారాన్ని వేయండి. బాహువుల హారము కాదు, మనసు ద్వారా సహయోగము అను హారాన్ని వేయండి. బాప్‌దాదా ముందు కూడా చెప్పి ఉన్నారు, పిల్లలు ప్రతి ఒక్కరి జేబులో సహయోగము అను నోట్లు ఉండాలి. పొరపాట్ల నోట్ కాదు, సహయోగపు నోట్‌లతో జేబు నిండి ఉండాలి. ఎక్కడ చూసినా, సహయోగము అవసరమైనప్పుడల్లా సహయోగపు నోట్లు ఉండాలి. జేబులో ఉన్నాయా? నిండుగా ఉన్నాయా? ఖాళీగా లేదు కదా? మీరు సహయోగపు నోట్‌ను ఇవ్వండి, వారు మీకు ఆశీర్వాదాల హారాన్ని వేస్తారు.

మరి వచ్చే సీజన్‌లో వచ్చినప్పుడు ఏ శుభవార్తను వినిపిస్తారు? సంస్కారాల సంస్కారం (సమాప్తము) జరిగిపోయిందా? రెడీ? అందరూ రెడీగా ఉన్నారా? ఈ మొదటి లైన్ చేయి ఎత్తడం లేదు. చేతులెత్తారా! అందరూ ఎత్తారా! వెనకవారు ఎత్తారా! అయితే అడ్వాన్సుగా ఈ శుభవార్తను వినిపిస్తారు కదా! సంస్కారాలను తొలగిస్తున్నారు కానీ కాల్చడంలేదు కావున మళ్ళీ తిరిగి వస్తున్నాయి. అందుకే సంస్కారాలను సంస్కారం చేయండి అని చెప్పడం జరిగింది. అణచద్దు, సంస్కారం చేయండి (కాల్చి వేయండి). ఎందుకంటే సమయాన్ని మీరు సమీపంగా తీసుకురావలసి ఉంటుంది. అడ్వాన్సు పార్టీలోని మీ విశేష ఆత్మలు, సూక్ష్మవతనవాసి అయిన బాబా వేచి ఉన్నారు. మీకు వారి సంకల్పాలు చేరుతున్నాయా? వారు డేట్‌ను అడుగుతున్నారు. మీ పెద్ద పెద్ద దాదీలు మరియు దాదాలు డేట్ కోసం వేచి ఉన్నారు. మరి వారికి డేట్ ఇస్తారా? ఇస్తారా? మొదటి లైన్‌వారు చెప్పండి. డేట్ ఇస్తారా? లేక వెయిట్ అండ్ సీ అంటారా! ప్రతి ఒక్కరూ ఇందులో ఏమి చెయ్యాలి? ప్రతి ఒక్కరూ తమలో ఉండిపోయిన సంస్కారాలను సంస్కారం చెయ్యండి. అప్పుడు సమయం సమీపంగా వచ్చేస్తుంది. సమయాన్ని సమీపంగా తీసుకురావడానికి ఇదే పద్ధతి. విఘ్నాలు వేసేది మీలో మిగిలి ఉన్న సంస్కారాలే. మరి ఇప్పుడిక వచ్చే సీజన్ ప్రారంభానికి చాలా రోజులున్నాయి. రోజూ ఏదో ఒక సంస్కారానికి సంస్కారం చెయ్యండి. ఒక్కొక్క దానినీ చేస్తూ వెళ్ళండి, ఇన్ని రోజులున్నాయి. సంస్కారాల సంస్కారంలో వచ్చే సీజన్‌లో మేము చేతులెత్తుతాము అని ఎవరు చెప్తారు? వారు చేతులెత్తండి. అయిపోయిందా?

చేతులైతే ఎత్తుతున్నారు. బాప్‌దాదా అడ్వాన్సుగా చాలా చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా. బాబా మాటను నిలబెట్టుకున్నారు. మీరు కూడా మాటను నిలబెట్టుకోవడంలో తెలివైనవారే. బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారే. మేము బాబాకు ఎక్కడ ప్రియంగా ఉంటాములే అని ఎవ్వరూ అనుకోవద్దు. మేము వెనుక ఉన్నాము, మేము ఇది కదా అని అనుకోవద్దు. వెనుక ఉన్నవారు కూడా బాబాకు అతి అతి అతి ప్రియమైనవారు ఎందుకంటే బాబాను నా బాబా అని అన్నారు కదా.

నలువైపుల ఉన్న పిల్లలకు, ఎవరికైతే తెలిసిందో, దూరంగా కూర్చున్న పిల్లలకు కూడా బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు మరియు ఇన్ అడ్వాన్స్ విజయులుగా అయ్యే శుభవార్తకు రెస్పాన్స్‌గా హృదయంలో ఇముడ్చుకుంటున్నారు. ఇప్పుడు సాకరంలో చూస్తాము. అచ్ఛా. ఈరోజు ఇంకేమీ చేసేది లేదు కదా. కలవడము మరియు సంతోషపెట్టే పాత్ర మాత్రమే ఈరోజు ఉంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా, మధువనంలోని ముఖ్య స్థానాల పేర్లను చెప్తూ ఉండండి మరియు ఆ స్థానంవారు చేతులెత్తుతూ ఉండండి.

(పాండవ భవనము, జ్ఞాన సరోవరము, శాంతివన్ నివాసులు, హాస్పిటల్, సంగమ్ భవన్, పీస్ పార్కు, మ్యూజియమ్, ఆబూ నివాసులు, కాలనీ సహితంగా అందరినీ గ్రూపులవారీగా నిల్చోబెట్టారు) అందరికన్నా ఎక్కువ శాంతివన్‌వారు ఉన్నారు.

**నీలూ అక్కయ్యతో :-** రథాన్ని మంచిగా సంభాళిస్తున్నారు, మనస్ఫూర్తిగా సేవను చేస్తున్నారు. అందుకే బాబా సహాయము మరియు మీరు నిమిత్తంగా అవ్వడము కార్యాన్ని నడిపిస్తున్నాయి. అందరికీ ఎంత ప్రియమైనవారు? మిమ్మల్ని అందరూ ఏ దృష్టితో చూస్తారు? కలిపేవారు.

**మున్ని అక్కయ్యతో :-** మీరు కూడా మంచిగా యజ్ఞాన్ని సంభాళిస్తున్నారు, ఏకానమీతో నడవడము, నడిపించే విశేషత ఉంది. ఈ విశేషతను ప్రతి సమయము బాబా చూస్తూ ఉంటారు, బాగుంది.

**మోహిని అక్కయ్యతో :-** మీరు యోగబలంతో మరియు బాబా స్మృతితో స్వయాన్ని మంచిగా చేసుకున్నారు మరియు మంచిగా ఉంటారు. మీ బుద్ధిలో సాధన వచ్చేసింది కావుననే బాబా మిమ్మల్ని చూసి సంతోషిస్తున్నారు. మిమ్మల్ని మీరు పద్ధతిగా పెట్టుకుని మీ పాత్రను మంచిగా నిర్వహించారు, నిర్వహిస్తూనే ఉంటారు.

**దాదీ రతన్‌మోహినితో :-** నలు వైపుల సేవను సంభాళించడంలో, మీ పాత్రలో మీరు సక్సస్‌గా ఉన్నారు మరియు సక్సస్‌గా ఉంటారు. అచ్ఛా.

**ఈషూ దాదీతో :-** మీరు ప్రారంభంనుండి బాబా రహస్యాలను తెలుసుకుని సాకార బాబా తోడుగా ఉంటూ అర్థం చేసుకున్నారు. కానీ గుప్తంగా ఉంటారు. గుప్తంగా ఉండటం కూడా మంచిదే కానీ అప్పుడప్పుడూ ప్రత్యక్ష రూపంలోకి కూడా రండి. అచ్ఛా.

**దాదీ జానకితో :-** యజ్ఞాన్ని సఫలత స్వరూపంగా చూడటంలో మీది ఎంతో అభిరుచి మరియు సేవ కూడా ఉంది. ఈ సేవతో బాప్‌దాదా సంతోషంగా ఉన్నారు. ఎంత వీలైతే అంత అనేకులను తమ సమానంగా బాబాకు ప్రియంగా మరియు అతీతంగా తయారు చేస్తున్నారు. బాధ్యతగా భావించి నడుచుకుంటున్నారు, ఇందుకు బాప్‌దాదాకు గర్వంగా ఉంది. (40 సంవత్సరాల సందర్భంగా విదేశాలలో జరుపుకుంటున్నాము) సందేశము పంపుతాము.

**నిర్మల దీదీతో :-** అసంభవాన్ని సంభవం చేసి చూపించడము మీ పని. బాప్‌దాదా ఆశిస్తున్నదాన్ని ప్రత్యక్ష రూపంలో తీసుకువచ్చి చూపించండి.

**పర్‌దాదీతో :-** మీరు అదృష్టవంతులు. ఇది మీ ముఖము ద్వారా కనిపిస్తుంది. ఈ విశేషత ఉంది.

**ముగ్గురు అన్నయ్యలతో :-** ఇప్పుడు ముగ్గురి అటెన్షన్ ఉన్నట్లయితే కలిసి ఏ విషయాన్ని అయినా స్పష్టం చేసి ఇతరులను, దాదీలను కూడా తోడుగా పెట్టుకునే అలవాటు చేసుకున్నారు కానీ ఈ అలవాటును పెంచుకుంటూ ఉండండి. దాదీలకు ఎంతో సమీపంగా వచ్చి మనసులో వచ్చిన ఆలోచనలను ఇస్తూ ఉండండి. సంకోచించకండి. దాదీలు కూడా సంకోచించకూడదు, మీరూ సంకోచించవద్దు. కలిసి యజ్ఞానికి నిమిత్తంగా అవ్వండి.

**బ్రిజ్‌మోహన్ అన్నయ్యతో :-** మీ ప్రోగ్రామ్ మంచిగా అయ్యింది.

**రమేష్ అన్నయ్యతో :-** (సోమనాథ్ వద్ద సేవాస్థానాన్ని నిర్మించడానికి భూమి లభిస్తుంది, ఇందుకు బాప్‌దాదా ప్రేరణ ఏమిటి అని రమేష్ అన్నయ్య బాబాకు సందేశము పంపారు) ఇప్పుడు ఏమి చెయ్యాలంటే, ఎందుకంటే రెండు జోన్లు ఉన్నాయి, ఒకటి గుజరాత్, రెండు బాంబే. ముందుగా గుజరాత్‌లో మీటింగ్ చెయ్యండి. గుజరాత్ చుట్టుప్రక్కల జరుగుతున్న సేవ యొక్క రిజల్టును చూడండి. ఆ రిజల్టు ఆధారంగా ఆ మందిరంవైపు ఎవరు దగ్గరగా ఉన్నారో వారి సేవలను చూడండి, అక్కడ మార్జిన్ ఉంది. అదైతే తెలుసు, ఎక్కడ మందిరముందో అక్కడ చేస్తున్నారు కానీ అక్కడ అంత పెద్ద సేవలు జరిగే పరిస్థితులను చూడండి. బాంబే మరియు గుజరాత్‌లోని 5-6 మంది పరస్పర సలహా తీసుకోండి. ఎక్కువమందిని పిలవకండి. మీటింగ్ చేయండి. మీవద్ద ఏమి జరుగుతుందో మీరు చెప్పండి, గుజరాత్ కూడా అక్కడి రిజల్టును వినిపిస్తుంది. మందిరం చుట్టుప్రక్కల రిజల్టు ఏమిటి అన్న రిజల్టును ముందుగా ఆలోచించండి.

(బాప్‌దాదా యొక్క ప్లాటినమ్ జూబ్లీ జరిగింది, అందరూ బాప్‌దాదాను అలంకరించారు, పూల మాలలు వేసారు, కేక్ కట్ చేసారు, పాటలు పాడారు)

**" ఫాలో ఫాదర్ చేసి బ్రహ్మ బాబా సమానంగా వ్యర్థ సమయము, వ్యర్థ సంకల్పాలపై విజయులుగా, కర్మాతీతులుగా అయ్యి ముక్తి ద్వారాలను తెరిచేందుకు నిమిత్తులుగా అవ్వండి. ఈ దీపావళికి అందరూ పరస్పరంలో కలుసుకుని సంస్కార మిలన రాస్‌ను చేయండి "**

ఈ రోజు బాప్‌దాదా తమ నలువైపుల ఉన్న మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. అందరూ ఎంతో ప్రేమగా తమ స్మృతిని అందిస్తున్నారు. ఇంత ప్రేమను కేవలం బాబా మాత్రమే చేస్తారు. ఈ పరమాత్మ ప్రేమ కేవలం ఇప్పుడు మాత్రమే లభిస్తుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ లవ్‌లీన్ అయి ఉన్నారు. బాబా కూడా పిల్లల ప్రేమకు రెస్పాన్డ్ అవుతున్నారు. వాహ్ పిల్లలు వాహ్! సమ్ముఖంలో ఉన్నవారైనా, దూరంగా ఉన్నవారైనా కానీ పిల్లలందరూ తండ్రి హృదయంలో ఇమిడి ఉన్నారు. ఇంతటి ప్రేమ ఎవరు చేస్తారు అని అందరి మనసులలో పాట మ్రోగుతుంది. తండ్రి పిల్లల ఈ ఆత్మిక ప్రేమ పిల్లలందరినీ దేహము నుండి అతీతంగా మరియు బాబాకు ప్రియంగా చేసేటువంటిది. ఈ ప్రేమ ఈ సమయంలోనే పిల్లలకు ప్రాప్తిస్తుంది. ఈ ప్రేమ ఎలా ఉన్న పిల్లలను ఎలా చేసేస్తుంది! ఈ ప్రేమ కేవలం ఈ ఒక్క జన్మలోనే ప్రాప్తిస్తుంది. బాబా కూడా పిల్లల స్నేహాన్ని చూసి పిల్లల స్నేహంలో ఇమిడిపోతున్నారు.

ఈ రోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంపై మూడు భాగ్యములను చూస్తున్నారు. ఒకటి, తండ్రి స్వరూపంలో ప్రాప్తించిన వారసత్వపు భాగ్యము, రెండు, శిక్షకుని రూపంలో శ్రేష్ఠ శిక్షణ యొక్క భాగ్యము, మరియు మూడు, సద్గురువు రూపంలో వరదానాల భాగ్యము. ప్రతి ఒక్కరి మస్తకము ఈ మూడు భాగ్యములతో మెరుస్తూ ఉంది. బాప్‌దాదా కూడా తమ భాగ్యశాలి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. సమ్ముఖంలో కూర్చుని ఉన్నాకానీ, దూరంగా ఉన్నాకానీ హృదయంలో సమీపంగా ఉన్నారు. ఇటువంటి తండ్రి పిల్లల ప్రేమ పూర్తి కల్పంలో ఈ సమయంలోనే ప్రాప్తిస్తుంది. ఈ ప్రేమ యొక్క అనుభవాన్ని ఇతరులకు కూడా కలిగిస్తున్నారు. ఈ బ్రాహ్మణ ఆత్మలకు ఏదో లభించింది అని కొందరు భావిస్తున్నారు. ఏమి లభించింది అన్న విషయము స్పష్టమవుతూ ఉంది. బాబా ఏమి చూసారంటే ప్లాటినమ్ జూబ్లీ ప్రభావము నలువైపులా ఉంది మరియు పిల్లలు కూడా మనస్ఫూర్తిగా సేవను చేసారు. భవిష్యత్తు కోసం కూడా ప్లాన్ చేసారు. కావున బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న పిల్లలకు అభినందనలు తెలియజేస్తున్నారు వాహ్ పిల్లలు వాహ్! అందరూ తమ తమ పురుషార్థం అనుసారంగా నిర్విఘ్నులుగా అవుతూ, తయారు చేస్తూ 75 సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు బాబా పిల్లల నుండి ఏమి ఆశిస్తున్నారు? బాబాకు సదా పిల్లల పట్ల ఉన్న ఆశ - పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా అవ్వాలి. ఎలా అయితే బ్రహ్మ బాబా విజయులుగా అయ్యారో, అలాగే పిల్లలు ప్రతి ఒక్కరూ సదా విజయులుగా అవ్వాలి. ఇందుకోసం బ్రహ్మ బాబా ఏమి చేసారు? ఫాలో ఫాదర్. కావున మీరు వేసే ప్రతి అడుగు ముందు ఈ అడుగు బ్రహ్మ బాబా వేసారా అని పరిశీలించుకోండి. పురుషార్థంలో కూడా మరియు సేవలో కూడా పిల్లలు బలహీనంగా ఉన్నారు అని బ్రహ్మ బాబాకు పిల్లల గురించి తెలిసినప్పటికీ బలహీనంగా ఉన్నవారిపై మరింత దయ మరియు కళ్యాణ భావన ఉండేది. అలాగే బాప్‌దాదా పిల్లలందరికీ ఏమని చెప్తున్నారంటే మీ పరివారంలోని ప్రతి సోదర సోదరి పట్ల శుభ భావన, శుభ కామన, దయ మరియు కళ్యాణ దృష్టి ఉంచి వారికి కూడా సహయోగులుగా అవ్వండి. బాప్‌దాదా ముందు కూడా వినిపించి ఉన్నారు, ప్రేమ సబ్జెక్టులో పిల్లలందరూ యథాశక్తి పాస్ అయి ఉన్నారు. ప్రేమ ఉన్న కారణంగానే ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా పిల్లల ప్రేమను చూసి సంతోషిస్తున్నారు. ప్రేమ సబ్జెక్టు కారణంగానే పిల్లలు నంబరువారీగా నడుచుకుంటున్నారు. ప్రేమలో కొంత త్యాగం కూడా చెయ్యడం జరుగుతుంది. బాబాపై ప్రేమ ఉంది కనుక ఏ త్యాగము చేస్తారు? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అర్థమయింది కదా, అర్థమయింది కదా బాబా కోరుకుంటున్నది? అర్థమయిందా? తల ఊపండి. అర్థమయిందా? మరి అది చెయ్యాలి, ఇందుకు కూడా ధైర్యము కావాలి. ధైర్యముంటే చేతులెత్తండి. అచ్ఛా. అయితే పిల్లల ధైర్యము - తండ్రి సహాయము ఉండనే ఉంటుంది.

ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే, రిజల్టు చూసిన ప్రకారంగా ఇప్పటివరకు సంపూర్ణ పవిత్రత అనుసారంగా వ్యర్థ సంకల్పము కూడా అపవిత్రతకు బీజమే. వ్యర్థ సంకల్పాలు చేసే సంస్కారము ఇప్పటికీ పిల్లలలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఒకటి వ్యర్థ సంకల్పము, రెండు వ్యర్థ సమయము - ఇది మెజారిటీ పిల్లలలో ఇప్పటికీ కనిపిస్తుంది. వ్యర్థ సంకల్పాలకు ఆధారము మనసు. అది మన్మనాభవ స్థితిలో ఉండనివ్వదు ఎందుకంటే బాప్‌దాదా చాలాకాలం నుండి సూచన ఇస్తూనే ఉన్నారు - ఏమి జరుగనున్నా అది అకస్మాత్తుగా జరుగనుంది. అకస్మాత్తుగా జరిగే అనుసారంగా బాప్‌దాదా చెక్ చేసారు. మెజారిటీ పిల్లలలో ఈ వ్యర్థ సంకల్పాల సంస్కారము ఉంది. బ్రహ్మ బాబా వ్యర్థ

సమయము, వ్యర్థ సంకల్పాలపై విజయునిగా అయ్యి కర్మాతీతంగా అయ్యారు. కావున ఫాలో ఫాదర్.

బాప్‌దాదా ఏమి చూసారంటే మనసు మీ రచన, మీరు మనసుకు రచయిత అంటే మీరు మనసును నడిపించేవారు. మనసు యొక్క కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్‌కు మీరు యజమానులు, కానీ మనసు ఎక్కడో మోసగించేస్తుంది. అది మీ రచనే, నాది కదా! కానీ కంట్రోలింగ్ పవర్ తక్కువగా ఉన్న కారణంగా మనసు మోసగిస్తుంది. మనసును గుర్రమని కూడా అంటారు. కానీ మీ వద్ద శ్రీమతము అనే కళ్ళెము ఉంది. కళ్ళెము ఉంది కదా! కనుక, ఎప్పుడైనా మనసు వ్యర్థ సంకల్పాల వైపుకు తీసుకువెళితే వెంటనే కళ్ళెమును బిగించడం ద్వారా స్వయంలోని వ్యర్థ సంకల్పాల కొద్దిపాటి అపవిత్రతను కూడా సమాప్తం చేసుకోగలుగుతారు. ఎలా అయితే బ్రహ్మా బాబా రోజూ మనసును పరిశీలించుకునేవారో అలాగే మీరూ మనసుకు యజమానులుగా అయ్యి రోజూ పరిశీలించుకోండి మరియు వ్యర్థ సంకల్పాలను సమాప్తం చేసుకోండి. పిల్లలు వ్యర్థ సంకల్పాలను సమాప్తం చెయ్యాలని ఈ రోజు బాప్‌దాదా పిల్లలనుండి ఆశిస్తున్నారు. చెడు ఆలోచనలు తక్కువగానే ఉన్నాయి, వ్యర్థము ఎక్కువగా ఉన్నాయి. కానీ ఇందులో సమయము చాలా వృథా అవుతుంది. మనసుకు యజమానులుగా అయ్యి మనసును ఎంతగా బిజీగా పెట్టండంటే అది ఇతర వైపులకు ఆకర్షితమై మీ కళ్ళెమును డీలా చెయ్యకూడదు. ఇది వీలవుతుందా? ఈ రోజు బాప్‌దాదా వ్యర్థ సంకల్పాల సమాప్తి కోసం అందరికీ సంకల్పాన్ని ఇస్తున్నారు. వీలవుతుందా? వ్యర్థ సంకల్పాలు సమాప్తం, సెరిమనీ చేసుకుందాము అని భావించేవారు చేతులెత్తండి. వ్యర్థ సమయాన్ని కూడా కాపాడాలి. సమయము మరియు సంకల్పాలు రెండింటినీ కాపాడాలి. బాప్‌దాదా అందరి చార్టును చూస్తారు. చార్టులో మెజారిటీ పిల్లల్లో ఈ లోపము కనిపించింది. మనసుకు యజమానులే విశ్వానికి యజమానులుగా అవుతారు. ఎలా అయితే బ్రహ్మా బాబా మన్‌జీత్‌గా అయ్యి విశ్వానికి యజమానులుగా అయ్యారో, ఇప్పుడైతే మీ కోసం, పిల్లల కోసం ఆహ్వానిస్తున్నారు, మీ అడ్వాన్స్ పార్టీ కూడా ఆహ్వానిస్తుంది. వినిపించాము కదా, ఉదయం నాలుగు గంటలకు అడ్వాన్స్ పార్టీవారు వతనంలోకి వస్తారు, ముక్తి ద్వారాలు ఎప్పుడు తెరుచుకుంటాయి అని అడుగుతారు? ఎవరు తెరవాలి? మీరందరూ ముక్తి ద్వారాలను తెరిచేవారు కదా. మీరు సంపూర్ణంగా అవ్వడము అంటే ముక్తి ద్వారాలు తెరుచుకున్నట్లే. అడ్వాన్స్ పార్టీవారు 'ఎప్పటి వరకు' అని బాప్‌దాదాతో రూహ్‌రుహాన్(ఆత్మిక సంభాషణ) చేస్తారు. బాబా మిమ్మల్ని అడుగుతున్నారు, 'ఎప్పటి వరకు'? ఏమని జవాబు ఇస్తారు? మొదటి లైన్‌వారు చెప్పండి, ఎప్పటి వరకు? ప్రతి కార్యానికి డేట్‌ను ఫిక్స్ చేస్తారు కదా! ఈ కార్యానికి డేట్ ఏమిటి? బ్రహ్మా బాబా అయితే ఫరిశ్తా రూపంలో ఆహ్వానిస్తున్నారు. డేట్‌ను చెప్పగలరా? చెప్పండి, డేట్‌ను ఫిక్స్ చెయ్యగలరా? డేట్ ఫిక్స్ అయిందా? పాండవులు చేతులెత్తండి, డేట్ ఫిక్స్ అయ్యిందా? లేదా. ఎందుకని? బాబా, మాకైతే ఇంటికి వెళ్ళాలి, ఇంటికి వెళ్ళాలి, ఇంటికి వెళ్ళాలి అన్న తపన ఉండేది అని దీదీ అంటారు. కర్మాతీతంగా అవ్వాలి, కర్మాతీతంగా అవ్వాలి అన్న తపన మాకు ఉండేది అని దాదీ అంటారు. మరి మీ అందరికీ దీదీ, దాదీలపై ప్రేమ ఉంది కదా. అందరిపై ప్రేమ ఉంది ఎందుకంటే ఎవరైతే అడ్వాన్స్ పార్టీలో వెళ్ళారో వారందరిపై మీకు ప్రేమ ఉంది. ఇప్పుడు వారి ప్రశ్నకు జవాబు ఇవ్వండి. పరస్పరంలో చర్చించుకుని జవాబును తయారు చెయ్యండి. చేస్తారా?

ఈరోజు డబుల్ విదేశీయుల మిలనము కదా. కనుక డబుల్ విదేశీయులు కూడా పరస్పరంలో చర్చించుకుని డేట్‌ను చెప్పండి. అలాగే భారతవాసులు కూడా దీనిపై చర్చించండి. జవాబు ఉన్నదా! చెప్పండి, చెప్పండి... (మోహినీ అక్కయ్య, న్యూ యార్క్ – బాబా, డేట్‌ను మీరు ఫిక్స్ చెయ్యండి, మేము ఎవరెడీగా ఉన్నాము) లేదు, మీరు ఫిక్స్ చెయ్యండి. మీరు తయారు కావాలి కదా. బాబా అయితే ఈ దీపావళికి దీపావళి చేసెయ్యండి అని. ఎవరెడీ? ఎవరెడీ? ఈ డేట్ చాలా దగ్గరగా ఉంది అని అంటారా! అందుకే డేట్ మీరు ఫిక్స్ చెయ్యండి అని చెప్తున్నాము. (డా.నిర్మల అక్కయ్య – బాబా ఒక్క సంవత్సరం ఇవ్వండి) అచ్ఛా, ఇందులో చేరుతారా, వీరంటున్నారు ఒక్క సంవత్సరం కావాలని. ఒక్క సంవత్సరం కావాలి అని భావించేవారు చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి. అచ్ఛా. ఒక్క సంవత్సరం అనేవారి పేర్లు నోట్ చేసుకోండి. మంచిది. మిగతావారు చిరునవ్వుతో ఉన్నారు. చెప్పండి, (నిర్వైర్ అన్నయ్య – నౌ ఆర్ నెవర్, ఈరోజే ఇప్పుడే జరగాలి) అయితే చప్పట్లు కొట్టండి. మంచిది, చాలా మంచిది. అయితే ఇప్పుడే అందరూ మనసులలో ఒక ప్రతిజ్ఞ చెయ్యండి – ఎప్పుడూ వ్యర్థ సంకల్పాలను రానివ్వము. ఇది వీలవుతుందా? నౌ ఆర్ నెవర్ (ఇప్పుడు లేకున్న మరెప్పుడూ లేదు) అని అన్నారు, అయితే కనీసం ఇప్పటి నుండి వ్యర్థ సంకల్పాలు ఉండవు, వ్యర్థంగా సమయాన్ని పోగొట్టుకోము అని ప్రతిజ్ఞ చెయ్యగలరా? ఇందుకు ఎవరైతే తయారుగా ఉన్నారో వారు చేతులెత్తండి. మెజారిటీ ఎత్తారు. ఇందుకు సమయం పడుతుంది అని భావించేవారు చేతులెత్తండి. ఎవ్వరూ లేరు. కొద్ది మంది చెతులెత్తుతున్నారు. అచ్ఛా, అయితే ఈ దీపావళికి ఈ ఒక్క దృఢ సంకల్పం చెయ్యండి, ఎవరైతే మెజారిటీ చేతులెత్తారో వారు స్వాహా

చెయ్యండి. మీ అందరి దృఢ సంకల్పం సందర్భంగా ఈ రోజు కేక్ కటే చేస్తాము. ఇష్టమేనా! ఈనాటి కేక్ ఈ దృఢ సంకల్పానికి సూచకము. ఇప్పుడు అందరూ, అజ్ఞానులు కూడా ఇప్పుడు ఏదైనా జరగాలి, ఏదైనా జరగాలి అని ఆశిస్తున్నారు. కానీ శక్తి లేదు. పిల్లలైన మీలో అయితే సంకల్పాన్ని పూర్తి చేసే శక్తి ఉంది. ఫాలో ఫాదర్ కదా. బ్రహ్మా బాబా జన్మయే దృఢ సంకల్పం ద్వారా జరిగింది. చేయ్యాల్సిందే, ఆలోచిద్దాము అని అనుకోలేదు. ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదు – చెయ్యాల్సిందే. ఆ ఒక్క దృఢ సంకల్పము ఇంతమంది పిల్లల భవిష్యత్తును తయారు చేసింది. ఒక్క బ్రహ్మా బాబా ఎంత ధైర్యమును ఉంచారు! అర్ధ భాగము లభించగానే యజ్ఞాన్ని రచించారు. యజ్ఞములో బ్రాహ్మణులను రచించారు మరియు దేశవిదేశాల నుండి ఆత్మలు చేరుకున్నాయి – ఒక్క బ్రహ్మా బాబా దృఢ సంకల్పం కారణంగా. మరి దృఢ సంకల్పం ఏమి చెయ్యలేదు! మీ ముందు వీరు ఉదాహరణగా ఉన్నారు. మంచి మంచి సంకల్పాలు చేస్తారు, అవి బాబావరకు చేరుకుంటాయి కానీ వాటిలో దృఢత్వము లోపిస్తుంది. ఏదైనా పరిస్థితి రాగానే దృఢత్వము తగ్గుతుంది. దృఢత్వము సఫలతకు తాళంచెవి.

చూడండి, ఢిల్లీవారు చెయ్యాల్సిందే అని దృఢ సంకల్పం చేసారు. జరిగింది కదా! ఆలోచిద్దాము, చూద్దాము అని అనుకోలేదు. అందరి దృఢ సంకల్పం ఉంది. ఇందుకు ఫలానావారు నిమిత్తమైనా కానీ అందరి సహయోగము మరియు దృఢ సంకల్పము దానిని ప్రాక్టికల్‌గా సఫలం చేసాయి. ఇందులో అందరూ సహాయాన్ని అందించారు మరియు ఏకమతంతో ఉన్నారు. అవును– కాదు, అవును– కాదు అని లేకుండా ఒకే దృఢ మతంతో ఉన్నారు. దృఢత్వంలో ఇంతటి శక్తి ఉంది. ఏ కార్యాన్నయితే ప్రారంభిస్తారో అందులో ముందుగా దృఢ సంకల్పము అనే బీజాన్ని వేయండి, దానికి ఫలము రావలసిందే. ఈ 75 సంవత్సరాలు ఎలా గడిచాయి, బ్రహ్మా బాబా మరియు పిల్లల తోడు దృఢ సంకల్పంతో 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు వెళ్తూ, ముందుకు తీసుకు వెళ్తూ ఉన్నారు, అప్పుడే కదా ఈ 75 సంవత్సరాలు పూర్తయ్యాయి! ఇప్పుడు ఈ సంకల్పం చెయ్యండి – ఈరోజు నుండి వ్యర్థ సమయము, వ్యర్థ సంకల్పము సమాప్తము చెయ్యవలసిందే. ఎప్పుడైతే వ్యర్థము సమాప్తమవుతుందో అప్పుడు సదా శ్రేష్ఠ సంకల్పాల ఖజానా అద్భుతాలను చేసి చూపిస్తుంది.

ఈరోజు విశేషంగా డబుల్ విదేశీయుల మిలన దివసము. డబుల్ విదేశీ పిల్లలు నలు వైపుల డబుల్ సేవను మంచిగా చేస్తున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. ఒకటి, స్వ పురుషార్థము. రెండు, ఆత్మల సేవ. రెండు విషయాలలోనూ మంచి ధైర్యాన్ని ఉంచి ముందుకు వెళ్తున్నారు. ఈ డబుల్ సేవకు బాప్‌దాదా అభినందనలు తెలియజేస్తున్నారు. అభినందనలు, అభినందనలు. ఈరోజు విశేషంగా వీరి రోజు. కావున వీరికి అభినందనలు. మీకు కూడా అభినందనలు, భారతవాసులకు కూడా అభినందనలు. ఢిల్లీలో బ్రిజ్‌మోహన్, ఆషా నిమిత్తమయ్యారు కదా, వీరికి గుప్తరీతిలో సహయోగిగా గుల్జార్ ఉన్నారు. ఏకమతము, హా జీ, హా జీ చెయ్యడంలో పూర్తి ఢిల్లీలో ఉత్సాహం ఉంది మరియు దానిని ప్రాక్టికల్‌లో చేసారు. అవును, కాదు అని అనలేదు. చెయ్యాల్సిందే. ఈ విధంగా ఏకమతముతో ఉండటమే సఫలత. సఫలత పిల్లల ప్రతి ఒక్కరి జన్మ సిద్ధ అధికారము. దానిని ఉపయోగించుకోండి. నిర్లక్ష్యంగా ఉండవద్దు. అవుతుందిలే, చేస్తాములే అని ఆలోచించకండి. చెయ్యాల్సిందే, ఇది బ్రాహ్మణుల భాష. బాప్‌దాదా అయితే పిల్లలందరినీ చూసి సంతోషిస్తారు కానీ ఈరోజు ఢిల్లీవారు అద్భుతాన్ని చేసి చూపించారు. ప్రభుత్వంలో నిమిత్తమైన విశేష వ్యక్తులకు మంచిగా సందేశం చేరుకోవడం బాప్‌దాదా చూసారు. బ్రహ్మాకుమారీలు ఏం చేస్తారు అని అనుకునేవారు, అపోహలు ఉన్నవారికి 75 సంవత్సరాల కథ విని వీరు ఏం కావాలంటే అది చెయ్యగలరు అని అర్థమయింది. కావున ఎవరైతే నిమిత్తమయ్యారో, ప్రభుత్వంలోకి సందేశం చక్కగా చేరుకుంది, ఇది ఏకమతము చేసిన అద్భుతము.

బాప్‌దాదా డబుల్ విదేశీయులను చూసి సంతోషిస్తున్నారు, వృద్ధి కూడా జరుగుతుంది మరియు డబుల్ సేవ వైపు అటెన్షన్ కూడా మంచిగా ఉంది. ఇప్పుడు బాప్‌దాదా ఒక్క సూచనను మళ్ళీ ఇస్తున్నారు – పరస్పరంలో సంస్కార మిలన రాస్‌ను చెయ్యండి. సెంటర్ బాగానే నడుస్తుంది కదా, సేవ బాగా జరుగుతుంది కదా అని మాత్రమే ఆలోచించకండి. ఒక్క పరివారము, ప్రభు పరివారము, లౌకిక పరివారము కాదు ప్రభు పరివారము అని అన్నప్పుడు పరస్పరంలో శుభ భావన, కళ్యాణ భావన ఉండాలి. పరస్పరం ఈ విధమైన సంకల్పాలు ఉండాలి – మేమందరమూ కలిసిమెలసి ఒకరికొకరము ముందుకు తీసుకు వెళ్తూ ముక్తి ద్వారాలను తెరచి కలిసే వెళ్తాము. కావున ఇప్పుడు ప్రతి సెంటరులో ఎటువంటి వాతావరణం ఉండాలంటే వీరు 8మంది కాదు, 10మంది కాదు, ఈ 10మందీ ఒక్కరే అని అనిపించాలి. ఇప్పుడు సంస్కార మిలన రాస్ గురించి ప్రతి ఒక్కరూ మనసులో దీపావళికి సంకల్పం చెయ్యండి. ఒక్క ఆత్మ కూడా ఒకరికొకరితో దూరంగా ఉండకూడదు, అందరూ ఒకటిగా ఉండాలి. కావున ఈ దీపావళికి సంస్కార మిలన రాస్‌ను చెయ్యండి.

ఒక్కరు కూడా నా కారణంగా భారీగా అవ్వకూడదు, అందరూ తేలికగా ఉండాలి అని మనసులో దృఢ సంకల్పం చెయ్యండి. సంస్కారాలు కలవనప్పుడే భారీగా అవుతారు. ఈ సంకల్పం ద్వారా ద్వారాలు త్వరగా తెరుచుకుంటాయని బాబా భావిస్తున్నారు. పరిశీలించుకోండి, ఎవ్వరూ మన వలన అసంతుష్టంగా ఉండకూడదు, భారీగా కూడా ఉండకూడదు. ఇది వీలవుతుందా? వీలవుతుందా? వీలవుతుంది అని అంటే తల ఊపండి. వీలవుతుంది అంటే చేతులెత్తండి. అయితే ఈ దీపావళికి మంచి కళ వచ్చేస్తుంది.

డబుల్ విదేశీయులు, బాప్‌దాదా ప్రతి రోజూ డబుల్ విదేశీయులను ఇమర్జ్ చేసుకుంటారు, ఎందుకని? ఎందుకని ఇమర్జ్ చేసుకుంటారు? ఎందుకంటే బాబా పేరును పూర్తి విశ్వంలో ప్రసిద్ధి చెయ్యడంలో డబుల్ విదేశీయులు నిమిత్తమయ్యారు. ఏ విషయంలో? వీరు భారతవాసులు కాకపోయినా, విదేశీయులైనా కానీ తమ భాగ్యాన్ని తయారు చేసుకున్నప్పుడు మేమెందుకు ఉండిపోవాలి అని అందరూ భావిస్తారు. ఈ ప్రేరణ ఈ ఢిల్లీ కార్యక్రమం ద్వారా భారతదేశంలో మంచిగా వ్యాపించింది కావున బాప్‌దాదా సేవకు నిమిత్తమైన మీ అందరినీ ఇమర్జ్ చేసుకుంటారు. భారతదేశాన్ని మేల్కొల్పుతాము, మేల్కొల్పుతున్నాము, ఇకముందు కూడా భారతదేశాన్ని మేల్కొలిపే వి.ఐ.పీలను తయారు చేస్తాము. వారి అనుభవము భారతవాసులను మేల్కొల్పుతుంది. ప్రారంభంలో ఎంతోమంది వి.ఐ.పీలను తీసుకురావడం బాప్‌దాదాకు గుర్తుంది. ప్రోగ్రాములు చేసేవారు. ఇప్పుడు ఈ సేవ లేదు. ఎటువంటి వి.ఐ.పీలను తయారు చెయ్యండంటే వారు సెంటర్లలో తమ అనుభవాన్ని వినిపించగలగాలి. ఇప్పుడు ఎక్కువ కల్చరల్ చూపించారు, అనుభవం కూడా వినిపించారు, కానీ కొద్దిగా సమయం ఉంది. ఇప్పుడు భారతవాసుల అదృష్టాన్ని మేల్కొలిపేటువంటి వి.ఐ.పీలను తయారుచెయ్యండి. విదేశీయులు మరియు భారతవాసులు కలిసి చేసిన కార్యక్రమంలో కూడా మంచి ప్రభావము ఉంది. ఇప్పుడు కలిసి ఇటువంటి సేవలను ముందుకు తీసుకు వెళ్ళండి. మరో ముఖ్య విషయము, ప్రతి ఒక్కరూ, భారతవాసి కావచ్చు, విదేశీ కావచ్చు త్వరత్వరగా ఎంత సంపన్నంగా అవ్వాలంటే మీ అందరి సంపన్నత ముక్తి ద్వారాలను తెరవాలి. అచ్ఛా.

(90 దేశాలనుండి 2400మంది డబుల్ విదేశీయులు వచ్చారు, అందులో 600మంది క్రొత్తవారు ఉన్నారు) అభినందనలు. దూరమైన పిల్లలు ఈరోజు తమ పరివారాన్ని, తండ్రిని కలుసుకున్నందుకు బాబాకు చాలా సంతోషంగా ఉంది. చాలా బాగుంది. ఇప్పుడు అందరూ తీవ్ర పురుషార్థీలుగా అవ్వాలి ఎందుకంటే కొద్ది సమయంలోనే ముందు నంబరును తీసుకోవాలి. కావున తీవ్ర పురుషార్థిగా అయ్యి మున్ముందుకు వెళ్తూ ఉండండి. చేరుకున్నందుకు అభినందనలు. బాప్‌దాదా ఒక్కొక్కరిని చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు సహజ స్మృతి యాత్ర ద్వారా స్వయాన్ని సంపన్నంగా చేసుకుని మున్ముందుకు వెళ్ళే ప్రయత్నం చెయ్యండి. ఇంకా ముందుకు వెళ్ళవచ్చు. వెనుక వచ్చినవారు కూడా వెనుక ఉండవద్దు, ముందుకు వెళ్ళండి. అచ్ఛా.

(గ్లోబల్ హాస్పిటల్ తయారై 20 సంవత్సరాలు అయింది) హాస్పిటల్ అనేకమందిని పరివారంలోకి తీసుకువచ్చింది. వీరు ఏమి చేస్తారో అని అనుకునేవారు ఆబూలో హాస్పిటల్ తయారయిన తర్వాత వీరు డబుల్ సేవను చేస్తున్నారు అని అర్థం చేసుకున్నారు. శరీరం కోసం కూడా మరియు ఆత్మ కోసం కూడా డబుల్ పాత్రను వీరు పోషిస్తున్నారు. ఇందుకోసం ఎక్కడ సేవ చేస్తున్నాకానీ సేవకు అభినందనలు, అభినందనలు. డబుల్ డాక్టర్‌గా అయ్యారు, డబుల్ సేవాధారిగా అయినందుకు బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ మరింత ముందుకు వెళ్తూ ఉండండి. అచ్ఛా. బాగుంది, సేవలో మంచిగా ఉన్నారు. అచ్ఛా –

***నలువైపుల ఉన్నవారికి సమ్ముఖంలో ఉన్నవారైనా, ఎక్కడ కూర్చున్నవారైనా కానీ అందరి అటెన్షన్ మధువనంలోనే ఉంది. బాప్‌దాదాను చూస్తున్నారు. మోజీరిటీ చూస్తున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ, నలువైపుల ఉన్న పిల్లలకు, సదా హర్షితంగా ఉండే పిల్లలకు, సదా డబుల్ పురుషార్థీ, డబుల్ పురుషార్థీ అనగా స్వ పురుషార్థంలో కూడా మరియు సేవా పురుషార్థంలో కూడా, ఇటువంటి డబుల్ పురుషార్థీ మరియు డబుల్ నిశ్చయము, నషాలో ఉండేవారికి, సదా బాబా తోడుగా ఉండేవారికి, సదా పరస్పరంలో కళ్యాణ మరియు దయతో కూడిన శుభ కామనలు ఉంచేవారికి, పిల్లలు ఒక్కొక్కరికి పేరు సహితంగా బాప్‌దాదా హృదయపూర్వక ప్రియస్మృతులను అందిస్తున్నారు.***

కానీ ఈనాటి వ్యర్థ సంకల్పాల సమాప్తిని మర్చిపోకండి. బాప్‌దాదా వద్దకైతే రికార్డు చేరుకుంటుంది. ఎంతమంది తీవ్ర పురుషార్థీ పిల్లలున్నారు, ఇతరులకు కూడా ఉల్లాస ఉత్సాహాలనిచ్చి ఎంతమందిని ముందుకు తీసుకు వెళ్తున్నారన్నది బాప్‌దాదా చూస్తారు. ఒకవేళ ఎవరైనా పొరపాటు చేసినా కూడా వారు తప్పు చేసారు అని మీరు వారి పట్ల మనసులో సంకల్పం చేస్తే, వీరు చేస్తారు, వీరు చేస్తారు, వీరు చేస్తారు... ఇది కూడా సమాప్తం చెయ్యండి. వారికి సహయోగాన్ని

ఇవ్వండి, శ్రేష్ఠ భావనలను ఇవ్వండి. ఈ విధమైన సేవను చేస్తూ పూర్తి సంగఠనను శ్రేష్ఠ సంకల్పాలు కలిగినవారిగా చెయ్యాల్సిందే. సెంటరులో ఎప్పుడు కూడా ఒకరి పట్ల మరొకరికి మరో భావన ఉండకూడదు. శుభ భావన, శుభ కామన, సరేనా! చాలా మంచిది. ఇప్పుడు పిల్లలందరికీ బాప్‌దాదా అభినందనలతో పాటు హృదయపూర్వక ప్రియస్మృతులను కూడా ఇస్తున్నారు.

**దాదీ జానకితో:–** దేశము మరియు విదేశము రెండింటినీ రిఫ్రెష్ చేసే పాత్రను మంచిగా చేస్తున్నారు. మీరు నిమిత్తం కదా. తయారు చేసేది బాబా.

**మోహినీ అక్కయ్య:–** ఆరోగ్యం మంచిగా ఉందా, నడిపిస్తూ ఉండండి. ఎందుకంటే చాలా గడిచిపోయింది, కొద్ది సమయం పడుతుంది. కానీ బాబా దృష్టి ఉంది. (మీ వరదానము ఉంది) వరదానము అంటే బాబా అయితే వరదాతయే కదా. బాగుంది, అందరినీ కలుపుకుని నడిపిస్తున్నారు. బాప్‌దాదా ఒక్కొక్కరిపై సంతుష్టంగా ఉన్నారు. ఎక్కడైనా, ఎలాగున్నా నడిపిస్తున్నారు. మంచిది.

(గుల్జార్ దాదీ అన్నీ చేస్తూ కూడా గుప్తంగా ఉంటారు) వారిది కూడా గుప్త పాత్ర. గుప్తంగా ఉండే వారి నంబరు ముందు ఉంటుంది, తెలుసు కదా.

**నిర్వైర్ అన్నయ్యతో:–** బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాబా అందరి పిల్లలకు తోడుగా ఉంటారు. సహాయము ఉంటుంది.

**బ్రిజ్ మోహన్ అన్నయ్యతో:–** మంచిగా చేసారు, ఢిల్లీ పేరును ప్రసిద్ధి చేసింది. మంచిగా చేసారు, నిమిత్తంగా ఒకరు అవుతారు కానీ అందరి సహకారము, అందరి ఉత్సాహము కలిసినందువలన మంచి కళ వచ్చింది. ఎవ్వరూ లేదు అన్న మాట అనలేదు. (శాంతి అక్కయ్యతో) శరీరాన్ని నడిపించడము మంచిగా వచ్చింది. సమయానికి సహాయాన్ని పొంది మంచి పని చేసారు. కానీ సహాయాన్ని తీసుకునేవారు కూడా ఉండాలి కదా. బాబా సహాయమైతే ఉంది కానీ సమయానికి తీసుకోవాలి. మంచిగా చేసారు. ఇప్పుడు అందరిలో ఉత్సాహము వచ్చేస్తుంది.

ఢిల్లీవారు కలిసి చేసారు, అద్భుతమైతే చేయ్యాల్సిందే. ధైర్యమును ఉంచారు కదా. ధైర్యముతో అందరి సహాయము, బాబా సహాయము కూడా. అందరూ మంచిగా చేసారు. తమ తమ స్థానాలలో మంచిగా చేసారు. కావున ఢిల్లీకు అభినందనలు.

**పర్‌దాదీతో:–** బ్రహ్మ బాబాను చూడాలంటే వీరిలో చూడండి. బాగుంది. చాలామంచి ధైర్యము మరియు ఉల్లాస ఉత్సాహాలలో ఉంటారు. అందుకే అనారోగ్యంగా అనిపించరు. (రుక్మిణి అక్కయ్యతో) మంచిగా సంభాళిస్తున్నారు. సంభాళించేవారికి కూడా అభినందనలు.

**విదేశీ ముఖ్య పెద్దక్కయ్యలతో:–** (బాప్‌దాదాకు అభినందనలు తెలిపారు) మీకు కూడా. మీరు లేకపోతే ఇది ఎలా ముందుకు వెళ్తుంది! ఇప్పుడు వి.ఐ.పీలను తీసుకురండి. ఒకప్పుడు మీరు వి.ఐ.పీలను తీసుకువచ్చేవారు. ఇప్పుడు అక్కడ సేవ చేసి వారిని తయారు చెయ్యండి ఎందుకంటే ఈరోజుల్లో ప్రజలకు వార్తాపత్రికల్లో ఎంతో సమాచారము లభిస్తుంది. ఎదురుగా కొంతమందే వస్తారు కానీ వార్తాపత్రికలు ఎంతోమంది ఇళ్ళలోకి సమాచారాన్ని అందవేస్తాయి. వి.ఐ.పీల సమాచారాన్ని వార్తాపత్రికల్లో తప్పకుండా వేస్తారు. (విదేశాలలో 40 సంవత్సరాల సేవను జరుపుకున్నాము) అందరూ కలిసి జరుపుకుంటే ఇదేమీ చిన్న సంస్థ కాదు అని ప్రజలకు అర్థమవుతుంది. విదేశాలలో ఎక్కడెక్కడైతే ముస్లిం విద్యార్థులున్నారో అక్కడ సేవను ఎక్కువ చెయ్యండి. వారు వస్తే ముస్లిం కూడా వస్తారు అని అర్థమవుతుంది. సెంటర్లున్నాయి కానీ దాగి ఉన్నాయి. ఇప్పుడింకా బౌద్ధుల సేవ జరగలేదు, బౌద్ధుల సాంపుల్ ఇంకా తయారవ్వలేదు, అది కూడా జరుగనుంది. (శ్రీలంక, చైనాలో ఉన్నారు) ఇప్పుడింకా స్టేజీపైకి రాలేదు. (వజీహా స్మృతిని అందించారు) వజీహాకు చాలా చాలా స్మృతులను అందించండి.

**రమేష్ అన్నయ్యతో:–** (కాలి ఆపరేషన్ మంచిగా జరిగింది) మీరు మంచిగా ఉంటే, నిమిత్తమైన ముఖ్యులు మంచిగా ఉంటారు. అప్పుడే అందరికీ సంతోషం ఉంటుంది. సమయంకంటే ముందే చేసుకున్నారు, మంచిది. అందరి పట్ల మీకు శుభ భావన చాలా ఉంది. నిమిత్తమైన ప్రతి ఒక్కరి ఆశీర్వాదాలు మీకు ఉన్నాయి. (బాంబేలో కూడా ఇటువంటి సేవ జరగాలని ప్రేరణ ఇవ్వండి) తప్పకుండా జరుగుతుంది, అదేమంత పెద్ద విషయము కాదు. ఇప్పుడు ఒక సాంపుల్ (ఢిల్లీలో) జరిగినందుకు అందరికీ ప్రేరణ కలిగింది, చేస్తారు.

**"ఇప్పుడు పరిస్థితులను చూడకుండా తీవ్ర పురుషార్థము చేసి బ్రహ్మా బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వండి. నిర్విఘ్నంగా మరియు ఎవరెడీగా అయ్యి 108 మాలను తయారు చెయ్యండి."**

ఈ రోజు సర్వ శక్తిమంతుడైన బాబా, మాస్టర్ సర్వశక్తిమంతులైన తమ పిల్లలకు సర్వ శక్తుల ఖజానాను ఇవ్వడానికి వచ్చారు. సర్వ శక్తుల ఖజానా ఎంతో సహజంగా ప్రాప్తిస్తుంది. ఒక్క క్షణంలో నా బాబాను తెలుసుకున్నారు, బాబా వెంటనే నా పిల్లలు అని అన్నారు, ఇంతలోనే ఖజానాలకు యజమానులుగా అయిపోయారు. మరి పిల్లలందరి వద్ద సర్వ ఖజానాలు సదా తోడుగా ఉన్నాయి కదా! బాబా ఖజానాయే నా ఖజానా కూడా అన్న నషా ఉందా! ఇప్పుడు పరిశీలించుకోండి. బాబా అయితే పిల్లలందరికీ సర్వ ఖజానాలను ఇచ్చారు. బాప్‌దాదా అయితే ఇచ్చారు కానీ ప్రతి ఒక్కరి వద్ద సర్వ ఖజానాలు సదా తోడుగా ఉన్నాయా? సర్వ ఖజానాలను సమయానికి ఉపయోగిస్తూ ఉన్నారా? యజమానిగా అయ్యి ఆర్డర్ చేసినప్పుడు ఆ సమయానికి ఆ ఖజానా అనుభవమవుతుందా? బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల సేవా ఉత్సాహాన్ని చూసారు కూడా, విన్నారు కూడా. నలువైపుల మంచి ఉత్సాహంతో 75 సంవత్సరాల జయంతిని జరుపుకుంటున్నారు. ఇప్పుడిక పరివర్తన జరిగిపోయినట్లే అని ఛాలెంజ్ చేస్తున్నారు. ఛాలెంజ్ మాత్రం చాలా బాగా చేస్తున్నారు. బాప్‌దాదా పిల్లల ఉల్లాస ఉత్సాహాలను చూసి సంతోషిస్తున్నారు మరియు ఏమని పాట పాడుతారు? వాహ్ పిల్లలు వాహ్! అంతేకాక బాప్‌దాదా ఇంకా ఏమి చూసారంటే ఎంతో ఉల్లాస ఉత్సాహాలతో ఛాలెంజ్ చెయ్యడంతోపాటు పిల్లల యొక్క స్వయంలోని సర్వ ధారణల సఫలత స్వరూపాన్ని కూడా చూసారు. మీ అందరికీ కూడా మీ మీ సంపన్న మరియు సఫలత స్వరూపాలు తెలుసు ఎందుకంటే నిమిత్తమైన పిల్లలందరూ సదా సంపన్నంగా మరియు సఫలతామూర్తులుగా అయిపోయారా లేక ఇంకా తయారవ్వాలా? ఎందుకంటే సుఖమయ ప్రపంచానికి ఆధార స్వరూపము పిల్లలైన మీరే. బాప్‌దాదా పిల్లల రిజల్టును చూసారు. ఆధారమూర్తులైన మీరు, కేవలం కొద్దిమంది పిల్లలు కాదు, పిల్లలందరూ సుఖమయ ప్రపంచానికి మేము నిమిత్తులము అని ఛాలెంజ్ చేసారు.

మరి బాప్‌దాదా పిల్లలందరినీ ప్రశ్నిస్తున్నారు - సుఖమయ ప్రపంచాన్ని తీసుకువచ్చేందుకు నిమిత్తులైన పిల్లలు సంపూర్ణ సంపన్నంగా, ఆధారమూర్తులుగా అయ్యారా? పిల్లలు ప్రతి ఒక్కరూ సఫలతమూర్తులుగా అవ్వాలని బాప్‌దాదాకు ఆశ ఉంది ఎందుకంటే మీరు బాబాను తోడుగా పెట్టుకుని సంకల్పం చేసారు, ఎంతో సంతోషంగా ఛాలెంజ్ కూడా చేసారు - ఇక పరివర్తన జరిగిపోయినట్లే అని. మరి స్వయాన్ని ప్రశ్నించుకోండి, విశ్వ పరివర్తనకు నిమిత్తమైన పిల్లలు స్వ సంపన్నంగా మరియు సంపూర్ణంగా ఎంత అయ్యారు? ఎందుకంటే రాజ్యం స్థాపన కావాలంటే ముందుగా రాజ్యానికి నిమిత్తంగా అయిన ఆత్మలు నిమిత్తమైతే ఆ తర్వాతే ఇతరులు నిమిత్తులవుతారు. కానీ సంపూర్ణం అవ్వడంలో ఇంకా కొద్ది మార్జిన్ ఉండటాన్ని బాప్‌దాదా గమనించారు. సేవ అయితే చేస్తున్నారు కానీ సేవ రిజల్టులో మీ తోటివారిగా ఎంతమంది తయారయ్యారు? విన్నవారిలో ఎంతమంది సమీపంగా వస్తున్నారు అని లెక్క వేయండి. బాప్‌దాదా పిల్లల ధైర్యాన్ని చూసి సంతోషిస్తున్నారు కానీ ఇప్పుడు సేవ రిజల్టులో మరింత తీవ్రత తీసుకురావలసి ఉంది. ప్రతి సమయము ఆత్మలను సమీప సంబంధంలోకి తీసుకురావాలి. చాలా సంతోషిస్తారు. ఇప్పుడు బ్రహ్మాకుమారీల కర్తవ్యాన్ని గుర్తించడంలో చాలా సమీపంగా వచ్చారు కానీ బాప్‌దాదా ముందు కూడా ఒక విషయాన్ని చెప్పి ఉన్నారు - ఆత్మలకు వారసత్వము బాబా ద్వారానే లభించనుంది. కావున బాబాను తెలుసుకోవాలి, సమయాన్ని తెలుసుకోవాలి, స్వమానాన్ని తెలుసుకోవాలి అప్పుడు వారసత్వానికి అధికారులుగా అవుతారు. ఇప్పుడు బాబా వచ్చి ఉన్నారు, బాబా వారసత్వాన్ని ఇస్తున్నారు అని బుద్ధిలో వచ్చినప్పుడు వారసత్వాన్ని తీసుకుని రాజ్యాధికారులుగా అవుతారు.

మా బాబా వచ్చేసారు అన్న పాట ఏదైతే మీరు పాడుతున్నారో అది ఇప్పుడు నలువైపుల వ్యాపించాలి. ఇప్పుడు బాప్‌దాదా ఈ రిజల్టును చూడాలనుకుంటున్నారు. పరివర్తన జరిగింది, సేవ వలన లాభం జరిగింది, కృషికి ఫలితం లభించింది కానీ ఇప్పుడింకా బాబా వద్దకు చేరుకోలేదు. దీనికోసం ఏదైనా ప్లాన్ వెయ్యండి. బాబా ప్రత్యక్షత ఎలా చెయ్యాలి? రాజధానిలో రాజ్యం చేసేవారు కూడా నిర్విఘ్నంగా అయ్యారా? ఇప్పుడు పరివర్తన అన్న బటన్‌ను డ్రామా ప్రెస్ చెయ్యవచ్చా (నొక్కవచ్చా), ఎవరెడీ? ఎవరెడీగా ఉన్నారా? బటన్ నొక్కచ్చా? ఏమంటారు, బటన్ నొక్కచ్చా? ఎవరెడీగా ఉన్నారా? ఎందుకంటే అందరూ తయారుగా ఉండాలి. రాజ్యాధికారులు కూడా, రాయల్ ఫ్యామిలీ కూడా, రాయల్ ప్రజలు కూడా. సాధారణ ప్రజలైతే పెద్ద విషయమేమీ కాదు. మరి బాప్‌దాదా పిల్లలను ఈరోజు రిజల్టును అడుగుతున్నారు. ఏమని భావిస్తున్నారు? బటన్ నొక్కడానికి బాప్‌దాదాకు ఎక్కువ సమయమేమీ పట్టదు. మరి మొదటి లైన్‌వారు ఏమంటారు? శక్తులు ఏమంటారు? పాండవులు ఏమంటారు? జవాబు చెప్పండి. పాండవులు, జవాబు చెప్పండి. బటన్ నొక్కమంటారా? ఎవరెడీ? (బాబా మీరు యజమానులు, నొక్కాలి అని మీకు సంకల్పం వస్తే నొక్కండి). బాప్‌దాదా పిల్లల్ని ఎందుకు అడుగుతున్నారు? ఎందుకంటే బాబాకైతే రాజ్యంలోకి వచ్చేది లేదు కదా. బ్రహ్మా బాబా వస్తారు. (ఇక్కడ బాప్‌దాదాను కలుస్తూ ఉంటే మంచిగా అనిపిస్తుంది) ఇది మంచిదే కానీ బాబా సమానంగా అయ్యి బాబా తోడులో జీవితాన్ని అనుభవం చెయ్యడం కూడా కావాలి కదా. అది ఉందా? తయారుగా ఉన్నారా? కేవలం మీరు కాదు, రాజధాని. మీరు ఎవరిపై రాజ్యం చేస్తారు? రాజధాని అయితే కావాలి కదా! (తోటివారు ఉన్నారు)

అందరూ తయారుగా ఉన్నారా? (పూర్తిగా తయారుగా ఉన్నారు) సంపన్నంగా అవ్వడంలో తయారుగా ఉన్నారా? అచ్ఛా, అందరూ ఆలోచిస్తున్నారు. ఏమీ ఫర్వాలేదు.

బాప్‌దాదాకు తెలుసు ఇప్పుడు రెడీగా ఉన్నారు, ఎవరెడీగా అవ్వవలసి ఉంది. బాప్‌దాదా రెండు విషయాలను చెప్పి ఉన్నారు కదా – సెకండులో ఫుల్‌స్టాప్ పెట్టగలిగే పిల్లలు కావాలి మరియు వ్యర్థ సంకల్పాల నామరూపాలు ఉండకూడదు. ఎవరికి సందేశమిచ్చినా వారు సందేశాన్ని విని పరివర్తన అవ్వాలన్న ఉల్లాస ఉత్సాహంలోకి రావాలి. ఇప్పుడు బాప్‌దాదా ఈ రిజల్టును ఆశిస్తున్నారు. అందుకే బాప్‌దాదా పిల్లలకు సలహా ఇస్తున్నారు, ఆజ్ఞ కూడా చేస్తున్నారు – సేవ అయితే చేస్తున్నారు కానీ ఎవరి సేవ అయితే చేస్తున్నారో, ఒకే సమయంలో మూడు రూపాలలో మరియు మూడు రీతులతో సేవను చెయ్యండి. మూడు రూపాలు – నాలెజ్‌ఫుల్, పావర్‌ఫుల్ మరియు లవ్‌ఫుల్. ఈ మూడు రూపాలతో సేవను చెయ్యండి మరియు మూడు రీతులతో కూడా సేవను చెయ్యండి. ఆ మూడు రీతులు – మనసా–వాచ–కర్మణ ఒకే సమయంలో జరగాలి. కేవలం వాణి ద్వారా మాత్రమే కాదు, వాణితోపాటు మనసా సేవ కూడా జరగాలి. పావర్‌ఫుల్ మనసు కావాలి. ఇప్పుడు ఈ ఆవశ్యకత ఉంది. ఒకే సమయంలో మనసా పావర్‌ఫుల్‌గా ఉండాలి, దానిద్వారా ఆత్మల మనసు కూడా పరివర్తన అవ్వాలి. వాణి ద్వారా పూర్తి జ్ఞానమంతా స్పష్టమవ్వాలి మరియు కర్మణ ద్వారా, కర్మ ద్వారా చేసిన సేవ వలన నేను నిజంగా నా పరివారానికి చేరుకున్నాను అని ఆ ఆత్మకు అనుభవం అవ్వాలి. పరివారము అన్న ఫీలింగ్ వచ్చినప్పుడు సమీపంగా ఉన్నవారికి తోడుగా అవుతారు. మరి బాప్‌దాదా ఇప్పుడు ఒకే సమయంలో మూడు రూపాల సేవలు జరగాలని ఆశిస్తున్నారు. వీలవుతుందా? వీలవుతుందా? చేతులెత్తండి, వీలవుతుందా? ఇప్పుడు బాప్‌దాదా రిజల్టులో ఏమి చూసారంటే వాణి ద్వారా నాలెజ్‌ఫుల్‌గా అవుతున్నారు కానీ పరివారంతో కలిసి ఉండటంలో ఇంకా సమయం పడుతుంది. ఇప్పుడు సమయం యొక్క ఛాలెంజ్‌తో పాటుగా సేవలో ఒకే సమయంలో మూడు సేవల ద్వారా ప్రాప్తిని అనుభవం చేసుకునే ఛాలెంజ్‌ను చెయ్యండి.

అందరూ కలవడానికి ఉల్లాస–ఉత్సాహాలతో చేరుకున్నారు. బాప్‌దాదా పిల్లల ఉత్సాహాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వడంపై అటెన్షన్ ఉంచండి ఎందుకంటే కనీసం 108 మాల అయితే తయారవ్వగలగాలి కదా, వీలవుతుందా? 108 మాల తయారుగా ఉందా? తయారుగా ఉందా? ఎందుకంటే రాజధానిలో రాజ్యాధికారులుగా అయ్యేది వారే కదా. 108 రత్నాల లిస్టును ఇప్పుడు తయారు చెయ్యగలరా? తయారు చెయ్యగలరా? వీలవుతుందా? వీలవుతుంది అని అనడం లేదే? 108 మంది రాజ్యాధికారులు, తర్వాత 16108 మంది రాజ్యాధికారులకు తోడుగా ఉండేవారు. ఆ తర్వాత నంబర్‌వారీగా ఉంటారు. బాప్‌దాదా ఇప్పుడు సమయానుసారంగా, సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే పిల్లలనుండి ఇదే ఆశిస్తున్నారు. 108 మాల ఎవరెడీగా ఉండాలి, బాబా సమానంగా ఉండాలి. అంతమంది ఉన్నారుకదా తయారుగా? మొదటి లైన్‌వారు 108 మంది లిస్టును తయారు చెయ్యగలరు కదా? వీలవుతుందో లేదో చెప్పండి! సాకారంలో బ్రహ్మా ఉన్నప్పుడు ఎన్నోసార్లు ప్రయత్నించారు కానీ ఫైనల్ అవ్వలేదు, కానీ ఇప్పుడైతే 75 సంవత్సరాలు పూర్తయ్యాయి, మరి ఈ 75 సంవత్సరాల జూబ్లీలో ఏదో ఒక నవీనత చేస్తారు కదా! నవీనత ఏమి చెయ్యండంటే ప్రతి ఒక్కరూ స్వయాన్ని 108 మాలలో పూసగా తయారు చేసుకోవాలి, 108 మాల తయారైంది అని లెక్కకు రావాలి. ఎందుకంటే ముందు రాజ్యాధికారులు తయారైతే తర్వాత రాజ్య సంపర్కంలోకి వచ్చేవారు అవుతారు. వారికి కూడా స్థానం కావాలి కదా! బాప్‌దాదా చెప్పదల్చుకున్న సారమేమిటంటే ప్రతి ఒక్కరూ స్వ కోసం తీవ్ర పురుషార్థం చేసి నేను బాబా సమానంగా అవ్వాల్సిందే అన్న దృఢ సంకల్పాన్ని చెయ్యాలి ఎందుకంటే పరివర్తన అకస్మాత్తుగా జరుగనుంది అని బాప్‌దాదా ముందుగానే వినిపించి ఉన్నారు. అంతకు ముందే కనీసం నిమిత్తమైన వారు, జోన్ హెడ్స్, సెంటర్ ఇన్‌ఛార్జులు, వారితోపాటు ఉన్న సమీప పాండవులు, సెంటర్ హెడ్ అవ్వకపోయినాకానీ ఏదో ఒక విశేష కార్యానికి నిమిత్తమై విశేష ఆత్మలుగా చూడబడుతున్నారో, అటువంటి పాండవులు కూడా ఇప్పుడు తీవ్ర పురుషార్థం చేసి స్వ పరివర్తన దృశ్యాన్ని బాహ్య స్టేజి మీదకు తీసుకురావాలి. ఇందుకు ఎవరెడీగా ఉన్నారా? ఈ కార్యమైతే చెయ్యవలసిందే, స్వయాన్ని బాబా సమానంగా, బ్రహ్మా బాబా సమానంగా ఫాలో ఫాదర్ చెయ్యవలసిందే, చెయ్యవలసిందే కదా? అలా భావించేవారు చేతులెత్తండి. చేతులైతే ఎంతగా ఎత్తుతారంటే సంతోషపరిచేస్తారు. మంచిగా చేస్తారు. కానీ చేతితో పాటు దృఢ సంకల్పాన్ని కూడా చెయ్యండి. దృఢత్వము అనే శక్తి ఎంతో సహయోగాన్ని ఇస్తుంది.

బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేతులెత్తడంలో అందరూ తెలివైనవారే కానీ ఇప్పుడు దృఢత్వాన్ని ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. పిల్లలు తెలివైనవారు కదా, దృఢత్వంతో ఉంటారు కూడా కానీ ఆ దృఢత్వము భిన్న భిన్న రూపాలలోకి మారిపోతూ ఉంటుంది. ఇలా అయింది, ఇలా జరిగింది, ఇలా అయ్యుండకపోతే అలా జరిగేది కాదు. ఇటువంటి సాకులలో చాలా తెలివైనవారు. మరి ఇప్పుడు బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారు? ఇప్పుడు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా అవ్వాలి. మనసా వాచ కర్మణ, సంబంధ సంపర్కంలో మిమ్మల్ని ఎవ్వరు చూసినాకానీ, ఎవరు కలిసినా కానీ వాహ్ పరివర్తన వాహ్! అని అనాలి. నిమిత్తమైన పిల్లలను చూసి బాప్‌దాదాకు కూడా సంతోషంగా అనిపిస్తుంది మరియు మిలనంలో కూడా చాలా సంతోషంగా అనిపిస్తుంది.

మరి ఈరోజు ఏ సంకల్పం చేసారు? అవ్వాల్సిందే. బ్రహ్మా బాబా సమానంగా అవ్వాల్సిందే. అవ్వాలి కాదు, అవ్వాల్సిందే. ఎటువంటి విషయాలు వచ్చినాకానీ, విషయాలను కాక బాబాను ముందు పెట్టుకోండి. దూరంగా కూర్చున్న పిల్లలు, దగ్గరగా

కూర్చున్న పిల్లలు అందరినీ చూసి బాప్‌దాదా ఎంతో సంతోషిస్తున్నారు. పిల్లలందరూ ప్లాన్లు చాలా బాగా తయారు చేస్తారు, అమృతవేళ చాలా మధురమైన మాటలు మాట్లాడుతారు అందరూ. మెజారిటీ అందరూ ఎంత తియ్యగా మాట్లాడుతారంటే బాబా కూడా ఆ మాటలకు బలిహారమైపోతారు. కానీ తర్వాత ఏమి జరుగుతుందో తెలుసా? కర్మ క్షేత్రంలోకి వచ్చినప్పుడు, సంబంధాలలోకి వచ్చినప్పుడు, సేవలో వచ్చినప్పుడు వచ్చే విషయాలను చూసి కొద్దికొద్దిగా మారిపోతారు. అమృతవేళలో ఉన్న ఉల్లాస ఉత్సాహాలు కర్మ చేస్తున్నప్పుడు, సంబంధంలోకి వస్తున్నప్పుడు కొద్దికొద్దిగా మారిపోతాయి.

ఇప్పుడు బాప్‌దాదా ఒక కార్యాన్ని ఇస్తారు, చెయ్యడానికి తయారుగా ఉన్నారా! తల ఊపండి. చేతులెత్తండి. బాప్‌దాదా సంకల్పమేమిటంటే, ఒక్క నెల స్వయాన్ని దృఢ సంకల్పం ఆధారంతో బాబా సమాన స్థితిలో స్థితి చేసుకోగలరా? ఒక్క నెల, వీలవుతుందా? లేక ఎక్కువ సమయమా? ఒక్క నెల దృఢత్వంతో, దృఢత్వాన్ని తోడుగా పెట్టుకుని బాబాను సదా ముందు పెట్టుకోవాలి, బ్రహ్మా బాబాను నయనాలలో ఇముడ్చుకోవాలి మరియు బ్రహ్మా బాబా ఏమి చేసారో మనసా వాచ కర్మణ అదే చెయ్యాలి. ప్రాక్టికల్‌గా బ్రహ్మాను చూడకపోయినా కానీ నాలెజ్ అయితే ఉంది కదా. ఏ కర్మ అయినా చేసేముందు ఇలా పరిశీలించుకోండి, బ్రహ్మా బాబాకు ఇటువంటి సంకల్పం ఉన్నదా, ఇటువంటి మాటలు ఉన్నాయా, ఇటువంటి కర్మలు ఉన్నాయా, ఇటువంటి సంబంధాలు ఉన్నాయా, ఇటువంటి సంపర్కం ఉన్నదా? ముందు ఆలోచించండి తర్వాత చెయ్యండి. వీలవుతుందా? ఇందులో చేతులెత్తండి. చేతులు పెద్దగా ఎత్తండి. మాతలు చేతులను పెద్దగా ఎత్తండి. ఇక్కడ వ్యాయామం చేస్తారు కదా, చేతులు పెద్దగా ఎత్తండి. ముందున్న వారు కూడా ఎత్తుతారు కదా? మధువనం వారందరూ ఇందులో నంబర్‌వన్ రావాలి. ముందు మధువనంవారు కూర్చుని ఉన్నారు కదా. మధువనం అంటే కేవలం శాంతివన్ కాదు. ఒక నెల నిర్విఘ్నము, ప్రతి సెంటరు కూడా నిర్విఘ్నము. గుజరాత్ టీచర్లు చేతులెత్తండి. గుజరాత్ టీచర్లు ఇది వీలవుతుందని భావిస్తున్నారా, చేతులు పెద్దగా ఎత్తండి. ఇలా ఇలా అనకండి, చేతులు పెద్దగా ఎత్తండి. వీలవుతుందా? అచ్ఛా. శాంతివన్ నివాసులు చేతులెత్తండి. కొద్దిమంది ఉన్నారు.ఎవరైతే కూర్చుని ఉన్నారో, వెనుక కూడా ఉన్నారు, మధువనంలోని 4-5 స్థానాలవారందరూ చేస్తారా? చేస్తారా, చేతులెత్తండి? మధువనంవారు రెండు చేతులెత్తండి. గుజరాత్‌వారు జిజ్ఞాసువులు, నిమిత్త టీచర్లు మరియు నిమిత్త సోదరులు అందరూ చేతులెత్తండి, చేస్తారా? చేతులు పెద్దగా ఎత్తండి. వెనుక ఉన్నవారి చేతులు కనిపించడం లేదు. అచ్ఛా, గుజరాత్‌వారు లేవండి. గుజరాత్‌వారు చాలామంది వచ్చారు. సగం హాలు గుజరాత్ వారే. (గుజరాత్‌వారు 15 వేలమంది, ఇతరులు 3 వేల మంది ఉన్నారు). గుజరాత్‌వారికి బాప్‌దాదా మరియు పరివారము తరపునుండి చాలా-చాలా అభినందనలు, అభినందనలు. ఇప్పుడు ఎలా అయితే చప్పట్లు కొట్టారో, అలాగే ఒక నెల తర్వాత రిజల్టులో గుజరాత్ నంబర్‌వన్ వస్తుందా! మంచిది. సంఖ్య చాలా మంచిగా ఉంది. పిల్లలకు బాబాపై, మధువనంపై మనస్ఫూర్తిగా ప్రేమ ఉన్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చాలా మంచిది, ఇప్పుడు గుజరాత్ అద్భుతాన్ని చేసి చూపించండి. ఈ ఒక్క నెల రిజల్టులో నంబర్‌వన్ వచ్చి చూపించండి. అసలైతే అందరూ నంబర్‌వన్ రావాలి. మధువనంవారు నంబర్‌వన్ వస్తారు కదా, చేతులెత్తండి. ఏమి జరిగినాకానీ, ఎటువంటి పరిస్థితులు వచ్చినాకానీ, పరిస్థితులు వస్తాయి, మాయ వింటుంది కదా, కనుక మాయ తన రూపాన్ని చూపిస్తుంది కానీ మాయ పని రావడము మరియు మీ పని విజయాన్ని పొందడము. ఇలా జరిగిపోయింది, అలా జరిగింది, ఇలా చెయ్యకూడదు అని అనకండి. వస్తాయి, జరుగుతాయి, ఇదైతే బాప్‌దాదా ముందుగానే చెప్పేస్తున్నారు ఎందుకంటే మాయ వింటుంది కదా, అది చాలా తెలివైనది, కానీ మీరు? మాయ ఎంత తెలివైనదైనా కానీ మీరైతే సర్వశక్తిమంతుని సహవాసులు, మాయ ఏమి చెయ్యగలుగుతుంది?

టి.వి.లో కూడా చూస్తుండటం బాప్‌దాదా చూస్తున్నారు. మరి అందరూ నంబర్‌వన్ తీసుకోవాలి. ఎవ్వరూ టూ నంబర్ (రెండవ నంబర్) కాదు, వన్ నంబర్. అచ్ఛా.

**సేవ టర్న్ గుజరాత్‌ది:-** గుజరాత్‌వారు చాలా సమీపంగా ఉన్నారు కదా, అందరికన్నా సమీపంగా ఎవరున్నారు? గుజరాత్‌యే సమీపంగా ఉంది. పురుషార్థ లక్ష్యాన్ని ఇదే పెట్టుకోండి - మేము రాజ్యానికి అధికారులుగా, పరివారానికి సమీపంగా రావలసిందే. పురుషార్థము ఏమిటి? బాబాను ఫాలో చెయ్యడము. దృఢత్వాన్ని మర్చిపోవద్దు. ఎక్కడ దృఢత్వము ఉంటుందో అక్కడ సఫలత ఉంటుంది. గుజరాత్ అంటే బాప్‌దాదాకు కూడా ప్రియమే. ఒక విశేషత కారణంగా బాప్‌దాదాకు ఇష్టము, ఎప్పుడు ఏ సమయంలో పిలిచినాకానీ, ఆవశ్యకత ఉన్నప్పుడు గుజరాత్ హాజరు అవుతుంది. సమీపంగా ఉన్నందుకు లాభాన్ని పొందుతున్నారు. అలాగే సదా బాబాను ఫాలో చేసేవారిగా సమీపంగా ఉండండి. బాబా చేసింది మీరూ చేస్తూ ఉండండి. ఫాలో ఫాదర్. అచ్ఛా.

**నాలుగు వింగ్స్ వచ్చాయి:-** (సమాజ సేవ, మహిళ, అడ్మినిస్ట్రేటర్, యూథ్) ఏ వర్గం వారైతే వచ్చారో వారి రిజల్టు బాప్‌దాదా వద్దకు వస్తుంది. బాప్‌దాదా ఏమి చూసారంటే వర్గీకరణ రూపంలో సేవ ఆరంభమైనప్పటి నుండి నలువైపుల సేవ వృద్ధిని పొందింది ఎందుకంటే ప్రతి వర్గంవారు మా వర్గంలో ఏదైనా నవీనతను తీసుకురావాలి, దానిద్వారా సమాచారం అందరికీ అందాలి అని భావిస్తారు. బాధ్యత ఉన్న కారణంగా, ప్రతి ఒక్కరికీ వేర్వేరు వర్గాలు ఉన్న కారణంగా సేవ ఛాన్స్ మంచిగా లభిస్తుంది. బాప్‌దాదా ప్రతి ఒక్కరి పేరైతే తీసుకోవడం లేదు కానీ నాలుగు వర్గాలకు చెప్తున్నారు. సేవ జరుగుతుంది,

బాగా చేస్తున్నారు, నా బాధ్యత అని కూడా అనుకుంటున్నారు కానీ బాప్‌దాదా ముందుకూడా చెప్పి ఉన్నారు, ప్రతి వర్గంవారు ఏ విశేష ఆత్మలనైతే తయారు చేసారో, ప్రతి వర్గంనుండి తయారయ్యారు, ఇది బాప్‌దాదాకు తెలుసు కానీ వారందరి మీటింగ్‌ను ఒకసారి ఏర్పాటు చెయ్యండి. ఎలా అయితే ప్రతి జోన్‌లో కొందరు విశేష ఆత్మలు తయారయ్యారో, వారినుండి విశేషంగా కొంతమందిని ఎంచుకుని, ప్రతి వర్గం నుండి 10-15-20మందిని ఎంచుకుని వారి ప్రోగ్రాముని ఇక్కడ ఆబూలో ఏర్పాటు చెయ్యండి. అప్పుడు సేవ రిజల్టు ఏమిటో దృష్టికి వస్తుంది, అలాగే వారు కూడా సంగఠనను చూసి ఉల్లాస ఉత్సాహాలలోకి వస్తారు. ఈ వర్గంనుండి వీరు వస్తున్నారు, వీరు వస్తున్నారు, అని ఒకరినొకరు చూసుకుని ఉత్సాహంలోకి వస్తారు. ఇప్పుడు ఈ ప్రోగ్రాముని చెయ్యండి. అందరినుండి 15-20మంది ఉండాలి. వారికోసం వారికి తగ్గ కార్యక్రమం ఉండాలి, వారందరినీ ఒక చోటకు పిలవండి. ఇది మంచిగా అనిపిస్తుంది ఎందుకంటే బాప్‌దాదా వారిని ఇప్పుడు అనుభవం ఆధారంగా స్పీకర్‌గా చేయాలనుకుంటున్నారు. మీరు భాషణ చేసాక, ఇటువంటి అనుభవి ఆత్మలు తమ అనుభవాలను వినిపిస్తే ప్రభావం ఉంటుంది. ఇప్పుడు ఈ సేవను చెయ్యండి. ఏ వర్గంవారైతే మంచిమంచి నిమిత్తమైన ఆత్మలు పొందిన లాభాలను తెలియజేసే పుస్తకాన్ని అచ్చు వేసారో వారు చేతులెత్తండి. తమ తమ వర్గంలోని మంచి మంచి అనుభవజ్ఞుల అనుభవాల పుస్తకాన్ని అచ్చు వేసి ఉంటే చేతులెత్తండి. ఎవ్వరూ అచ్చు వేయలేదా? (యూత్ మరియు ఎడ్యుకేషన్‌వారిది అచ్చు అయ్యాయి) అందరిదీ అచ్చు అవ్వాలి ఎందుకంటే ఎవరైనా వస్తే లైబ్రరీలో ఇటువంటి పుస్తకాలు ఉంటే ఎవరైనా ఫ్రీ అయ్యి చదవగలుగుతారు. ప్రతి వర్గం గురించి చదివినప్పుడు ప్రభావం పడుతుంది. కర్మ చేస్తూ, డ్యూటీ చేస్తూ ఏమీ చెయ్యలేము అని కొందరు అనుకుంటారు, అటువంటి వారికి ఉల్లాస ఉత్సాహాలను ఇచ్చే విధంగా వీరి అనుభవాలు ఉంటాయి. వీరే తయారైనప్పుడు నేను కూడా తయారవుతాను అని అనుకుంటారు. కావున ఇటువంటి పుస్తకాన్ని తయారు చెయ్యండి మరియు తమ తమ సెంటర్లలో, లైబ్రరీలలో ఉంచండి. ఇప్పుడు ఈ పని చెయ్యండి. ఇకపోతే సమాజ సేవ వారి మీటింగ్ ఏదైతే జరిగిందో అది విన్నాము, సందేశి చదివారు, బాప్‌దాదా విన్నారు. యువ వర్గ సమాచారాన్ని కూడా విన్నాము. ఏదైతే ఆలోచించారో అది బాప్‌దాదా విన్నారు మరియు మంచిగా ఉన్నాయి. ఏదో ఒక కార్యక్రమాన్ని ఒక దాని తర్వాత మరొకటి చేస్తూ ఉండండి. ప్రతి వర్గం వారు చెయ్యాలి. యువ చేస్తుంది, ఎడ్యుకేషన్ కూడా చేస్తుంది. మిగతా వారు కూడా చేస్తూ ఉండవచ్చు కానీ వీరు కొంచెం ఎక్కువ చేస్తున్నారు. సమాజ సేవ వారి సమాచారాన్ని సందేశి చదివి వినిపించారు, ఆలోచించిన ప్లాను చాలా బాగుంది. బాప్‌దాదాకు వర్గ సేవ చాలా బాగా నచ్చుతుంది కావున చేస్తూ వెళ్ళండి. మా వరకు సందేశం రాలేదు అనే విధంగా ఏ వర్గంవారు కూడా ఉండిపోకూడదు. ఏ వర్గమైనా అలా మిగిలి ఉంటే ఆ వర్గ సేవను కూడా చెయ్యాలి. ఎందుకంటే ఈ రోజుల్లో అందరూ తమ పనులలో, సమస్యలలో బిజీ అయిపోతున్నారు. మరి వారిని మేల్కొల్పాలి కదా. బాబా వచ్చారు కానీ పిల్లలకు తెలియలేదు అని ఫిర్యాదు వస్తుంది కదా కావున సందేశాన్ని ఇవ్వడం మీ పని, ఫిర్యాదు రాకూడదు. మీ వీధిలో కూడా. వినడంలేదు అని అనకండి, అందరికీ సందేశాన్ని తప్పక ఇవ్వాలి. ఎవ్వరూ ఫిర్యాదు చెయ్యకూడదు. మీకు తెలుసు కదా, ఆరంభంలో పిల్లలు సేవకు వెళ్ళినప్పుడు, బ్రహ్మాకుమారీలను తెల్లని చీరలలో చూసి వారు తలుపులు మూసివేసేవారు, దూరంనుండే చూసి మూసివేసేవారు. తెల్ల చీర గృహస్థులకు మంచిగా అనిపించదు, అందుకని పిల్లలు సేవను ఎలా ఆరంభించారు? వారి పోస్టు బాక్సులలో వేసి వచ్చేవారు. ఎందుకంటే పోస్ట్ తీసి చూసినప్పుడు సందేశము లభిస్తుంది కదా. మొదట్లో సేవ ఆరంభమైనప్పుడు చాలా శ్రమపడవలసి వచ్చింది. ఇప్పుడైతే చాలా మంచిగా ఉంది, సహజంగా ఉంది. ఇప్పుడైతే బ్రహ్మాకుమారీలు చేసినంత బాగా కార్యక్రమాన్ని మరెవ్వరూ చెయ్యలేరు అని అంటున్నారు. ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. మీరే చేసారు కదా. వర్గాలు వీధి వీధిలో, స్థానస్థానాలలో చేసాయి, కావున బాప్‌దాదా అన్ని వర్గాలవారికి పదమా పదమ రెట్లు అభినందనలు తెలుపుతున్నారు. మరింత వేగవంతం చెయ్యండి. అన్ని వర్గాల వారికి చాలా చాలా అభినందనలు.

(మధువనంలో జరిగిన ప్లాటినమ్ జూబ్లీకి 325 మంది మహామండలేశ్వరులు వచ్చారు, వారి సమ్మేళన చాలా బాగా జరిగింది. నేపాల్, కాన్పూర్, లక్నోలో కూడా చాలా మంచి కార్యక్రమాలు జరిగాయి) నేపాల్‌లో కూడా ఎంతటి భావన కలిగిన వారిని బాప్‌దాదా చూసారంటే సోదరీలను విడిచిపెట్టనే పెట్టరు. ఇప్పుడు ఇంత ప్రభావము ఉంది. ఇప్పుడు బాప్‌దాదా ఏమి చూసారంటే, పిల్లలు, నేపాల్ వారు కావచ్చు, విదేశాలవారు కావచ్చు, దేశము వారు కావచ్చు, అన్ని స్థానాలలో ఉన్న నిమిత్త సేవాధారులు సేవను బాగా వ్యాప్తి చేసారు, ఏ స్థానంలోకూడా సేవ తక్కువగా లేదు, సేవ విస్తారంలోకి వచ్చేసింది. సేవ యొక్క విస్తారం బాగా జరిగింది. ఇందుకు బాప్‌దాదా దేశవిదేశాలలోని అందరికీ చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. కానీ విశేషంగా, బాప్‌దాదా తీవ్ర పురుషార్థీ పిల్లల సంఖ్యను చూడాలనుకుంటున్నారు, దీనిపై కొద్దిగా టీచర్లు మరియు నిమిత్తమై ఉన్న తోటి సోదరీలు, కొద్దిగా అటెన్షన్ ఇవ్వండి అప్పుడు వృద్ధి జరుగుతుంది. ఉన్నారు, ప్రతి సెంటరులోనూ తయారయ్యారు కానీ ఎంతమంది తయారవ్వాలో అంతమంది ఇప్పుడింకా తయారవ్వలేదు. ఒకటి, సేవలో విశేష పురుషార్థీలు తయారవ్వాలి. రెండు, సెంటర్లు ఇప్పుడు నిర్విఘ్నంగా అవ్వాలి. ముందు బాప్‌దాదా తమ సంకల్పాన్ని వినిపించారు. మధువన్ క్రిందవారు కావచ్చు, పైనవారు కావచ్చు, నిర్విఘ్నంగా అవ్వాలి. జనక్, మధువన్ వారికి క్లాస్ చేయించండి. జనక్‌కు బాప్‌దాదా చెప్తున్నారు, నాలుగు స్థానాలవారిని ఒకచోట చేర్చి ఒక్క నెల గురించి ఏదైతే బాప్‌దాదా చేతులెత్తించారో అందులో మరింత పక్కా చేయించండి.

అందరూ తమ మనసులో ఉన్నదంతా బయట పెట్టండి. బయట పెట్టడం తక్కువ ఉంటుంది, మనసులో ఎక్కువ ఉంచుకుంటారు. మధువనం ఎలా ఉండాలంటే ఒక అద్దంలో ఫరిశ్తాలంతా ఉన్నట్లుగా ఉండాలి. మీరు తయారు చెయ్యండి తర్వాత బాప్‌దాదా మధువనంవారి రిజల్టును చూడటానికి వస్తారు ఎందుకంటే మధువన వైబ్రేషన్లు ఎంతగా పావర్‌ఫుల్‌గా ఉండాలంటే వచ్చిన వి.ఐ.పీ కానీ సాధారణమైన వారుకానీ, వారికెలా అనిపించాలంటే మేము ఎక్కడము చేరుకున్నాము! ఇలా ఎక్కడా చూడలేదు అని అనిపించాలి. పూర్తిగా వాతావరణంలో అలౌకికత, అతీత భావన కనిపించాలి. అలాగే అన్ని సెంటర్లు, జోన్‌వారు కూడా ఇప్పటి వరకు ఒక్కరు కూడా మా జోన్ నిర్విఘ్నంగా అయ్యింది అన్న రిజల్టును ఇవ్వలేదు. బాప్‌దాదా ముందే చెప్పి ఉన్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క జోన్ కూడా సమాచారము ఇవ్వలేదు. ఎందుకంటే సమయపు గతి వేగంగా ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. కావున పిల్లల పురుషార్థపు గతి కూడా ఫాస్ట్‌గా ఉండాలి. అచ్ఛా.

(మధువనంలో జరిగిన సాధు సమ్మేళన గురించిన సమాచారాన్ని బాప్‌దాదాకు వినిపించారు) ఇప్పుడు ఏ ఏ సెంటర్ల నుండైతే వచ్చారో వారిని పలకరిస్తున్నారా? కనెక్షన్ ఉంది కదా? ప్రతి సెంటర్‌కు వారు కనెక్షన్‌లోకి వచ్చారు కదా? ఎందుకంటే సెంటరువారు కూడా వారిని కనెక్షన్‌లోకి తీసుకురావాలి. మంచిగా చేసారు.

**క్యాడ్ గ్రూప్:-** బాగుంది, వీరందరూ వైద్యం చేయించుకుని నయం చేసుకున్నారు. ఎవరైతే ఈ వైద్యం ద్వారా గుండెను మంచిగా చేసుకున్నారో వారు చేతులెత్తండి. ఎంతమంది ఉన్నారు, లెక్కపెట్టండి. (150) మంచిది. ప్రాక్టికల్ కదా. ప్రాక్టికల్‌ను చూస్తే మంచిగా అనిపిస్తుంది. మరి మీరు ఇతరులకు కూడా సందేశాన్ని ఇచ్చి తమ సమానంగా తయారు చేస్తూ వెళ్ళండి ఎందుకంటే ఈరోజుల్లో గుండె సమస్యలు చాలా ఉన్నాయి. మీ ఇంటి చుట్టుప్రక్కల వారికి మీ అనుభవాన్ని వినిపించండి. మంచిది. అభినందనలు. మందులనుండి దూరమయ్యారు. ముక్తి పొందారు, జీవన్ముక్తి కూడా లభించింది. డబుల్ ప్రాప్తి జరిగింది ఇందుకు అభినందనలు, అభినందనలు. అచ్ఛా. మంచి సేవ చేసారు. ప్రాక్టికల్ ఉదాహరణ ఉండటమే సేవకు రిజల్టు.

**325 మంది డబుల్ విదేశీ సోదరసోదరీలు వచ్చారు:-** (వజీహా సోదరితో) వీరు కూడా వచ్చారు. అద్భుతం. పుట్టగానే చాలా స్నేహి, సహయోగి, సర్వీసబుల్‌గా అయ్యారు. గత జన్మ కారణంగా కష్టం వచ్చింది కానీ బాప్‌దాదా మీకు సేవ, సహయోగము మరియు నిర్మాణత యొక్క సర్టిఫికేట్‌ను ఇస్తున్నారు.

మంచిది, విదేశీయుల ఒక్క విషయము బాప్‌దాదాకు చాలా బాగా నచ్చుతుంది. వీరు డబుల్ భాగ్యాన్ని ఒక్కసారే తయారు చేసుకుంటారు. తమ మీటింగ్స్ కూడా చేసుకుంటారు, బాప్‌దాదాను కూడా కలుస్తారు. అంతేకాక దేశ సేవలో కూడా తోడుగా నిలుస్తారు. ఈ విధానము ఏదైతే తయారు చేసారో ఇది బాప్‌దాదాకు చాలా బాగా నచ్చుతుంది ఎందుకంటే మధువనంలో కలుకున్నంతగా మరెక్కడా వీలవ్వదు. ప్రతి టర్న్‌లో కూడా వస్తారు కానీ ఇచ్చిపుచ్చుకోవలసినదంతా మధువన వాతావరణంలో చేస్తారు, ప్రతి సంవత్సరం చేస్తారు. ఈ విధి బాప్‌దాదాకు నచ్చింది మరియు పరివారాన్ని కూడా కలుస్తారు. చాలా మంచిది. బాప్‌దాదా ఏమి చూసారంటే ఇప్పుడు విదేశాలలో, మీ చుట్టుప్రక్కల ఉన్న ఏ చిన్న స్థానము కూడా మిగలకూడదు అని బాప్‌దాదా ఏదైతే చెప్పారో, ఇందుకు రిజల్టుగా ఇప్పుడు చిన్న చిన్న స్థానాలలో కూడా చుట్టు ప్రక్కల వృద్ధి జరుగుతుంది. అందుకే బాప్‌దాదా సేవకు అభినందనలు తెలుపుతున్నారు. నిర్విఘ్నంగా అయ్యేందుకు పరస్పరంలో ఏదైతే ఆత్మిక సంభాషణ చేసుకున్నారో అది కూడా బాగుంది. ఇప్పుడు జయంతి బిడ్డ పని ఏమిటంటే ప్రతి నెల ప్రతి సెంటరు రిజల్టును అడుగుతూ ఉండాలి, మధువనంలో ఏ రిఫ్రెష్‌మెంట్ పొందారో అది స్థిరంగా ఉన్నదా లేక ఏదైనా పరీక్ష వచ్చిందా? ఇందుకు మీరు ఎవరి తోడునైనా తీసుకోండి. చేస్తూ ఉండండి. ఒక్కొక్క సెంటరును అడగండి. ఎక్కడైతే కొంత జరుగుతూ ఉందో అక్కడ అడగకుండా ఉండటం కాదు, ఎక్కడ జరగకుండా ఉందో వారినుండి కూడా తీసుకోండి. ఎందుకంటే దూరంగా ఉంటారు కదా. అటెన్షన్ ఉంది. అటెన్షన్ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు కానీ ఇంకొంచెం పెంచండి. అచ్ఛా, విదేశీయులందరూ ఎగిరే పక్షుల్లా ఎగురుతూ ఉంటారా! ఫరిశ్తాగా అయ్యి ఈ ప్రపంచంలో ఉంటూ కూడా ఫరిశ్తా లోకంలో ఎగురుతూ ఉంటారా! పురుషార్థంలో నంబర్‌వన్‌గా ఉన్నారు అటెన్షన్ పెట్టినప్పుడు పరివర్తన జరుగుతుంది. వృద్ధి కూడా మంచిగా అవుతుంది, పురుషార్థంలో కూడా అటెన్షన్ పెడ్తారు, కొద్ది కొద్దిగా జరుగుతుంది కూడా. జనక్ అటెన్షన్ విదేశాలవైపు మంచిగా ఉండటాన్ని బాబా చూసారు. మధువనంలో ఉంటూ కూడా విదేశీ సేవలో లోటు రానివ్వడం లేదు. ఇందుకు అభినందనలు. వీరు ఇక్కడ ఉండే విదేశాలలో చేయగలిగినట్లుగా, ప్రతి జోన్ ఇన్‌ఛార్జ్ కూడా తమ జోన్‌ను సంభాళిస్తూ ఉంటారు. ప్రతి సెంటరు యొక్క రికార్డును అడిగి తెలుసుకోవడం ద్వారా ఎలా ఉన్నారు అని తెలుస్తుంది. జోన్‌వారు కనీసం నెలకు రెండు సార్లు తమ సేవాకేంద్రాల గురించి అడిగి తెలుసుకోవాలి. ఇందుకు ఎవరినైనా తమకు తోడుగా పెట్టుకోండి. ఒకరిద్దరు చెయ్యలేరు కానీ తమకు తోడుగా కొందరిని పెట్టుకున్నప్పుడు వారు మీకు రిపోర్టును ఇస్తూ ఉంటారు. ఇప్పుడు సున్నితమైన సమయం రానుంది కావున అటెన్షన్ కొంచెం ఎక్కువ అవసరము. అచ్ఛా. విదేశీయులకు బాప్‌దాదా హృదయపూర్వక అభినందనలు మరియు పురుషార్థంలో ఎక్కే కళలో ఉన్నందుకు అభినందనలు. అచ్ఛా.

ఇప్పుడు బాప్‌దాదా దూరంగా ఉన్నవారిని కూడా ఎదురుగా చూస్తున్నారు. బాప్‌దాదా పిల్లలందరికీ 75 సంవత్సరాల జూబ్లీ కోసం, పురుషార్థం చేసి జూబ్లీ వరకు తీసుకువచ్చారు ఇందుకు చాలా చాలా అభినందనలు తెలుపుతున్నారు. ఇందులో ప్రతి ఒక్కరి సహయోగము ఉంది, వెనుక వచ్చినా, ముందు వచ్చినా కానీ అందరి సహయోగముతో ఇక్కడివరకు చేరుకున్నారు. అనేక స్థానాలలో జరుగుతున్న కార్యక్రమాల సఫలతను చూసి, సేవ సఫలతకు కూడా బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. బాప్‌దాదా పిల్లలందరికీ ఒకే ఒక్క శ్రేష్ఠ సంకల్పాన్ని వినిపించాలనుకుంటున్నారు, ఇప్పుడు స్వయం కూడా నిర్విఘ్నంగా అయ్యి తమ తోటివారిని, మీ సంబంధంలోకి వచ్చేవారిని కూడా నిర్విఘ్నులుగా చెయ్యండి. సమయాన్ని సమీపంగా తీసుకురండి. పిల్లల దుఃఖము, అశాంతిని బాప్‌దాదా చూడలేరు. ఇప్పుడు మీ రాజ్యాన్ని త్వరత్వరగా ఈ ధరణిపైకి తీసుకురండి. బాప్‌దాదాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారే, లాస్ట్ నంబరులో ఉండే పిల్లవాడు కూడా ప్రియమే ఎందుకంటే బలహీనంగా ఉన్నాడు కదా. బలహీనంగా ఉన్నవారిపై ఎక్కువ దయ కలుగుతుంది. మీరందరూ ఎటువంటి స్థితి వారైనా, ఎటువంటి స్వభావం ఉన్నవారైనా కానీ నా వారే. బాబా నా వారు, పరివారము నాది అని అన్నప్పుడు వారిలోని స్వభావ సంస్కారాలను చూడకుండా వారికి ఇంకా సహకారాన్ని అందించండి, సద్భావన ఉంచండి, శుభ భావన ఇవ్వండి. అచ్ఛా, ఎదురుగా ఉన్న పిల్లలకు, దూరంగా కూర్చుని చూస్తున్న పిల్లలకు బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరినీ తమ ఎదురుగా చూస్తూ దృష్టి కూడా ఇస్తున్నారు మరియు అభినందనలు కూడా తెలుపుతున్నారు. అచ్ఛా.

మీ అందరికైతే ఎన్నో అభినందనలు లభించాయి కదా. అందరి అభినందనలు మీకూ లభించాయి కదా. అచ్ఛా.

**నీలు అక్కయ్య బాప్‌దాదాకు నేపాల్ సమాచారాన్ని వినిపించారు:-** ఒక్కొక్కరికి అభినందనలు తెలపండి. సేవ మంచిగా చేస్తున్నారు. తపనతో చేస్తున్నారు, అందుకు ఫలితం వస్తుంది కదా.

**మోహిని అక్కయ్యతో:-** స్వయాన్ని నడిపించుకోవడం వచ్చిందా? (మెట్లు ఎక్కలేకపోతున్నాను) ఎక్కువ నడవండి. నడవగలిగితే, నడవడం ద్వారా కాళ్ళలో శక్తి వస్తుంది. కొద్ది కొద్దిగా మెట్లు ఎక్కి చూడండి. నడిచి తర్వాత మూడు నాలుగు మెట్లు ఎక్కండి అప్పుడు మార్పు వస్తుంది.

**రుక్మిణి దాదీతో:-** ఆది రత్నాలలో ఉన్నారు మీరు, తీవ్ర పురుషార్థం ఉంది, చాలా మంచిది. ఢిల్లీ అయితే అందరి దిల్(హృదయము)లో ఉంది. ఎందుకంటే అందరూ రాజ్యం చెయ్యడానికి అక్కడికే రావాలి కదా. కావున ఢిల్లీను నిర్విఘ్నంగా చెయ్యండి, ఏ విఘ్నము ఉండకూడదు, అలా చెయ్యండి. అందరూ కలిసి ఎటువంటి కార్యక్రమం చెయ్యండంటే ఏదైనా విషయము వచ్చినాకానీ ఆ సమయంలోనే సమాప్తం అయిపోవాలి. అచ్ఛా.

**దాదీ జానకితో:-** (బాబా, మీరు చాలా మంచి మంచి విషయాలను వినిపిస్తారు) వినిపించకపోతే సంపన్నంగా ఎలా అవుతారు! ఇప్పుడు త్వరత్వరగా సంపన్నంగా అవ్వాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు.

(దాదీ జానకి ఇప్పుడు మధువనంలో ఉంటూ సేవ చేస్తారు) వీరు ఉండలేరు కూడా. కొంత సమయం ఒక స్థానంలో ఉండండి, తిరగండి కూడా, ఉండండి కూడా. కొంత సమయం ఉండండి.

**పర్‌దాదీతో:-** చూడండి, వీరి అద్భుతం ఏమిటంటే వయస్సు పెరుగుతుంది, అనారోగ్యం కూడా ఉంది కానీ ముఖము మాత్రం మారదు. ముఖములో చలాకీతనం ఉంది. మంచిది.

**డా.నిర్మల అక్కయ్యతో:-** రెండు వైపుల మంచిగా సంభాళిస్తున్నారు. వీరు సంభాళిస్తున్నట్లుగానే మీరూ సంభాళిస్తున్నారు.

**ముగ్గురు అన్నయ్యలతో:-** ఇప్పుడెలా అయితే దాదీలపై అటెన్షన్ ఉందో అలగే మీ ముగ్గురు పాండవులపై కూడా అందరి అటెన్షన్ ఉంది. ఏదో ఒక విధంగా కలిసే ప్రోగ్రామ్ చెయ్యండి. ఎక్కడున్నా ఫోన్ ద్వారా మీటింగ్ చేసుకోవచ్చు. విదేశాలవారు చేస్తారు కదా. మేము బాధ్యులము అని మీరు కూడా భావించండి. ఏ విషయమైనా, ఫోన్ ద్వారా మీటింగ్ చేసుకుని నిర్ణయాన్ని ఇవ్వండి. ఎక్కువ సమయం పట్టద్దు. త్వరత్వరగా చేసినట్లయితే నిర్విఘ్నంగా అవుతూ ఉంటుంది. సరేనా. (రమేష్ అన్నయ్యతో) ఆరోగ్యం మంచిగా ఉందా? మంచిది, బాధ్యత కిరీటమును బాప్‌దాదా మరియు పరివారము ఇచ్చారు. చేస్తున్నారు కూడా కానీ కొంచెం త్వరత్వరగా పరస్పరంలో కలుసుకుని అభిప్రాయాలను పంచుకోండి. ఇక్కడకు వచ్చినప్పుడు కూర్చుంటారు కదా. అక్కడ ఉన్నప్పుడు కూడా ఫోన్ ద్వారా చెయ్యవచ్చు. విదేశాలవారు చేస్తారు కదా. అంటే, ఏ సమస్య వచ్చినా దానిని త్వరగా పరిష్కరించండి. పొడిగించవద్దు. ఇది వస్తే చేస్తాము అని అనుకోవద్దు, చేసి పూర్తి చేసేయండి.

(దాదీ జానకి ఇప్పుడు మధువనంలో ఉంటారు, అవసరమైతే విదేశాలకు వెళ్తారు) ఇక్కడు కూడా అక్కడక్కడ ఆవశ్యకత ఉంటుంది, ఇక్కడ కూడా ఆవశ్యకత ఉంటుంది.

**ఆశా అక్కయ్యతో:-** ఢిల్లీ మంచిగా ఉంది కదా! ఎందుకంటే ఢిల్లీకు అందరూ రాజ్యం చెయ్యడానికి రావాలి కావున ఢిల్లీ అయితే పావర్‌ఫుల్‌గా చెయ్యాలి. (ఓ.ఆర్.సి కు ప్రెసిడెంట్ వచ్చారు, ఆ ఆల్బమ్‌ను బాప్‌దాదాకు చూపించారు).

## "అమృతవేళ విశేషంగా సర్వ శక్తుల అనుభవీ స్వరూపులుగా అయ్యి యోగ శక్తిని వాయుమండలంలో వ్యాపింపజేయండి. మనసును సదా బిజీగా ఉంచండి, సమయపు పిలుపు - తీవ్ర పురుషార్థీ భవ"

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల మస్తకంపై మెరుస్తున్న భాగ్య సితారలను చూస్తున్నారు. ఒకటి-జన్మ, రెండు-సంబంధము మరియు మూడవ భాగ్యము-ప్రాప్తులు. మూడు భాగ్యములను చూసి హర్షిస్తున్నారు. జన్మలోని భాగ్యమైతే మీకు తెలుసు. మీ అందరికీ ఈ దివ్య జన్మ, బ్రాహ్మణ జన్మను ఇచ్చినది స్వయంగా భాగ్యవిధాత. మరి ఇది ఎంత పెద్ద భాగ్యమో ఆలోచించండి! దీనితోపాటు సంబంధము, దీని విశేషత తెలుసు కదా. మూడు సంబంధాలు-తండ్రి, శిక్షకుడు, సద్గురువు. మూడు సంబంధాలూ ఒక్క బాబాతోటే ఉన్నాయి. ప్రాప్తుల గురించి కూడా మీకు తెలుసు. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ ప్రాప్తులు సర్వమూ ఉంటాయి మరియు అనంతముగా ఉంటాయి. ఒక్కరిలోనే మూడు సంబంధాలు. జీవితంలో ఈ మూడు సంబంధాలు అవసరము. కానీ ప్రపంచం వారి ప్రతి సంబంధము వేర్వేరు వ్యక్తులతో ఉంటుంది కానీ మీ మూడు సంబంధాలు ఒక్కరితోటే ఉన్నాయి. ఒక్కరితోటే మూడు సంబంధాలూ ఉన్న కారణంగా స్మృతి కూడా, అనుభవం కూడా సహజంగా జరుగుతాయి. అందరూ మూడు సంబంధాలలో అనుభవీగా ఉన్నారు కదా! తండ్రి ద్వారా ఏమి లభిస్తుంది? వారసత్వము. వారసత్వము కూడా ఎంత ఉన్నతమైనది లభిస్తుంది, అంతేకాక ఈ వారసత్వము ఎంత సమయము వరకు ఉంటుంది! ఎందుకంటే ఈ వారసత్వము పరమాత్మ తండ్రి ద్వారా లభిస్తుంది. రెండవ సంబంధము శిక్షకుడు. శిక్షణను సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ (ఆదాయానికి ఆధారము) అని అంటారు. మరి మీ అందరికీ శిక్షకుని ద్వారా ఎంతటి ఉన్నత ప్రాప్తి లభించిందో తెలుసు కదా! ఇంతటి ఉన్నత ప్రాప్తిని పరమాత్మ తండ్రి తప్ప మరెవ్వరూ ఇవ్వలేరు. విద్య ద్వారా పదవి ప్రాప్తిస్తుంది. మీ అందరికీ కూడా శ్రేష్ఠ ప్రాప్తి కలిగింది. ప్రపంచంలో అన్నిటికన్నా ఉన్నత పదవి రాజ పదవి అని అంటారు. మరి మీకు కూడా శిక్షకుని ద్వారా రాజ పదవి ప్రాప్తించింది. ఇప్పుడు కూడా స్వరాజ్యానికి రాజులు, ఎందుకని? ఆత్మ రాజయోగి అయిన కారణంగా స్వరాజ్య అధికారిగా తయారవుతుంది. స్వయంపై రాజ్యం చేస్తుంది. కర్మేంద్రియాలకు వశమవ్వదు. ఆత్మ యజమానిగా అయ్యి ఈ కర్మేంద్రియాలకు రాజుగా అవుతుంది. ఇప్పుడు స్వరాజ్యము మరియు భవిష్యత్తులో కూడా రాజ్య భాగ్యము ప్రాప్తిస్తాయి. కావున డబుల్ రాజ్యము - ఇప్పుడు కూడా మరియు భవిష్యత్తులో కూడా పదవి ప్రాప్తిస్తుంది. మూడవ సంబంధము - సద్గురువు. మూడు సంబంధాలు ప్రాప్తించాయి కదా! అవునా? తండ్రి, శిక్షకుడు మరియు మూడవది సద్గురువు. సద్గురువు రూపంలో గురువు నుండి శ్రీమతం లభిస్తుంది. ఎంతటి శ్రేష్ఠ మతం లభించింది! మరి స్వయాన్ని పరిశీలించుకోండి, సదా శ్రీమతంపై నడుస్తున్నానా లేక ఒక్కోసారి మన్మతము వైపుకు, ఒక్కోసారి పరమతము వైపుకు బుద్ధి వెళ్తుందా? పరిశీలించుకున్నారా? సద్గురువు ద్వారా సదా శ్రీమతమనే శ్రేష్ఠ మతముపైనే నడుస్తున్నాము, మన్మతము లేక పరమతము ఎప్పుడూ స్వప్నంలో కూడా రాలేదు అని భావించేవారు చేతులెత్తండి. ఎవరైతే సదా శ్రీమతంపైనే నడుస్తున్నారో, పరమతము, మన్మతము లేదో వారు చేతులెత్తండి.

చూడండి, మాతలు చేతులెత్తారు. కొద్దిమంది చేతులెత్తుతున్నారు. అప్పుడప్పుడూ వెళ్తుంది. పరమతము, మన్మతము మోసం చేస్తాయి. మరి విశేషమైన శ్రీమతము ఏమిటి? స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రినైన నన్ను గుర్తు చెయ్యండి. ఇది సహజమా, కష్టమా? అప్పుడప్పుడూ కష్టంగా అనిపిస్తుందా! కానీ బాబా ఏమి కోరుకుంటున్నారంటే సదా ఈ మూడు సంబంధాలతో పిల్లలు ప్రతి ఒక్కరూ ముమ్ముందుకు ఎగిరిపోవాలి అని. మరి బాప్‌దాదా అడుగుతున్నారు, ఎవరైతే చేతులెత్తలేదో వారు ఇప్పటినుండి మన్మతము, పరమతాన్ని త్యాగం చెయ్యగలరా? చెయ్యగలరా? వారు చేతులెత్తండి. అచ్ఛా. ఎందుకంటే బాప్‌దాదా సమయం గురించి సూచన ఇచ్చి ఉన్నారు. ఇప్పుడు ఈ సంగమ సమయము అతి విలువైనది. వర్తమాన సమయం అనుసారంగా అన్నీ అకస్మాత్తుగా జరుగనున్నాయి అని కూడా బాప్‌దాదా సూచన ఇచ్చి ఉన్నారు. కావున సదా ఎవరెడీగా అవ్వాలి కదా! కలిసి వస్తారు కదా లేక వెనుక వెనుక వస్తారా? బాప్‌దాదాతో కలిసి మన ఇంటికి వెళ్ళాలి కదా! రెడీగానే ఉన్నారు కదా! కలిసి వెళ్ళడానికి రెడీగా ఉన్నారా? ఎవరెడీ. రెడీ కూడా కాదు, ఎవరెడీ. కావున బాప్‌దాదా సమయం గురించి సూచన ఇస్తున్నారు. ఈ ఒక్క జన్మలో 21 జన్మల ప్రాలబ్ధాన్ని తయారు చేసుకోవాలి. మరి ఎంత అటెన్షన్‌ను ఉంచాలో ఆలోచించండి. బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరిపై ప్రేమ ఉంది. పిల్లలందరూ బాబాతో కలిసి కలిసి వెళ్ళాలి, కలిసి రాజ్యాధికారులుగా అవ్వాలన్నదే బాబా కోరుకుంటున్నారు.

మరి కలిసి వెళ్ళాలంటే బాబా సమానంగా సంపూర్ణంగా మరియు సంపన్నంగా అవ్వాలి కదా, అప్పుడే కలిసి వెళ్తాము కదా! ఈ సమయంలో ఈ చిన్ని జన్మలో 21 జన్మల ప్రాప్తి నిశ్చితమైనది. సంగమంలోని ఈ చిన్ని జన్మలోని ఒక్కొక్క నిమిషము ఎంత మహత్తరమైనదో ఆలోచించండి! లెక్క వేయండి, ఈ ఒక్క జన్మలో 21 జన్మల రాజ్య భాగ్యాన్ని తీసుకోవాలంటే సంగమంలోని ఒక్క నిమిషము కూడా ఎంతటి విలువైనది! ఈ విలువను తెలుసుకొని ఏం చెయ్యవలసి ఉంటుంది?

రెండు విషయాలలో అటెన్షన్ ఉంచవలసి ఉంటుందని బాప్‌దాదా ముందు కూడా వినిపించి ఉన్నారు. ఆ రెండు విషయాలు ఏమిటి? గుర్తుంది కదా! ఒకటి-సమయము, రెండు-సంకల్పము. సంకల్పము వ్యర్థంగా పోకూడదు, సమయము వ్యర్థంగా పోకూడదు. ఒక్కొక్క సెకండు సఫలమవ్వాలి. మరి చెప్పండి, ఇంతటి అటెన్షన్‌ను ఇవ్వవలసి ఉంటుంది కదా! బాప్‌దాదాకు పిల్లలందరిపై ప్రేమ ఉంటుంది. ఒక్కరు కూడా కలిసి రావడం నుండి వంచితమవ్వకూడదు అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. కలిసి ఉన్నాము, కలిసి వెళ్తాము, కలిసి రాజ్యాధికారులుగా అయ్యి సదా జీవితంలో సుఖశాంతులను అనుభవం చేసుకుంటాము. మరి చెప్పండి, కలిసి వస్తారు కదా! వస్తారా? ఉండిపోరు కదా? చూడండి, మూడు భాగ్యములు ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్నాయి. మీ మస్తకంలో ఈ మూడు భాగ్యములు కనిపిస్తున్నాయి కదా! సంగమయుగమే భాగ్యశాలి యుగము. ఎవరు ఎంత భాగ్యాన్ని తయారు చేసుకోవాలనుకుంటే అంతగా చేసుకోవచ్చు. కానీ ఇందుకు బహుకాలపు అటెన్షన్ అవసరము. కావున పిల్లలందరూ తమ తమ పురుషార్థంలో ఇప్పుడు తీవ్రతను తీసుకురండి. పురుషార్థీ కాదు. బాప్‌దాదా ఏమి చూసారంటే పురుషార్థము చేస్తున్నారు కానీ ఇప్పుడు అందరిదీ తీవ్రతతో కూడిన పురుషార్థం ఉండాలి. బాప్‌దాదా పిల్లలందరినీ బాలక్ సో మాలికులుగా చూడాలనుకుంటున్నారు. దేనికి యజమానులు? సర్వ ఖజానాలకు యజమానులు. అప్పుడప్పుడూ కొంతమంది పిల్లలు బాప్‌దాదాతో ఏమని చెప్తారంటే బాబా, మీరైతే సర్వ శక్తులను ఇచ్చారు, మేము కూడా స్వయాన్ని సర్వశక్తిమంతులుగా భావిస్తుంటాము కానీ కొంతమంది పిల్లల ఫిర్యాదు ఏమిటంటే - అప్పుడప్పుడూ ఏ సమయంలో ఏ శక్తి అవసరమో అది సమయానికి రాదు. ఇందుకు కారణము ఏమిటి? బాబా ప్రతి ఒక్కరికీ సర్వ శక్తులనూ ఇచ్చారు. ఇచ్చారా లేక కొందరికి తక్కువ, కొందరికి ఎక్కువగా ఇచ్చారా? సర్వ శక్తులు లభించాయా, చేతులెత్తండి. అందరికీ లభించాయి కానీ సమయానికి ఎందుకు ఉపయోగపడవు? ఇందుకు కారణము? కారణము మీకు తెలుసు కూడా కానీ ఆ సమయంలో మర్చిపోతారు. సర్వ శక్తుల ఖజానా పిల్లలందరికీ వారసత్వంగా లభించింది. పిల్లలందరికీ బాబా సర్వ శక్తుల వారసత్వాన్ని ఇచ్చారు. ఒకరికి తక్కువగా మరొకరికి ఎక్కువగా ఇవ్వలేదు. సర్వ శక్తులనూ ఇచ్చారు. కానీ సమయానికి ఎందుకు ఉపయోగపడటం లేదు? మీరు ఆలోచించండి, ఎవరైనా తమ స్వమానమనే సీట్‌పై ఉండకపోతే వారి ఆజ్ఞలను పాటిస్తారా? అదే విధంగా, ఏ శక్తి అయితే సమయానికి మీ వద్దకు రావడం లేదో, అందుకు కారణం మీరు 'మాస్టర్ సర్వశక్తిమంతుడను' అన్న సీట్‌పై సెట్ అయ్యి లేకపోవడమే. అందుకే సీట్‌పై లేకపోతే ఎవరూ మాట వినరు. కావున సదా మీ సీట్‌పై సెట్ అయ్యి ఉండండి. ఒకసారి వ్యర్థ ఆలోచనలు వస్తాయి, ఒకసారి టెన్షన్ కలుగుతుంది. వీటి వలననే స్వమానమనే సీట్ దూరమవుతుంది. బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ ఎన్ని స్వమానాలు ఇచ్చారు! ఎంత పెద్దది స్వమానము అనే సీట్! లెక్కపెట్టండి, ఎన్ని స్వమానాలు బాబా ఇచ్చారు? స్వమానంలో సెట్ అయ్యి ఉండకపోతే ఎక్కడ స్వమానము ఉండదో అక్కడ ఏమి జరుగుతుంది? తెలుసు కదా! దేహ అభిమానము వస్తుంది. ఉంటే స్వమానము ఉంటుంది లేకపోతే దేహ భానము ఉంటుంది. దేహ భానము అనే సీట్‌పై కూర్చుని ఆర్డర్ చేస్తే శక్తులు మీ మాట వినవు. లేకపోతే మాస్టర్ సర్వశక్తిమంతుని ఆజ్ఞ వినకపోవడం అన్నది జరుగదు. సీట్‌పై సదా సెట్ అయ్యి ఉండే అభ్యాసాన్ని సదా చెయ్యండి. పరిశీలించుకోండి, కర్మయోగంలో ఉన్నా కానీ, సేవలో ఉన్నా కానీ, స్వ మననము, మంథనములో ఉన్నా కానీ సీట్‌పై సెట్ అయ్యి ఉంటే సర్వ శక్తులూ హాజరవుతాయి.

ఈ రోజు బాప్‌దాదా ఏమి చూసారంటే, అమృతవేళ అంతటా చుట్టి వచ్చారు. నలువైపుల చుట్టి వచ్చారు, దేశము మరియు విదేశము. చుట్టి రావడానికి బాప్‌దాదాకు సమయమేమీ పట్టదు. అప్పుడు ఏమి చూసారు? చెప్పమంటారా! అందరూ మెజారిటీ కూర్చునైతే ఉన్నారు. లేచి తమ తమ స్థానాలలో కూర్చుని ఉన్నారు, అమృతవేళ సమయమంతా అనుభవీమూర్తిగా అయ్యి కూర్చోవాలని పురుషార్థం కూడా చేస్తున్నారు కానీ ఏమి చూసాము? కొద్దిమంది మాత్రమే అనుభవీమూర్తులుగా ఉన్నారు. అన్నిటికన్నా పెద్ద శక్తి అనుభవము. అనుభవీ స్వరూపము, సర్వ శక్తుల అనుభవీ స్వరూపము, మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్, మాస్టర్ సర్వ శక్తి స్వరూపము. అనుభవీ స్వరూపులుగా అవ్వడంలో కొంత లోటు కనిపించింది. పురుషార్థం చేస్తున్నారు. అయినాకానీ, పురుషార్థం చేసి వచ్చే వారికి బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. మెజారిటీ కూర్చుంటున్నారు కానీ లైట్ మైట్ స్వరూపంలో అనుభవీమూర్తులుగా అయ్యి కూర్చోవాలన్నది బాప్‌దాదా ఆశ. ఎందుకంటే ఈ అమృతవేళలో చేసే యోగ శక్తి పూర్తి వాయుమండలంలో వ్యాపిస్తుంది. ఈ అనుభవాన్ని మరింత ముందుకు సాగించండి. ఎలా అయితే బ్రహ్మా బాబాను చూసాము కదా, ఎంతటి శక్తిశాలి ఫరిశ్తా స్థితి ఉండేదో అలాగే ఈ అమృతవేళకు ఇప్పుడు తమ తమ ప్రకారంగా అటెన్షన్‌ను అలసట లేకుండా ఇవ్వండి. బాప్‌దాదా ఏమి చూసారంటే కొంతమంది పిల్లలు లైట్-మైట్ రూపంలో కూడా కూర్చుంటారు. కూర్చోరు అని కూడా కాదు, కూర్చుంటారు కానీ ఈ సమయంలో చేసే పురుషార్థానికి మరింత అటెన్షన్‌ను ఇవ్వవలసి ఉంటుంది. మనసును సదా బిజీగా ఉంచండి అని బాప్‌దాదా ముందుకూడా సూచన ఇచ్చి ఉన్నారు. మనసా సేవతో కానీ, వాచా సేవతో కానీ, మననశక్తితో కానీ ఏదో ఒక విధంగా మనసును బిజీగా ఉంచండి. మననం చెయ్యండి. మననశక్తి మనసును ఏకాగ్రం చేస్తుంది. కొంతమంది పిల్లలు మననం మంచిగా చేస్తారు కానీ మననశక్తిని కూడా రోజంతటిలో పెంచండి ఎందుకంటే బాప్‌దాదాకు చివరి బిడ్డపై కూడా ప్రేమ ఉంటుంది. చివరి బిడ్డ కూడా కలిసి రావాలి అని బాప్‌దాదా కోరుకుంటారు. ఉండిపోకూడదు. వెనుక వెనుక ఉండిపోకూడదు. మరి ఏమి చేస్తారు? అటెన్షన్.

ఈరోజు బాప్‌దాదా సభను చూసారు, పిల్లల వృద్ధి జరిగేదే ఉంది అని తెలుసు. 75 సంవత్సరాల జూబ్లీ జరుపుకున్నారు. అందుకు బాప్‌దాదా పిల్లలకు అభినందనలు తెలుపుతున్నారు. బాప్‌దాదా పిల్లలలోని సేవా తపనను కూడా చూసారు. ప్రతి స్థానంలోని వారికీ ఉత్సాహం ఉంది. సేవ యొక్క ఫలము మరియు సేవ యొక్క బలము కూడా కనిపిస్తున్నాయి. విశేషంగా బాప్‌దాదా ఏమి చూసారంటే పిల్లలు ఎక్కడ సేవ చేసినా అక్కడ ఈసారి ప్రభుత్వంలో నిమిత్తమై ఉన్న ఆత్మలు ఎక్కువగా వచ్చారు. ఇప్పటి సమయానుసారంగా దుఃఖము, అశాంతి పెరుగుతున్న ఈ సమయంలో ఈ అంశాలు చాలా అవసరమని చివరకు వారు అంటారు ఎందుకంటే ఎంతగా శాంతిని కోరుకుంటున్నారో అంతగా అశాంతి పెరిగిపోతుంది. ఏదో ఒక అశాంతికరమైన విషయము వస్తూనే ఉంది. అందుకే నలువైపుల టెన్షన్ పెరిగిపోతుంది. భారతదేశం టెన్షన్ ఫ్రీ అవ్వాలని ప్రభుత్వం కూడా ఆశిస్తుంది. మరి అందరూ, ఏ పిల్లలైతే సేవను చేసారో ఆ పిల్లలందరికీ బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. సేవ చేయబోయే వారికి కూడా ముందుగానే అభినందనలు తెలుపుతున్నాము.

బాప్‌దాదా ఇప్పుడు ఇదే కోరుకుంటున్నారు, పిల్లలందరూ ఫాలో ఫాదర్ చేస్తూ బాబా సమానంగా సంపన్నంగా తప్పకుండా అవ్వాలి. పిల్లలందరూ పురుషార్థాన్ని చేస్తూ ఉండటాన్ని కూడా బాప్‌దాదా చూసారు. పురుషార్థం చెయ్యాలన్న తపన కూడా ఉంది. స్వయంతోటి కూడా అనేక ప్రతిజ్ఞలు చేస్తూ ఉంటారు, ఇక చెయ్యము, ఇక చెయ్యము... కానీ కారణము ఏమవుతుంది? పురుషార్థంలో దృఢత్వము లోపించడమే ఇందుకు కారణము. మధ్య మధ్యలో నిర్లక్ష్యము వచ్చేస్తుంది. అవుతాములే, తయారవుతాములే... ఈ నిర్లక్ష్యము పురుషార్థాన్ని ఢీలా చేసేస్తుంది. మరి ఇప్పుడు ఏమి చేస్తారు? ఇప్పుడు ఇదే విశేషమైన అటెన్షన్ ఉంచండి, మీకు మీరే ఒక ప్రోగ్రామును తయారు చేసుకోండి. రోజంతా మనసును బిజీగా పెట్టుకునే విధంగా తయారుచేసుకోండి. మీ ప్రోగ్రామును మీరు తయారుచేసుకోండి. మనసును బిజీగా పెట్టుకునే విధంగా మీ టైమ్‌టేబుల్‌ను మీరే తయారుచేసుకోండి. మననం చేయండి, సేవను చెయ్యండి, పరస్పరం అటెన్షన్ ఇచ్చుకోండి కానీ బిజీగా ఉంచండి. మనసుతో బిజీ, శరీరంతో అయితే బిజీగా ఉండనే ఉంటారు. కానీ మనసుతో బిజీగా ఉండండి. మనసుతో బిజీగా ఉండటంలో నంబర్‌వన్ వ్యాపారవేత్తగా అవ్వండి. ఇది చెయ్యగలరా? చేస్తారా? చేస్తారా? ఎందుకంటే మీకు తెలుసు, బ్రహ్మా బాబా కూడా మీకోసం ఎదురు చూస్తున్నారు. మీ అడ్వాన్స్ పార్టీవారు కూడా మీకోసం వేచి ఉన్నారు. వీరు ఎప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకువస్తారా అని. సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే బాధ్యత మీదే. స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకోవడమంటే సమయాన్ని సమీపంగా తీసుకురావడమే.

బాప్‌దాదా విశేషంగా ఒక్క నెల సమయాన్ని ఇచ్చి ఉన్నారు. ఈ ఒక్క నెలలో ప్రతి ఒక్కరూ తీవ్ర పురుషార్థీలుగా అయ్యి, పురుషార్థీ కాదు, తీవ్ర పురుషార్థీగా అవ్వాలి. సమ్మతమేనా? సమ్మతమేనా? చేతులెత్తండి. అచ్ఛా, అభినందనలు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పం చేసి ప్రతిరోజూ రోజంతటి రిజల్టును బాప్‌దాదాకు ఎలా ఇవ్వాలి? తీవ్ర పురుషార్థం యొక్క చార్టును ఎలా ఇవ్వాలి? పురుషార్థం కాదు, తీవ్ర పురుషార్థం. ఇందుకు తయారుగా ఉన్నారా? తయారుగా ఉన్నారా? రెండు చేతులు ఎత్తండి. చాలా మంచిది. ఇప్పుడు బాప్‌దాదా అకస్మాత్తుగా మధ్యలోనే రిజల్టును అడుగుతారు. డేట్ చెప్పరు. అకస్మాత్తుగా ఒక్క నెలలో ఏ రోజైనా రిజల్టును అడుగుతారు. చెయ్యాల్సిందే. ఈ ప్రతిజ్ఞ మీకు మీరే స్వయంగా చేసుకోండి. బాప్‌దాదా అయితే చేయిస్తూనే ఉన్నారు కానీ మీకు మీరే ఈ సంకల్పం చెయ్యండి మరియు ప్రాక్టికల్‌గా చేసి చూపించండి. చెయ్యాల్సిందే. చేద్దాములే, లే, లే వద్దు... ఇప్పుడు ఇది మంచిది కాదు. సమయము ముందుకు సాగుతుంది, అతిలోకి వెళ్తుంది. మరి సమయాన్ని పరివర్తన చేసే పూర్వజులైన మీకు దుఃఖంతో ఉన్న మీ పరివారాన్ని చూసి దయ కలగడం లేదా? దయా హృదయులుగా అవ్వండి. దుఃఖంతో ఉన్నవారికి సుఖమయ దారిని చూపించండి. మనసుద్వారా కావచ్చు, వాచ ద్వారా లేక సంబంధ సంపర్కం ద్వారా కావచ్చు. మీ పరివారమే కదా! కావున పరివారంలోని దుఃఖాన్ని తొలగించాలి. దయా హృదయులుగా అవ్వండి. అచ్ఛా.

**సేవ టర్న్ కర్ణాటక జోన్‌వారిది:-** అచ్ఛా. ఇప్పుడు కర్ణాటక వారు ఏ విశేషత చేస్తారు? తీవ్ర పురుషార్థం చేసే విశేషత. పురుషార్థం చేస్తారు మరియు చేయిస్తారు. చేయించడము మరియు చేయడము, ఇందులో చేతులెత్తండి.

బాప్‌దాదా కేవలం ఇక్కడ మాత్రమే చూడటం లేదు. పిల్లలు ఎక్కడ కూర్చున్నా, పార్కులో కూర్చున్నా, భిన్న భిన్న హాళ్ళల్లో కూర్చున్నా కానీ అందరికీ చాలా చాలా ప్రియ స్మృతులను తెలుపుతున్నారు. దూరంగా కూర్చుని ఉన్నా కానీ హృదయానికి సమీపంగా ఉన్నారు. నలువైపుల నుండి చూస్తున్న పిల్లలకు కూడా బాప్‌దాదా ప్రియ స్మృతులను తెలుపుతున్నారు. దేశవిదేశాలలోని పిల్లలందరినీ బాప్‌దాదా చూస్తున్నారు. దూరంగా ఉన్నా, దగ్గరగా ఉన్నా కానీ బాప్‌దాదా హృదయంలో ఇమిడిపోతారు ఎందుకంటే పిల్లల ప్రతిజ్ఞ ఏమిటంటే మా హృదయాలలో బాబా ఉన్నారు మరియు మేము ప్రతి ఒక్కరమూ బాబా హృదయంలో ఉన్నాము అని కావుననే బాబాకు హృదయాభిరాముడు అన్న టైటిల్ వచ్చింది.

అచ్ఛా, కర్ణాటకవారు చాలామంది వచ్చారు. సేవ పాత్రను కూడా మంచిగా వహించారు. మధువన్ వారికి కూడా బాప్‌దాదా విశేషంగా క్రింద, పైన ఉన్న అందరికీ పదమారెట్లు ప్రేమను మరియు స్మృతిని అందిస్తున్నారు ఎందుకంటే ఎంతగా పెరిగినా కానీ సేవ మంచిగా చేసారు, రిజల్టు మంచిగా వచ్చింది. అలసట లేకుండా అందరినీ ప్రేమతో స్వీకరించడాన్ని

బాప్‌దాదా చూసారు. ఉండేందుకు వసతిని కల్పించేవారు కావచ్చు, తినిపించేవారు కావచ్చు, ఏ సేవ చేసేవారైనా కానీ, సేవ రిజల్టు మంచిగా ఉంది. అందుకే వచ్చినవారికి, సేవ చేసినవారికి, సహయోగము చేసినవారికి, ఒక్కొక్కరికీ బాబా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా.

**నాలుగు వింగ్స్ - ఆర్ట్ అండ్ కల్చరల్, సైన్స్ అండ్ ఇంజినీర్, ఎడ్యుకేషన్ మరియు పొలిటీషియన్ వింగ్ వారితో:-** అచ్ఛా, ప్రతి వింగ్ వారు తమ తమ గుర్తును పెట్టుకున్నారు. బాప్‌దాదా అందరి ఉల్లాస ఉత్సాహాలను చూసి చాలా చాలా సంతోషంగా ఉన్నారు. రిజల్టులో కూడా ప్రతి వింగ్ ఇప్పుడు ప్రగతిలోకి వెళ్ళడాన్ని చూసాము. ప్రతి వింగ్ వారు చేయదల్చుకున్న ప్రోగ్రాములు బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి. ప్రోగ్రాములైతే తయారు చేసారు, చాలా మంచిది. ఉత్సాహంతో చేసారు. దానిని ప్రాక్టికల్‌లో చేసి బాప్‌దాదా ఎదుట రిజల్టుతో సహా ఎవరైనా శాంపుల్‌ను కూడా ప్రతి వింగ్ తీసుకువస్తుంది. నాలుగు వింగ్స్‌వారు చాలామంది ఉన్నారు. చేతులెత్తండి. బాప్‌దాదా అందరినీ సమీపంగా చూస్తున్నారు. బాగుంది. ఇప్పుడు ప్రతి ఒక్క వింగ్ రిజల్టును తయారు చెయ్యండి. ఎప్పటినుండైతే వింగ్స్ సేవ ఆరంభమయిందో అప్పటినుండి ఇప్పటివరకు ఎంతమంది మైకులను తయారు చేసారు, ఎంతమంది వారసులు తయారయ్యారు, ఎంతమంది విద్యార్థులు తయారయ్యారు! ప్రతి వింగ్ ఉత్సాహంతో అయితే చేస్తుంది కానీ బాప్‌దాదా ఈ రిజల్టును చూడాలని ఆశిస్తున్నారు. అభినందనలు కూడా తెలుపుతున్నారు ఎందుకంటే ప్రతి వింగ్ ఒక దానిని మించి మరొకటి ముందుకు వెళ్తుంది. సేవలో క్రొత్త క్రొత్త ప్లాన్లు కూడా తయారుచేస్తున్నారు. కావున ఈ రోజు వచ్చిన నాలుగు వింగ్స్ వారికి బాప్‌దాదా ఇప్పుడు విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా. డ్రస్సు కూడా వేసుకుని వచ్చారు ఎడ్యుకేషన్ వింగ్‌వారు. (సైంటిస్ట్ ఇంజినీర్ వింగ్ యొక్క సిల్వర్ జూబ్లీ) మంచిది, సిల్వర్ జూబ్లీ సందర్భంగా విశేషంగా బాప్‌దాదా ప్రత్యేకంగా ఒక్కొక్కరినీ పేరు సహితంగా చూస్తున్నారు మరియు అభినందనలు కూడా తెలుపుతున్నారు. సంస్థది 75 సంవత్సరాల జూబ్లీ, వీరిది సిల్వర్ జూబ్లీ. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చేస్తూ వెళ్ళండి, ఎగురుతూ ఉండండి, చివరకు ఆరోజు వస్తుంది, సమీపంగా వస్తుంది, ఆరోజున అందరూ మా బాబా వచ్చేసారు అని అంటారు. ఇప్పుడు ఏ వింగ్స్ అయితే ఉన్నాయో అందులో ఎటువంటి ఆత్మలను తయారు చెయ్యండంటే మనస్ఫూర్తిగా, 'నా బాబా వచ్చేసారు' అనే ఆత్మలను తయారుచెయ్యండి. అటువంటి వారి పేర్లను బాప్‌దాదాకు పంపించండి. ఎంతమంది సేవనైతే చేసారో, ఎంతమంది అయితే తయారయ్యారో, అందులో ఎంతమంది నా బాబా వచ్చేసారు అని అంటున్నారు! తర్వాత బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. ఇప్పుడు ఈ సేవనే బాగా చేయండి. ఇటువంటి పురుషార్థీలు తయారవ్వాలి. ప్రత్యక్షత చెయ్యాలి కదా. దుఃఖంతో ఉన్నవారిని సుఖవంతులుగా చెయ్యాలి కదా! ఈ భారతదేశాన్నే స్వర్గంగా చెయ్యాలి. మరి ఎప్పుడు చేస్తారు? వింగ్స్ వారు వినిపించండి, ఎంత సమయం కావాలి? ఎంత సమయం కావాలి? చెప్పండి. మీరు చెప్పండి, ఎంత సమయం కావాలి? నాలుగు వింగ్స్‌కు నిమిత్తమైన వారు ముందుకు రండి. (అందరినీ స్టేజీ పైకి పిలిచారు). చూడండి, (ఈసారి అన్నామలై యూనివర్శిటీ తరపున స్నాతకోత్సవంలో యమ్.ఎస్.సి డిగ్రీను ఇస్తారు) బాప్‌దాదా ఇప్పుడు ఏదైతే చెప్పారో, అటువంటి వారసులను తయారు చెయ్యండి. ఇప్పుడు టోపీ వేసుకోండి, కానీ వారసులను తయారు చెయ్యండి. వారసులను తయారు చేసే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది. అక్కడక్కడ మైకులు తయారయ్యారు కానీ వారసులను తయారు చెయ్యండి. ఇందులో నంబర్ తీసుకోండి. ఏ డిపార్టుమెంటు వారసులను తయారు చెయ్యడంలో నంబర్ వన్? ఇప్పుడు వారసులను తయారు చేసే సీజన్. ఇంకా పెంచుతూ వెళ్ళండి, ఇప్పుడు వారసులను తయారుచెయ్యండి. సహయోగులుగా అయితే చాలామంది అవుతారు కానీ వారసులు తయారుకావాలి. ఎటువంటి ఉదాహరణ తయారవ్వాలంటే వారి గురించి విని ఇతరులకు కూడా ఉత్సాహం కలగాలి. సమయం వస్తుంది, ఇప్పుడైతే సమయం కూడా మీకు సహాయం చేస్తుంది ఎందుకంటే దుఃఖం పెరుగుతుంది. ఒక నిర్ణయం తీసుకుంటారు కానీ ఆ నిర్ణయం ఎక్కడ అమలవుతుంది! (ఇప్పుడు అందరూ మంచిగా సహయోగం చేస్తున్నారు) సహయోగమునైతే ఇస్తున్నారు కానీ వారు స్వయం ముందుకు రావాలి. అది కూడా జరుగుతుంది. అచ్ఛా.

**డబుల్ విదేశీ సోదర సోదరీలతో:-** డబుల్ విదేశీయులు అనగా డబుల్ ఎగిరే వాళ్ళు అని అర్థం. డబుల్ ఎగరడము అంటే సెకండులో ఏ స్థితిలో కావాలంటే ఆ స్థితిలో ఉండగలగడము. మరి ఇటువంటి అభ్యాసము ఉందా? ఏ సమయంలో ఏ స్థితిని కోరుకుంటే ఆ స్థితితో ఎగిరే కళ స్థితిని అనుభవం చేసుకోండి. ఈ అభ్యాసమే సమయానికి ఉపయోగపడుతుంది. ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో ఆ స్థితి ప్రాక్టికల్‌లోకి రావాలి. డబుల్ విదేశీయులు కదా! కావున పురుషార్థం కూడా డబుల్ చేస్తారు కదా! చేస్తున్నారు కూడా, బాప్‌దాదా వద్దకు మంచి మంచి సమాచారము వస్తుంది. సేవ సమాచారము కూడా వస్తుంది, సేవ కూడా పెరుగుతుంది, నిమిత్తమయ్యేందుకు మంచి మంచి ఆత్మలు కూడా తయారువుతున్నాయి అందుకే బాప్‌దాదా డబుల్ విదేశీయులకు డబుల్ అభినందనలు తెలుపుతున్నారు. బాగుంది, ప్రతి గ్రూపులో డబుల్ విదేశీయులు ఎవరో ఒకరు ఉంటున్నారు. ఈ మీ ప్రోగ్రామును మంచిగా తయారుచేసారు. డబుల్ విదేశీయులు ఇప్పుడు వారసుల లిస్టును తయారు చెయ్యండి. ప్రతి సెంటరులో ఎంతమంది క్రొత్తగా వారసులుగా అయ్యారు? మీరైతే ఉండనే ఉన్నారు. ఇప్పుడు బాప్‌దాదా వారసుల లిస్టును కోరుకుంటున్నారు. అచ్ఛా.

ఇప్పుడు ఎవరు ఎక్కడ కూర్చున్నాకానీ వారందరికీ, టి.వీలో చూస్తున్నాకానీ, ఇక్కడ భిన్న భిన్న స్థానాలలో కూర్చున్నా కానీ వారు కూడా టీ.వీల ద్వారా చూస్తున్నారు. పిల్లలు ఒక్కొక్కరికీ బాప్‌దాదా ఈ రోజు తీవ్ర పురుషార్థి అన్న టైటిల్‌ను ఇస్తున్నారు. ఇప్పుడు ఈ టైటిల్‌ను సదా గుర్తుంచుకోండి. మీరెవరు అని మిమ్మల్ని ఎవరైనా అడిగితే తీవ్ర పురుషార్థీలము అని చెప్పండి. సరేనా, అందరికీ సమ్మతమేనా? సమ్మతమేనా? ఇప్పుడు ఢీలా పురుషార్థము సరిపోదు, సమయము ముందుకు పరిగెత్తుతుంది కావున ఇప్పుడు తీవ్ర పురుషార్థీగా అవ్వవలసిందే. సమయపు పిలుపు – తీవ్ర పురుషార్థీ భవ. పిల్లలందరికీ బాప్‌దాదా నుండి చాలా చాలా ప్రియ స్మృతులు మరియు తీవ్ర పురుషార్థానికి బహుమతిని కూడా ఇస్తున్నారు.

**మొదటిసారిగా వచ్చిన వారితో:–** అచ్ఛా, మొదటిసారిగా వచ్చిన పిల్లలకు బాప్‌దాదా విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. పిల్లలైన మిమ్మల్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఎందుకు సంతోషిస్తున్నారు? ఎందుకంటే మీరందరూ అంతిమ సమయానికంటే ముందుగానే చేరుకున్నారు అందుకే అభినందనలు. మీ హక్కును పొందేందుకు అధికారులుగా అయ్యారు. ఈ రోజు బాప్‌దాదా పదే పదే తీవ్ర పురుషార్థీలుగా అవ్వండని చెప్తున్నారు. తీవ్ర పురుషార్థీగా అయితే ఎంతో ముందుకు వెళ్ళవచ్చు. ఈ వరదానము ఇప్పుడే ప్రాప్తిస్తుంది. ఎవరైతే వచ్చారో వారందరూ ఈ అటెన్షన్‌ను ఉంచాలి, ఒకటి–సదా మురళి స్టడీ నియమానుసారంగా చేస్తూ ఉండండి మరియు దానితోపాటు మనసా సేవ మరియు వాచ సేవను చేసే బంగారు అవకాశాన్ని తీసుకుంటూ ఉండండి. అందుకు అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**దాదీ జానకితో:–** (బాబా, మీరెంత మంచివారు) మీరు కూడా ఎంత మంచి వారు. అందరూ మంచిగా అవుతారు. యజ్ఞం నిర్విఘ్నంగా జరుగుతుంది, అందరూ మంచిగా ఉన్నారు.

(సౌథ్ ఆఫ్రికాలో పర్యావరణానికి సంబంధించిన కాన్ఫరెన్సుకు 50 వేలమంది వచ్చారు, అక్కడ జయంతి అక్కయ్య మరియు వారితో ఉన్నవారు ఎంతో మంచి సేవను చేస్తున్నారు) పిల్లలందరి సమాచారమును విన్నాము. నిమిత్తమై ఉన్న పిల్లలకు, సోదరులు కూడా ఉన్నారు, వారికి ప్రత్యేకంగా బాప్‌దాదా మనస్ఫూర్తిగా చాలా చాలా ప్రేమను ఇస్తున్నారు. మంచి ధైర్యాన్ని ఉంచారు. చివరకు ఆ రోజు కూడా వస్తుంది, వాహ్ బాబా వాహ్ అని అనే పిల్లలను మీరే తీసుకువస్తారు.

**మారిషస్ సమాచారాన్ని వినిపించారు, 2012 కోసం బాప్‌దాదా ప్రేరణలను అడుగుతున్నారు:–** బాప్‌దాదాకైతే పిల్లలందరి పట్ల శ్రేష్ఠాతిశ్రేష్ఠమైన ఆశ ఉంది. పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాకు చెందినవారుగా అయ్యి ఇతరులను కూడా బాబాకు చెందినవారిగా చేస్తారని బాబా ఆశ. ఇప్పుడు తీవ్ర పురుషార్థము, సేవలో కూడా మరియు ధారణలో కూడా, రెండింటిలో తీవ్ర పురుషార్థము.

(ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా మంచి సేవలు జరిగాయి) బాప్‌దాదా వినిపించారు కదా, ఎక్కడైతే ప్రోగ్రాములు జరిగాయో అవి చాలా మంచిగా జరిగాయి. నలువైపుల మంచిగా జరిగాయి.

**రుక్మిణి దాదీతో:–** ఇప్పుడు మందులను మంచిగా వేసుకుంటూ ఉండండి, మంచిగా అయిపోతారు. ఏదో ఒకటి చెయ్యాలి కదా. మరేదీ ఆలోచించవద్దు. ఇతరులను కూడా ఆలోచనలో ఉంచవద్దు, స్వయం కూడా ఆలోచించవద్దు.

**మహామహిమ్ ఊర్మిళ సింహ్, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌తో:–** చాలా మంచిగా చేసారు, మాతల స్వమానాన్ని నిలబెట్టారు. మాతలు ఎంత ముందుకు వెళ్తారో అంతగా భారతదేశ కళ్యాణము జరుగుతుంది. అందుకు మీరు నిమిత్తమయ్యారు. ఇప్పుడు అందరినీ టెన్షన్ ఫ్రీ చెయ్యండి. మీ పట్టణంలోని వారిని టెన్షన్ ఫ్రీ చెయ్యండి. చాలా టెన్షన్ ఉంది. మెడిటేషన్ కోర్సు టెన్షన్ ఫ్రీ చేస్తుంది. ఎంత వీలైతే అంత, మీ కనెక్షన్‌లోని వారి కోసం ఒక ప్రోగ్రామును ఏర్పాటు చేసి మెడిటేషన్ ద్వారా టెన్షన్ ఫ్రీ చెయ్యండి. అప్పుడే దేశ కళ్యాణము జరుగుతుంది కదా. టెన్షన్‌తో సఫలత లభించదు, టెన్షన్ లేకుండా ఉంటే ఏ ప్లాను వేసినా అందులో శక్తి వస్తుంది. కనుక, టెన్షన్ ఫ్రీ చెయ్యడానికి నిమిత్తమవ్వండి.

**కర్ణాటక యాక్టర్ జయంతి సోదరితో:–** చూడండి, ఇప్పుడు మనసుకు చూడాలనిపించింది కదా, అలాగే ఇప్పుడు మనసును టెన్షన్ ఫ్రీ చేసుకోండి. అందుకోసం ఇక్కడ మెడిటేషన్ కోర్సును ఇవ్వడం జరుగుతుంది. ఆ కోర్సును తీసుకోండి. మీ తోటివారికి కూడా టెన్షన్ ఫ్రీ కోర్సును ఇప్పించండి, అప్పుడు ఏమవుతుంది? టెన్షన్ ఫ్రీగా ఉండటం వలన ఇతరులలో కూడా శాంతి వ్యాపిస్తుంది లేకపోతే టెన్షన్‌లో శాంతి మాయమైపోతుంది. మీ తోటివారిని కూడా ఇలా తయారుచెయ్యండి. మీరు ఇక్కడకు వచ్చారు కదా, ఇక్కడ కొద్దిగా నేర్చుకుని వెళ్ళండి, వారిని మీ సమానంగా తయారు చెయ్యండి. తర్వాత, గ్రూపును తీసుకురండి. తోటివారిగా అవ్వండి.

# "సదా నషాలో ఉంటూ నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి, తీవ్ర పురుషార్థం ద్వారా సంపన్నంగా మరియు సమానంగా అయ్యి కలిసి వెళ్ళేందుకు తయారీలు చేసుకోండి"

ఈరోజు బాప్‌దాదా నిశ్చింత చక్రవర్తుల సభను చూస్తున్నారు. ఈ విధంగా ఈ సభ ఈ సమయంలోనే కనిపిస్తుంది ఎందుకంటే పిల్లలందరూ తమ ఫికర్ (చింత)ను బాబాకు ఇచ్చేసి ఫఖుర్ (నషా)ను తీసుకున్నారు కనుక. ఇప్పుడే ఈ సభ ఇలా అనిపిస్తుంది. మీరు కూడా ఉదయం లేచినప్పటినుండి కర్మలు చేస్తూ కూడా నిశ్చింతులుగా మరియు చక్రవర్తులుగా నడుచుకుంటున్నారు కదా! ఈ నిశ్చింత జీవితము ఎంత ప్రియంగా ఉంటుంది! నిశ్చింతకు గుర్తులు ఏమి కనిపిస్తాయి? నిశ్చింతులుగా ఉండే ప్రతి ఒక్కరి మస్తకంపై లైట్, ఆత్మ మెరుస్తూ కనిపిస్తుంది. ఇటువంటి నిశ్చింత జీవితము ఎలా తయారైంది? బాబా పిల్లలందరి జీవితాలనుండి ఫికర్ తీసేసుకుని ఫఖుర్ ఇచ్చేసారు. ఎవరి జీవితాలలో అయితే ఫఖుర్ కాక ఫికర్ కనిపిస్తుందో వారి మస్తకంపై లైట్ మెరుస్తూ కనిపించదు. వారి మస్తకంపై భారపు రేఖలు కనిపిస్తాయి. మరి చెప్పండి, మీకు ఏది ఇష్టము? లైట్ ఇష్టమా, భారము ఇష్టమా? ఒకవేళ ఏదైనా భారము వచ్చినా కానీ భారము అంటే చింత, ఆ చింతను బాబాకు ఇచ్చేసి నిశ్చింతను తీసుకోవచ్చు. మీ అందరికీ నిశ్చింత జీవితము ఇష్టమే కదా! చూసేవారు కూడా నిశ్చింత జీవితాన్ని ఇష్టపడతారు.

బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న పిల్లల, సమ్ముఖంలో ఉన్నా లేక మరింకెక్కడైనా కూర్చున్నా కానీ, పిల్లల మస్తకం మధ్యలో మెరుస్తున్న లైట్‌నే చూస్తున్నారు. మరి సదా నిశ్చింతగా ఉంటున్నారా లేక ఎప్పుడైనా ఏదైనా చింత కూడా వస్తుందా? ఏదైనా చింత ఉందా? బాబా ప్రకృతిజీతులుగా, వికారీజీతులుగా తయారు చేసినప్పుడు చింత ఎలా రాగలదు? నిశ్చింతులుగా అయ్యారా, అయితే చేతులెత్తండి. సదా అయ్యారా? సదా అయ్యారా లేక అప్పుడప్పుడా? అప్పుడప్పుడు వారు కూడా ఉన్నారా? అప్పుడప్పుడు వారు ఎవరైనా ఉన్నారా, అటువంటి వారెవరూ చేతులెత్తడం లేదు. బాప్‌దాదా కూడా చూడాలనుకోవడం లేదు. బాప్‌దాదా పిల్లలందరినీ నిశ్చింత చక్రవర్తులుగా చూడాలని ఆశిస్తున్నారు. ఒకవేళ అప్పుడప్పుడు వారు ఉన్నట్లయితే అందుకు సహజమైన విధి – ఏదైనా చింత వచ్చినట్లయితే 'నాది' అనేదాన్ని 'నీది'లోకి పరివర్తన చెయ్యండి. ఈ హద్దు యొక్క 'నాది' అన్నది సమాప్తమయ్యింది కదా! నా బాబా అని అన్నారు కదా. నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా అని అందరూ మనస్ఫూర్తిగా అంటారు కదా! మరి 'నాది' అన్నదాన్ని 'నీది' లోకి ఇమడ్చడం కష్టమా? తేడా ఏమిటి? 'నా' మరియు 'నీ', ఇంత చిన్న తేడా మాత్రమే ఉంది. అన్నీ నీవే అని సంకల్పం చేసినప్పుడు నావంటూ ఏమి మిగిలాయి? నా బాబా.

బాప్‌దాదా ఏమి చూసారంటే హద్దు యొక్క 'నాది' అన్నదాన్ని 'నీది' లోకి పరివర్తన చేసారు, అందుకే ఎలా అయ్యారు? నిశ్చింత చక్రవర్తులు. ఈరోజు బాప్‌దాదా పిల్లలను నిశ్చింత చక్రవర్తుల స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. చూడండి, భక్తి మార్గంలో కూడా మీ చిత్రాలు తయారు చేసినప్పుడు డబుల్ కిరీటాన్ని చూపిస్తారు. ప్రకాశ కిరీటమైతే ఉండనే ఉంటుంది ఎందుకంటే నిశ్చింత ఆత్మకు గుర్తు – మస్తకంపై లైట్ మెరుస్తూ ఉంటుంది మరియు రెండవ కిరీటము, వికారాలపై విజయులుగా అయ్యారు అందుకే కిరీటాన్ని చూపించారు. కావున ఈ అటెన్షన్‌ను ఉంచండి. బాప్‌దాదా ఫికర్ తీసుకుని ఫఖుర్ ఇచ్చినప్పుడు ఎలా అయిపోతారు? నిశ్చింత చక్రవర్తులు. చక్రవర్తులుగా అయితే సింహాసనం కూడా కావాలి కదా! అందుకే బాప్‌దాదా మిమ్మల్ని మూడు సింహాసనాలకు యజమానులుగా చేసారు. ఆ మూడు సింహాసనాలు ఏమేమిటో తెలుసా? ఒకటి, భృకుటి సింహాసనము. ఇదైతే అందరికీ ఉండనే ఉంది. రెండవ సింహాసనము, బాప్‌దాదా హృదయ సింహాసనము మరియు మూడవది, విశ్వ రాజ్య సింహాసనము. మరి మీ అందరికీ ఈ మూడు సింహాసనాలు ప్రాప్తించాయి కదా! అన్నిటికన్నా శ్రేష్ఠమైనది, బాప్‌దాదా హృదయ సింహాసనము. సింహాసనం పైనే ఉంటున్నానా? అని పరిశీలించుకోండి. ఎందుకంటే బాప్‌దాదా హృదయ సింహాసనంపై ఎవరు కూర్చుంటారు? ఎవరైతే స్వయం కూడా బాప్‌దాదాను తమ హృదయ సింహాసనంపై కూర్చోపెట్టుకున్నారో, ఎవరైతే సదా శ్రేష్ఠ స్థితిలో మాస్టర్ సర్వశక్తిమంతులై ఉంటారో వారే బాప్‌దాదా హృదయ సింహాసనంపై కూర్చుంటారు. మరి సదా సింహాసనాధికారులుగా ఉంటున్నారా అన్నది పరిశీలించుకోండి. లేక అప్పుడప్పుడూ మట్టిలోకి కూడా వచ్చేస్తుంటారా? ఈ దేహభానము మట్టితో సమానము. ఎంతోకాలం మట్టిలోనే ఉన్నారు, మరి అప్పుడప్పుడూ మట్టిలోకి వెళ్ళిపోవడం లేదు కదా?

బాప్‌దాదా పిల్లలందరికీ సమయపు సూచనను ఇస్తున్నారు. ఆకస్మిక పాత్రను పక్కా చేస్తున్నారు. ఇందుకోసం ఈ సంగమ సమయానికి చాలా చాలా మహత్వాన్ని ఉంచవలసి ఉంటుంది ఎందుకంటే ఈ ఒక్క జన్మలో అనేక జన్మలకోసం ప్రాలబ్ధాన్ని తయారు చేసుకోవాలి. అందుకే బాప్‌దాదా సూచన అయితే ఇచ్చారు. కావున సంగమ సమయంలో రెండు విషయాలపై అటెన్షన్‌ను

ఇవ్వాలి. ఆ రెండు విషయాలైతే గుర్తు ఉండి ఉండవచ్చు – సమయము మరియు సంకల్పము. అందరూ ధైర్యంగా బాప్‌దాదాకు వ్యర్థ సంకల్పాలను ఇచ్చేయాలని సంకల్పం చేసారు. మరి ఆ ధైర్యం సదా స్థిరంగా ఉంటుందా అని పరిశీలించుకోండి. ఎందుకంటే పిల్లల ధైర్యము ఒకసారి అయితే బాబా వేయి సార్లు సహయోగాన్ని అందిస్తారు. మరిప్పుడు ఏమి అనుకుంటున్నారు? ధైర్యం చేసి వ్యర్థ సంకల్పాల గురించి బాబా ఎదురుగా ఏ సంకల్పమైతే చేసారో అది స్థిరంగా ఉందా? ఎందుకంటే ఈ వ్యర్థ సంకల్పాలలో చాలా సమయం పోతుంది. ప్రస్తుత సమయ ప్రమాణంగా విశ్వాత్మలకు సందేశమును అందించడము మీ కార్యము. కావున వ్యర్థ సంకల్పాలను సమాప్తం చెయ్యాలి అప్పుడే దుఃఖ, అశాంత ఆత్మలకు సుఖశాంతుల అనుభవాన్ని చేయించగలరు. దుఃఖంతో ఉన్న ఆత్మలను చూసి బాప్‌దాదాకు దయ కలుగుతుంది. మీకు కూడా సోదరసోదరీల దుఃఖానికి దయ కలుగుతుంది కదా!

బాప్‌దాదా ఏమి చూసారంటే వర్తమాన సమయంలో అందరికీ ఎంతో అభిరుచి ఉంది, 75 సంవత్సరాల జూబ్లీను చెయ్యడానికి ప్లాను కూడా తయారుచేసారు, ప్రాక్టికల్‌గా కూడా చేసారు. బాప్‌దాదా కూడా ఇదే కోరుకుంటారు, ప్రోగ్రాములైతే అందరూ చాలా బాగా చేసారు, ఇందుకు అభినందనలు కూడా తెలుపుతున్నారు. కానీ ఇప్పుడు సమయ ప్రమాణంగా త్వరత్వరగా వారిని వారసులుగా తయారు చెయ్యండి, ఎంతో కొంత వారసత్వానికి అధికారులుగా అవ్వాలి. బాగుంది, బాగుంది అని చాలా అంటారు, పిల్లల సేవకు ఈ రిజల్టును బాప్‌దాదా చాలా చూసారు, సంతోషిస్తున్నారు కూడా. మనస్ఫూర్తిగా చేస్తున్నారు. సమయ ప్రమాణంగా ఎంతో అభిరుచితో వింటున్నారు కూడా. ఈ తేడా అయితే వచ్చింది. మంచిగా ఉంది అని అంటున్నారు కానీ మంచిగా వారిని తయారుచేసి ఎంతో కొంత వారసత్వానికి అధికారులుగా చెయ్యండి. ఇందుకోసం బాప్‌దాదా ముందు కూడా సూచన ఇచ్చి ఉన్నారు – ఇప్పుడు సమయానుసారంగా తీవ్ర పురుషార్థీలుగా అయ్యే ఆవశ్యకత ఉంది. తీవ్ర పురుషార్థీలుగా అయ్యేందుకు ముఖ్య పురుషార్థము – సెకండులో బిందువును పెట్టడము. ఇప్పుడు ఈ రూపాన్నే సదా అనుభవం చెయ్యండి. ఎప్పుడు ఏమి వచ్చినా కానీ 'నాది' అన్నదాన్ని 'నీది' లోకి మార్చేయండి.

ఈరోజు బాప్‌దాదా చూసారు, గురువారము కనుక చాలామంది పిల్లలు బాప్‌దాదా వద్దకు చేరుకున్నారు. బాప్‌దాదా ఏమంటున్నారంటే వారంలో రెండు రోజులు ముఖ్యమైనవి. ఒకటి, గురువారము. రెండు, ఆదివారము, సండే. గురువారము రోజు గురువు యొక్క వారము. గురువు నుండి ఏమి లభిస్తాయి? వరదానములు. కావున గురువారము విశేషంగా వరదానాల రోజు. ఈ విధంగా గురువారాన్ని జరుపుకోండి. ఏదో ఒక వరదానాన్ని విశేషంగా అమృతవేళ నుండి మీ బుద్ధిలో ఇమర్జ్ చేసుకోండి. వరదానాలైతే అనేకమున్నాయి. కానీ విశేషంగా ఒక్క వరదానాన్ని మీకోసం బుద్ధిలో పెట్టుకుని ఈ వరదానీ రోజున వరదానీ స్వరూపునిగా అయ్యానా అని పరిశీలించుకోండి. వరదానాన్ని రిపీట్ చెయ్యడం కాదు, వరదాన స్వరూపులుగా అవ్వాలి. ఈరోజు ఎంత సమయము వరదాన స్వరూపులుగా ఉన్నారన్నది పరిశీలించుకుంటూ ఉండండి. ఆదివారము విశేషంగా ప్రపంచంలో సెలవు రోజుగా పాటిస్తారు. మరి ఆదివారము రోజన మీ జీవితంలో సంకల్పమాత్రంలో కూడా ఉన్న బలహీనతలను, స్వప్నమాత్రంలోనైనా ఏదైనా బలహీనత ఉన్నట్లయితే వాటికి సెలవివ్వండి. ఎలాగైతే లోకులు ఈ రెండు రోజులను మంచిగా గడుపుతారో అలాగే మీరు కూడా ఈ రెండు రోజులలో ఈ లక్ష్యము మరియు లక్షణము, కేవలం లక్ష్యం కాదు, లక్ష్యంతో పాటు లక్షణాలపై కూడా అటెన్షన్ పెట్టండి. బాప్‌దాదా పిల్లలందరినీ తమతో తీసుకువెళ్తారని మాట ఇచ్చారు. మరి కలిసి వెళ్ళేందుకు ఏ తయారీలు చేసుకోవాలి? బాబా అయితే సెకండులో అశరీరిగా అయిపోతారు కానీ, కలిసి వెళ్తాము అని మీరు మాట ఇచ్చారు, బాబా కూడా మాటిచ్చారు. మరి అందుకు కావలసిన తయారీలున్నాయా అని పరిశీలించుకోండి. సెకండులో బిందువు పెట్టేసి, సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయి వెళ్ళిపోవాలి. ఇటువంటి తయారీ ఉందా? కలిసి అయితే వెళ్ళాలి కదా? వెళ్ళాలా? తల ఊపండి. వెళ్ళాలా, మంచిది. పక్కా? చేతిలో చేయి వేయడము అంటే దాని అర్థము సమానంగా అవ్వడము అని. కావున పరిశీలించుకోండి. సమయమైతే అకస్మాత్తుగా రానుంది, మరి కలిసి వెళ్ళేంత తయారీ ఉందా?

బాబాకు పిల్లలపై ప్రేమ ఉంది కదా! ఒక్కరిని కూడా వెనుక విడిచి వెళ్ళడం బాబాకు ఇష్టం లేదు. కలిసి ఉన్నాము, కలిసి ఉంటాము, కలిసి వెళ్తాము మరియు రాజధానిలోకి, రాజ్య వంశంలోకి వస్తాము. సమ్మతమే కదా! సమ్మతమే కదా? తయారీ ఉందా? సమ్మతమేనా అన్న దానిలో అయితే చేతులెత్తుతారు. ఈ చేతులు ఎత్తకండి. తయారీ ఉన్నదా అన్నదాంట్లో చేతులెత్తండి. చేతులు పెద్దగా లేపండి. అచ్ఛా. రేపు వినాశనం జరిగినా కానీ తయారుగా ఉన్నారా? కానీ మీరు చెయ్యాల్సిన సేవను సమాప్తం చేసారా? సేవ ఇంకా మిగిలి ఉంది కదా లేక సేవ సమాప్తమైపోయిందా? అందరికీ సందేశం అందిందా? కేవలం మీ వీధిని చూసుకోండి. బాబా వచ్చేసారు, వారసత్వం తీసుకోవాలంటే తీసుకోండి అన్న సందేశాన్ని ఇచ్చారా? ఇప్పుడు ప్లాన్ చేస్తున్నారు. ప్రతి ఇంటికీ

సందేశాన్ని ఇవ్వాలన్న ప్లానును తయారు చేస్తున్నారు. మంచిది, సందేశమైతే ఇవ్వవలసిందే. లేకపోతే ఫిర్యాదు వస్తుంది. ప్రోగ్రాము తయారు చేసారు కదా! లేవండి, బాబాకు ప్లాను వినిపించారు కదా! లేవండి. (మీడియా వారిని లేపారు) మంచిది, ఫిర్యాదును పూర్తి చెయ్యండి ఎందుకంటే అకస్మాత్తుగానే జరుగనుంది. పరస్పరంలో కలుసుకుని ఈ ప్లానును ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. త్వరగా సలహాలను తీసుకోండి. సమయం ఎక్కువ పడితే ఉత్సాహం కూడా తగ్గుతుంది. ప్రతి ఇంట్లోనూ ఈ ఫిర్యాదు సమాప్తమవ్వడం బాప్‌దాదాకు ఇష్టము. మాకైతే తెలీలేదు, బాబా వచ్చారు మరియు వెళ్ళిపోయారు కూడా, వంచితమైపొయ్యాము అన్న ఫిర్యాదు ఉండిపోకూడదు. అందరికీ ఉత్సాహము ఉంది కదా! అందరికీ ఉత్సాహం ఉంది కదా? సేవ చేసి ఫిర్యాదును సమాప్తం చేసుకోండి. ఉత్సాహం ఉంటే బాప్‌దాదా సహయోగము కూడా ఉంటుంది. అచ్ఛా.

బాప్‌దాదా మనసులో ఉన్న ఆశ అయితే అందరికీ తెలుసు. సమానము మరియు సంపూర్ణము. ఈ రెండు మాటలను సదా పరిశీలించుకుంటూ ఉండండి. మరి బాబా ఆశను పూర్తి చేసారా? ఎందుకంటే బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ తమ ఆశా దీపాలుగా చూస్తారు. పిల్లలందరికీ బాబాపై ప్రేమ ఉంది, ఇది బాప్‌దాదాకు తెలుసు. మీ అందరినీ మధుబన్‌కు తీసుకువచ్చేదేమిటి? ప్రేమ రైలులో వస్తారు. ప్రేమ విమానంలో వస్తారు. ప్రేమ సబ్జెక్టులో బాబా కూడా పిల్లల పట్ల సంతోషంగా ఉన్నారు. కానీ బాబా కోరుకుంటున్న రెండు పదాలు – సమానము మరియు సంపూర్ణము, దీనిని కూడా సంపన్నం చెయ్యాల్సిందే.

ఈ రోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు, పిల్లల హృదయపూర్వక ప్రేమకు మనస్ఫూర్తిగా, స్నేహపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా.

**సేవ టర్న్ ఇండోర్ మరియు భోపాల్ జోన్ వారిది:–** అభినందనలు. ఇటువంటి అవకాశం మంచిగా అనిపిస్తుంది కదా! సేవ ఖజానా లభిస్తుంది. రెండు జోన్లవారు ఉల్లాస–ఉత్సాహాలతో పురుషార్థంలో కూడా ముందుకు వెళ్తున్నారు. ఇకముందు కూడా ప్రతి ఒక్కరు కూడా తమ పురుషార్థాన్ని తీవ్రం చేసి ముందుకు వెళ్తారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఈ అవకాశం కూడా, ఒకటి, సేవ ఫలితం లభిస్తుంది మరియు బలం కూడా లభిస్తుంది. అందరి దృష్టి ఎక్కడ ఉంటుంది? ఇప్పుడు ఏ జోన్ వారి టర్న్ అని అందరి దృష్టి ఉంటుంది. సేవ, మధుబన్ సేవ అంటేనే సేవ ఫలము మరియు బలము లభించడము. కావున చాలా మంచిగా చేసారు. నిర్విఘ్న సేవ చేసారు, అందరికీ సంతుష్టత అనే ఫలాన్ని తినిపించారు. బాప్‌దాదాకు సంతోషంగా ఉంటుంది ఎందుకంటే విశేషంగా అవకాశం లభిస్తుంది కదా. పిల్లలు మధుబన్‌కు చేరుకుంటారు. మధుబన్‌కు రావడము, ఇంత పెద్ద పరివారాన్ని కలవడము మరియు ఇంత పెద్ద పరివారము యొక్క సేవకు నిమిత్తంగా అవ్వడము, ఇది కూడా చాలా పెద్ద భాగ్యపు విషయము. మరి నిర్విఘ్నంగా సంతుష్టత ఫలాన్ని తిన్నారు అందుకే బాప్‌దాదా విశేషంగా రెండు జోన్ల వారికి అభినందనలు తెలుపుతున్నారు. బాగుంది, ప్రతి ఒక్కరిపై బాబా దృష్టి కూడా ఉంటుంది, పరివారము యొక్క దృష్టి కూడా ఉంటుంది. ఆత్మలకు ప్రత్యక్షంగా సంతోషం కూడా లభిస్తుంది. సంతోష పరుస్తున్నారు మరియు సంతోషం లభిస్తుంది, రెండూ. కావున రెండింటికీ అభినందనలు.

**గ్రామ వికాసము, సెక్యూరిటీ మరియు బిజినెస్ వింగ్ వారి మీటింగ్:–** అచ్ఛా. అందరూ తమ తమ గుర్తులను తీసుకువచ్చారు. అందరికీ సంతోషంగా ఉంటుంది. బాప్‌దాదాకు కూడా ఒక్కొక్క వర్గాన్ని చూసి సంతోషంగా ఉంటుంది. బాప్‌దాదా ఏమి చూసారంటే ప్రతి వర్గం వారు ఏదో ఒక ఇన్వెన్షన్ (నూతన ఆవిష్కారము) చేసి తమ వర్గ సేవను వృద్ధిలోకి తీసుకువస్తున్నారు. బాప్‌దాదా ముగ్గురి వేర్వేరు రిజల్టును చూసి సంతోషిస్తున్నారు. ఎలా అయితే వారు యోగబలంతో పంటను పండించే సేవను చేస్తున్నారో, ప్రభుత్వం వరకు కూడా ఈ సందేశం చేరుకుంటుంది. దీనివలన ఆత్మలకు లాభం చేకూరుతుందని ప్రభుత్వం కూడా సంతోషిస్తుంది. ప్రతి వర్గంవారు సేవలో నంబర్‌వన్‌గా ఉండటాన్ని చూడటం జరిగింది. ఈ యోగిక పంటవారి రిపోర్టు కూడా చూసాము. ఎవరెవరు సమీప సంబంధంలోకి వచ్చారన్న లిస్టు తయారు చెయ్యండని బాబా చెప్పారు. అలా లిస్టు తయారు చెయ్యడంలో వీరే మొదటి వర్గం. భిన్న భిన్న ప్రకారాలవారు కనెక్షన్‌లోకి రావడాన్ని బాప్‌దాదా చూసారు. బ్రహ్మాకుమారీలు ఇప్పుడు ప్రభుత్వానికి సహాయపడుతున్నారని భావిస్తున్నారు ఎందుకంటే ఎంత ప్రేమగా కష్టపడుతున్నారన్నది చూస్తారు కదా. మూడు వర్గాలవారు మంచిగా అభినందన యోగ్యంగా సేవను చేస్తున్నారు. అందుకే అభినందనలు, అభినందనలు,అభినందనలు. అచ్ఛా, ఈ చిన్న చిన్న బొమ్మలను తయారుచేసారు. ఇవి ఏమి చెప్తున్నాయి! వీటిని అందరికీ చూపించండి. (గ్రామ వికాసమువారు తోలుబొమ్మలాటను చూపించారు) అందరూ చాలా సంతోషించడాన్ని బాప్‌దాదా చూసారు. తమ సంతోషాన్ని పిల్లల రూపంలో చూపిస్తున్నారు. అచ్ఛా. గ్రామ వికాసము వారి వివరాలు మంచిగా వచ్చాయి. వారు లిఖితంగా వ్రాసుకు వచ్చారు. మిగతా రెండు వర్గాలు కూడా తక్కువేమీ కాదు. ఇలాగే ఎదుగుతూ ఉండండి, అందరినీ ముందుకు తీసుకు వెళ్ళండి మరియు మేము సేవాధారులుగా అయ్యి విశ్వానికి,

అందులోనూ భారతదేశాన్ని స్వర్గమయంగా, సుఖంగా చేస్తాము అని అందరికీ వినిపించండి. బ్రహ్మాకుమారీలు చేసిన ప్రతిజ్ఞను వారు పూర్తి చేస్తున్నారు, చేసే తీరుతారు అని కూడా వారికి అర్థమవుతుంది. కావున ముగ్గురికీ బాప్‌దాదా వేర్వేరుగా అభినందనలు తెలుపుతున్నారు.

(బిజినెస్ వింగ్ వారి సిల్వర్ జూబ్లీ) ఇప్పుడు బిజినెస్‌వారు లేవండి. ధైర్యం ఉంచి ఏదైతే కృషి చేసారో అందులో సఫలత కూడా లభించింది మరియు ఇక ముందు కూడా సఫలత మీ జన్మ సిద్ధ అధికారము. బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఒక్కొక్క వర్గంలో చూసాము. ఒక్క టర్న్‌లో మూడు లేక నాలుగు వర్గాలవారు వచ్చినా కానీ వర్గాలు తయారైనప్పటి నుండి సేవలో వృద్ధి ప్రారంభమయింది, ఇక ముందు కూడా జరుగుతుంది. ఇది బాప్‌దాదా చూస్తున్నారు మరియు అడ్వాన్స్‌గా అభినందనలు తెలుపుతున్నారు. అచ్ఛా.

**1500మంది టీచర్లు వచ్చారు:-** టీచర్లనైతే బాప్‌దాదా సదా గుర్తు చేసుకుంటూనే ఉంటారు, ప్రేమ చేస్తారు ఎందుకంటే ప్రతి సోదరసోదరిని ముందుకు తీసుకువెళ్ళేందుకు టీచర్లు నిమిత్తంగా అవుతారు. టీచర్లను బాప్‌దాదా గురుభాయి అని అంటారు. గురుభాయి అంటే అర్థము సమానము అని ఎందుకంటే ఎలా అయితే సదా సేవలో బిజీగా ఉండటం బాబా కర్తవ్యమో అలాగే యోగ్యులైన టీచర్లు బాబా సమానంగా సదా సేవాధారి మరియు సదా సఫలత స్వరూపులుగా అయ్యి సఫల స్వరూపులుగా చేసేవారు. బాప్‌దాదాకు సదా టీచర్ల పట్ల మనసులో ప్రేమ ఉంటుంది. ఎందుకని? టీచర్ అనగా సదా సేవాధారి, సదా బాబా సమానంగా తయారుచేసేవారు మరియు క్రొత్త క్రొత్తవారికి బాబా పరిచయాన్ని ఇచ్చి అనుభవీలుగా చేసి బాబా వారసత్వానికి అధికారులుగా చేసేవారు. కావున బాప్‌దాదా టీచర్లను చూసి సంతోషిస్తున్నారు. ఈ మనఃపూర్వక ప్రేమ, బాబా ప్రేమను విద్యార్థిలో కూడా నింపి వారిని కూడా బాబా వారసత్వానికి పూర్తి అధికారులుగా చేసేవారు. ప్రతి ఒక్క టీచరు బాబా ఆశా దీపాలు. బాబాకు ప్రతి ఒక్క టీచరుపై ఆశ ఉంది. బాబా కోరుకున్న వాటిని ప్రత్యక్షంగా చేసేవారు మరియు చేయించేవారు. అందుకే ఒక్కొక్క టీచరుకు బాప్‌దాదా పదమారెట్లు అభినందనలు తెలుపుతున్నారు. అభినందనలు. అచ్ఛా.

**డబుల్ విదేశీ సోదరసోదరీలతో:-** డబుల్ విదేశీయులు కూడా సేవలో భారతదేశంవారి కన్నా ఏమీ తక్కువ కాదు. ఇది బాప్‌దాదా చూసారు. ప్రతి ఒక్కరూ తమ తమ స్థానంలో సేవ వృద్ధిని చేస్తున్నారు కూడా మరియు స్వయాన్ని కూడా మంచి ఉల్లాస ఉత్సాహాలతో నడిపిస్తున్నారు. ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. డబుల్ విదేశీయులలోని సంస్కారం ఏమిటంటే ఏది చేసిన ఉల్లాస ఉత్సాహాలతో పూర్తి చేస్తారు మరియు పురుషార్థం వైపు కూడా అటెన్షన్ పెడ్తారు. మరి అందరూ తీవ్ర పురుషార్థీలేనా అన్నదానిలో చేతులెత్తండి. తీవ్ర పురుషార్థీలేనా? అచ్ఛా. అన్ని వైపులనుండి కూడా అభినందనలు, ఎందుకని? తీవ్ర పురుషార్థి అంటే బాప్‌దాదా ఆశలను పూర్తిగా ప్రాక్టికల్‌లోకి తీసుకువచ్చేవారు. కావున బాప్‌దాదా తీవ్ర పురుషార్థం కోసం అభినందనలు తెలుపుతున్నారు. తీవ్ర పురుషార్థీలుగా ఉన్నారు మరియు సదా తీవ్ర పురుషార్థిగా అయ్యి ఇతరులను కూడా తీవ్ర పురుషార్థీలుగా చేస్తారు. ఇలా పూర్తి విదేశము తీవ్ర పురుషార్థీ లిస్టులో వచ్చేస్తుంది. ఇటువంటి రికార్డు కొంత ఉంది, మరికొంత చూపించండి. బాప్‌దాదా పురుషార్థం కోసం అభినందనలు తెలుపుతున్నారు. మురళిపై కూడా అటెన్షన్ పెడ్తారు, మురళిపై ఉన్న స్నేహము బాప్‌దాదాకు నచ్చుతుంది. మధుబన్‌పై కూడా ప్రేమ ఉంది, మురళిపై కూడా ప్రేమ ఉంది, పరివారంపై కూడా ప్రేమ ఉంది మరియు నా బాబాపై కూడా ప్రేమ ఉంది. ఇప్పుడు సూక్ష్మ పురుషార్థం వైపు కూడా అటెన్షన్ మంచిగా ఉంది. బాప్‌దాదా ఏమి చూసారంటే జనక్ బిడ్డ (జానకి దాదీ) యొక్క శ్రద్ధ ఎంతగానో ఉంది. ఇక్కడ ఉన్నప్పటికీ ప్రతి క్లాసు ముందుగా విదేశాలకు చేరుకుంటుంది. కావున పాలన కూడా మంచిగా లభిస్తుంది. ఇది కూడా మీ అదృష్టము. లక్కియెస్ట్ (అదృష్టవంతులు) మరియు స్వీటెస్ట్ (మధురమైనవారు) రెండూ ఉన్నారు. అచ్ఛా.

**మొదటి సారిగా వచ్చినవారితో:-** వీరు చాలామంది ఉన్నారు. చేయి ఊపండి. అందరూ మధుబన్, తమ ఇంటికి చేరుకున్నారు. ఇందుకు బాప్‌దాదా ఒక్కొక్కరికీ అభినందనలు తెలుపుతున్నారు. ఎందుకంటే లాస్ట్ సమయంకన్నా ముందే చేరుకున్నారు. లాస్ట్ సో ఫాస్ట్‌గా వెళ్ళే అవకాశము ఉంది. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. వచ్చారు, రండి. ఇక ముందు తీవ్ర పురుషార్థం చేసి ముమ్ముందుకు వెళ్ళే దృఢ సంకల్పమును చెయ్యండి. దృఢత్వము సఫలతకు తాళం చెవి. ఈరోజు వచ్చిన పిల్లలందరికీ విశేషంగా దృఢత్వము అనే తాళం చెవిని బాప్‌దాదా బహుమతిగా ఇస్తున్నారు. దృఢత్వాన్ని ఎప్పుడూ తగ్గించుకోకండి. దృఢత్వము మిమ్మల్ని సదా సహజంగా ముందుకు తీసుకువెళ్తుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, రండి. మీ వారసత్వాన్ని పొందడానికి వచ్చారు. ఇందుకు చాలా చాలా అభినందనలు. అచ్ఛా.

నలువైపుల ఉన్న సర్వ బ్రాహ్మణులకు బాప్‌దాదా హృదయపూర్వక ప్రేమను మరియు ముందుకు వెళ్ళేందుకు శ్రేష్ఠ సంకల్పాన్ని ఇస్తున్నారు. పిల్లలు ఒక్కొక్కరిని బాబా చూస్తున్నారు కూడా మరియు చూస్తూ-చూస్తూ హృదయంలో ఇముడ్చుకుంటున్నారు. దగ్గరగా ఉన్నవారైతే బాప్‌దాదాను ఎదురుగా చూస్తున్నారు మరియు ఇతరులు సాధనాల ద్వారా ఎదురుగానే చూస్తున్నారు. బాప్‌దాదా కూడా మీ అందరినీ ఎక్కడ కూర్చున్నాకానీ సమ్ముఖంలో కూర్చున్నట్లుగా చూస్తున్నారు మరియు ఒక్కొక్కరికీ హృదయపూర్వక ప్రేమను ఇస్తున్నారు. ముందుకు వెళ్తూ ఉండండి, తీవ్ర పురుషార్థం చేసి మున్ముందుకు వెళ్తూ ఉండండి. అచ్ఛా.

సమ్ముఖంగా కూర్చుని ఉన్నవారికి కూడా బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు సదా ముందుకు వెళ్తూ ఉండేందుకు అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

**దాదీ జానకితో:-** (అందరూ క్రిస్మస్‌ను ప్రేమగా జరుపుకుంటున్నారు, అందరూ ప్రియస్మృతులను తెలుపుతున్నారు) అందరికీ బాప్‌దాదా తరఫున పదమారెట్లు అభినందనలు. బాగుంది. సేవలో కూడా ముందుకు వెళ్తున్నారని కూడా బాప్‌దాదా చెప్పారు. మంచిగా సేవను చేస్తున్నారు, బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. ఎక్కడ ప్రోగ్రాము జరిగినా అక్కడ సఫలతే సఫలత ఉంది. బాగుంది. ఇక్కడ కూర్చుని మీరు కూడా వారి సేవను చేస్తున్నారు కదా, ఇది కూడా మంచిది.

**మోహిని అక్కయ్యతో:-** మంచిగా ఉంటారు. ఎక్కువ తిరగవద్దు. అంతా మంచిగానే ఉంటుంది. ఇక ముందు సేవ కూడా చేస్తారు. వంచితమై ఉండరు. (మున్ని అక్కయ్యతో) వీరు కూడా మీకు తోడుగా ఉన్నారు. మీకు మంచి తోడును ఇస్తున్నారు. (ఈషూ దాదీతో) వీరైతే గుప్తంగా ఉన్న యజ్ఞ రక్షకులు. కానీ చాలా మంచిగా రహస్యయుక్తంగా ఉంటూ ఏ కార్యమైతే చేస్తున్నారో అందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది.

**పర్‌దాదీతో:-** చాలా మంచిగా ప్రకృతిజీత్‌గా అయ్యి ప్రకృతిని నడిపిస్తున్నారు. సంతోషంగా ఉంటారు కావుననే వీరి సంతోషం కూడా సేవను చేస్తుంది. (రుక్మిణి అక్కయ్యతో) మీరు కూడా సేవలో అలసిపోరు, ఎందుకంటే వీరి సంతోషము అలసటను సమాప్తం చేసేస్తుంది. అచ్ఛా.

(జానకి దాదీ ఇలా అడిగారు, బాబా, జనవరి నెలలో లండన్ మరియు జర్మనీకి పిలుస్తున్నారు, వెళ్ళమంటారా వద్దా?)

బాప్‌దాదా ఏమంటారంటే వెళ్ళద్దు అని హద్దు పెట్టుకోకండి. ఎక్కడ అవసరముంటుందో అక్కడకు తప్పకుండా వెళ్ళండి. (బాంబేవారు పిలుస్తున్నారు, వెళ్ళమంటారా?) తప్పకుండా వెళ్ళండి. చూడండి, ఎక్కడ అవసరము ఉంటుందో అక్కడకు వెళ్ళడం వలన ఏమీ కాదు. అన్ని చోట్లకు వెళ్ళకండి. ఎక్కడ అవసరము ఉందో అక్కడకు వెళ్ళండి. (భువనేశ్వర్ వెళ్ళలేదు, వారు చాలా గుర్తు చేస్తున్నారు) అది గడిచిపోయింది. ఇప్పుడు ఎక్కడ అవసరము అని భావిస్తారో అక్కడకు వెళ్ళేందుకు ఏమీ అభ్యంతరం లేదు. మిమ్మల్ని బంధనంలో పెట్టుకోకండి. స్వతంత్రంగా ఉండండి. ఎక్కడకూ వెళ్ళకూడదు అని బంధనం ఏదైతే పెట్టుకున్నారో అది సరైనది కాదు. ఎవర్ రెడీ. అవసరమున్న చోటుకు వెళ్తే ఏమీ కాదు. (ఒకసారి సరే, అంటుంది, ఒకసారి కాదు అంటుందని అందరూ అనుకుంటున్నారు) లేదు, ఇది బాప్‌దాదా చెప్తున్నారు. వెళ్ళకూడదు, వెళ్ళకూడదు అని పూర్తిగా స్వయాన్ని బంధనంలో పెట్టుకోకండి. (సంకల్పం ఉంది, బంధనం కాదు) సంకల్పం పూర్తవుతుంది కదా.

(నిర్వైర్ అన్నయ్య కూడా ఎక్కడకూ వెళ్ళడం లేదు) వీరైతే ఆరోగ్యం కారణంగా వెళ్ళడం లేదు. (దాదీ ఆరోగ్యం అనుసారంగా వీరిప్పుడు వెళ్ళకుండా ఉండాలి) లేదు, వెళ్ళవచ్చు, కానీ వెళ్ళకూడదు అన్న బంధనంలో స్వయాన్ని పెట్టుకున్నారు.

**రమేష్ అన్నయ్యతో:-** ఆరోగ్యం మంచిగా ఉందా? (ఇప్పుడు స్టూడియో తయారైపోతుంది) చాలా మంచిది, ఇది కూడా చాలా మంచి సేవను చేస్తుంది. తయారు చేస్తే ప్రోగ్రాములు అవుతూ ఉంటాయి. మంచిది. ఆరోగ్యాన్ని కాపాడుకునే ఉపాయాన్ని ఆలోచించండి ఎందుకంటే బాధ్యత చాలా ఉంది. (మేము కూడా ఆరోగ్యం కారణంగానే ఎక్కడకూ వెళ్ళడం లేదు) బంధనంలోకి వచ్చి వెళ్ళాలా వద్దా అని ఆలోచించకండి. వెళ్ళాలి, అవసరముంది అంటే శరీరం కూడా సహయోగము ఇస్తుంది. అవసరమున్న చోట సహాయము లభిస్తుంది. వెళ్ళవచ్చు అని మీకు అనిపించినపుడు కుదరదు అని అనకండి. శరీరం సహకరిస్తుంటే వెళ్ళాలి. ఒక్కోసారి ఆరోగ్యం చాలా పాడవుతుంది, అది వేరే విషయము. నడిపించగలిగితే సేవ ద్వారా సంతోషం లభిస్తుంది, ఇది కూడా మందు. ఎంతమంది సంతోషిస్తారు. అందరి సంతోషము అనే మందు లభిస్తుంది.

**"నూతన సంవత్సరంలో తీవ్ర పురుషార్థీ భవ అనే వరదానంతో మీ ముఖం ద్వారా ఫరిశ్తా రూపాన్ని చూపించండి. లైట్-మైట్ స్వరూపులై జ్వాలాముఖి యోగం ద్వారా వ్యర్థాన్ని కాల్చి వేయండి. దుఃఖంతో, అశాంతితో ఉన్న ఆత్మలకు శక్తులను దానం చెయ్యండి. "**

ఈరోజు బ్రాహ్మణ పరివార రచయిత తన నలువైపుల ఉన్న పరివారాన్ని చూస్తున్నారు. ఇది చిన్న పరివారము, చిన్న ప్రపంచము కానీ చాలా ప్రియమైనది ఎందుకంటే కోట్లలో కొద్దిమంది కదా. ఎందుకు ప్రియమైనవారు? తండ్రిని గుర్తించారు కనుక. బాబానుండి వారసత్వానికి అధికారులుగా అయ్యారు. కనుక, ఎలా అయితే బాబా ప్రియమైనవారో అలాగే బ్రాహ్మణ పరివారము కూడా ప్రియమైనదే. పిల్లలు జన్మించగానే బాప్‌దాదా వారి మస్తకంపై అదృష్ట సితారలు మెరిసేలా చేసారు. అందుకే ఈ చిన్న ప్రపంచము చాలా ప్రియమైనది. మీ అందరికీ కూడా మీకున్న ఇంతటి స్వమానం గురించి తెలుసు కదా! బాప్‌దాదా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి చాలా సంతోషిస్తున్నారు మరియు ఏ పాటను పాడుతారు? వాహ్ పిల్లలూ వాహ్!

ఈరోజు అందరూ ఈ శ్రేష్ఠమైన రోజున బాబాను కలుసుకోవడానికి వచ్చారు. ఈరోజు సంగమం జరిగే రోజు. వీడ్కోలు కూడా మరియు అభినందనలు కూడా. సంగమానికి ముందునుండీ మహత్వము ఉంది. సాగరము మరియు నదుల సంగమం ఎక్కడ జరిగినా దాని మహత్వము ఉంటుంది. అలాగే ఈనాటి మహత్వము కూడా చాలా గాయన యోగ్యమైనది. పాత సంవత్సర సమాప్తము మరియు నూతన సంవత్సర ఆరంభము కానున్నాయి. ఈరోజు అందరి మనసులలో రాబోవు క్రొత్త సంవత్సరం కోసం ఎంతో ఉత్సాహం ఉంది కదా! ప్రతి ఒక్కరూ ఏమి వదలాలి మరియు ఎలా అవ్వాలి అని ప్లాన్ వేసుకున్నారు కదా! రెండింటి ప్లాన్‌ను వేసుకున్నారు కదా! వేసుకున్నారా? ఎవరైతే రాబోవు సంవత్సరంలో స్వ ఉన్నతి కోసం, తీవ్ర పురుషార్థం కోసం ప్లాన్ వేసుకున్నారో వారు చేతులెత్తండి. ప్లాన్ తయారు చేసుకున్నారు కదా! అభినందనలు. బాప్‌దాదా పిల్లలనుండి ఏమి ఆశిస్తున్నారో అందరికీ తెలుసు. పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలన్నది బాప్‌దాదా శుభ భావన. ఇప్పుడైతే సమయము కూడా సహాయాన్ని అందిస్తుంది. మరి ప్రతి ఒక్కరూ తమ మనసులో తమ కోసం క్రొత్త ప్లాన్‌ను తయారు చేసుకున్నారు కదా! కొంత వదిలిపెట్టాలి మరియు కొంత ముందుకు వెళ్ళాలి. ఏమి వదలాలి? పాత ప్రపంచము మరియు పాత సంబంధాలను వదిలిపెట్టే పురుషార్థంపై అందరి అటెన్షన్ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. పాత సంస్కారాలను వదలాలని అనుకుంటారు కూడా కానీ వదలడానికి పిల్లలింకా కష్టపడుతూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. కనుక, ఈ క్రొత్త సంవత్సరంలో పిల్లలు ప్రతి ఒక్కరూ తమ నిజ సంస్కారాలను సంస్కారం చేసుకోండి. మీరందరూ కూడా ఈ సంకల్పాన్ని పూర్తి చెయ్యాలనుకుంటున్నారు కదా! పాత సంస్కారాలను మీరు 'నేచర్' అని అంటారు, నా భావము అలా లేదు కానీ నా 'నేచర్' అని అంటారు. ఈ 'నేచర్' ఈ వర్తమాన బ్రాహ్మణ జన్మ సంస్కారం కాదు, అది పాత సంస్కారము. ఆ పాత సంస్కారాన్ని ఈరోజు, ప్రతి ఒక్కరికీ స్వయం గురించి తెలుసు, కనుక ఈరోజు పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వడంతో పాటు ఆ పాత సంస్కారాన్ని కూడా వదిలిపెట్టే దృఢ సంకల్పాన్ని చెయ్యగలరా? చెయ్యగలరా? కోరుకుంటారు కూడా, కోరుకోవడం లేదని కూడా కాదు కానీ అయినప్పటికీ మాటిమాటికీ పురుషార్థంలో తీవ్రతను తీసుకువచ్చే దానిలో ఆ సంస్కారమే భిన్న భిన్న రూపాలలో వచ్చి విఘ్నం వేస్తుంది. కనుక బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే సంవత్సరానికి వీడ్కోలును ఇవ్వడంతోపాటు ఈరోజు ఆ పాత సంస్కారానికి కూడా వీడ్కోలు చెప్పండి. ఇందుకు తయారుగా ఉన్నారా, తయారుగా ఉన్నవారు చేతులెత్తండి. ఇందుకోసం ఏమి చేస్తారు? మీకోసం ఏమైనా ప్లాన్ ఆలోచించారా? ఇందుకు అన్నిటికన్నా మంచి విషయం - దృఢ సంకల్పం. సంకల్పం ఉంది, అవ్వాలి అని ఉంది కానీ సంకల్పంలో తీవ్రత అవసరము. ఎలా అయితే బ్రాహ్మణులుగా అవ్వడంతోపాటు అశుద్ధ భోజనాన్ని స్వీకరించము అని కూడా ప్రతిజ్ఞ చేసారో ఇందులో దృఢ సంకల్పం ద్వారా మెజారిటీ పాస్ అవ్వడాన్ని బాప్‌దాదా చూసారు. ఎలా అయితే తనువు కోసం అశుద్ధ భోజనం గురించి సంకల్పం చేసారో మరియు ప్రాక్టికల్‌గా చేస్తున్నారో అలాగే ఎప్పుడూ ఎవ్వరి పట్ల ఎటువంటి పరిస్థితులలోనూ వ్యర్థ సంకల్పాలను చెయ్యకుండా సదా ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శుభ కామనలను ఉంచుతాను అని మనసుకోసం కూడా సంకల్పం చెయ్యండి. మనసుకు సంకల్పాలే భోజనము. తనువుకోసం మెజారిటీ దృఢ సంకల్పం చేసినట్లుగా అలాగే మనసు కోసం వ్యర్థ సంకల్పాలు, అశుద్ధ భావనలను తొలగించలేరా? ప్రతి ఆత్మ పట్ల హృదయపూర్వక స్నేహము మరియు సహయోగాన్ని మీ మనసులో నిలుపుకోలేరా?

ఈరోజు ఈ పాత సంవత్సరంతోపాటు ఇటువంటి వృత్తి మరియు దృష్టి అందరి నుండి వీడ్కోలు తీసుకోవాలని

బాప్‌దాదా ఆశిస్తున్నారు. ఈ దృఢ సంకల్పాన్ని చెయ్యగలరా? చెయ్యగలరా? చెప్పండి, మాతలు, టీచర్లు, అన్నయ్యలు కూడా అందరూ కోరుకుంటున్నారు. రేపటినుండి ఏ ఆత్మ గురించైనా ఒకవేళ వ్యర్థం వస్తే, వ్యర్థ భావన మరియు వ్యర్థ భావములకు ఈరోజు సమాప్తి సమారోహమును జరపండి. చెప్పండి, టీచర్లు ఇందుకు సిద్ధంగా ఉన్నారా? టీచర్లు రెండ్రెండు చేతులెత్తండి. ఎత్తండి. అచ్చా. ఎవరైతే చేతులు ఎత్తలేదో వారు లేవండి. ఎవరైతే చేతులెత్తలేదో వారు కాస్త లేచి నిల్చోండి. మంచిది. మేము పురుషార్థం చేస్తాము కానీ దృఢ సంకల్పం చెయ్యము అనేవారు ఎవరైనా ఉన్నారా? ఎవరైతే లేచారో వారు లక్ష్యాన్ని మరియు పురుషార్థాన్ని చేస్తాము అని అంటారో వారు చేతులెత్తండి. ఎందుకంటే సమయం గురించి అటెన్షన్ ఉంచాలి. అందరూ ఈ సంగమ సమయంలోనే భవిష్య బహుకాలపు సఫలతను పొందాలి కదా! 21 జన్మల వారసత్వాన్ని తీసుకోవాలి. ఎక్కడ ఈ ఒక్క జన్మ, ఎక్కడ ఆ 21 జన్మలు! ఈ ఒక్క జన్మలోనే ఎంతో సమయము తీవ్ర పురుషార్థం చెయ్యాల్సి ఉంటుంది అప్పుడే కలగనున్న బహు కాలపు ప్రాప్తులను పొందగలరు. బాబాపై ప్రేమ ఉంది అంటే బాబాతోపాటు ఉండాలి కదా. సమీపంగా ఉండాలి కదా! బ్రహ్మాబాబాతో పాటు ఉండి రాజ్య అధికారులుగా అవ్వాలి కదా! మరి ఈ సమయంలోనైనా బాబా సమానంగా అవ్వాలి కదా. బ్రహ్మాబాబాకు పిల్లలందరిపై ఎంత ప్రేమ ఉందో మీ అందరికీ తెలుసు. ప్రతి ఒక్కరూ 'నా బాబా' అని అంటారు. బాబాకు నాపై ఎంత ప్రేమ ఉందో అంత ప్రేమ మరెవ్వరికీ లేదు. నాపై బాబాకు ఎంతో ప్రేమ ఉంది. మరి ఈ ప్రేమ, బాప్‌దాదా ఇద్దరి ప్రేమ ఈ జన్మలోనే అనుభవం చేసుకుంటున్నారు. ఎవరిపై అయితే ప్రేమ ఉంటుందో వారి మాటలను త్రోసిపుచ్చరు. మరి బ్రహ్మాబాబాపై అందరికీ ప్రేమ ఉంది కదా, ఎంత ప్రేమ ఉంది? చాలా ప్రేమ ఉంది. ఎంత ప్రేమ ఉంది అని చూపించలేకపోయినా కానీ పిల్లలకు ప్రేమ ఉంది అని బాబాకు తెలుసు, నంబరువారీగా ఉంది కానీ ప్రేమ అయితే ఉంది. ఈ విషయంలో బాప్‌దాదా కూడా పిల్లలందరికీ సర్టిఫికేట్‌ను ఇస్తున్నారు. ప్రేమ అయితే ఉంది కానీ పిల్లలు అప్పుడప్పుడూ అల్లరి చెయ్యడాన్ని బాప్‌దాదా చూసారు. ఆ సమయంలో బాబా ఏమి చేస్తారు? అది చూసి బాబా విశేషంగా శక్తిని దానం చేస్తూ ఉంటారు ఎందుకంటే పిల్లలు ప్రతి ఒక్కరూ రాజా పిల్లలు. ప్రపంచంలో అతి ప్రియమైన పిల్లలను రాజాబాబు అని అంటారు. నిజానికి రాజు పిల్లలు కాకపోయినా రాజాబాబు అని పిలుస్తారు. కానీ మీరందరూ బాప్‌దాదాకు ఇప్పుడు కూడా రాజా పిల్లలే, భవిష్యత్తులో కూడా రాజా పిల్లలే. ఇప్పుడు స్వమానము ఉంది, స్వరాజ్యము ఉంది. ఇప్పుడు ఆత్మ రాజ్యము సర్వ కర్మేంద్రియాలపై ఉంది. కనుక ఇప్పుడు స్వరాజ్యాధికారులు, భవిష్యత్తులో విశ్వ రాజ్యాధికారులు. మరి రాజా పిల్లలే కదా. అవును అనుకుంటే తల ఊపండి.

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ నలువైపుల, దేశవిదేశాలలో, నలువైపుల చుట్టి వచ్చారు. ఏమి చూసారు? అమృతవేళ సమయంలో యోగంలో మెజారిటీ కూర్చుంటారు, స్నేహం కారణంగా కూర్చుంటారు, బాప్‌దాదాతో మాట్లాడుతారు కూడా, ఆత్మిక స్థితిలో కూడా కూర్చుంటారు, బాప్‌దాదానుండి శక్తిని కూడా తీసుకుంటారు కానీ రాబోయే క్రొత్త సంవత్సరంలో బాప్‌దాదా నవీనతను ఆశిస్తున్నారు. ఎందుకంటే సమయము ఇప్పుడు రోజురోజుకూ నాజూకుగా అవుతుంది. ఇటువంటి సమయంలో ఇప్పుడు జ్వాలాముఖి యోగము కావాలి. అటువంటి జ్వాలాముఖి యోగము ఇప్పుడు అవసరము. జ్వాలాముఖి యోగము అనగా లైట్ మైట్ శక్తిశాలి స్వరూపము, ఎందుకంటే సమయానుసారంగా ఇప్పుడు దుఃఖము, అలజడులు పెరగనున్నాయి. అందుకే దుఃఖంలో, కలవరంతో ఉన్న ఆత్మలకు విశేష జ్వాలాముఖి యోగం ద్వారా శక్తులను ఇవ్వవలసిన అవసరము ఉంది. దుఃఖము, అశాంతికి బదులుగా ఏదైనా ఒక శక్తిని, శాంతిని తమ మనసా సేవ ద్వారా ఇవ్వవలసి ఉంటుంది. 'ఒక్క పరివారము' అని మీరిప్పుడు టాపిక్ పెట్టారు కదా. దాని అనుసారంగా ఒకే పరివారం అనుకున్నప్పుడు అశాంతితో ఉన్న ఆత్మలకు ఏదో ఒక దానాన్ని ఇస్తారు అందుకే బాప్‌దాదా రాబోవు క్రొత్త సంవత్సరానికి అటెన్షన్ ఇప్పిస్తున్నారు – ఇప్పుడు జ్వాలాముఖి యోగము అవసరము. జ్వాలాముఖి యోగము ద్వారానే మిగిలి ఉన్న పాత సంస్కారాలన్నీ భస్మమైపోతాయి.

అడ్వాన్స్ పార్టీలో ఉన్న మీవారంతా ఇదే కోరుకుంటున్నారు – ఇప్పుడు సమయాన్ని, సమాప్తమయ్యే సమయాన్ని ఎదురుగా చూడండి. ఇప్పుడు రిటర్న్ జర్నీ(తిరుగు ప్రయాణం) అని గుర్తుంచుకోండి. "ఇప్పుడు ఇంటికి తిరిగి వెళ్ళాలి" అన్న వాక్యాన్ని మీ దాదీ(మన్‌మోహిని) గుర్తు చేసుకుంటున్నారు. "నేను ఇప్పుడు సంపన్నంగా అవ్వాలి, సంపూర్ణంగా అవ్వాలి అన్న పాట నాకు సదా గుర్తుండేది" అని దాదీ అనేవారు. ఈరోజు విశేషంగా అమృతవేళ వతనంలో బాప్‌దాదాతో మిలనం జరుపుకుంటూ అడ్వాన్స్ పార్టీవారు ఏమని చెప్తున్నారంటే, ఏ దాదీలైతే వెళ్ళారో, మా అందరి తరపున 'జ్వాలాముఖి యోగము' అవసరము అని చెప్తున్నాము. అది ఇతరులను శక్తిశాలిగా చేసేందుకు అవ్వచ్చు లేక తమ బ్రాహ్మణ పరివారమును సంపన్నంగా చెయ్యడానికి కావచ్చు. ఇప్పుడు సమయాన్ని సమీపానికి తీసుకువచ్చేందుకు మీరు నిమిత్తులు. అందుకే రాబోవు సంవత్సరంలో ఏమి చేస్తారు? విశేషంగా ఏమి చేస్తారు? ఒకరకొకరు స్నేహి, సహయోగిగా అయ్యి ప్రతి ఒక్క

సెంటరు, సేవాస్థానంలో జ్వాలాముఖి యోగము మరియు వైబ్రేషన్లు. కర్మలలో ఒకరకొకరు సహయోగులుగా అయ్యి ప్రతి ఒక్కరిపై అటెన్షన్‌ను పెడ్తూ వారిలోని లోపాలు తొలగిపోయేందుకు సహయోగమును అందించండి. మనసు ద్వారా ఇతరాత్మలకు సేవను చెయ్యండి మరియు మీ సహయోగము ద్వారా తోటి బ్రాహ్మణులకు విశేష సేవను చెయ్యండి. అప్పుడు మన మనసులోని ఆశ పూర్తవుతుంది.

ఈరోజు వతనంలో అడ్వాన్స్ పార్టీవారు రాబోవు సంవత్సరానికి మీ అందరి కోసం ప్రియస్మృతులను తెలిపారు మరియు వారి మనసులోని ఆశలను కూడా వినిపించారు. మరి చెప్పండి, బాప్‌దాదా సంకల్పమైతే విన్నారు కానీ దానితోపాటు మీ దాదీల మనసులోని క్రొత్త సంవత్సర శుభ భావనలను కూడా విన్నారు కదా! బాప్‌దాదా పిల్లలందరికీ బలహీనులైనా, తీవ్ర పురుషార్థులైనా అందరికీ మూడు శుభాకాంక్షలను తెలుపుతున్నారు – ఒకటి, క్రొత్త జీవితానికి శుభాకాంక్షలు, రెండు, నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు మరియు మూడు, నూతన ప్రపంచంలో కలిసి వెళ్తున్నందుకు శుభాకాంక్షలు.

ఎప్పటిలోపు బాబా సమానంగా అవుతాను అని అందరూ మీకు మీరే ఒక సమయాన్ని నిర్ధారించుకోండి. మీకోసం మీరే నిర్ధారించుకోండి. నిర్ధారించుకోవడం వచ్చు కదా? బాప్‌దాదా అయితే ఈరోజు పిల్లలందరినీ చూస్తూ ఈ వరదానాన్ని ఇస్తున్నారు – 'రాబోయే సంవత్సరంలో పిల్లలందరూ తీవ్ర పురుషార్థులుగా అవ్వాలి.' అమృతవేళ స్మృతిలో కూర్చున్నప్పుడు, లేచే సమయంలో బాప్‌దాదా ఇచ్చిన ఈ వరదానాన్ని గుర్తుంచుకోండి – తీవ్ర పురుషార్థీ భవ. బాప్‌దాదా రెండు విషయాలపై ముందుకూడా అటెన్షన్ ఇప్పించి ఉన్నారు ఎందుకంటే ఈ సంగమ సమయము అకస్మాత్తుగా సమాప్తం కానుంది. కనుక, ఒకటి – సమయము, రెండు, సంకల్పము. రెండింటిపై ప్రతి క్షణం అటెన్షన్ ఉంచండి. పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ క్రొత్త సంవత్సరంలో ఎలా అవుతారు? ఎలా అవుతారు? ఎవరు మీ ముఖమును చూసినాకానీ మీ ముఖము ద్వారా వారికి ఫరిశ్తా రూపం కనిపించాలి. ఫలానా వారు, ఫలానా వారు అని కాదు. ఫరిశ్తా అనుభవం కావాలి. ఇందుకోసం జ్వాలాముఖి యోగము, వ్యర్థము కాదు. లైట్ మరియు మైట్ స్వరూప యోగముతో వ్యర్థాన్ని కాల్చి వేయండి. సమర్థమైన ఫరిశ్తా కనిపించాలి. మీలో ఎవరిని చూసినా ఇలాగే అనిపించాలి. ఎందుకంటే మీరందరూ బాబాకు అతి ప్రియమైనవారు కదా. బాబా మిమ్మల్నందరినీ ప్రత్యేకంగా ఎక్కడెక్కడినుండో ఎంచుకున్నారు. 'నేను బ్రాహ్మణ సో ఫరిశ్తా' అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. అమృతవేళలో, మీ దినచర్యలో 'నేను బ్రాహ్మణ సో ఫరిశ్తా' అని గుర్తుంచుకోండి. నడుస్తూ తిరుగుతూ ఉన్న ఫరిశ్తా స్వరూపము. ఫరిశ్తా స్వరూపమైతే మంచిగా అనిపిస్తుంది కదా! బ్రహ్మబాబా ఫరిశ్తా అయ్యారు, ఫాలో ఫాదర్.

ఈ సంవత్సరం 'తీవ్ర పురుషార్థీ భవ' అన్న వరదానాన్ని ఇవ్వడం జరిగింది, సాధారణ పురుషార్థం కాదు. సాధారణ పురుషార్థం ఉన్నట్లయితే రాజ్యంలోకి కలిసి రారు. బాబా కోరుకునేదేమిటంటే ఎంతమంది విద్యార్థులున్నారో, ఎంతమంది బాప్‌దాదా మురళిని అధ్యయనం చేస్తున్నారో, ఈశ్వరీయ విద్యార్థులు అందరూ ఎలా అవుతారు? ఫరిశ్తా. భారమంతా తొలగిపోతుంది. సంస్కార భారము కూడా తొలగిపోతుంది. మరి ఈ సంవత్సరానికి ఏ హోమ్‌వర్కును చేస్తారు? ఫరిశ్తా స్వరూపంలో ఉండాలి, దీనినే తీవ్ర పురుషార్థము అని అంటారు. ఇప్పుడు ప్రతి సెంటరు, ప్రతి వారము, ప్రతి విద్యార్థి రిజల్టు తీవ్ర పురుషార్థంతో ఉందా అని చూడటం జరుగుతుంది. ఏదైనా పరిస్థితి వస్తే, వారికి సహయోగాన్ని అందించండి. స్నేహంతో వారికి ధైర్యాన్ని ఇవ్వండి మరియు తమ సెంటరును, విద్యార్థిని తీవ్ర పురుషార్థిగా చెయ్యండి, వారం రిజల్టును చూడండి ఎందుకంటే సమయం అలజడుల సమయము.

ఈరోజు ఈ సంగమ రోజున వీడ్కోలు మరియు శుభాకాంక్షల సమయంలో, పిల్లలు ఎవరు ఎక్కడ కూర్చున్నాకానీ అందరినీ బాప్‌దాదా చూస్తున్నారు. సైన్సు సాధనాల ద్వారా చూస్తున్నారు కూడా. చూసి ఎంత సంతోషిస్తున్నారు! నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా విశేషమైన వరదానాన్ని ఇస్తున్నారు – 'సదా సంతుష్టమణి భవ'. సంతుష్టంగా ఉండండి మరియు సంతుష్టంగా చెయ్యండి. అచ్చా.

**సేవ టర్న్ – ఈస్టర్న్, తమిళనాడు మరియు నేపాల్‌వారిది:–** (15 వేలమంది వచ్చారు)

**బెంగాల్:–** బెంగాల్‌లో ప్రతి ఒక్కరూ సేవ మరియు పురుషార్థము మంచిగా చేస్తున్నారు. పిల్లలందరూ తమ అదృష్టాన్ని మంచిగా చేసుకున్నందుకు బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. సేవ కూడా ప్రతి ఒక్కరూ యథాశక్తి చేస్తున్నారు. అందుకే బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు సదా సంతోషంలో ఉన్నారు, సదా సంతోషంగా ఉంటారు.

సేవాధారులందరినీ నిల్చోమన్నారు:– క్లాసులోని మూడువంతులు వీరితోటే నిండిపోయింది. బాప్‌దాదా ఏమి చూసారంటే ఎన్ని జోన్లు ఉన్నాయో వాటి అన్నింటిలోకి ఇది పెద్ద జోన్. ఒక్క జోన్‌లో చిన్న చిన్న జోన్లు ఉన్నాయి. పిల్లలు ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారు నిమిత్తంగా ఉంటూ సేవను చేస్తున్నారు. వృద్ధి కూడా బాగా జరుగుతుంది. ఎందుకంటే

బాప్‌దాదా ఏమి చూసారంటే ఈ ఒక్క జోన్‌లోనే ఎన్ని జోన్లు ఉన్నాయి కానీ అందరూ నిర్విఘ్నంగా, తమ పురుషార్థంలో సురక్షితంగా ఉన్నారు, ఇందుకు బాప్‌దాదా శుభాకాంక్షలను తెలుపుతున్నారు. ఒకవేళ ఎవరిలోనైనా ఏదైనా లోపము ఉంటే రాబోవు సంవత్సరంలో, 'మేమందరమూ నిర్విఘ్నులము, ఎవర్రెడీ మరియు తీవ్ర పురుషార్థీలము అని 5 జోన్లు నుండి బాబా వద్దకు సర్టిఫికేట్‌ను పంపించవలసి ఉంటుంది. మీ టర్న్‌లో మీవద్ద నుండి మూడొంతులు మంది వచ్చారు. ఇంతటి వృద్ధి ఉన్న కారణంగా చేరుకున్నారు కదా. ఇక్కడ కొంతమంది క్రొత్త పిల్లలు కూడా ఉన్నారు కానీ క్రొత్తవారు కూడా 'తీవ్ర పురుషార్థీ భవ' అనే వరదానాన్ని తీసుకుని తీవ్ర పురుషార్థిగా అయ్యి ఇతరుల సేవను కూడా, తీవ్ర సేవను చేసి భాగ్యాన్ని చేసుకుంటే అప్పుడు అందరూ వీరు నిజంగానే సుఖదాత పిల్లలు అని ఒప్పుకుంటారు. చాలా పెద్ద జోన్ ఇది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చూడండి, మీరు టి.వీలో చూడండి, మూడొంతులు క్లాసు వీరే ఉన్నారు. సదా సంతోషంగా ఉండండి, అదృష్టవంతులుగా ఉండండి అని బాప్‌దాదా విశేషంగా ఈ జోన్‌కు వరదానాన్ని ఇస్తున్నారు.అచ్ఛా.

**జ్యూరిస్ట్ వింగ్:-** బాప్‌దాదా మీ మీటింగ్ అజెండాను చూసారు, వీరు చెప్పారు. 'గీతా భగవంతుడు ఎవరు' అనే దానిని ప్రసిద్ధి చేసే సేవలో మునిగి ఉండండి. గ్రూపులుగా తయారు చెయ్యండి. వారందరూ ఏమి ఆలోచించారో దాని రిజల్టు రావాలి. ఢిల్లీవారు కూడా చాలా బాగా చేసారు. బృజ్‌మోహన్ చేసారు కదా, మీరు చేసారు కదా, మరి రిజల్టు ఏమి వచ్చింది? రిజల్టు వచ్చిందా? చెప్పండి. (ధర్మగురువులతో ప్రయత్నించాము, ఇప్పుడు జ్యూరిస్ట్ వింగ్‌తో కలిసి దీనిని చేస్తాము) (ముంబయి మేళాలో మూడు స్టాళ్ళు గీత భగవంతుడు గురించి ఉన్నాయి) మంచిది. ఏదైతే పురుషార్థం చేస్తున్నారో అదైతే చేస్తున్నారు కానీ దీని సారాంశాన్ని వ్రాయండి, అందరూ కలిసి, అందరి కొద్ది కొద్ది సేవలను వ్రాయండి. కానీ ఇప్పుడు ఈ పాయింట్‌కు అటెన్షన్‌ను ఇవ్వండి ఎందుకంటే ఇప్పుడు మీరేదైతే 75 సంవత్సరాలు జరుపుకుంటున్నారో ఇందులో మీకు సహయోగులుగా చాలామంది అవుతారు. పెద్ద పెద్ద పరిచయాలు ఏర్పడతాయి కావున ఇప్పుడు ఈ పాయింట్‌ను మంచిగా నిరూపించండి. ఎలా అయితే వేర్వేరు స్థానాలలో జూబ్లీ ఉత్సవాలను జరిపారు కదా అలాగే ప్రతి స్థానంలో చిన్న చిన్న గ్రూపులను తయారు చెయ్యండి, వారు ఈ పాయింటు గురించి పురుషార్థం చేసి మీవరకు సమాచారాన్ని అందించే విధంగా యోగ్యమైన గ్రూపుగా ఉండాలి. ఆ సమాచారాన్ని విని మీరు వారికి డైరెక్షన్లను ఇవ్వవలసి ఉంటుంది. ఇద్దరు ముగ్గురుని నిమిత్తంగా చెయ్యండి. ఇందుకు కమిటీని తయారు చెయ్యండి. కేవలం న్యాయమూర్తులనే కాక అభిరుచి ఉన్నవారిని, వీరు చెయ్యగలరు అని మీకు అనిపించిన వారిని ప్రోగు చేసి వారి గ్రూపును తయారు చెయ్యండి ఎందుకంటే బ్రహ్మాకుమారీలు చేసే కర్తవ్యముతోటే ఇప్పుడు పరివర్తన రానుంది అని అందరి బుద్ధిలోనూ ఉంది. ఈ ఫంక్షన్ల వలన ఈ రిజల్టు వచ్చింది. కావున ఇప్పుడు ఈ పాయింట్‌పైనే మరింత అటెన్షన్‌ను ఇచ్చి, గ్రూపును తయారుచేయండి. ఆ గ్రూపులో జడ్జ్ అయినా మరెవరయినా అభిరుచి ఉన్నవారు ఉండవచ్చు. ఎలా అయితే ఈ బృజ్‌మోహన్ చేస్తూ ఉంటారు కదా అలా చేస్తూ ఉండండి. ఈ పాయింటు చాలా అవసరము, దీని ద్వారానే పరివర్తన వస్తుంది. మరి ఇప్పుడు ఏమి చేస్తారు? (ఇప్పుడు మీరిచ్చిన డైరెక్షన్‌ను తప్పకుండా పాటిస్తాము). అచ్ఛా, వచ్చిన వింగ్స్ వారందరికీ బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు.

**డబుల్ విదేశీ గ్రూపు:-** (పిల్లలు మరియు యువకుల గ్రూపు, పిల్లలు పాట పాడారు) చాలా బాగుంది, బాప్‌దాదా మీ అందరి ప్రియస్మృతులను కూడా చూసారు. మీ అందరి స్మృతిని మరియు ప్రేమను బాప్‌దాదా స్వీకరించారు. ఎవరైతే ఈ ట్రైనింగ్ ఇప్పుడు తీసుకున్నారో వారందరూ మీ మీ తోటివారిని తయారు చెయ్యండి. చిన్న పిల్లలైతే చిన్న పిల్లల గ్రూపును తయారు చేసుకుని తీసుకురండి. మధ్యవారైతే మీ గ్రూపును తయారు చెయ్యండి, పెద్దవారైతే పెద్దవారి గ్రూపును తయారు చెయ్యండి. సేవ చెయ్యండి మరియు అందుకు బుజువుగా వారిని మధువనానికి తీసుకురండి. ధైర్యముంది కదా? ధైర్యముందా? మంచిది. ట్రైనింగ్ రిజల్టును కూడా బాప్‌దాదా చూసారు. ఎంతో ఉత్సాహంతో చేసారు, మధువనంలో చేసారు. ఎంత మంచి వాతావరణంలో చేసారు. ఈ ట్రైనింగ్ రిజల్టు తప్పకుండా రావాలి. అందుకే బాప్‌దాదా పదమ పదమ పదమారెట్లు అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**సింధీ గ్రూపు మరియు డబుల్ విదేశీయులు:-** తీవ్ర పురుషార్థం చెయ్యడమే డబుల్ విదేశీయుల లక్ష్యము. ఏదైతే చెయ్యాలనుకుంటారో అది తప్పకుండా పూర్తి చేస్తారు. సగం, పావు భాగం చేసి వదిలిపెట్టరు. చేస్తే పూర్తిగా చేస్తారు. ఈ విశేషత కారణంగా విదేశాలు సేవలో ముందు ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. మూలమూలలో కూడా సేవస్థానాన్ని తెరుస్తున్నారు. మీలోని ఉత్సాహ ఉల్లాసాలను చూసి బాప్‌దాదా సదా అభినందనలు తెలుపుతూనే ఉంటారు. డబుల్ విదేశీయులకు పదమ పదమ రెట్ల అభినందనలు. బాప్‌దాదా సేవలో సంతుష్టంగా ఉన్నారు కానీ ప్రతి విదేశీయుడు, ప్రతి విదేశీ సెంటరు నిర్విఘ్నంగా ఉన్నాయి అన్న విదేశీ రిపోర్టు ఇప్పుడు రావాలి. సెంటరు నిర్విఘ్నంగా ఉండాలి. ఎవరైతే తమ

సెంటరు నిర్విఘ్నంగా ఉంది అని భావిస్తున్నారో వారు రిపోర్టును పంపండి తర్వాత బాబా వారికి బహుమతిని ఇస్తారు. కానీ అందరూ నిర్విఘ్నంగా ఉండాలి. అందరినీ నిర్విఘ్నంగా చేసి రిపోర్టును ఇవ్వండి. ఒకవేళ అలా ఉంటే వారికి ఇప్పటినుండే అభినందనలు. ఒకవేళ అలా ఇంకా తయారవ్వాలి అని అంటే రిపోర్టు ఇచ్చాక అభినందనలు తెలుపుతాము. విదేశాలవారు త్వరగా చెయ్యడంలో తెలివైనవారని బాప్‌దాదా అంటారు. ఏదైతే చేసారో దానిని వెంటనే ఆచరించేసారు. ఫారెన్(విదేశాలు) ఫౌరన్ (త్వరగా). మంచిది. సింధీ గ్రూపు కూడా వచ్చింది. అభినందనలు. చూడండి, సింధీవారు బాబాకు మరియు భారతదేశానికి అతి ప్రియమైనవారు. ఎందుకంటే విదేశాలకు వెళ్ళినాకానీ మీలో ఉన్న భారతదేశ రక్తము యొక్క పరువు నిలిపారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, మీరు అమరులు. అమరులు కనుక అమర్ భవ అన్న వరదానము లభిస్తుంది. ఈరోజు విశేషంగా వీరు వచ్చారు, ఏ ప్రోగ్రాము కోసమైతే వచ్చారో అది బాప్‌దాదాకు నచ్చింది. మంచిగా చేసారు. ఇప్పుడు మీరు సింధీవారు, ఎవరైతే రెగ్యులర్ విద్యార్థులున్నారో వారు ఎలాగూ ఉన్నారు. కానీ మీరు మరోసారి వచ్చినప్పుడు మీరు క్రొత్త క్రొత్తగా ఎవరినైతే తయారుచేసారో వారిని తీసుకురండి. గ్రూపు అయితే తయారై ఉండి ఉండవచ్చు కదా. ఆ గ్రూపును తీసుకురండి ఎందుకంటే, 'బాప్‌దాదా భారతదేశంలో జన్మ తీసుకున్నారు, ఇందుకు ఈ విదేశీయులు నిమిత్తమయ్యారు' అని బాప్‌దాదా విశ్వానికి చూపించదల్చుకున్నారు. కనుక, ఎవరి సేవనైతే చేసారో వారిని మీతో పాటు తీసుకురండి. క్రొత్త క్రొత్త వారిని మీతో తీసుకురండి, గ్రూపును తయారు చెయ్యండి. సేవలో ఇంకా ముందుకు వెళ్తున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. మీపై మీరు అటెన్షన్ పెట్టుకోవడంపై జనక్ బిడ్డ ఎంగానో అటెన్షన్ ఉంచుతున్నారు, అందుకే దీని రిజల్టు మంచిగా ఉంది. బాప్‌దాదాకు కూడా విదేశాలను చుట్టి వచ్చే అవకాశం లభిస్తుంది. ఏ సమయం లభిస్తుంది? అమృతవేళ. విదేశీ సెంటర్లను కూడా బాప్‌దాదా చుట్టి వస్తారు. ఇప్పుడు దీనికి జతగా జ్వాలాముఖి యోగము అవసరము. ఈ జ్వాలాముఖి యోగము అందరినీ సమీపంగా తీసుకువస్తుంది ఎందుకంటే శక్తి లభించింది కదా. మీరు కూడా లైట్- మైట్ రూపులుగా అవుతారు. నడుస్తూ తిరుగుతూ కూడా లైట్- మైట్ స్వరూపులుగా అవుతారు ఇప్పుడు ప్రజలకు అందరికీ వైబ్రేషన్లు లభిస్తున్నాయి. అప్పుడు శ్రమ తక్కువ, ఎక్కువ ప్రాప్తి లభిస్తాయి. ఇప్పుడు భారతదేశంలో ఎక్కడెక్కడ అయితే ఫంక్షను జరిగాయో అక్కడ మునుపటికన్నా మంచి రిజల్టు వస్తుంది. పిల్లల కోసం బాబా నిమిత్తమయ్యారు, దాదీలు మరియు దీదీలు మీ అందరూ విశేషంగా బాప్‌దాదాతో కలిసి 75 సంవత్సరాలు జరుపుకుని మైదానానికి వచ్చారు. ఇందుకు చాలా-చాలా-చాలా-చాలా-అభినందనలు. దాదాలు కూడా ఉన్నారు, దాదీలు కూడా ఉన్నారు. మంచిది.

ఇప్పుడు దాదీలందరూ కలిసి ఏదైనా క్రొత్త ప్లాన్‌ను తయారు చెయ్యండి. ఏమంటారు? (దాదీ జానకి అన్నారు-"బాబా, జనవరి నెల చాలా మహత్వపూర్వకమైనది. ఇది నా భావన." నిర్వైర్ అన్నయ్య అన్నారు - "పరస్పరం కూర్చుని ఏదైనా క్రొత్త ప్లాన్‌ను తయారు చేస్తాము. దాదీలు కోరుకుంటున్నట్లుగా, మీరు ఆశిస్తున్నట్లుగా అందరి మనసుల నుండి 'నా బాబా' అని రావాలి, దాని అనుసారంగానే ప్రణాళిక సిద్ధం చేస్తాము".) ప్రతి ఒక్కరూ తమలో ఒక దృఢ సంకల్పాన్ని చెయ్యండి, నేను నిర్విఘ్నంగా అవ్వాల్సిందే, తయారు చెయ్యాల్సిందే. ఎవరిని చూసినాకానీ ఆశ్చర్యంతో వీరెవరు అని అనుకుని మిమ్మల్ని చూసి సంతోషించాలి. బాప్‌దాదా క్రొత్త సంవత్సరంలో నవీనతను తీసుకురావలనుకుంటున్నారు. అవే పాత సంస్కారాలు వద్దు. పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా సమానంగా కనిపించాలి. ఫాలో బ్రహ్మాబాబా. పరిస్థితులు, మాటలు అన్నీ బాబాముందుకు కూడా వచ్చాయి కానీ ఫరిశ్తాగా అయిపోయారు. ఫరిశ్తాగా అవ్వాలి అన్న దృఢ సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ చెయ్యండి ఎందుకంటే మీకు మీరే చేసుకుంటే అది మీకు బాగా గుర్తుంటుంది. నేను అవ్వాల్సిందే, అంతే. మీవారిగా అవ్వడం వలన సహజంగా వైబ్రేషన్లు వ్యాపిస్తాయి. మరి ఇప్పుడు ఏ లక్ష్యం పెట్టుకున్నారు? ఫరిశ్తాగా అవ్వాల్సిందే. పక్కాయే కదా! వెనక ఉన్నవారు అవుతారు కదా! ఈరోజు 12గంటలకు అందరూ అన్నీ నాకు వదిలేసి వెళ్ళండి. ఏ లోపమున్నా దానిని వదిలి వెళ్ళండి. అచ్ఛా.

అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు మరియు అభినందనలు.

**దాదీ జానికతో:-** (కుంజ్ మీకు తమ స్మృతులను చాలా పంపారు) చాలామంచి బిడ్డ కానీ లెక్కాచారాల కారణంగా రాలేకపోతున్నారు. (ఆంటీ అంకుల్ కూడా స్మృతులను ఇచ్చారు) బాప్‌దాదా హృదయము అనే డబ్బాలో మీరుంటారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే, పిల్లలు కూడా ఎంతమంచి వారిని తయారు చేసారు. (జయంతి అక్కయ్య వజీహా వద్దకు వెళ్ళారు). వజీహా బిడ్డ చాలా ధైర్యవంతురాలు. అందుకే పరివారానికి కళ్యాణం జరిగింది. (ఢిల్లీ శాంతి సోదరి స్మృతులను పంపారు) ఎవరైతే ఆరోగ్యం సరి లేకున్న కారణంగా చేరుకోలేదో లేక డ్రామా కారణంగా చేరుకోలేదో వారికి బాప్‌దాదా పేరు సహితంగా, మీ పేరును గుర్తుంచుకోండి, బాప్‌దాదా పేరుతో సహా చాలా చాలా చాలా చాలా ప్రియస్మృతులను అందిస్తున్నారు.

**పర్‌దాదీతో:–** అభినందనలు. మీ జోన్ ఎంత పెద్దదో చూసారా! అన్నిటికన్నా పెద్ద జోన్. పెద్ద మనసు ఉంది కాబట్టి పెద్ద జోన్.

**(బృజ్‌మోహన్ అన్నయ్యతో)** అన్నిచోట్ల సేవను చేసారు, ఇందుకు అభినందనలు. ఎక్కడ ప్రోగ్రాము జరిగితే అక్కడకు మీరు చేరుకున్నారు ఇందుకు అభినందనలు. **(రమేష్ అన్నయ్య, సంతోష్ అక్కయ్యతో)** బాంబే అంతా కలిసి చేసింది ఇందుకు అభినందనలు. అందరూ తమవంతు సహాయాన్ని అందించారు. ఇది చాలా బాగుంది. దీని ద్వారా వైబ్రేషన్లు మంచిగా ఉంటాయి. **(జానకి దాదీతో)** ఎక్కడ సేవ ఉంటుందో అక్కడకు చేరుకోవలసి వస్తుంది. విదేశీయులు ప్రేమతో మిమ్మల్ని త్యాగం చేసారు, అవసరమైనప్పుడు వారికి సహాయాన్ని అందించాలి కదా. ఇకపోతే మీరు స్వయం తెలివైనవారు కదా. మీ ఆరోగ్యాన్ని మీరే సంభాళించుకోండి.

## నూతన సంవత్సర 2012 శుభ సందర్భంలో పిల్లలందరికీ శుభాకాంక్షలు

నలువైపుల ఉన్న పరివారము, ఈశ్వరీయ పరివారానికి బాప్‌దాదా మరియు మధువనానికి వచ్చిన సర్వ బ్రాహ్మణుల సహితంగా అందరికీ పదమా పదమరెట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఇప్పుడు క్రొత్త సంవత్సరంలో బాప్‌దాదా ఏదైతే హోమ్‌వర్కును ఇచ్చారో అది చేసి బాప్‌దాదాకు ఫరిశ్తా రూపాన్ని చూపించండి. ఇప్పుడే, ఈరోజే దృఢ నిశ్చయాన్ని చెయ్యండి. నేనెవరిని – నేను ఫరిశ్తాను, నేను ఫరిశ్తాను, నేను ఫరిశ్తాను – ఈ ముఖము మరియు నడవడికయే బాబాకు మరియు ప్రపంచానికి కనిపించాలి. అందరూ బాప్‌దాదా ఇచ్చే శుభాకాంక్షలను స్వీకరించండి. నేను ఎవరనిని – చెప్పండి, 'నేను ఫరిశ్తాను.' పక్కాగా గుర్తుంచుకోండి. అమృతవేళ యోగం చేసిన తర్వాత మళ్ళీ గుర్తుకు తెచ్చుకోండి, నేను ఎవరిని? ఫరిశ్తాను, ఫరిశ్తా రూపంలో బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వవలసిందే. పక్కా. పక్కా. అచ్ఛా. మరి అందరికీ పదమా పదమా రెట్ల అభినందనలు, అభినందనలు. గుడ్ నైట్.

**మోహిని అక్కయ్య 71వ జన్మ దినము:–**

సదా సంతోషంగా ఉండండి, అందరికీ సంతోషాల అభినందనలు తెలుపుతూ ఉండండి.

**జానకి దాదీ 96వ జన్మదినము:–**

మీరైతే చక్రవర్తి రాజులు. చక్రము వేస్తూ అందరినీ ఫరిశ్తాలుగా చేస్తూ వెళ్ళండి.